UNIVERSAL LIBRARY
OU_206046
UNIVERSAL LIBRARY

OUP—391—29-4-72—10,000. Acc. No. doubtful.

**OSMANIA UNIVERSITY LIBRARY**

Call No. T801·9 S96V  Accession No. PG T69

Author సూరిశాస్త్రి, పురాణం.

Title విమర్శకసాంజీవము.

This book should be returned on or before the date last marked below.



కృతికర్త.

బ్రహ్మశ్రీ వెంపటి లక్ష్మీనరసింహముగారు.

College of Arts & Commerce, O.U.

# కృతిసమర్పణము.

శా॥ ప్రాకస్మేరని నాఁటనుండియు ననున్ । బాలించుచో మాతగా
శ్రీకాంతామృదుశాద రాదృతయశ । శ్రీగూర్చుచో జన్మదా
శ్రీకంఠాత విశాలనేత్రగ; ధరా । తీర్థమున్ బెంచుచో
నాకున్ దోఁచెడు లోకమాతృపరత । త్వన్మూర్తిత్వ భావించెదన్ ॥

[ప్రజ్ఞయై
మ॥ మతివెంపున్నిరి వెంపు నించి । యునయుమ్మాన్ ప్రోమచోఁదం
నగపార్థప్రసన్నవాఙ్మృతముని । చ్చల్ గూర్చుచో నాజ్ఞయై
పరతత్త్వాత్మక భోగభాగ్యముల సం । భావించుచో నాత్మయై
యురయున్ మాఁడు జగమ్ములన్ వెలయు న । ద్దయమ్మూర్తి భా
[వించెదన్ ॥

సర్వకారణముల కారణంబగు
శ్రీ భద్రాదిరామునకు నివేదించి,
కృతిప్రసాదము
నస్మదీయ ప్రాథమిక విద్యాసంప్రాప్తి హేతువులగు
బ్రహ్మశ్రీ "వెంపటి లక్ష్మీనరసింహముగారికి,
శాశ్వతయశస్సంపన్న దివ్యమూర్తికి,
భక్తిప్రేమ కృతజ్ఞతాభి సూచకంబుగ
సమర్పించుచున్నాను.

# కృతిపతి.

బ్రహ్మశ్రీ వెంపటి లక్ష్మీనరసింహముగారు,

ప్రాచీనోపాధ్యాయ సంప్రదాయములో మాన్యులై, బందరు, హిందూ హైస్కూలులో 25 ఏండ్లకుపైగా, ఛాత్రసంతతులచ్చారువందినుతించలలితభీషణగుణాలంకృతులై, విధిజ్ఞులై, సుశీలురై, కావ్యోపదేశకలాలసులై, సౌజన్యకంబున మెరయుచుండెను. వీరివద్ద జదివిన మూడేండ్లలో, సరసశాస్త్రములందభిరుచియు, విమర్శకపద్ధతులును, కావ్యప్రపంచసంచారానుకూలమగునన్వయసామర్థ్యమును, భాషాప్రయోగనైపుణ్యమును, కొంతవరకు నేర్చియుంటిని. భక్తిజగీవులతో వీరి యడుగుదమ్ముల గొలచి నేర్చిన చదువుతెరవులను వారి యుపదేశానుసారముగ బెంచుకొని, సంతసించి, వారి బోధక సామర్థ్యమును, ఆశీర్వచన ప్రభావమును, తెలుగు సీమలజాటనుంకించు కృతజ్ఞశిష్యులలో నొకడనైతిని. చదువు బలిమిచే సాధ్యమగు విమర్శాపంచకమును నారయోజ్జ్వలకల్పింప దలచి యందలి పారిజాతమును రామప్రసాదముగ నరసింహాంగారి కందించుచున్నాను.

[క్రోధన రామనవమి]　　　　పురాణం సూరిశాస్త్రి.

# ప్రవేశము.

ప్రస్తుతకాలమున మన దేశమునందు ప్రాచ్యపాశ్చాత్య సాహితీప్రవాహము లొండొరుల దాకుచు, లక్ష్యవిభేదమున దేశభాషాపరిపోషకుల యుల్లములందొక విధమగు గందరగోళ మేర్పరచుచున్నవి. దేశాభిమానులు భారతజాతీయ లక్ష్యము లీకాలపు రచనలందు నిరాకరింపబడుచున్నవనియు మన జీవితాదర్శములు, కళానియమములు, రచనారీతులు, లక్షణమర్యాదలు, పాశ్చాత్యసంపర్కమున బలముడిగి మరుగుపడుచున్నవనియు ఘోషిల్లుచున్నారు. వీరి యూహలో భారతీయుల ప్రాచీనకళలందు వారి మతసాంఘిక జీవితాదర్శముల కనురూపమగు ప్రత్యేక జాతీయలక్షణము లొకకొన్ని కలవని తేలుచున్నవి. భారతీయకళలన్నిటిలో దివ్యతత్త్వానుభూతి, పారమార్థికప్రసక్తి మెండుగ వెలుగుచుండుననియు, పాశ్చాత్యజీవితాదర్శ మైహికవిషయోపభోగకౌతుకంబనియు, నాధ్యాత్మికతదర్శితచిత్తులగు భారతీయులు, ప్రాపంచికవ్యాపారలోలురగు పాశ్చాత్యకళారచయితల మార్గము లంటి విషయబాహుళ్యమున విస్తరించుచున్నారనియు వీరి యభిప్రాయము.

ప్రాచ్యపాశ్చాత్యకళాదర్శములు భేదములని కొందరు చెప్పుచుండ విని దాని నొకతరి యుపాదించితిని. అరసి, యాంగ్లభాషామూలమున లభించు లక్షణసర్వస్వమును, సంస్కృతమూలమున జేకూరు భారతీయ కళామర్యాదలను, నొక్కతావున తెలుగుబాసలో కూర్పదలచితిని. రెండు మూడు సంవత్సరములనుండి "యలంకారసర్వస్వ"మను పేర నొక గ్రంథమును రచింప నుద్యమించి యందునకై చిన్ననాటనుండియు

రచించుచుందురు. ఇట్టి ప్రామాణికమైన చతుర్ణ్యాయము పాశ్చాత్యదేశములందు రెండుశతాబ్దముల క్రిందటివరకమలులో నుండినది. అప్పటికి వివిధ విమర్శనపద్ధతులు మనవారివలెనే ప్రమాణముల నంగీకరించుచు గుణదోషవిమర్శన మొనర్చుచుండెను. సాహిత్యదర్పణాద్యలంకార గ్రంథములుత్పన్నమైన కాలములో పాశ్చాత్యవిమర్శనముకూడ నిట్టి పద్ధతినే యనుసరించియుండెను. లౌకిక కారణములచేత నానాశాస్త్రము లంతటితో నిలచిపోయినవి. ఏనాటి పరిస్థితులలో నేర్పడిన వానినో యిప్పటికికూడ ప్రమాణముగ నెంచుచున్నాము, కాని గడచిన రెండుశతాబ్దములలో లోకాభిప్రాయములు శాస్త్రపద్ధతులు మారిపోయినవి. మనము శాస్త్రప్రమాణముననుసరించి ప్రత్యక్షవిషయమును పరిశీలించుచుందుము. ఇది ప్రాచీనశాస్త్రపద్ధతి. ఇప్పుడు ప్రత్యక్షము ననుసరించి శాస్త్రప్రమాణము లేర్పడవలె ననుభావము కాలపరికలితమై ప్రకృతధర్మనిర్దిష్టమై యందరకు వ్యాపించియున్నది. మన కళాసమస్యలు నిజముగా ప్రాచ్యపాశ్చాత్యాదర్శముల సమాజవిరోధమున నేర్పడినవి కావు. ప్రత్యక్షమా? మనకు ప్రమాణము, శాబ్దసూత్రములా? ప్రమాణము అను సంశయమే యీ వివాదమునకు మూలమైనది. శాబ్దము ప్రమాణమనుటలో తద్రచయితల గొప్ప సంగీకరించవలసి వచ్చుచున్నది. కాని యీనాటి భావములు సర్వసమత్వమభిలషించునవై వస్తుతత్త్వాన్వేషకములై, యథార్థనిరూపణ కౌతుకంబున సర్వవిధములు స్వతంత్రించి నడచుచున్నవి. ఇది ప్రకృతి కాలధర్మము. ఈ ధర్మ మనుసరించి, పాశ్చాత్య విమర్శకు లాలంకారిక గ్రంథముల కట్టుబాటులను దెగనరికి కవిహృదయ మెఱుంగు వేడుకతో, వైదుష్యగర్వ మపన

యించుకొని, సహృదయులై సకలవాఙ్మయ విశేషముల జవిజూచి, యందలి ప్రత్యేకాంశముల గ్రహించి, యానందించుచున్నారు. పాశ్చాత్యవిమర్శనలు కృతులయొక్క రసవ్యాఖ్యానములై కావ్య సౌందర్యమును జెప్పుచున్నవి. ఇట్టి విమర్శనలు మనలో లేవనియే చెప్పవచ్చును. ఇప్పుడిప్పుడు మావాండ్లు రచించెడి విమర్శనములన్నియు పాశ్చాత్య[illegible] జదువుటవలన నలవడిన వైఖరులే! మన గ్రంథములు కొంచె మించుమించుగ లక్షణగ్రంథములని చెప్పవచ్చును. ఇట్టివి పాశ్చాత్యదేశములలో టెక్స్టుబుక్కులుగ బాలురచే జదువబడునేగాని, వాఙ్మయాలంకారభూతములగు స్వతంత్రకల్పనలుగ గౌరవమొందవు. వీటిని సంతరించి యున్నట్టి యందంపుతునకలను, మనోహరమగు వాక్యసరళిని, పొంగిలి నాటి వర్ణనలందు జేర్చుకొనవచ్చును. కానియంతకన్న వాటిని నిజస్వరూపమునందే ప్రకటించుటయుత్తమమనియు, న్యాయమని తలచినాను. ప్రత్యేక కావ్యనాటకసందర్భములగూర్చి పాశ్చాత్య విమర్శకులు, సంస్కృతాలంకారికులు, గావించిన ప్రసంగములను సంతరించుటవలన కళారసానుభవమందు మనకు వారివలన నేర్చుకొనవలసిన యంశములు తేటపడును.

భావవిచారణయందేమి, (ఈస్థెటిక్సు) రసవిచారణయందేమి, కవిత్వతత్త్వనిరూపణమందేమి, పాశ్చాత్యులు జగద్విశాలమైన దృష్టితో తమ స్వదేశ భాషాసాహిత్య సామ్యములను నవీనశాస్త్ర పద్ధతులతో, విపరీతమగు పరిశ్రమ లొనర్చియున్నారు. రాజ్యతంత్రమందును, ప్రకృతిరహస్యపరిశీలనమందును, యంత్రనిర్మాణమందును, ప్రయోగవిజ్ఞానమందును నెంతటిమహోన్నత క్రియాసిద్ధినొందిరో అంతటిపట్టుదలతో

మఱియు తెలుగున నాటకములు, కావ్యములు, చిత్రకళలు, విచిత్రనవ్యగతులలో విస్తరించు నిక్కాలమందున వాని మంచి చెడ్డలను యీ నగత్య మేర్పడుచున్నది. కళల రసభావములను గుర్తించి లోకుల కెఱుకపరచి విమర్శకసహాయ మొనర్చ వలసియున్నది. ఇదియును కళావిమర్శన మొక సాహితీ వ్యాపారముగ, పత్రికోపజీవనముగ, నేర్పడవలసియున్నది. ఇట్టి విమర్శనశిక్ష నొసంగుటకు నూతనపాత్రము లుపయోగించవచ్చును.

వైచక్షణ్యము, అలంకారగ్రంథముల జదువుటవలన నేర్పడదు. కాని సహజరసికత్వమును కొంతవరకు సంస్కరించి, విమర్శకభావ ప్రకటనానుకూలమగు పరిభాష నలవరచును. మహావిమర్శకుల పరసాభినందనముల జదువుటవలన కావ్యతుల్యములగు గద్య ప్రబంధముల వ్రాయనేర్తురు. కళా విమర్శన జేయుటకు సత్కావ్యరూపములను జక్కగ బరిశీలించి యనూనానందహితమగు, లవలేశములు ఆనందించెడి విప్పు చూపులతో, సహృదయతతో, వానిరసమును, భావమును గ్రహించుచుండవలెను. ఇంతకన్న ముఖ్యమైనదని మనకు గోచరించెడి ప్రకృతిని సూక్ష్మవివక్షుతతో పరిశీలించి జ్ఞాపకముంచుకొనవలెను. ఏమనిషికైనా పూర్తిగా తెలియగల విషయము తనజీవితమే, తన మనోవృత్తులే. వీనిని యెప్పటికప్పుడు యోగరూఢితో సాక్షిభావమున పరిశీలించుచుండవలెను. తన్ను దా విమర్శించనేర్చినవాడే లోకమును విమర్శింపగలుగును. రమ్యవిషయముల నవలోకించినపుడు రసానందమును నెమరవేయుచుండియు, విషయాంశముల జక్కగ ధారణజేసి తనకు యేపట్టున నే కారణములచే నొడలుప్పొంగెనో జక్కగ శోధించి చూడవలెను. రమ్య విషయములోని

విశేషముల నాదరించు బుద్ధి యుండవలెను. గాని తన యభిమాన లక్షణ సూత్రములను, తన రుచులను, ఆవేశింపనీయ కూడదు. తెల్లని కాంతమువలెనుండు నిర్మల చిత్తవృత్తితో రమ్య విషయముల నవలోకించి, వానిని తన లోకానుభవముతోను, ఆత్మ విమర్శనముతోను, జతపరచి చూచినయెడల, చక్కని విమర్శక వైఖరి యేర్పడును. ఇక నీభావముల వాఙ్మయమున ప్రస్తరించుటకు. ప్రసిద్ధ విమర్శకుల రచనలందు కొన్ని పోకడలు, కొంత పరిభాష, లభ్యమగును. ఇచ్చట గూడ భావ మేర్పడినచో పరిభాష తనంతట తానే యుబికి వచ్చును. పదవిహీనమైన భావము లేదు; పద సహాయమున గాని చింతించలేము. భగవద్ధ్యానమందు కూడ, నేతి విశేషణములు, అభావార్థక పదములు, భావ ప్రాధాన్యమున, స్థూల స్వరూపమున, డెందమున నిలచి, రూపులేని దేవుని రూపుగల వానిగ భావింప జేయుచున్నవి. అభావ విశేషణము కూడ భావార్థ పరిష్కృతతో చిత్తమున కనుభూతమగుచున్నది. అయినను, రమ్యముగ ప్రశస్త వాఙ్మయాంశముగ విమర్శనలు వ్రాయుటకు విఖ్యాత రసజ్ఞుల భావములు, పోకడలు, వృత్తులు కొంతవరకు మార్గదర్శులగుచున్నవి. నిసర్గ రసికులకు మా గ్రంథము లొనర్పగల సహాయ మేమియు లేదుగాని, కళా రసజ్ఞ జిజ్ఞాసులకు మాత్రమివి రసప్రశంసాసర్వస్వస్వరూపములుగ తోడ్పడునని యెంచుచున్నాము.

విమర్శక పారిజాతములో ముఖ్యముగా కావ్యమునకు సంబంధించి నంతవరకు పాశ్చాత్య మహనీయుల సామాన్యాభిప్రాయములు సంతరింప బడ్డవి. తరువాతి పొత్తమగు మానస కల్పవల్లిలో పాశ్చాత్యుల సైకాలజీ, (మానస శాస్త్రము)

మన సంస్కృత గ్రంథములందలి రసభావ విచారణయు, నాయికా నాయక స్వరూపములు, వివిధావస్థల యందలి మనోవృత్తులు విస్తరింపబడును. పారిజాతాంతమున వివిధాధ్యాయములలో ప్రశ్నింపబడిన యంశములకు నేనొసంగెడి ప్రత్యుత్తరములు నివేదించి యున్నాను. కొవ్వూరులో జరిగిన యాంధ్ర సారస్వత సభయందు నన్నాంధ్ర నవీనాంధ్ర వాఙ్మయ విమర్శకునిగ నియమించి యున్నారు. అట్టి పనికి గడంగుటకు పూర్వము కావ్యనాటక విషయములలో ప్రాచ్య పాశ్చాత్య విమర్శక పద్ధతు లన్నింటిని శ్రద్ధమై జదివి, తెనిగించి నేనేకాక యితరులుకూడ కళావిమర్శన మొనర్పగల సర్వాంగకళిత సమకూర్ప దలచి యీ పొత్తమును రచించి యున్నాను. దీని గూర్చుటలో నాట్యాంబుజ, నాట్యాశోక, కావ్యాంబుజాదుల రచించునపుడు వలె నా స్వకీయ ప్రతిభా విస్తారముగాని, రసానుభవము గాని, యుత్సాహావేశములు గాని, జతపడ లేదు. సార్థకముగ, యథార్థముగ విమర్శక మహర్షుల యభిప్రాయములను తెనిగించుట యందే, నా యోపిక విష్టమైనది. ఈ గ్రంథము లమ్మునని ఆశ లేదు. ఆంధ్రు లగపడి ప్రీతిమై జదివి యానందించి నన్నాశీర్వదింతురని నమ్మకము లేదు. నిఘంటువుల గూర్చు భాషాతత్వ పరిశోధకుల వలె, రాముని నమ్మి, భాషాసేవకు శక్తియుక్తు లర్పించి రసతత్వ వివరణ మొనర్చు చున్నాను. అచ్చు వారికందించి గ్రామాంతరముల దిరుగుచుండుటచే, నింద సంఖ్యాకములగు నచ్చుపొరబాటు లేర్పడి తప్పొప్పులపట్టి, పుస్తక పరిమాణమునే మించునంతటి వ్యవస్థ గలిగినది. దీని సైరించి, చదువరు లోపికతో గ్రహింతురు గాక! విమర్శా పంచకమున

కూర్పుటయందు నాకుంగల యుద్దేశ్యములనీ ప్రవేశవ్యాసమున వ్యక్తపరచి యున్నాను. నాతోడి యాంధ్రవాఙ్మయ శ్రేయఃకాములు నిష్పక్షపాతముగ, నిర్మొహమాటముగ, దీని పద్ధతులను పరిశీలించి తమకుదోచిన సలహా నొసంగినయెడల కృతజ్ఞతా పూర్వకంబుగ నందికొని, రాగల గ్రంధములలో జక్కబరచి రచింతును. నిష్కామకంబుగ నేనీయెడ సంకల్పించిన కార్యము నేనుద్దేశించు తెలుగు చదువరుల కుపయోగించిననే కదా? నా ప్రయాస సార్థకమగును? ఇందుకందరునూ వాక్సహాయ మొసంగి యీ విపుల ప్రయత్నమును కొనసాగింప వేడుచున్నాను. మిగతా అవకాశములన్నీ, ఆయురారోగ్య బలసంపత్తు లన్నింటినీ, హృదయస్థుడగు రామచంద్రుడే యనుగ్రహింప గలడు.

నాపుస్తకముల రచించుటలో నాకు సర్వదా తోడగుచు, నుత్సాహ పరచుచు, లేఖికా సహాయ మొనర్చిన మిత్రుల నామముల నిదివరకు బేర్కొనక యుండుట ఒక విశ్వాస విహీన కార్యమైనది. నాట్యాంబుజమును చల్లపల్లి రామచంద్రరావు ; నాట్యోత్పలమును విన్నకోట గజపతికామయ్యా ; విమర్శక పారిజాతమును నాట్యాశోకమును సీతంరాజు మాచిరాజు అను బాలురు నా యుపన్యాసరణి ననుసరించి, పొందికగ వ్రాసిపెట్టినందుకు, నా హృదయ పూర్వకమైన సంతోషమును, ఆశీర్వచనములను వారల కెరుక పరచు చున్నాను. రచయితబుద్ధి వైశద్య మొక్కటియే కాక వ్రాయసి యొక్క చేతి చలువకూడ సత్వర గ్రంధాభి గమనమునకు హేతువగునని మన్నించక తీరదు.

పురాణం సూరిశాస్త్రి.

# విషయ సూచిక.


| | | | |
|---|---|---|---|
| ప్రవేశము | ... | ... | i—xi |
| యూరపు చరిత్రము | ... | ... | 1—16 |
| విమర్శక మహర్షులు | ... | .... | 17—27 |
| విమర్శన తత్త్వము | .... | .... | 28—71 |
| వాఙ్మయ స్వరూపము | .... | .... | 72—97 |
| కావ్య ప్రశంస | .... | .... | 98—196 |
| కళా రహస్యము | .... | .... | 197—260 |
| సమన్వయము | ... | ... | 261—286 |

# యూరపురాజ్యముల
# చరిత్రాంశములు.

యూరపులో నొక్కొక కాలమందు యొక్కొక దేశము సామ్రాజ్యవిభూతినొంది, కావ్యశిల్పాది సత్కళల, నాదరించి కొండొక కాలములో వాసికెక్కినను. ఆ భూఖండమందలి కళాచరిత్రము, చెట్టువలె, నొక్క మూలమునుండి మొలచి పరస్పరసంబంధ మొప్పారు శాఖోపశాఖలుగ పరిణమించినది. మాననీయమగు సాహిత్యవికాస ముదయించినది మొదలు సమకాలిక చారిత్రమును, అప్పటిప్రజల నిత్యజీవిత పద్ధతులను వర్ణించు, యితిహాసములుకూడ నేర్పడినవి. అందుచేత కళా పరిణామ సోపానములు చక్కగ బరిశీలింపు అవకాశములు, పాశ్చాత్య చరిత్రమున దొరుకుచున్నవి. మానవ మానసము అన్నితావుల నొకేవిధముగ బరిణమించును గాన, సునిశ్చయ మగు పాశ్చాత్య చరితార్థముల బరికించి వానివెలుగున చరిత్రలు లభింపని ప్రాచ్యదేశముల కళాపరిణామ మూహించు తార్కికసాధనము లేర్పరచుకొనవచ్చును.

ఆర్యులు తొలుదొల్త ఆశ్యాఖండపు పశ్చిమోత్తర భూములందు నివసించి, పశుగ్రాస మన్వేషించుచు, మొత్తంబులై పలుమారు పశ్చిమమున కరిగి యూరపులోని వివిధ ప్రాంతములందు నివాస మేర్పరచుకొనిరి. ప్రవాససంచలన తరంగములు B.C.3300 ప్రాంతముల నారంభించినది. ఇందులో జర్మను, ఫ్రెంచి, ఆంగ్లేయ జాతులకు మూలపురుషులగు కెల్టుజాతీయులు మునుమొదలు వెడలి, బాల్టికు సముద్ర ప్రాంతముల నావాస మేర్పరచుకొనిరి. తరువాత ట్యూటోనిక్ జాతివారు, యూరపులోని మధ్యభాగముల నాక్రమించిరి. పిమ్మట రష్యాప్రజల పెద్దలగు స్లావోనిక్కు జాతివారు, కాస్పియను సముద్రమున కుత్తరముగ వలసవిడసిరి అటుపిమ్మట మధ్యధరాసముద్రపు రమణీయభూములలో నివసించిన యవన రోమకజాతు లరుదెంచిరి. ఈజాతులన్నియు ఆర్యకుటుంబమునకుజెంది, ఆశ్యానుండి వేర్వేరు కాలములలో పశ్చిమాభిముఖులై జనినవారలే. ఆకాలమున ఆర్యుల నాగరికప్రభావము ఆశ్యాఖండమందుం గ్రమవృద్ధి నొందుచుండెను. ఏజాతి మొదలెప్పుడు వెడలిరో అప్పటివరకు, పరిణమించిన ఆర్యనాగరిక సాంప్రదాయములను, విజ్ఞానమును వారలు గొనిపోవుచుండిరి. ఆవల తమ వలసభూములజేరి యచ్చటి శీతోష్ణస్థితిని, వృత్తివ్యాపారములను, దేశపరిస్థితులను, అనుసరించిన ప్రత్యేకనాగరిక వికాసమును పొందుచు, అచ్చటచ్చటి స్థితిగతుల కనుకూలమగు శారీరరూప విపర్యయమును కూడ ననుభవించుచు, కాలపరిణామములలో తొల్లిటి యార్యులకెంతయో భిన్నముగ దోచునట్లు మారుచుండిరి. ఆర్యనాగరిక నిలయము

ఆశియాఖండ మయినందున, వీరి విజ్ఞానము కాలక్రమమున నభివృద్ధి నొందినందున, వీరిలోనుండి గుట్టతుదకు చీలి వెళ్ళిన యవనరోమకజాతులు అంతకుముందు వెళ్ళిన కెల్టుస్లెవోనిక్ జాతులకన్న యెక్కువ పరిశత్వమొందిన ఆర్యసంప్రదాయముల గైకొనియుండిరి వీరు నివసించిన భూమధ్యసాగర ప్రాంతములు, అప్పటికి మహోన్నతవైభవ మనుభవించుచు, సకల కళాపరిజ్ఞానమున విపరీతసిద్ధినొందిన యీజిప్టు పారసీక దేశములకు అత్యంతసామీప్యమున నుండెను. అదిగాక వీరునివసించిన భూభాగము ఢక్కిలి యందమై సుఖప్రదమై, రూపవికాసమునకును, మానస పరిపాకమునకు అనుకూలముగ నుండెను. యూరపులోని నాగరికతరంగిణి, కళావిటపిమూలములు యవనభూములయం దంకురించినవి.

B.C. 600 ల సంవత్సరములకు యీజిప్టు, అస్సీరియా, మున్నగు సామ్రాజ్యముల ప్రాభవ మంతరించి, పారశీకుల రాజ్యోన్నతి వెలుగసాగెను. వీరి కళానైపుణ్య మెంచదగినను పరిపాలనరీతులు ప్రజాస్వాతంత్ర్యమునకు విరోధముగ నుండెను. వీరు B.C. 490 లో యవనపట్టణముల జయింపసమకట్టిరి. యవనులు గ్రీసుదేశములోని యాతెన్సు, స్పార్టా కొరింతు మున్నగు పట్టణములందు సర్వస్వతంత్రముగు స్థానిక పరిపాలన మేర్పరచుకొని చక్కని బ్రహ్మచర్యమును సలుపుచు, సుఖజీవన మొనర్చుచుండిరి. కొన్ని యవనపట్టణములు ఆశియాఖండము నంటియుండెను. వీనిలో శిల్పాదికళలు మున్ముందు వికసించినవి. యవనవాల్మీకి యగు హోమరు మహాకవి B.C. 1000 ప్రాంతముల సీసగరములకును స్పార్టా

నగరమునకునూ, జరిగిన కాంతాపహరణ పాపోద్ధూత సమ రారంభమును వర్ణించి పాశ్చాత్యుల యాదికావ్య మేర్పర చెను. పారశీకులు B.C. 490 లో గ్రీసుదేశపు యవనపట్టణ ములు జయింప దాడివెడలినపుడు ఆపట్టణము లేకమై స్వాతం త్ర్య సంరక్షణార్థము పారశీకుల నెదుర్కొని యోడించిరి. అప్పటినుండి సుమారు 200 సంవత్సరములు యవనదేశము నాగరిక నిలయమై నిరుపమానమగు శిల్పిచాతుర్యమును వెల్లగించి, మహాకవుల కాకరమై తత్త్వజ్ఞుల పుట్టినిల్లయి స్వతం త్రభావోద్దీపితమగు మహోపన్యాసముల గద్యఘోషకు యులికిపడుచు, పాశ్చాత్య నాగరికతకు సకలవిషయములందు మాతృకల గూర్చుచు, జెన్నొందుండెను. యవనపత్తములు స్వాతంత్ర్య మనుభవించిన కాలములో B.C. 432 మొదలు 400 వరకు పెరిక్లీసులను మహామహుని శాంతిపాలనములో యవనుల సారస్వత మహోదయము యేర్పడెను. భువన ప్రసిద్ధులైన యీస్కిలసు సోఫోక్లీజు మహాకవులు, ఆరిస్టాటులు ప్లేటో భట్టారకులు, సాక్రటీసు తత్త్వజ్ఞుడు ఫిడియసు మున్నగు శిల్పకులు యీతని పోష్యవర్గమున జేరి భూలోకమందెచ్చ టనూ యెన్నడును గానరాని కళావైభవము సాహితీసామ్రా జ్యము నేర్పరచి నవనాగరిక బీజముల బాదుగొల్పిరి.

యవనులు పారశీకులజయించి నిండారుజాతీయభావము లతో నుప్పొంగుకాలమున వారి కళావిజృంభణమేర్పడెను. అటుల యవనపత్తనములు పరస్పరవిరోధమున, B.C. 350 ప్రాంతముల, మాసిడనురాజగు ఫిలిప్పున కాధీనమై యావల వాని కుమారుడగు అలెక్జాండరుసార్వభౌముని చేపరిపాలింప

బడినవి. అలెగ్జాండరు ప్రాచ్యదిగ్విజయమూహించి పాటలీపుత్రమువరకువచ్చి ప్రాచ్యవిజ్ఞానసాధనముల నశేషముగ యవనసీమలకు గొనిపోయెను. B.C. 160 లో యవనదేశము రోమకుల యాధీనమున చేరినది. రోమకుల రాజ్యసంపాదకప్రభావమునకు లోబడినను తమవిజేతలను నాగరికసారస్వత వైభవముచే మెప్పించుచుండిరి. రోమకుల నరసజీవనమంతయు యవనులకళాతత్వబోధనమువలన నేర్పడినది.

ఇటలీదేశమందు B. C. 700ల ప్రాంతముల నొకచిన్న పట్టణముగనుండిన రోమునగరము క్రమముగ నిటలీదేశమంతయు నాక్రమించుకొని B. C. 218 లో అప్పటికిని నిరుపమవణిగ్వైభవమున నలరారు కార్తేజిపత్తనపు మహాసేనాని హానిబాలుని నోడించి స్పెయిను మున్నగు దేశముల నాక్రమించుకొని విజయసంతోషమున దెప్పరిల్లుచుండెను. రోమకులు శిల్పాదిలలితకళలందు మూకభావమువహించినను, దేశాభిమానము, శీలశౌర్యాదులు, స్వార్థత్యాగము, దయాసత్యాది సద్గుణములు రాజ్యధూర్వహణ సామర్థ్యము చమూనేతృత్వము ధైర్యస్థైర్యములు మున్నగుగుణసమృద్ధిచే క్రమముగ నీజిప్టు మున్నగు భూమధ్యసాగర ప్రాంతములనెల్ల జయించి యవనులవలన శిల్పాదిలలితకళలభ్యసించి యుత్తరమున నింగ్లాండు వరకునుగల యూరపునంతను స్వాధీనపరచుకొనిరి. వీరు జయించిన భూభాగములకు స్థానికపరిపాలనాధికారమొసంగుచు వారి మతస్వాతంత్ర్యమును గౌరవించుచు రోమకవిజ్ఞానమును అప్పటికి అనాగరకమైయున్న యూరపునందు నెలకొల్పి చక్కని కట్టుదిట్టములతో ప్రభుత్వమొనరించుచుండిరి. రోమకు

కుల సామ్రాజ్య పరిణామము సీజరుచక్రవర్తి కాలములోనూ అతనిమేనల్లుడగు అగస్టసుకాలములో నేర్పడినది. అప్పుడే రోమకుల మహాకవులుకూడ నివసించుచుండిరి. రోమకపరిపాలనమందుజేరిన యూదుదేశములో నేసుక్రీస్తుజనియించి నవ్యమత సూత్రముల వ్యాపింపజేసెను. ఇవికాలక్రమమున రోమకచక్రవర్తులచే నంగీకరింపబడినవి. వీరిమతాచార్యులు తమప్రభుత్వములోచేరిన భూభాగమందు క్రైస్తవమతాలయముల నేర్పరచి రోమకపట్టణమందు ప్రధానమఠ మేర్పరచిరి. ఇంతలో రోమకులు విత్తభారమున విషయలంపటులై తొల్లిటి సద్గుణంబుల మరచి మహాపాపముల నొడిగట్టుచు కాలయాపనమొనర్చుచుండిరి. వీరిరాజ్యమతి విస్తీర్ణమగుటచే, రోమునందొకరాజధానిని కాన్‌స్టాంటునోపులలో మరియొకరాజధానిని, యేర్పరచుకొనిరి. అచ్చటకూడ యవనరోమకవిద్యలు విజ్ఞాన సాధనములు పెంపొందుచుండెను. రోము పట్టణములోని రోమకులు విషయలోలురై నిర్వీర్యులై యుండుతరి A. D 490 లో నుత్తరపుమోటుజాతులు దాడివచ్చి రోముపట్టణమును గడలించి కొల్లపెట్టి రోమకుల సామ్రాజ్యమంతరింపజేసిరి. ఇట్లు పశ్చిమరోమకుల లౌకికప్రభుత్వ మంతరించినను మతాధిపత్యమింకను రోమునగరమందు సుస్థాపితమై వెలుగొందుచుండెను. ఉత్తరదేశముల అనాగరికజాతులు కాలక్రమమున క్రైస్తవమత మవలంబించినకొలది రోమకమతాధిపుల ప్రాభవమెక్కువగుచుండెను. ఈరీతిగ 16 వ శతాబ్దమువరకు రోమకమతాధిపుడు యూరపులోని లౌకికమతసాంఘిక జీవనము శాసించుచు నొకవిధముగ యూరపులోని రాజులందరిపై

యధికారిగ నుండెను. కాని రోమకశాదివిజ్ఞానమున కాలవాల ముగనుండు మహాన్నతితప్పి పోయినది.

A. D, 600 లతో లాటినుభాషయందు స్వతంత్రముగ వ్రాసెడి పెద్దతెలువులు గతించినవి.

A. D. 6 వ శతాబ్దము మొదలు క్రైస్తవ మతసంస్కార మేర్పడిన 16 వ శతాబ్దమువరకు యూరపులో నొక విధమగు మూఢతమిస్రము వ్యాపించి యుండెను. రోము పడి పోయినతరువాత యూరపులోని యనాగరికజాతులు క్రమముగ క్రైస్తవ మతమవలంబించుచు స్పెయిను ఫ్రాంసు ఆస్ట్రియా ఇంగ్లాండు దేశములందు సుస్థిరసామ్రాజ్యపీఠముల నేర్పరచ యత్నించుచుండెను. ఒక విధమగు నధికారపరంపర చక్రవర్తి మొదలు రహితువరకును యేర్పడి లౌకికవిషయములందు భక్తిపూర్వకమగు సేవాచారములు యేర్పడినవి. మతవిషయములందుకూడ నిటులనే సర్వాధికారము రోమకమటాధిపునియందిమిడి ప్రజాస్వాతంత్ర్యమును బంధించివైచెను. యూరపంతయు నల్లకల్లోలముగ నుండిన ఆకాలములో తమ లౌకికాధికారమును ప్రజలపై బలపత్తరముగ శాసించుకొరకు యూరపులోని చక్రవర్తులు మతాచార్యుల పరమాధికారమును అంగీకరించి వారివలనకుబలమునుపయోగించుకొనుచుండిరి. ఈ సందర్భము స్వతంత్రభావవికాసమున కెంతయు నాటంకముగ బరిణమించినది? విద్వాంసులన్నియు మతాచార్యుల యాధీనమున నుండి జనసామాన్య మజ్ఞానతమిస్రమున జిక్కియుండిరి.

ఇంతలో అరేబియా దేశమున మహమ్మదీయ ప్రబోధము లుదయించి మూఢుల జయించియైనా, శిక్షించియైనా,

సవ్యమతావలంబకుల గావించి రక్షింపవలయుననెడి యీదేశ మందుకొని మహమ్మదీయ వీరకేసరులు, మతవ్యాపకముద్దేశించి నలుదెసల దిగ్విజయ మారంభించిరి. వీరు యేసు క్రీస్తు జన్మించిన పాలెస్టీను పట్టణమును వశపరచుకొన యత్నించుచుండిరి. భూమధ్య సాగరసామీప్యమున నున్న ఆసియా ఆఫ్రికా ఖండభాగముల నాక్రమించి స్పెయిను దేశమును జయించి యచ్చట తమ ప్రభావమును నిలువబెట్టిరి. వీరి దాడివలన క్రైస్తవమతంబునకు మహోపద్రవ మేర్పడెను. అరబ్బుల సంపర్కమున ప్రాచ్యదేశముల విజ్ఞాన మొకింత, స్పెయినుమార్గమున యూరపులో ప్రవేశించినది. పాలెస్టైనును, ప్రాచ్యరోమక రాజధానియగు కానిస్టాంటు నోపిలును, వశపరచుకొని క్రైస్తవ మతమును, తుదముట్టింప దుముకుచుండిన తురుష్క చమూతరంగముల నడ్డగించుటకు యూరపులోని రాజులందరు తమ యనుచరుల గూర్చుకొని ప్రాచ్య దేశములందు, మతసంరక్షక సమరారంభముల నుద్యమించిరి. ఇందు కేర్పడిన రాకపోకలచే ప్రజల ప్రపంచజ్ఞాన మొకింత పెరుగుచుండెను. ఇంతలో యూరపునం దచ్చటచ్చట ప్రతిభావిరాజితులగు చక్రవర్తులు కొన్ని విద్యాలయముల నెలకొల్పుచుండిరి. వెనీసుమున్నగు పత్తనములందు నౌకావ్యాపారమేర్పడి విదేశములకరిగి వింతల జూచివచ్చెడి విజ్ఞాన వివర్ధక మార్గము లేర్పడినవి. యూరపులో మత లౌకికవిషయములందు సంపూర్ణ శాసకప్రభావ మొప్పియుండి ప్రజాప్రభువుల భక్తిసమర్పిత ధనరాసులచే నైశ్వర్యవంతులై వెలుగుచుండి

న, మతాచార్యులు మానవసైజమగు దుర్విషయ దురాశా సంగముల జిక్కుకొని నీతిబాహ్యులై క్రైస్తవాదర్శములు నైవముఅని నీచాచారముల దేలుచుండిరి. ఇట్టి మతాచార్యుల పట్ల యూరపులోని ప్రజలకును ప్రభువులకును ద్వేషగింపు గలుగుచుండెను. ఇట్టిస్థితిలో కాంస్టాంటినోపులు తురుష్కులపాలబడి యచ్చటి క్రైస్తవ సంస్థాపనలు విద్యాలయములు మంటగలసినవి. అచ్చటి మహోపాధ్యాయులు తమచేత జిక్కిన యవనరోమక గ్రంథజాలమును గైకొని యవనవగు దేశములకు దరలివచ్చి యచ్చటచ్చట విద్యాలయములేర్పరచి, నిక్కమగు తొంటిచదువుల విరజిమ్ముచుండిరి. వీరి ప్రభావమునను, వర్తకవ్యాపారములవలన ధనవంతులై లలితకళాపోషకవృత్తి మనలంబించిన ధనాఢ్యుల ప్రాపకమునను, యూరపులో ప్రాచీనవిద్యల నుద్ధరింపు మహోద్యమ మేర్పడినది. దీని రినేసాన్సు అందురు. అంతకుపూర్వము యూరపులోని సమస్తదేశములందు ఆయాజాతుల వీరకథలను దెలుపుచు పల్నాటి వీరచరితము బొబ్బిలిపాట మున్నగు సారస్వతరూపములను బోలెడి జాతీయవీరసారస్వతము ఆయాజాతుల వాడుకభాషలో రచియింపబడుచుండెను. రెనేసాన్సు మొదలు మరల యవనరోమక మహాకవుల కావ్యలక్షణములు స్వతంత్ర తత్త్వాన్వేషణము అనుసరించి లక్షణనిబద్ధమగు కావ్యములను గ్రంథములను లాటినుభాషలోను, దేశభాషలందును రచియింప మొదలిడిరి. రినేసెన్సు ప్రభావమున నంకురించిన నవ్యకళావికాస మిటలీదేశమున డాంటీ, పెట్రార్కు, బొకాసియో మహాకవుల క్రొత్త పోకడల

దును, డావిన్సి, రాఫేల్, మైకెలుఆంజిలో మున్నగు శిల్పకుల యపూర్వ చిత్రవిరచనములందును పరిణామ మున్నరూపముల దాల్చి యూరపులోని నవీనకళాదర్శముల నేర్పరచినది. యవన వ్యాఖ్యానములయందు నిజసత్వమున భాసిల్లు క్రైస్తవాదర్శములు భావస్వాతంత్ర్యము, జర్మన్ విద్యాలయములయందు క్రొత్త రుచు లందుకొనుచుండెను. ఇటలీ యూరపునకు కళాదర్శముల నందించుచుండ జర్మనీ, భావ స్వాతంత్రమున కాటపట్టై రోమకమతాచార్యులచే బహిష్కరింప బడు క్రైస్తవాచారముల దెగటార్చి యేసుక్రీస్తువచించిన నిర్మలసదోభధనక్రియముల నెలకొల్పు పరిస్థితు లేర్పరచుచుండెను.

ఇంతలో రోమకమతాధిపులు ఆష్ట్రియా జర్మను దేశముల బాలించు రాజులతో వైరసంబంధమున నలిగి వారల బహిష్కరించి యిడుముల గుడుపుచుండిరి. తమమతనైతిక జీవనము నీచగతుల భంగపడి ప్రజాగౌరవముగోల్పడుచుండెను. యెట్లైనను తమ లౌకికమతాధికారముల నిలుపుకొనెడి పట్టుదల రోమకమతాచార్యులను బీడించుచుండెను.

స్పైను పోర్చుగల్ దేశీయులు వెనీసుపట్టణము నౌకా వ్యాపారమున ప్రాచ్యదేశములతో వ్యవహరించి యనుభవించుచుండిన ద్రవ్యలాభమును సంగ్రహింప యత్నించుచుండెను. వెనీసువర్తకులు భూమధ్యసాగరమును దాటి నేలబాటలో ఆరేబియా పారసీకదేశముల నధిగమించి పారసీకరేవులలో పడవలెక్కి గోవా, కల్లికోట, బ్రోబందరు కరాచీ

మున్నగు రేవులకు సరుకులఁగొని తెచ్చుచుండిరి. వారు హైం
దవ రాజ్యస్థానముల మహోన్నతవిభూతి నరసి వింతలగు
భాగ్యగాథలను యూరపులో వ్యాపింపజేసిరి. ప్రాచ్యవ్యా
పారమున లాభమొందెడి యాశ లెల్లరకును పులకరించినవి.
నేలబాట తురుష్కుల యాధీనమున దుర్గమమై యుండుకతన
హిందూదేశమునకు సాగరమార్గ మన్వేషించు అవసరమేర్ప
డెను. ఈ ప్రయత్నములో స్పైనునావికులు దారి తప్పి
యమెరికాభూముల జేరి యచ్చట విపులైశ్వర్య పూరితమగు
వలస రాజ్యముల సంపాదించుకొనిరి. ఆవల వీరలే హిందూ
దేశమునకు సాగరమార్గమును కూడ తెలిసికొనిరి. ఇవ్విధ
మున నధికసంపన్నులై జెలువొందుచుండిన స్పైను దేశీయులు
యూరపునెల్ల జయించి స్వాధీనపరచుకొను మహోద్యమ
మారంభించిరి. వీరిరాజగు ఫిలిప్ వారసత్వమున ఫ్రెంచి
దేశమునకుకూడ రాజుగ నేర్పడెను. రోమకమతాచార్యులు
వీని లౌకికబల మపేక్షించిరి. మతాచార్యుల ప్రభావసహా
యము ఫిలిప్ ఆశించెను. వీరిరువురి నిరంకుశాధికార ప్రతి
ష్ఠాపనారంభములు యూరపులోని శాంతిజీవనమునకును భావ
స్వాతంత్ర్యమునకును విరోధముగ నాచరించెను.

జర్మనీయుత్తర భాగమున కొన్ని పత్తనములు నౌకా
వ్యాపారమున ధనమార్జించి రినైసెన్సు విద్యావ్యాపనముచే
విశుద్ధక్రైస్తవాదర్శంబులను గుర్తెరిగి భావస్వాతంత్ర్య మపే
క్షించుచుండినవి. ఈపత్తనములు రోమకులకండ్లకు కారము
వలె నుండెను. ఫిలిప్ వీనిని జయింప నుద్దేశించుచుండెను.
ఇంతలో లూధరు జర్మనీయందు 1520లో రోమకాచారములకు

భిన్నముగ క్రైస్తవమత సంస్కరణోద్యమము ఆరంభించెను.

ఇంగ్లాండు చిరకాలమునుండి ఫ్రెంచిరాజులతో బోరాడి మున్నీటి నడుమనుండెడి ద్వీపమగుటచే తన స్వాతంత్ర్యమును నిలుపుకొనగలిగెను. కాని ఫ్రెంచివారితోను వారు చేపట్టిన రోమకమతముతోను సంబంధము విడిపించుకొనవలెననెడి కోరిక ఆంగ్లేయులకు పెల్లుబ్బుచుండెను. అష్టమ హెన్రీ రాజ్యకాలములో, 1545 లో ఊల్సీయను పురోహితమంత్రి సత్తముని యాదేశమున నింగ్లాండు రోమకమతమును బహిష్కరించి లూథరు యేర్పరచిన సంస్కరణపద్ధతు లవలంబించెను. హెన్రీ తరువాత కొంతకాలమునకు ఎలిజబెత్తు ఆంగ్లేయుల రాణియై నేర్పొప్ప బాలించుచుండెను. ఈమెకాలములో నింగ్లాండు దేశపు నావికులు భూప్రదక్షిణ మొనర్చుచు నాంగ్లసామ్రాజ్య విస్తరణ సహాదర్శములతో మాతృదేశమందపారమగు ప్రేమతో స్వార్థత్యాగ సదాదర్శములతో మెలగుచుండిరి.

స్పైనురాజగు ఫిలిప్పుకాలమున వారి దేశమందు పెక్కు మహాకవు లుద్భవించి చిత్రకారులు వింత తెలివుల జిత్రించి వాని యాస్థానమును కళాపీఠముగ నొనర్చిరి. ఫిలిపు జర్మను ఇంగ్లాండు దేశముల పదమడంప సమకట్టి దాడివెడలెను. వీనిదుండగము ఆంగ్లనావికుల శౌర్యోత్సాహమున నడుగంటినది. అంతటితో స్పైనురాజ్యపు మహోన్నతి యస్తమించి ఇంగ్లాండు ఫ్రెంచిదేశముల వైభవప్రకాశ మేర్పడెను.

ఎలిజబెత్తుకాలములో ఇంగ్లాండునందు విపరీతమగు పారస్వతాభివృద్ధిజరుగుచుండెను. తరువాత ఇంగ్లాండులో

స్వకీయమగుసారస్వతవిన్యాసమున కవకాశములు కొంతతగ్గినవి. ఇప్పట్టున ఫ్రాంసుదేశము పదునాల్గవలూయీ ప్రభుత్వములో దిగంతాక్రాంత రాజ్యవైభవ మొప్పుచు, నాట్యాదిసత్కళల యావాసమై, బరగుచుండెను. ప్రెంచికవులు వేదాంతులు చిత్రకారులు, విమర్శకులు యూరపునకు కళాదర్శముల గూర్చుచుండిరి. 14 వలూయీ అనేక దండయాత్రల గావించి రోమకమతాచార్యుల ప్రాపక మనుభవించుచు విచ్చలవిడిగ ధనవ్యయము చేయుచుండెను. వీనియాచారమే తరువాతి ఫరాసుచక్రవర్తు లనుసరించిరి. కాని యూరపులో జర్మనీ యందు ఫ్రెడరిక్కు, స్వీడనులో 12 వ చార్లెసు మొదలగు రాజులుదయించి ప్రతిఘటించుటచే ఫరాసుసైన్యములు జయ మొంద జాలకుండెను. ఇంటివద్ద దులాబాఖర్చు కూత్రము మితిమీరుచుండెను. ఫ్రెంసు దేశములోని ప్రజలు రాజ సౌఖ్యములకు వలయు సుంకము లర్పించుకొన జాలకుండిరి. జర్మనీ, యింగ్లండు, ఫ్రాన్సు, యిటలీ మున్నగు దేశములలో శాస్త్రజ్ఞులు ప్రకృతి శాస్త్రరహస్యము లారసి రాజకీయమత సాంఘిక సిద్ధాంతములను లోతుగ బరిశీలించి సంఘమర్యాదల బోర్లదోయు క్రొత్తసిద్ధాంతముల గావింపుచుండిరి. మతా చార్యుల ప్రవర్తనయు దుస్సహముగ నుండెను. ఇట్టిపరి స్థితులలో ఫ్రెంచిదేశమున పెద్దతిరుగుబాటు జరిగి రాజును తొలగించి 1787 లో ప్రజాస్వామ్యమేర్పరచిరి.

ఇంగ్లాండులో రెండవ చార్లెసుసింహాసన మెక్కినతరు వాత కొంతకాలము ఫరాసునాగరిక లక్షణము లనుసరించి సారస్వత మభివృద్ధి నొందుచుండెను. మరియు యువనరోహ్స్లే

మహాకవుల కావ్యాదర్శములు లక్షణనిబంధనములు ఆనీ రాజ్ఞ పరిపాలనాంతమువరకు ఇగ్లాండులో రేగుచుండెను. తరువాత ఆంగ్లేయుల విదేశ రాజ్య సంపాదన ప్రయత్నములు విస్తరించుచు అప్పటికి విపులైశ్వర్య విరాజితులగు ఫ్రెంచివారితో సమర సంఘటన మేర్పడెను. ఆంగ్లేయుల రాజ్యతంత్రము విజయప్రసూనముల దాల్పుటయు పరాసుప్రాభవ మంతరించుటయు భూమండలమున జరుగుచుండెను. మూడవజార్జి పాలించు ఇంగ్లాండునందు మహామేధావులగు వీరులు కవులు వ్యవహర్తలు గుమిగూడి యుండిరి. వీరు పరాసుదేశమందుదయించుచుండిన భావప్రభాతము నందికొనియు కావ్యశాస్త్రాదులందు భావస్వాతంత్ర్య మెక్కువగ నుపయోగించియు స్వదేశాభివృద్ధికై పాటుబడుచుండిరి. మూడవ జార్జి కాలములో యింగాండునందు సంపూర్ణమగు సారస్వతవికాస మేర్పడినది. అమెరికా వలసరాజ్యము స్వాతంత్ర్యమూనినను ఆంగ్లేయులవిదేశ రాజ్యభారము క్రమముగ విస్తరించుచుండెను.

ఫ్రాంసులో ప్రజానాయకుడై జగదేకవీరుడై యకుంఠిత ప్రతిభాసమర్థుడై, లోకములోని తెలివంతయు లోకములోనిబలమంతయు తనయందే అవతరించినట్లు వెలుగొందిన నెపోలియన్‌చక్రవర్తి కొంతకాలము, పరాసుసామ్రాజ్య మతిశయింపజేసెను. కాని కాలప్రవృత్తులు సకలదేశములందు స్వాతంత్ర్యవాంఛలంకురింపజేయుచుండెను. నెపోలియ నుల్కాప్రభావమున చారిత్రపథంబున దేజరిల్లి యందరికలసుడై 1814 లో, వాటర్లూరణభూమియందు జర్మను, ఆంగ్లసైన్యములచే నోడింపబడెను.

నెపోలియన్ పతనాంతరము యూరపులో నవ్యస్వాతంత్రవిలసనము లేర్పడి ప్రతిజాతికిని ప్రత్యేకరాష్ట్రముండెడి కట్టుదిట్టములుగావింపబడెను. 19 వ శతాబ్దమందు యూరపులోని వివిధజాతులవారు తమజాతీయసత్వముల వికసింపజేసుకొనుచు, వర్తకవ్యాపారాదులందు మిక్కిలి భాగ్యవంతులై ప్రకృతిశాస్త్రములను, కళలను, పరిశ్రమలను పలుతెరంగుల విస్తరించుకొనియున్నారు. అంతకుముందు యొకొక్కకాలములో నొక్కొకదేశమందు విజయపరిస్థితుల కనుకూలముగ చక్రవర్తులపోషణప్రాపకములచే లలితకళ లభివృద్ధిజెందుచుండెను. కళావనిత లీలాభినయ మొనర్పదొడగసాగెను. ఈశతాబ్దపు మొదటిసగములో కావ్యకల్పన మెక్కువజరుగుచుండెను. రెండవసగములో ప్రకృతిశాస్త్రములు తత్త్వపరిశోధము వాసికెక్కినవి. యూరపు సమస్తనాగరికసందర్భములందు అపూర్వమగు నభివృద్ధిపొందుచుండెను. ప్రాచీననాగరికనిలయములగు శిథిలముల బరీక్షించి ప్రాచ్యదేశముల చరిత్రలు, కళలు, భాషలు శోధించి ప్రాచ్యపాశ్చాత్యసభ్యతలకుండు సంబంధములు విచారింపబడినవి.

20 వ శతాబ్దములో జర్మనుయుద్ధ మారంభమైనది. దాని పర్యవసానముగ పాశ్చాత్యదేశముల సుఖశాంతిజీవనము తొట్రుపడినది. లోకమాన్యులగు కవి పుంగవులు కానరారు. అయినను నాట్యాదిసమస్తకళలు నవ్యవైఖరుల దినదినాభివృద్ధిని గాంచుచునేయున్నవి. పాశ్చాత్యులు కావ్యచిత్రాదిసత్కళలందు ప్రాచ్యాదర్శముల నెక్కుడు ప్రవేశపెట్టుచున్నారు.

పైవివరణమువలన యూరోపులోని సారస్వతవికాసము B.C. 500-200 యవనసీమలందును, B.C. 200. A.D. 200 రోమక పరిపాలనమందును, 14, 15, 16 శతాబ్దములలో యిటలీయందును, 16, 17 శతాబ్దములలో స్పెయినునందును, 17, 18 లలో ఫ్రాన్సు దేశమందును 16, 17, 18 లలో ఇంగ్లాండునందును ప్రత్యేక వికాసమొందినటుల గాన్పించును. ఆయాదేశముల లౌకికవిజయ మాధారపరచుకొని సామ్రాజ్యవైభవమనుభవించు వేళలందు, ప్రజలమానసముప్పొంగు సందర్భములందు ఆయాదేశముల ప్రత్యేకకళా వికాసమేర్పడినది. ప్రాచీనవిద్యా సంప్రదాయము లడగంటిన వేయి సంవత్సరములలో ఆజాతుల వీరచరిత్ర కావ్యగీతములు అంకురించినవి. మరల విద్యాభివృద్ధితో ప్రాచీన లక్షణనిబంధన లేర్పడుచు వచ్చినవి.

ప్రాచీన కావ్యములందగుపడు లక్షణమర్యాదల నంగీకరించుటయు, ప్రతిభావంతులగు మహాపురుషు లుదయించి నిబంధనల ద్రుంచి స్వతంత్రించుటయు, గమ్మరనవ్యలక్షణము లేర్పడుటయు,—లౌకిక సాంఘిక జీవనమునందేకాక, సారస్వతవికాసమందున కూడ గాననగు చక్రనేమిక్రమముబయియున్నది. స్వాతంత్ర్యము, నిబంధనము, ఈరెండు విరోధతత్వములే మానవచరిత్ర వికాసమునకు విశాలకారణములై యున్నవి.

సుధర్మ ముద్రాలయము, బందరు.

# విమర్శక మహర్షులు.

పాశ్చాత్యుల సారస్వతరూపము లన్నియు ప్రాచీన యవన నాగరిక మహద్దశలో నుదయించి కాలక్రమమున యూరపులోని వివిధదేశకాలముల అవస్థాభేదమున బలుతెరంగుల విస్తరించియున్నవి. కావ్యము, నాటకము, వేదాంతము, చరిత్రము మున్నగు వాఙ్మయవిశేషముల పాదుగ బరిఢవిల్లిన యవనమానస కల్పనములందే విమర్శక పద్ధతులుకూడ సంకురించినవి. వీరి తొల్లిటి కావ్యవిమర్శనము హోమరుమహాకవి రచించిన మహాకావ్యముల నుతచారిత్ర సత్యమును పరీక్షించుచుండెను. సోక్రిటీజు మునీంద్రుని సంభాషణములలో తొలుదొల్త కావ్యముల సౌందర్యప్రశంసలు విచారింపబడెను. ఈతడు ప్రయోజనమే వస్తుసౌందర్యమునకు హేతువని తలచుచుండెను. వీని శిష్యగణములో చేరిన ప్లాటో అను తత్వజ్ఞుడు "రిపబ్లిక్" (మానవసంఘము) అను పొత్తమును రచించెను. అందు హోమరుమహాకావ్యముల రసవిచారణమున్నది. నీతిబోధకమైన వాక్యములే

రససౌందర్యమొప్పుననియు సత్పురుషుడే సత్కావ్యముల రచింపగలడనియు మంచికావ్యములలో నీతిబోధసత్కథా నిరూపణము ముఖ్యాంశములై యుండవలెననియు ప్లాటో వాక్రుచ్చియున్నాడు. ఇతని యభిప్రాయములో నీతి అనగా, సద్ధర్మసదాచారప్రతిపాదక సామర్థ్యమే కావ్యశిల్పాదుల రస సౌందర్యములను గూర్చుచున్నది.

పాశ్చాత్య వ్యాసభట్టారకుండనదగు అరిస్టాటిలు "కావ్యతత్త్వము" (Poetics) అను గ్రంథమందు లలితకళల ప్రధానప్రయోజనము నీతిబోధ కాదనియు, మానసమునకు, ఫలహేతువిహీనమగు నవ్యాజప్రీతి నేర్పరచుటయే వీనిలక్షణ మనియు నిర్వచించెను. అనగా మనస్సునకు ప్రీతినేర్పరచి యిందువలన నలౌకికానందనిశ్చలసంతోష మేర్పరచుటయే కావ్యాదుల యుద్దేశ్యప్రయోజనములని ఈతనియభిప్రాయము. ఈతను అప్పటికి యవనసీమలలో నేర్పడిన సారస్వతరూపముల సవిచక్షణగ విమర్శించి, విభజించి, వానిలక్షణముల నిర్ణయిం చెను. అరిస్టాటిలు పాశ్చాత్యకావ్యలక్షణముల పితామహు డని యనిన్నింపవచ్చును. కావ్యతత్త్వమందీతడు నిరూపించిన లక్షణములు వేదతుల్యముగ గౌరవింపబడి సుమారు పదునైదువందల సంవత్సరములు యూరపులోని కవులకును, విమర్శకులకును మార్గదర్శకములై నిత్యప్రమాణములై, బరగుచుండెను. ఈలక్షణములు కొంతకాలము కావ్యవికాసమును పోషించుచు నావల కాలదూషితములై నిష్ప్రయోజనములై కాలానురూపమగు సత్యస్వాతంత్ర వాఙ్మయ విన్యాసమున కెంతయు నాటంకముగ బరిణమించుచుండెను.

వీనితరువాత యవనవిమర్శకులనేకులు కావ్యప్రశంస లందికొనిరి. కాని వారిలో అర్థగాంభీర్యస్వరూపమును (The Sublime) చర్చించిన లాంజైనసు ఒక్కడే చిరస్మరణీయ తత్వప్రామాణ్యమొంది నేటికిని ప్రాచీనవిమర్శకసార్వభౌముడని పేరొందియున్నాడు.

రోమకుల సారస్వతావిర్భావకాలమందు సెసిరో, హూరేసు మొదలు మున్నగువిద్వాంసులు, కవులు తమకల్పనలందు కావ్యప్రశంస మొనర్చియున్నారు. వీరిలో ఉపన్యాసపద్ధతులుThe institutes of oratory అను గ్రంథము రచించిన క్వింటీలియాను ఒక్కడే పేరెన్నిక గాంచియున్నాడు. రోమక సామ్రాజ్యము చక్రవర్తులయాధీనమున నుండిన కాలములో రోమునందుగాని, కాన్‌స్టాంటు నోపిలునందుగాని, క్రొత్త విమర్శక పొత్తములు వెలువడ లేదు. A. D. 80 లో ప్లాటీయను అను ప్రాచ్యరోమకవిమర్శకుడు అప్పటికి నిలచియుండిన గ్రంథసముదాయమును పేర్కొనెడి జాపితానొకటి రచించెను. దానిలో నచ్చటచ్చట కావ్యరీతులను, భాషాశైలిలక్షణములను చాలచక్కముగ చర్చించుచు వచ్చెను. మధ్యమకాలములో యూరపుదేశము లజ్ఞానతమిస్రమున జిక్కియుండి తక్కుడువిద్యలందు ముందడుగు వేయని తెరవున కావ్యవిమర్శనమందుకూడ ప్రాచీనలక్షణగ్రంథములనే యాశ్రయించి నవ్యమర్యాదల నేర్పరచ సాహసింపకుండెను.

పదునాల్గవశతాబ్దములో యూరపునందు రినైసాన్సు పరిభావమున నవ్యసారస్వతవసంతవికాసమేర్పడినది. అప్పటి వరకు యూరపులోని బుద్ధిమంతులు లాటినుభాషలో తమ

వాద ప్రతివాదముల వెలిబుచ్చుచుండిరి. ఇప్పట్టున డాంటీ మహాకవి లాటినుభాష నేవగించి, తన మాతృభాషలో దేశ మర్యాదల బరికించి స్వతంత్ర మహాకావ్య మొకదానిని రచియించెను. వీని కావ్యకలనా స్వాతంత్ర్యమున నిటలీదేశమందు విమర్శకజ్వాలలెగసి కొంతకాలము వీని కావ్యపద్ధతులను ప్రాచీనలాక్షణిక ప్రమాణమున దిరస్కరించుచుండెను. తరువాత కొంతకాలమునకు ఇటలీలో దేశీయ వాఙ్మయరీతు లభివృద్ధి నొందినవి. స్కాలిగరు, కాస్టెల్వెట్రో అనునిద్దరు పడచుపోడలు ప్రాచీనకావ్యలక్షణము లిక్కాలమున వెలువడు సాహితీ స్వరూపముల శాసింప సమర్థములుగావనియు, వానినాదరింప వలసిన యగత్యము కవులకు లేదనియు, మానవ మానస మనేకవిధములగు భావములకాకరమై భిన్నరుచుల కాస్పదమై పలుతెఱంగుల నతిశయించును గాన, వీనినన్నిటి సంతసింప జేసెడి యసంఖ్యాకములగు కావ్యరూపము లుండదగుననియు వాదించి విమర్శక మర్యాదలందు క్రొత్త తెరవు తీర్పరచిరి.

ఈయుద్యమ మింగ్లాండు, ఫ్రెంచిదేశములకు 16వశతాబ్దమున ప్రాకి పెంపెక్కుచుండెను. ఇంగ్లాండులో రాగర్ అషామ్, దేశీయవాఙ్మయ ప్రాశస్త్యము నగ్గడించుచుండెను. ఫ్రాంసుదేశములో డూబెల్లీ, రాన్సార్డుమున్నగు మహనీయులు డాంటీమార్గ మవలంబించి జాతీయ సారస్వత మహోదయ మేర్పరచుచుండిరి. వీరి స్వజాత్యభిమానముల కతన ప్రాచీన యవనరోమక సారస్వతరీతులేగాక కావ్యలక్షణములుగూడ తొల్లిటి పెద్దరికము మూలబడెను. దేశభాషలలో స్వకపోలకల్పిత సత్యమార్గములలో Romantic సింగ్లాండు

ఫ్రాంసు, ఇటలీదేశములందు కావ్యరూపకము లేర్పడుచుండెను.

ఇంగ్లాండులో 1548 లో థామసువిల్సను (Art of Rhetoric) "లక్షణ తత్వము" అను శాస్త్రమొకటి రచించెను. 1579 లో స్టీఫెనుగోసెను అనువాడు సమకాలిక కావ్యరీతులను తిరస్కరించుచు (School of abuse) అప్రమాణ సాంప్రదాయము అను దూషక విమర్శన మొకటి ప్రచురించెను. ఇందుకు జవాబుగ సర్ ఫిలిప్సిడ్నీ (Appology for poetry) అను నవ్యకావ్యసమర్థక మహావ్యాసమును వెల్లడించెను. ఇతను ఆరిస్టాటిలు నిర్వచించిన దేశకాలవస్తుమర్యాదలు రూపకములందు పాటింపవచ్చుననియు, కావ్యముల కావ్యత్వము పద్యరచనవలనమాత్రమే సిద్ధింపదనియు, పద్యముగాని గద్యముగాని భావగాంభీర్యమొప్పుచు రసవంతమై యున్న యెడల కావ్యమన జెల్లుననియు, కావ్యమందు భావావస్థల లలితసుందర ప్రతిపాదనమే యవశ్యముగాని నీతిబోధ ఆవశ్యకము కాదనియు హెచ్చరించెను. ఎలిజబెత్తు మహారాణి కాలములో పుటెనహాము, బెన్‌జాన్సను మున్నగువారలొకింత కావ్యవిమర్శన మొనర్చుచుండిరి.

16 వ శతాబ్దము చెల్లువరకు యూరపులోని బుద్ధిమంతులు ఇటలీ విమర్శకుల దారు లంటి నడచుచుండిరి. ఇంతలో ఫ్రాన్సుదేశపు లౌకికసారస్వత వైభవోన్నతి నిండుబింకమున వెలుగ దొడగెను. ఫ్రాన్సు విద్యాపరిషత్తు (French Academy) విమర్శకపద్ధతుల తెన్నుగజర్చించి కావ్యలక్షణముల నేర్పరచయత్నించుచుండెను. మెల్హార్బు, బోయిలో మున్నగు విమర్శక చక్రవర్తులు కొంచమించుమించుగ

ప్రాచీనలక్షణముల నాశ్రయించు కావ్యమర్యాదల గల్పించి తరానుసారస్వతవికాశము నొకశతాబ్దమువరకు శాసింపనేర్పరులై మెలంగిరి. లూయీవరిపాలితమగు పరాసుకొలువు కూటము ఆనాడు యూరపురాజ్యముల నాగరికలక్ష్యమై వాసికెక్కెను. అఖండసామ్రాజ్య మహావిభూతిలో నోలలాడుచు రాజ్యాధికారమును, మతాధికారమును దండహస్తుడై ప్రచండార్భాటమున లూయీనరపాలకుడు గాచుచుండ ప్రాచీనకావ్యమర్యాదలే యధికారగౌరవమొంది కళాజీవనమునకు తెరవులేర్పరచుచుండెను.

ఇంగ్లాండులో డ్రైడెనుమహాకవి కొంతకాలము ప్రాచీనలక్షణముల గౌరవించి యావల వానికెదురు తిరిగెను. యవనసారస్వతమును జక్కగ బరిశోధించి చూచి అరిస్టాటిలు వచించిన కావ్యలక్షణము లాతని నాటిసారస్వతరూపములందు గోచరించెడి సామాన్యధర్మముల నిరూపించెననియు, అంతియే కాని కావ్యముయొక్క నిత్యస్వరూపమును దాకిచూడలేదనియు, అందుచేత అరిస్టాటిలు రచించిన కావ్యతత్త్వము అతనికిలభ్యమైన సారస్వతమునకే వర్తించునుగాని తరువాతికవుల రచనల శాసింపనేరదనియు, దేశకాలభేదమున కావ్యరీతులు క్రొత్తదారుల మెట్టుచుండ నెప్పటికప్పటి కావ్యరూపముల దెలిపెడి నవీనలక్షణసూత్రము లేర్పడవలెననియు నిరాఘాటముగ వాదింపదొడగెను. ప్రాచీనకావ్య మర్యాదల ద్రోసిపుచ్చినందుననే షేక్సుపియరు మహాకవి జరామరణవైకల్యమనుభవింపని స్వతంత్రరూపకరత్నముల గల్పింపనేర్చెను. డ్రైడెను అదివరకు వన్నెకెక్కిన లక్షణసాంప్రదాయముల

సంపూర్ణముగ బహిష్కరించి కావ్యవిమర్శనకు స్వానుభవమే ప్రమాణముగ నంగీకరించెను. 17 వ శతాబ్దము చివరదినములలో నింగ్లాండునందు విపరీతమగు నాచారాదర్శనమరారంభము లేగుచుండెను. డ్రైడెను, ఎడిసను! మున్నగు కొందరు మహనీయులు కైతయల్లికలో చిత్రరీతులజిక్కి స్వభావ విహీనముగ వ్రాయుచుండియు, విమర్శనలందు కవిస్వాతంత్ర్యమును సమర్థించుచుండిరి. ఆదేశాలములో పోపు మున్నగుకవులు, విమర్శకులు ప్రకృతిని యథారూపముగ ననుకరించుటయే సత్కావ్యలక్షణమని చెప్పుచుండియు, కావ్యకలనమందు హారేసు, బాయిలో మున్నగు లాక్షణికుల యాదేశమనుసరించి వర్తించుచుండిరి.

పోపు తర్వాత నింగ్లాండులో శామ్యుయెలు జాన్సను కావ్యానుశాసకప్రభావమున మిన్నయై యుండెను. తన యభిప్రాయముతప్ప మరియేయితరప్రమాణమును గైకొనని నిరంకుశభావస్వాతంత్ర్య మాతని బుద్ధిలక్షణము. కాని, లాటినుపాండిత్యమెక్కుడుగనుండి యాతని యభిప్రాయముల జాలవరకు ప్రాచీన మర్యాదానువర్తులుగ జేయుచుండెను. ఇటులనే యిందునసే అనాడు పరాసుదేశమందన్ని సందర్భములలో సమత్వస్వాతంత్ర్యముల బోధించుచుండిన వాల్టేరు మహాకవి పాండితీభారమున క్రొగ్గి యాచరణయందు ప్రాచీనకావ్యలక్షణములనే యనుసరించి రచించుచుండెను. కాని 18 వ శతాబ్దములో ప్రాతతలపుల గదల్చదవ్వి క్రొత్తభావములంకురింపజేసెడి మహోద్యమసంకల్పము లోకసమున గ్రమ్మియుండెను. భావ కవిత్వపైఖరులు పలువురచే మన్నింపబడెను.

లామోటీ అను విమర్శకుడు అరిస్టాటిలు ఏర్పరచిన నియమత్రయము నిరుపయోగ దురాటంకమని సొక్కి వచించి కథాకల్పనమందు సందర్భశుద్ధి యొక్కటియే పాటింపదగిన నియామకమగునని ప్రతిజ్ఞగావించెను. ఫ్రాంసులో డిడరాటు, మార్మాంటెల్ మున్నగువారీ తిరుగుబాటును రేపి హెచ్చరించిరి. ఇంగ్లాండులో పర్సీ మొదలుగాగల కవులు ప్రాకృతజాతీయ సారస్వతరీతులను అభిమానించి నవీనభావకవిత్వప్రభాతము నేర్పరచుచుండిరి. ఇంకొక యిరువది సంవత్సరములలో నింగ్లాండు పరాసు దేశములందు నవ్యాత్మీయసద్భావ విలసనాలంకృతములగు కావ్యరూపము లుప్పతిల్లి ప్రాచీనలక్షణనిబంధనల రూపుమాపినవి. చాటుబ్రియాంరు, మదామ్‌డిస్టేలు, నాడేరు, కజిను మున్నగు విమర్శకులీ క్రొత్తదారుల నభినందించి సమర్థించుచుండిరి. ఇంగ్లాండులో వర్డ్సువర్తు, కోలరిడ్జి మున్నగుకవులు భావగీతము లల్లదొడగిరి. లక్షణములు గతించిన కవులకల్పన రీతులను దెలుపు సూత్రములనియు ఒకకవిని, మరియొక కవి యొక్క పద్ధతులచేనియమించి బంధింప కూడదనియు ఎవరికి వారుయిచ్చవచ్చిన పలుకుకూర్పులలో తమస్వకీయానుభవములను రసభావసంస్కారములను వెల్లడింప స్వతంత్రులనియు కావ్యసౌందర్యము, భావౌచిత్యమున జనియించుగాని పద్యమర్యాదలవలన నేర్పడదనియు విశ్వసించి తమయాదర్శముల నిదర్శించు నవ్యవైఖరులలో విచిత్రసందర్భశోభామనోహరములగు కావ్యముల రచించి దారిజూపిరి.

19 వ శతాబ్దములో నింగ్లాండునందు పేరొందిన హాజలిట్టు, లాంబు, మెకాలే, కార్లైలుమున్నగు మహావిమర్శకు

లందరు కవి స్వాతంత్ర్యమును పోషించుచు కవిప్రభావమున కత్యంతసామ్రాజ్య గౌరవాతిశయ మీర్పరచి పొగడుచుండిరి. పాశ్చాత్యులర్నాల్డు ప్రాచీనమర్యాదల నొకింత గావదలచెను. కాని కాలదూషితములై నిరుపయోగములై వాసిచెడిన వాని గ్రిమ్మర నుపయోగింప జాలకుండెను. 19 వ శతాబ్దములో యూరపునందు పత్రికా ప్రకటన మధికమై కావ్యమున ప్రబలి, కావ్యకళా విమర్శన వైఖరుల జనసామాన్యమున కందింపనొడగెను. సెంటుబ్యూవ్, రెనాన్, టెయినీ, గాటియరు మొదలగు ఫ్రెంచివిమర్శకులు లెస్లీస్టీఫెన్సు, స్విన్బర్న్, ఆర్చరు, బర్నార్డుషా మున్నగు ఆంగ్లవిమర్శకులు జర్మనీలో షల్లరు, లెస్సింగు, గీష్టరు, ష్లెగలు, టీకు, గేటీ మున్నగువారు, అమెరికాలో ఎమర్సను, పో, లవెలు మొదలైన మేధావులు నవ్య విమర్శకపద్ధతుల విస్తరించి యున్నారు. ఈనాటి విమర్శకులు కావ్యకళాపరిచయమును కాసింపన స్యమించుటకు బహుళ కవి హృదయమెరింగి కృతిసౌందర్యమును వెల్లడించెడి రసవ్యాఖ్యానమొనర్చుచున్నారు. కవి ప్రకృతిలోని రసభావావస్థల చిత్రించు విశ్వవ్యాఖ్యాతయనియు కావ్యములందీతని స్వానుభవములు వెలుగొందుననియు నీనాటి సామాన్య సర్వజనావలంబిత కావ్యధర్మమై యున్నది. విమర్శకుడు తనసంస్కారోచితముగ కావ్యప్రపంచమును వీక్షించి వీని రసప్రకాశమున తన యుల్లమందున బల్లవించెడి తలపుమొగ్గల విరబోయుచున్నాడు. కవికిగాని విమర్శకులకుగాని స్వానుభవమే ప్రమాణమైనది. కృతులకు కృతులే విమర్శనము. అందుచేత

విమర్శకుని గద్యరచనలు రసభావవర్ణనావిచిత్రములగు భావ కావ్యములగుచున్నవి.

ఇందు పాశ్చాత్యపారస్వతమందు విమర్శనమంకురించి పరిణమించిన దారులెరింగించియున్నాము. ప్రధానమహా విమర్శకుల నామము లుచ్చరించియున్నాము. వీరి జీవితము లను కావ్యవిమర్శనకు వీరొసంగిన భావోపహారములను కాల క్రమమున విస్తరించెదము. ప్రాశ్చాత్య విమర్శకపద్ధతులలో ప్రధానాంశములు సంస్కృతాలంకారికుల భావములతో నేకీభవించును. కాని గీర్వాణాలంకారికులు విషయమును అంతకంతకు విభజించి నిరూపింపదగని సూక్ష్మవిచక్షణలో ననంతమగు వస్తురూపముల నేర్పరచి చదువరి డెంద మడలి వేసారునట్లు విపరీతపారిభాషిక విస్తార మొనర్చియున్నారు. పాశ్చాత్య విమర్శనలు కొద్దిపదములతో హృద్యముగ రసవం తముగ పలుకుతీగెల విప్పుకోలునకు మిక్కిలి యనుకూలించుచు నవీనాంధ్రవిమర్శకుల కాదరణీయములై యున్నవి. సహృ దయమగు కావ్యవిమర్శన మాంధ్రమందు ఆంగ్లసంపర్కమున నేర్పడినది. కాని గీర్వాణఖండన పద్ధతులవలన నుద యింపలేదు.

పాశ్చాత్య విమర్శకులు తమ విమర్శనములలో సామా న్యముగ లలితకళలన్నిటిని జేకొని సింహావలోకనంబునవీక్షించి యొకదానితో నొకటిపోల్చి వాని రససౌందర్య విచారణము సేయుచుందురు. ఈ విమర్శనలు రసవ్యాఖ్యానములై సమస్త శాస్త్రముల సారానుభవముల జూపుచుండును. ప్రకృతిననుస రించి లలిత కళలు ఏర్పడినవి. కళాప్రకృతుల నవలోకించి

విమర్శక గద్యకావ్యము లుదయించినవి. వీనిసారము నందు కొన్ని కావ్యాలంకార పాఠపుస్తకము లేర్పడినవి. ఈ టెక్స్టు బుక్కులు చాలవరకు మన కావ్యప్రకాశిక, సాహిత్యదర్పణము మున్నగు నలంకారగ్రంథముల బోలియుండును. పాశ్చాత్యమహాకవుల విమర్శనలు పఠనీయగ్రంథములుకావు. ఇవి రసోపన్యాసములు. అందుచే కావ్యాంశమును సూక్ష్మముగ విభజించి యనంతమగు సూక్ష్మభేదములతో నిరూపించుటకు బదులు కావ్యముయొక్క సంపూర్ణస్వరూపమును స్మరించి యందున వాదము భావముల దీపించుచుండును. ఇదిగాక రసప్రశంస, అలంకారనియమములు, ప్రపంచధర్మ్మములు, నానా శాస్త్రముల తత్వములు, వివిధకళల ప్రత్యేక మర్యాదలు సందర్భోచితముగ ప్రశంసింపబడును. రసవిచారణ ఆధ్యాత్మిక విషయమైనందున తత్వజ్ఞుల వేదాంత గ్రంథములయందీ విషయము విస్తరింపబడినది. అవసరమైనపట్ల వారిపొత్తములనుండి రసప్రశంసల సేకరించి యిందున గూర్చియున్నాను.

# విమర్శన తత్త్వవిచారణ.

## THEORY OF CRITICISM

విమర్శనమునకు పాశ్చాత్య పర్యాయ పదము క్రిటిసిజము. అనగా క్రిటిక్కుయొక్క సారస్వత వ్యాపారము. క్రిటిక్కు అంటే విషయముయొక్క మంచిచెడ్డలారసి గుణదోష వివేచనమొనర్చెడి వివేకశీలుడగు సమపత్తి. దీనినే తెలుగున విమర్శకుడందుము. వ్యవహారాచారములను బట్టియు, తత్త్వార్థ మనుసరించియు విమర్శనమునకు రెండువిధములగు వ్యాఖ్యలేర్పడినవి.

### (1) వ్యవహారార్థములు.

(అ) ఛిద్రాన్వేషణము. కావ్యాదులందలి దోషములను వెతకిచూచుచు, చిలవలు పలవలుగ విడదీసి ఖండించి విరోధిభావమున కవిని కావ్యమును మెంచిచూచెడి వాఙ్మయ వ్యాపారము విమర్శనోద్దేశ్యమని కొందరు తలచెదరు. సాంప్రదాయార్థములో విమర్శకుడనగా దోషాన్వేషి.

(అ) ఇటీవల మాథ్యూ ఆర్నాల్డు మున్నగు కావ్యలోలురు విమర్శనోద్దేశ్యము కావ్యాది కళలందలి గుణవిశేషముల బరికించి కవిని, కృతిని యథోచితముగ నభినందించుటయనియు; కృతుల రసవ్యాఖ్యాన మొనర్చుటయే విమర్శకుని ధర్మమనియు భావించుచున్నారు. గుణగ్రహణమే విమర్శనమనజెల్లును. మోల్టను, స్పైను మొదలగు కొందరు, విమర్శనమందు దోషనిరూపణమే పనికిరాదని చెప్పుచున్నారు. కొందరు గుణదోషణ వివేచనము విమర్శకధర్మముగాదనియు; విమర్శకుడు కళాస్వరూపములందు తానుచూచిన (అనుభవించిన) లక్ష్యవిశేషములను పున్నదున్నట్లుగ నిందాభినందన వాక్యపురస్సరంబుగ గాక, సాక్షీసమత్వమున నివేదింపవలయునని కొందరి యభిప్రాయము.

(ఇ) కళాస్వరూపముల ప్రాశస్త్యమును గూర్చి సిద్ధాంతము జేయు వివేకమునకును వానిని ప్రకటించు వ్యాపారమునకును విమర్శనమని పేరు వ్యుత్పత్త్యర్థ సూచితంబుగ నొప్పియున్నది. ఇందు క్రిటిసిజము అనగా జడ్జిమెంటువంటిది విమర్శనమనగా గుణవివేకము.

(ఈ) రాబర్టసను, గాడ్కిను మొదలగువారు విమర్శక వ్యాపారమంతయు వస్తువుల నొకదానితో నొకటిపోల్చిచూచుచు (Comparison) సాదృశ్యవిభేదము లేర్పరచుచు (Classifying) మొత్తముమీదగాని, ప్రత్యేక సందర్భములందుగాని పోల్చిన వస్తువులలో నెయ్యది మిన్నయో, నిర్ణయించునని చెప్పుచున్నారు. విమర్శనమనగా ఆనుషంగిక పరీక్ష (Comparative). విజ్ఞానప్రపంచమందంతట నుపయో

గించెడి యువగమనసాధనము. ఒక్క కార్యమును సాధించు వివిధసాధనములను, మార్గములను బరిశీలించి పోల్చిచూచుటయే విమర్శకతత్వము. అయితే యీ వాదమునకును పైజెప్పిన గుణదోషవివేకమనెడి వాదమునకును యేమైన భేదముకలదా? పోల్చుట విభజించుట అను వ్యాపారములు కేవలము విషయసూచికల రచించు చిట్టాపద్దు పద్ధతులా? లేక కళావిచక్షణకు వలయు విభావనము, రసానుభవము యిందున జేరుచున్నవా? అనగా విమర్శకాభిప్రాయము వస్తువుల గుణస్వరూపముల నాశ్రయించి యేర్పడునా? లేక నివి విమర్శకుని మానసతత్త్వమునజేరి యచ్చటి ప్రవృత్తులతో నొందెడి సమన్వయమును జూపునా?

(ఉ) విమర్శనప్రయోజనము-(The function of Criticism) అను వ్యాసములో మాథ్యూ ఆర్నాల్డు. విషయార్థమును (కావ్యార్థమును) వున్నదున్నట్లుగ గ్రహించుటయు, మానవవిజ్ఞానమందలి మంచినంతను గ్రహించి సర్వజనులకవబోధమగునట్లు ప్రకటించుటయు, విమర్శనతత్వమని యెంచియున్నాడు. రసానుభవమొందుటయు, రసానుభవముల వెల్లడించుటయు నేక క్రియగ దలంచుట యొప్పిదమగునా? వస్తువందలి యంతస్సారమును వున్నదున్నట్లు గ్రహించుట గుణవివేకము కాదా?. గుణవివేకమునకు ఆనుషంగిక పరీక్షసాధనమైనయెడల, విమర్శనము గుణదోషవివేచనమైనయెడల యింకొకదానితో పోల్చి జూడక వస్తువుయొక్క నిజస్వరూపవిచారణమొనర్చు ఆర్నాల్డుపద్ధతులు విమర్శనమని స్థాపించగలవా?. నిష్పాక్షికాభినందనమను పేరు దీనికి సమంజస

మగునా ?. వస్తువులగూర్చి మనుష్యుల రుచులు, అభిప్రాయములు వివిధముగ నుండును—ఈ భావాభీష్టభేద మెందునగలుగుచున్నదో వీని యనేకత్వమునకు గారణము లెవ్వియో విచారించు పనియే విమర్శనమని శాంటుతత్త్వజ్ఞుడు నిర్వచించియున్నాడు. ఈ అభిప్రాయము ఆర్నాల్డుతో నేకీభవించునా?

## —♦(2) త్వత్త్వార్థములు♦—

ఈసందర్భమున నీక్రింది సంప్రశ్నము లేర్పడుచున్నవి.

(అ) విమర్శనకున్న శాస్త్రాధారము లేవి? విమర్శ శాస్త్రమా, కళయా లేక ఒకరీతియా? శాస్త్రమయినచో రసాయన జ్యోతిష జంతుశాస్త్రాదులతో జేర్పదగు యాథార్థ్య మొప్పుచున్నదా? అనగా పరిశోధకులెవరైనను, వస్తుస్వరూప మొక్కటిగా గనుపించుటయు ప్రయోగఫలిత మేకవిధమున సిద్ధించుటయు విమర్శమం దగుపడునా? మానస శాస్త్రము వలె విమర్శనము కళాస్వరూపముల నభివర్ణించునా, లేక నీతివలె నను శాసనప్రభావ మొప్పుచున్నదా? విమర్శనపద్ధతులు అనుమాన ప్రమాణము ననుసరించి యేర్పడుచున్నవా? (Induction) అనగా అనేక కళాస్వరూపములను జూచి వానిలో నగుపడు సామాన్య ప్రత్యేకవిషయములను వేర్పరచి వీని సాక్ష్యమున కళాలక్షణము లూహించుటయా? లేక అదివరకు యేర్పడిన సూత్రముల గైకొని వానివెలుగున కళాస్వరూపముల ప్రాశస్త్యమును నిర్ణయించు ఆపవాహక (Deductive) పద్ధతులా?

(ఆ) విమర్శనకే మానసవ్యాపారములు తోడ్పడుచున్నవి? విమర్శన, బుద్ధి, మనస్సు, ప్రతిభ మున్నగు మానస

పాధనములచే జేయబడుచున్నదా లేక రసానుభవమున నుదయించుచున్నదా? తెలివితేటలే యాథార్థ్యమైనయెడల వివేకము, విభావన మున్నగు మానస వ్యాపారములకును దీనికిని గల భేదమేమి? ఇతరవిషయముల గూర్చిన గుణదోష వివేకములకును (judgment) విమర్శనకును భేదమేమి? మానస వ్యాపారములన్నియు విమర్శనాత్మకములేనా? విమర్శనమందు రసభావ పరిజ్ఞానములు రెండును చేరియున్నవా?

(ఇ) దీని సాంఘిక సంబంధము లేవి? విమర్శనము విమర్శకుని యొక్క స్వకీయాభిప్రాయములను రసానుభవములను దెలుపుచు నతని స్వీయ సంతోషముకొరకు గూర్పబడిన సారాంశ గ్రంథమువంటిదా? లేక సంఘమును సంబోధించుచు నాయా కళాస్వభావములను గూర్చి సంఘాభిప్రాయమును శాసింపవలయుననెడి కర్తవ్యమున గల్పింపబడుచున్నదా? విమర్శనమందు సంఘాభిప్రాయ మెంతవరకు గోచరించును? విమర్శక సాధనములగు కళాసూత్రములు ప్రత్యేక వ్యక్తుల స్వకీయాభిప్రాయములా? లేక ఆనాటి దేశపు సంఘమంతయు నభిమానించెడి యభీష్ట కళాలక్షణములా? సంఘాభివృద్ధికి విమర్శన మేవిధముగదోడ్పడును?

(ఈ) వేదాంత మెంతవరకు సహాయభూతముగుచున్నది? మనస్తత్త్వ విజ్ఞాన సముచ్చయములో వ్యాపార బాహుళ్యమునకు విమర్శన కెట్టిస్థానము కూర్చబడెను? ఇది యొక ప్రత్యేక విజ్ఞాన విభాగమా? లేక యితర విషయముల యుపాంగము? విమర్శన సిద్ధాంతమా? శాస్త్రమా?

లేక యివిరెండు చేరినవా? విమర్శన పదార్థ నిష్టమా, విషయాశ్రితమా (Objective)? అనగా విమర్శకుడు వస్తువుల స్వభావస్వరూపములను లెస్సగ గమనించి యథార్థముగ నివేదించునా? లేక విషయములు తన మానసమును బులకరింప తనకు దోచెడి యభిప్రాయములను తనమానసమునకు వస్తువులగుపడెడి రీతిని, వాని నభివర్ణించు అధికరణనిష్టాపద్ధతియా (Subjective)? విమర్శనమందు కళాస్వరూపనుులే జర్చింపబడునా లేక ప్రకృతిలోని సందర్భములుకూడ వివరింపదగునా? విమర్శన, భావాత్మకమా (Abstract)) లేక విషయాత్మకమా? ఇది కళాసృష్టికి పోషకాధారమగుచున్నదా? లేక కళలందలి దోషములను ఖండించు విదారకోపాయమా?

—(2) విమర్శనకు సంబంధించినయితర శాస్త్రములు—

విమర్శనలో విషయ విభజనము, వ్యాకరణార్థ పరిశీలనము (Philology, నిరుక్తము (Hermineutics), భావ వ్యాఖ్యానము, పరిష్కరణము మున్నగు నితర విషయములు జేరుచున్నవి. విమర్శన ప్రకృతి విజ్ఞానము, చరిత్రలు, కళలు మానస శాస్త్రము, సాంఘిక శాస్త్రము, నీతిసూత్రములు మున్నగు సమస్త విషయముల నాశ్రయించి మెప్పొందుచుండును. అనగా విమర్శకుడు విజ్ఞాన సర్వస్వసాధకుడై యుండవలెను.

—(3) విమర్శన రీతులు.—

విషయమును బట్టియు, పద్ధతిని బట్టియు, రెండు విధములగు విమర్శన లేర్పడుచున్నవి. విషయమును బట్టి

శాస్త్ర విమర్శనము, చరిత్ర విమర్శనము, కావ్య విమర్శనము, మున్నగు విభేదము లమరియున్నవి. ఏపద్ధతి ననుసరించి దానిలో నేశాస్త్ర మర్యాదల నవలంబించి విషయ విమర్శన మొనర్చుచున్నాడో దానిపేరిట నా విమర్శన బరగుచున్నది. అనగా ఒక కావ్యమును చరిత్ర పద్ధతుల మీదను తత్త్వార్థమునను ప్రకృతి శాస్త్ర సందర్భముల బట్టియు కావ్య మర్యాదల ననుసరించియు వేర్వేరు రీతుల వివిధ ప్రయోజనములతో విమర్శింపవచ్చును (Historical Criticism—Scientific criticism —Psychological, Philosophical Art criticism—and Literary crticism)

### (4) కావ్యవిమర్శన పద్ధతులు

ఇందు, పైజెప్పిన విమర్శనపద్ధతులన్నియు నుపయోగింపదగినను, కావ్య మొక ప్రత్యేక కళాస్వరూపము గాన, దీని విమర్శించు వైఖరులు, మర్యాదలు, దానికనుగుణముగ ప్రత్యేకముగ నుండవలెనని కొందరభిప్రాయపడుచున్నారు. మఱికొందరు కావ్యము కళలలో నొకటిగాన కళావిమర్శనకుపయోగించెడి మర్యాద లిందునగూడ గారవింపదగునని జెప్పుచున్నారు. కావ్యవిమర్శనము రెండు విధములు.

(అ) అనుమానికపద్ధతి. ఉన్న సంగతులను పోగుచేసి సక్రమముగా గూర్చి విభజించి చూపుచు అభినందనముగాని, అధిక్షేపము గాని, సేయక విషయనివేదన మొనర్చు పద్ధతి యొకటి. ఇందు మూల్టనుమున్నగు విమర్శకులు తాము చేబూనిన కావ్యమును కొన్ని మర్యాద క్రమములతో బరీక్షించి కావ్యవిషయమును విప్పి చెప్పుచుందురు. పైన్ను,

సెంటుబూ మొదలగు మరికొందరు కావ్యాంశము నకును సమకాలికవృత్తాంతములకును కవియొక్క జాతీయసంప్రదాయములకును గల సంబంధము విచారించుచు యిటువంటి యితర కావ్యములతోను సమకాలిక వాఙ్మయముతోను పోల్చి, కావ్యపారిశస్త్యమును నిర్ణయింతురు.

(ఇ) హెన్రీజేమ్సు మొదలగువారు స్వాభిప్రాయమును దెల్పు నధికరణావిష్టను బూనియున్నారు.

(ఈ) హెన్నెక్విను వస్తుగాలు పదార్థనిష్ఠ నాశ్రయించిరి.

(ఉ) గ్రంథమంతను కవియొక్క కృతులన్నిటిని మొత్తముమీద చింతించు విమర్శనమున్నది.

(ఊ) కావ్యములోని ప్రత్యేక వాక్యములను సందర్భములను గైకొని ఖండించు నీచవిమర్శనమున్నది.

(ఎ) దేశమును బట్టియు కాలమును బట్టియు అవలంబింపబడిన మర్యాదనుబట్టియు కావ్యవిమర్శన మనేకరీతుల నేర్పడియున్నది.

## (5) విమర్శనోద్దేశ్యము—ఫలితము

(1) విషయపరిజ్ఞాన మొసంగెడి రచనలన్నిటివలె విమర్శనములుకూడ ప్రత్యేక వాఙ్మయరూపముగ జెన్నొందుచున్నవి.

(2) విమర్శన మొక వాఙ్మయస్వరూపము. కావ్యములుండుటకెట్టి కారణము, అధికారము గలదో అట్టివే విమర్శనమునకుకూడ గలవు.

(3) కావ్యమందలి వర్ణింపబడిన విషయములను వివరించి గూఢార్థమును బహిర్గతము చేసి రసవ్యాఖ్యాన మొనర్చి కావ్యాంశమెల్లరకు తేటపడునట్లు చేయును.

(4) కుప్పతిప్పలుగ పెరుగుచున్న వాఙ్మయజాలమందే గ్రంథములు మంచివో యేవి చెడ్డవో నిర్ణయించి చదువరులకు కాలవ్యయము, వృథాశ్రమ వాటిల్లకుండ చేయును.

(5) సంఘములకు కావ్యపాత్ర స్వరూపమెరుకపరచి కవి విజయమునకు మార్గమేర్పరచును.

(6) సంఘాభిరుచులను కవుల కెరుకపరచి తదనుకూలముగ వ్రాయ నేర్పును.

(7) రసజ్ఞతను, కళావిచక్షణను సంస్కరించి పోషించి సదాదర్శముల నెలకొల్పుచుండును.

(8) ప్రాచీనసాంప్రదాయములు, లక్షణములు మున్నగు నిరుపయోగ కాలదూషిత జీర్ణశృంఖలముల దొలగించి బోరాడి కవిస్వాతంత్ర్యమును సంపాదించి క్రొత్త కయిత లేర్పడు నవకాశముల గల్పించుచున్నది.

(9) కవులను ప్రోత్సహించి కావ్యకళలకు బుడికొల్పుచుండును. ప్రజలకు కళాసౌందర్యమును వెల్లడించి కావ్యాదులందును కళోపాసకులందును ఆదరణాభిమానము లేర్పరచును.

(10) జీవనోపాయ సంపాదనమందు జిక్కి కావ్యాదులను జదువనేరని జనులకు క్రొత్తపుస్తకములందు ప్రకాశించు నవ్యభావముల సంగ్రహముగ నందించు చుండును.

ఈ సందర్భములో విమర్శకుడు తన సిద్ధాంతములను అభిమానాభిప్రాయములను వాదస్వరూపమున ప్రతిపాదించి పాఠకుల మెప్పించి తనవంపునకు ద్రిప్పుకొన యత్నింపవల యునా? లేక, కాంతాసమ్మితంబగు కావ్యరీతిలో జదువరుల మోహపరచి వశపరచుకొనవలెనా! విమర్శనమందు కవుల నీతివర్తనము జీవితచరిత్రము జర్చింపవచ్చునా? లేక కవి గుణము లెట్టివైనను వాని గ్రంధమందగుపడెడి కళావైదుష్య మునే విమర్శకుడు మన్నింపవలయునా? మున్నగు సంప్రశ్నము లేర్పడుచున్నవి.

## (6) విమర్శన–కావ్యకలన.

(అ) కావ్యసృష్టి కన్న కావ్యవిమర్శనము తక్కువ తెలివితేటల గనపరచునని కొందరి యభిప్రాయము. అనగా విమర్శనకన్న కావ్యమే గొప్పదని వీరివాదము.

(ఆ) విమర్శకు డెల్లవేళల గవులకు ప్రతికూలముగ పని చేయుననియు, విమర్శనచరిత్రలో విమర్శకుని బలహైన్యము కవుల నిరంకుశత్వము సిదర్శింపబడినదనియు కొందరు తలచుచున్నారు.

(ఇ) విమర్శనవలన కవిప్రతిభ చప్పపడునని కొందరి యభిప్రాయము. విమర్శన నిష్ప్రయోజనము, కావ్య

కలనా సంకల్పములు, ఉద్యమములు, విమర్శన మాశ్రయించి మొలవవు, చావవు.

(ఈ) మెకాలే మొదలగువారు కావ్యవాఙ్మయ మావిర్భవించు పరిస్థితులలో విమర్శన లేర్పడవనియు, విమర్శకరచన లుదయించుపట్ల గావ్యోత్పత్తి కలుగనేరదనియు, నభిప్రాయ పడుచున్నారు. మంచికవి, మంచివిమర్శకల వ్రాయలేదట. గ్రీకు, ఫ్రెంచి, జర్మను, ఇటాలియను కవిశేఖరు లనేకులు కావ్యనాటకములనేగాక చక్కని విమర్శలుకూడ వ్రాసియున్నారు. సత్కవులెల్లరు కళాస్రష్టలందరు చక్కని రసవివేక మేర్పడిన విమర్శక చక్రవర్తులని సాధింపవచ్చును. కాని మహావిమర్శకులు కొందరు కావ్యరచన మొనర్పజాలరు.

(ఉ) విమర్శనకూడ కావ్యమువంటిదే. దీనికి రూపకల్పనమే పరమావధి. విమర్శింపబడిన విషయములో రసభావములు గూఢముగ నుండ, విమర్శలవాని నందముగ వెలిబుచ్చు గద్యకావ్యములై యున్నవి.

### (7) విమర్శక లక్షణములు.

విమర్శకుడు, విద్వాంసుడై యుండవలెనా? రసజ్ఞుడా? లేక బలురీతుల వ్యవహరించు మేధావైభవ మేర్పడినవాడా? అన్నిట ప్రవేశ ముండవలయునా? లేక నేదోయొక ప్రత్యేక విషయమం దధికారిగ నుండవలెనా? వీనికి యన్యవాఙ్మయముల పరిచయ మవసరమా?

### 8. విమర్శక సూత్రములు.

ఇట్టి సూత్రము లున్నవా? ఉన్నయెడల ప్రకృతి—

వేదాంత — మానస — నీతి — రస — శాస్త్రాంశములలో నేటి యాధారమున నీసూత్రము లేర్పడినవి? ఇవి నిత్యములా, నైమిత్తికములా? ఇవి శాశ్వతముగ సర్వ కాలావస్థలలో నుపయోగించునా? లేక కాలమును, రుచులను, సంఘాభిమానములను ఆశ్రయించి మారుచుండునా? కళావిచక్షణకుపయోగించెడు ప్రమాణము లేవి? వీనిలో సార్వత్రికము లేవి? ప్రత్యేకము లేవి? వివిధ విమర్శకుల యభిప్రాయభేదము లెందువలన గలుగుచున్నవి? వీనిని సమన్వయింప గలమా? ప్రాచీన కావ్యముల దృష్టాంతమున విమర్శకలక్షణము లేర్పరచదగునా? లక్షణమర్యాదల నతిక్రమించి రచియింపబడిన స్వతంత్ర కావ్యములు వాసిదప్పియున్నవా? గ్రంథ ప్రాశస్త్యము జన బాహుళ్యముయొక్క అభిప్రాయమును బట్టియు కాలశిక్షను బట్టియు, నిర్ణయింపగలమా? కావ్యకలనకు విమర్శనసూత్రము లెంతవరకు దోడ్పడునో దెలియవలెనన్న వాటి ననుసరించి రచింపబడిన గ్రంథము లనుభవించు గౌరవమును జూచి తెలుసుకొనవచ్చును. రసాయనాది శాస్త్రములలో పునస్సృష్టి చేయగలుగుట వస్తు విమర్శనలయొక్క ప్రామాణ్యమును స్థిరపరచినట్లు, కావ్యలక్షణముల పాటవముకూడ నిపికావ్యరచనకొనర్చెడి సహాయమునుబట్టి యేర్పడుచున్నవి

పై విషయములగూర్చి పెద్ద విమర్శకుల అభిప్రాయ సారాంశము లిప్పట్టున నుదాహరించు చున్నాము.

గ్రాంటులఅలెను— (The Decay of criticism) ఆంగ్ల పరాను దేశములలో కళావిమర్శనవాసిదప్పినట్లగుపడును. పత్రికావిమర్శనము, పత్యేకసందర్భములను లోతుగ విచారించి విమర్శించెడిపద్ధతు, లిప్పడి పూర్వముకన్న నెక్కువ కట్టుదిట్టములతో జరుగుచున్నవి. అందుచేత సమస్తకళలను యొక ముఖమున విమర్శించుచువా రగుపడుచున్నారు. యిది మంచి పరిణామమే.

మాథ్యూ ఆర్నాల్డు— విమర్శక వ్యాసములందు (Essays in criticism 1869) వస్తుతత్వమును యథార్థముగ జూచుటయే (To see the object as it really is) విమర్శక ధర్మమను సూత్రమాపాదించి యున్నాడు. కవి విమర్శకుల పరస్పరసంబంధ మరసియున్నాడు. కవి, తన కాలములో వర్తించు భావములలో మంచివాని గ్రహింపనును. భావములే కావ్యసాధ మేర్పరచు సామాగ్రి, కవి తనకాలపు బుద్ధిమంతుల మనోవ్యాపారముల జాలవర కాధారపరచుకొను చుండును. విమర్శకుడు కవికాలపు భావప్రవాహ మెట్టిదియో దాని బ్రవర్తింపజేయుటకే కవి యెవ్విధమున దోడ్పడెనో లేక దాని ప్రేరణ మెంతవరకీతని కృతులం దగుపడునో విచారింపవలయును. విజ్ఞాన ప్రపంచమున రాజిల్లు సద్భావముల నెల్ల సంగ్రహించి ప్రకటించి యుగ్గడించి మనోహరమగు భావావరణ మేర్పగచి కళారచయితలకు జారిజూపుటయే విమర్శకుని ముఖ్యధర్మము. విమర్శకశక్తి కావ్యసృష్టికన్న కావ్యకలనాసామర్థ్యముకన్న (creative power) తక్కువజాతిది. సృష్టి

శబ్దము అపూర్వ భావోత్పాదక సామర్థ్యమును సూచించు నెడల విమర్శనలందు మాత్రమిట్టి ప్రతిభావిశేష మగుపడుట లేదా! కావ్యము, జీవన విమర్శనము (Poetry is the criticism of life అట్లయిన కవి ప్రతిభకూడ నొకవిధమగు విమర్శకశక్తియేకదా! తత్త్వార్థమందు వస్తువుల నిజస్థితి నెరుగగలమా? వస్తుజ్ఞానము అవస్థా పరిచయము అనేకవిషయముల బరికించుటవలన నేర్పడును. కాని ఒకేవస్తువ నెన్నడును చూచి దాని గుణగతంబుల నేర్పరచజాలము. మరియు, మన సంస్కారములు, అభిరుచులు, రుచులు మున్నగు దృష్టి భేదములతో గప్పబడిన వస్తుస్వరూపము లే మఱుగు పడును. అందుచేత నొకేవిషయము మరియొకరీతిగ నర్థ మగును. విమర్శకుడు నిష్పాక్షిక సాక్షీభావమూని విమర్శింప వలయును. ఇందువలన భావమాంద్య మేర్పడదా? వేర్వేరు కవుల నభిమానించుకొని యుద్రేక పూరితంబుగ బెక్కు విమర్శకులు వ్రాసినచో వీని యన్నిటివలన నిజము బయటపడదా? "ఇతరుల జీవిత వృత్తాంతమును గాని, కృతులనుగాని, ప్రశంసింప బూనెడివారు తామవలంబించిన విషయమునుగూర్చి యుప్పొంగి గౌరవోత్సాహ పరవశులై రచించినగాని వీరివిమర్శనలు అందగించవు. అభిమానము లేని వ్రాత లెందునకు పనికిరావు చూడజూడగ నీతలపు నాయుల్లమున వేరుప్రాకి బలమగుచున్నది." అని గెట్టీమహాకవి నిర్వచించిన పలుకులింతునకు భిన్నముగ నున్నవిగదా?

ఎర్నెస్టుబెరన్హీము(Hand-book of the historical

method)లో— స్మృతిపారంపర్యమునను, ప్రాచీన చరిత్రాధారమునను చేజిక్కిన విషయములయొక్క యాథార్థ్యమును బరిశీలించి వానిప్రామాణ్యమును, సంభావ్యతను నిరూపించువని చరిత్రవిమర్శకుల ప్రథమధర్మము. నమ్మదగని సంగతులను వేర్పరచి పరిష్కరించు ఖండనవిధాన మొకటికూడ చారిత్రవిమర్శకు లవలంబింపవలసి యున్నది. ఇందు తక్కువ రకపుదగు బాహ్యవిమర్శనకు లభ్యమైన వస్తుసామాగ్రి, చారిత్రరచన కుపయోగించు నంతటి యాథార్థ్యమొప్పుచున్నదా? యను సందర్భమాశ్రయించి వర్తించును. ఆంతరంగిక విమర్శనము యితిహాసగర్భితములగు విషయముల బెక్కింటి గైకొని వానిపరస్పర సంబంధమును అవియన్నియు జేరి నిదర్శించెడి చరిత్రతత్త్వమును బరీక్షింపజూచును.

ఫ్రీడర్ బ్లాన్—విమర్శన, వ్యాఖ్యానము (నిరుక్తము) అనుగ్రంథములో—యిట్టి విమర్శన మూడువిధముల జరుగుచున్నది. వ్యాకరణసూత్రము లాశ్రయించి కావ్యమందలి శబ్దసౌష్టవమును, అలంకారౌచిత్యమును బరిగణించును. చరిత్రార్థమున బరిశీలించు వ్యాఖ్యానములు, వాఙ్మయముయొక్క వివిధస్వరూపములను, అవస్థలను, పరిమితులను జర్చించుచున్నవి. మూడవదగు లక్షణవిచారణ కావ్యస్వరూపమును మన్నించి విస్తరించును. విమర్శన మొకవిధమైన జడ్జిమెంటు, గుణవివేచనము. గుణదోషనిర్ణయ మెల్లపుడు సంశయాత్మకమై యుండును. ఏదో ఒకవిషయము సత్యమా? ధర్మమా? అను నిర్ణయముజేయుటకు విమర్శన

లేర్పడుచున్నవి. ఇందు, అవును కాదు అను సంశయముం డకమానదు. పై సంగతులలో నిస్సంశయ గుణాధిక్యతగల మరియొక వస్తువతో దీనినిపోల్చిచూచి యుపమానము సాధువైనయెడల నిదియు మంచిదనియు నిశ్శంకముగ జెప్పగలుగు చున్నాము. ఉపమానము లక్ష్యమగుచున్నది; అనగా ఆదర్శ ప్రాయగుణాలంకృతముగ నెంచబడును. శబ్దవిమర్శన చరిత్రార్థమున జేయవచ్చును. లేక రసప్రదీపక సామర్థ్యమును బరిశీలింపవచ్చును. లేక శబ్దసౌందర్యమే విమర్శనాంశము గావచ్చును.

విషయాత్మకమగు వ్యాఖ్యానము శాబ్దికము, చారిత్రకము అన రెండు విధముల బరగుచున్నది. శాబ్దికవిమర్శన శబ్దార్థమును విచారించును. చారిత్రికవిమర్శన కావ్యార్థమునకును యితర పరిస్థితులకును గల సంబంధమరయుచుండును. ఆధికారిక వ్యాఖ్యానములందు ఒక ప్రత్యేక విషయమును గాని ఒకజాతివిషయములుగాని విమర్శించబడును. వ్యాఖ్యానిరుక్తములు ప్రస్తుతాంశపు యథార్థస్థితిని కనుగొన గోరుచుండును. విమర్శన ప్రస్తుతవిషయమునకును యితరములగు వానికిని గల సంబంధమేర్పరచుచుండును. వస్తుతత్వమెరుంగుటకన్న ననేకవిషయముల పరస్పరసంబంధ మెరుగుటయే విమర్శనముల ప్రయోజనమగుచున్నది.

పాల్ బోర్గెట్ — విమర్శన కుతూహల మాంతరించు

లేదు. కాని మానసవ్యాపార పరిశీలనముగ బరిణమించి రూపాంతర మొందియున్నది.

బుకానన్ — విమర్శన మొక కళ. దీనికి శాస్త్రీయ సూత్రము లేర్పరచ జాలము. కావ్యాది కళలవలె ననంత మగు రూపవిలాసములొందిచెన్నొందగలదు. కొన్ని లక్షణ సూత్రములను బ్రయోగించి, వాని ప్రామాణ్యమున కళా విశుద్ధత నేర్పరచు విమర్శకాచార మిదివరకుండినది. ఇప్పుడు విమర్శకుని డెందమున విషయము బులకరింపజేసెడి రసభావ ములనే విమర్శనలు వెలిబుచ్చుచున్నవి

బనోసు — విషయప్రపంచమునంతను అవలోకించి సంసార సమష్టిని బరిశీలించి యన్నిటవర్తించు సూత్రము లేర్పరచినందున ఆర్యాల్లు ప్రపదేశించిన విమర్శక రహస్య ములంతగా వన్నెకెక్కినవి. కాని యితను జీవించినకాలము నంచరించిన సంఘము వీనిసిద్ధాంతములకు భిన్నముగ నాచ రించుచుండెను. ఆర్యాల్లుకూడ ఆనాటి వ్యక్తిస్వాతంత్ర్య ధర్మ మనుసరించియే నడచుచుండెను. ఆకాలపు సారస్వ తము కాలధర్మమగు వ్యక్తిస్వాతంత్ర్యము, సర్వసమత్వము మున్నగు సూత్రముల మన్నించి తదనుకూలముగ నడచు చుండెను. ఇట్టి సందర్భమున ఆర్యాల్లు ప్రోక్తమగు నుదా రలక్షణ మర్యాద లంతగ ననుసరింప బడలేదనుట నొకవింత గాదు.

ఫర్డినాండు బ్రూనేటేర్ — (సారస్వత విమర్శన) లో — సిద్ధాంతభాగమందు విమర్శనధర్మములు మూడుగ చెప్పియున్నాడు. అర్థవివరణము (Explanation) కావ్య విభజనము (Classification) గుణదోష నిర్ణయము (judgment) విమర్శకుడు కవిహృదయమును విప్పిచెప్పవల యును. కవుల స్వీయ చరిత్రాంశములకు భిన్నముగ కావ్యా ర్థమేర్పడవచ్చును. అందుచేత కృతులందు కవిస్వభావ మేవరకు బ్రతిబింబించియున్నదో? యే పట్ల అసంబద్ధముగ నున్నదో? వేర్పరచి చూపవలెను. కవుల జీవితానుభవ ములేగాక యితరుల భావములు, గ్రంథములు, సమకాలి కాభిమానములు, కావ్యరచనకు దోడ్పడి యుండును. కవి ఒక జాతిలోనివాడై ఆజాతియొక్క తాత్కాలికసంచల నోద్వేగ మాత్రలకుగూడ సంక్రమించుచుండును. మఱియు నవీన పత్రికాప్రభావమున జాత్యభిమానించి భావప్రచారమంత ర్జాతీయవైశాల్యమున విప్పారుచున్నది. గనుక, విమర్శ కుడు, కావ్యమునకును, కవియొక్క జాతికిని దేశకాలావస్థ కును భావప్రపంచమునకును గల సంబంధ విభేదములను లెస్సగ విస్తరింపవలయును. విభజన విమర్శనములు ప్రకృ తిశాస్త్రపద్ధతుల నాశ్రయించి శాస్త్రీయ విభజనముగను; సదాచార ధర్మముల బరికించి నైతికవిభజనముగను; సౌందర్య సూత్రముల ననుసరించి కావ్యమందలి రససౌందర్యవిచారణ జేయు రసవిభజనముగను మూడు తెరవుల నేర్పడుచున్నవి. పై రెండుపద్ధతులు (అర్థవివరణము లేక వ్యాఖ్యానము, విభజనము) కావ్యముల నిజసత్త్వమును దేటపరచును.

కాని ప్రస్తుతాంశము యితర కళాస్వరూపములకు తీసిపోవునా? మిన్నయగునా? యను వుపమానక్రమము, గుణదోషనిర్ణయము సద్విమర్శకుల కర్తవ్యమైయున్నది. ఇది కళాలక్షణము లేర్పడుటకు సాధనమగుచున్నది. విమర్శనలు ప్రజాభిప్రాయమును, అభిరుచులను శాసించుచుండును. కవులకు దారిజూపును. కళారీతులను సంస్కరించి సన్మార్గమవలంబింపజేయును. తరతరములనుండి వచ్చుచుండిన కళాలక్షణముల బోషించిగాని, ఖండించిగాని విమర్శనలు కళాసంప్రదాయముల జావకుండ నిలుపుచు, తరువాతి సంతతుల కందించుచున్నవి.

కారో — నవీనవిమర్శనము దాని పతన హేతువులు. 1882 అను గ్రంథములో — ఫ్రెంచివిమర్శన మూడుకారణములచే పసదప్పియున్నది. 1. వాఙ్మయ ధురంధరులు లౌకికపదవు లపేక్షించి రాజకీయ వ్యవహారములందు బాల్గొని యందలి పాక్షికప్రవృత్తులను సారస్వతమందు జేర్చుచున్నారు 2. పత్రికలు వెల్లువిరిగి లేతరచనల కవకాశ మొసంగుచు వ్రాసినవాని వ్యాసమెల్ల బ్రచురించుచు నుద్గ్రంథోదయము నడ్డగించుచున్నవి. 3. విమర్శకు లేదో యొక కళాంశమందు ప్రత్యేకపరిశోధన మొనర్చి కూపస్థమండూకములై, సర్వతోముఖమగు విమర్శనల వ్రాయజాలకున్నారు.

కోలన్ — (Critic and Artist) — అను గ్రంథములో — పరమానుసిద్ధాంతము కళావిమర్శనమందుకూడ విని

యోగ మొందుచున్నది. విమర్శకుడు క్రొత్తవిషయముల జూడవలయునేగాని క్రొత్తభావముల వెలిబుచ్చ నాతుర పడ కూడదు. కళాస్వరూపమందు రచయితయొక్క స్వభావ మును వెదకిజూడవలెను. కవిస్వభావ మెఱింగినగాని కావ్య మర్థము కాదు. కాని, విమర్శనలో కవుల రహస్యజీవన క్రమముల బ్రకటించకూడదు. విమర్శకులు ఆత్మవిచారణ మొనర్చి స్వకీయదృష్టిమాలిన్య మెరింగి వీలగునంతవరకు దానిని వారించి యభిప్రాయ మొసంగవలెను. విమర్శకశక్తి మూడువిధముల ననుసరించి క్రమవృద్ధి నొందుచున్నది. ముందుగా కళాస్వరూపమును జూచి యచ్చెరువొంది విస్మయానంద విభ్రాంతుడగును. తరువాత కళావిషయమందలి మంచి చెడ్డలు, యథార్థముగ విచారింపబూనును తుదకు రచయితల వ్యక్తిస్వరూపస్వభావములను దైవతుల్యముగ పూజింప దొడగును.

ఎమిలీడెషానెల్ — టైను, సెంటుబూవ పద్ధతిలో శారీరశాస్త్ర సిద్ధాంతములను బ్రయోగించి వాఙ్మయఖండ మెట్లాని బరీక్షించినచో (1) అది వ్రాయబడిన దేశకాలములు (2) కవియొక్క జాతీయత (3) అప్పటి కాలమానము (4) రచయితకవియా? కవయిత్రియా? (5) వారివయసు (6) మనస్థితి (7) శీలము (8) ఉద్యోగము (9) విద్యాప్రా వీణ్యత (10) శరీరారోగ్యము మున్నగు విషయములన్నియు వెల్లడిపడగలవు.

జాన్ డ్రైడెన్—నాటకముల యవతారికలో విమర్శన మనగా (A standard of judgment whose purpose is to enable us to observe those excellences which should delight a reasonable reader) సహృదయ సంస్కారిపాఠకుల నానందపరచెడి కావ్యాంశములను, రసవిశేషములను, జన సామాన్యమునకు దెలియునటుల వివరించి రసవివేచన మొనర్చి విప్పిజెప్పెడి వాఙ్మయవిశేషమని చెప్పియున్నాడు.

జార్జిజైలియటు— వ్యాసములు 1885 సద్గ్రంధముల లక్షణమిది-మానవుని యాధ్యాత్మిక జీవనమునకును సద్వర్తనమునకును యీకవి యెవ్విధమున దోడ్పడియున్నాడు. అను ప్రశ్నలతో కావ్యముల విమర్శింపవలయును.

కారల్ ఎల్జే—ఆంగ్లశబ్దశాస్త్రవు పువాదులు 1889-విమర్శనలు గ్రంధస్థమగు విషయమును బరిశీలింపవచ్చును. Textual Criticism) ఇందు కవియుపయోగించిన పదజాలము, వ్యాకరణ విషయములు, శైలిక్రమములు పద్యవృత్తములు, అలంకారములు, అర్థగాంభీర్యతమున్నగు నాతని స్వకీయప్రతిభాసంజనితములగు విశేషములు విమర్శింపబడును. రససౌందర్యవిమర్శనలు కావ్య మేజాతిలోనిదో నిర్ణయించి ఆజాతి కావ్యముల సామాన్యధర్మముల బరికించి వానివెలుగున

కావ్యప్రశస్త్యమే రచనను. ప్రపంచములోని వస్తువుల సౌందర్యము యెందున్నదని విచారింప, యేవస్తువందు వస్తుజాతియొక్క సామాన్యోత్తమధర్మము లెక్కువగ గోచరించునో అదియే యందమగు వస్తువని రసజ్ఞులెంచుచున్నారు. సౌందర్యమనగా జాతీయస్వభావమొకవ్యక్తి యందు సంపూర్ణప్రకాశమొందుటయే విమర్శకులు, వాఙ్మయపురోహితులు, ప్రసిద్ధ కావ్యములను లోతుగబరికించి యందలి తత్త్వార్థమును గ్రహించి వానిలోనగుపడు సదృచన పద్ధతుల నేర్పరుచుటయే విమర్శకధర్మము. సృష్టిక్రమమూహించునై తిహాసకుడే విమర్శకుడు. విమర్శన కావ్యములను జల్లించి గుణదోషములనేర్పచగలదేగాని కవులకు సహజముగ లేని మాన్యత దెచ్చిపెట్టజాలదు.

హెన్నెక్విను—శాస్త్రీయ విమర్శనము 1888—లో—జాతీయత, దేశకాల పరిస్థితులు వలన కావ్యవిశేషము లేర్పడకపోవచ్చును. కవి సర్వస్వతంత్రుడై తన మానసారామమున తనకు రుచించు భావప్రసూన ప్రపంచమొకటికల్పించి యందున దేలి యానందింపగలడు. అందుచేత, కవి ప్రతిభ నెరుంగుట ముఖ్యావశ్యకము. విమర్శకులు కళల మంచిచెడ్డల నిర్ణయింప నవసరము లేదు. కృతి కల్పన మెట్లు సంభవించెనో విచారింప బనిలేదు. కాని కళాస్వరూపమందు వ్యంగ్యముగ ధ్వనించు కవిప్రతిభాస్వభావములను వాని సాంఘికమానసిక ధర్మములను పరిశీలించి వెనుకవలయును.

హావెల్సు— విభావానుభవసంభూతమగు కళాస్వరూపమును విమర్శించుటలో "ఇదివాస్తవమా? వాస్తవజగత్తునందలి స్త్రీపురుషజీవితములందగుపడెడి ధర్మములు, సంకల్పములు, ఆవేశములు, ప్రారంభములు దీనియందు యథార్థముగ జూపబడినవా? అను సంప్రశ్నముతో నారంభించవలెను. సామాన్యవిమర్శనలు వాఙ్మయప్రవాహసంచారవైఖరుల కాశింపనేరవు.

హెన్రీజేమ్సు—ఫ్రాన్సులో విమర్శనమొక లలితకళగ భావింపబడుచున్నది. అచ్చటి విమర్శకు లుత్తమకళాస్వరూపములనే గైకొనిజర్చింతురు. మానవమనఃపరిభావమును, చరిత్రను, స్వభావమును అడుగంట జవిజూచు దీక్షాపరత్వమును పొంది విమర్శకుడు కొంతతరి తనయహంకారాభిమానములను జంపికొని కొండొకకాలము తనయభిమానసిద్ధాంతముల బ్రవర్తింపజేసికొను; విషయభావలోకమునందు మునిగి తేలుచు, అదే పనిగ నిపయూనస్థను సంభావించి రసానుభవమొంది, జీర్ణించుకొని అంతస్సారమును, లోతుగ బరికించు ఓపికతో క్రొత్తలరయు వేడుకతో రసావేశతత్పరుడై కావ్యార్థమును దెలిసికొనుచు, నిస్పక్షమానసంబున దెలిసినదాని విప్పిజెప్పుచు, చక్కని తరిఖీదునొందుచుండవలెను. విమర్శకుడు ఆఖ్యాయికుడు నొకేసరిగతివాడు. విమర్శకు డనేకగ్రంథకర్తల స్వభావముల జిత్రింపనెంచును. ఆఖ్యాయికుడు అనేకపాత్రగుణముల జిత్రించును.

ఆంద్రూలాంగు—విమర్శన మొక గొప్పవిషయము కాదు. దీనివలన వాఙ్మయలోకమునకు లాభమున్న నష్ట

మెక్కువ గలుగుచున్నది. వ్రాసిన వ్రాయదగిన విమర్శన లెట్టివంటే కొన్ని సద్గ్రంథములను లోకఖ్యాతమగు వాని జను వుచు అప్పుడప్పుడు వీని సాంగత్యమున మొలకెత్తు భావము లను నివేదించును సరససారస్వతాటవీసంచారధీరులగు బుద్ధి మంతులు వ్రాసికొనిన చిత్తానుభవములు — ఇవి మనమట్టి గ్రంథముల జదువునపుడు కొంత మార్గదర్శకసహాయము నొసం గుచుండును.

ఎడ్మండు గాసీ — కళాస్వరూపములు బోల్చిచూచెడి యుపమానవిమర్శనము కొంచెమించుమించుగ కావ్యగౌరవ మునకు దగియున్నది. విమర్శకుడు కళాస్వరూపముల విభ జింపవలయునేగాని నిందాభినందనముల కీయగొనగూడదు. తెలివితేటలు, సూక్ష్మగ్రహణశక్తి, సానుభూతి, అనుకంపము వ్యక్తిపరిభావనము మొదలగు గుణములు విమర్శకునం దగు పడవలెను.

లవెలు — ఇప్పటికిని ప్రాచీనయావనకృతములే పట్టుకు పెనగులాడుచున్నవి. విమర్శకున కుండవలసిన గొప్ప తెలి వెంతో లేదు. సత్కవులను ప్రసిద్ధకావ్యములను కడుపార గౌరవింపగలిగిన జాలును. విమర్శన కేసూత్రాలు లేవు. "He reads most wisely who thinks everything into a book that it is capable of holding". సంస్కారము విమర్శన అను పుస్తకములో-విమర్శకుడు కవిహృదయము నెఱుగ యత్నింపవలెననియు కావ్యములోని దోషముల వెతు కుటకన్న సరససందర్భముల జూచి యానందించుటయే విమ ర్శకధర్మమనియు చెప్పియున్నాడు.

మాంబీ—(Significance of modern criticism) లో హెరరు, గెటే, సెంటుబూ, ఆర్నాల్డు, ఎమర్సను మున్నగు వారు ప్రస్తుతకాలానుకూలమగు వాఙ్మయరూపమొకదాని వికసింపజేసియున్నారు. విమర్శనయందు శాస్త్రదృష్టి కావ్యపద్ధతులననుసరించి రసవంతముగ విస్తరణమొందుచున్నది. కవి కెట్టి స్వతంత్రకల్పనశక్తులున్నవో, యెట్టి రసప్రదీపక సామర్థ్యమున్నదో విమర్శకులుకూడ నద్దాని నొప్పుచున్నారు. కావ్యాదికళాస్వరూపములందగుపడు జీవితావస్థల యంతర్భావమును విమర్శకులు వెల్లడించుచున్నారు.

మాక్లోగ్లిను— సారస్వతవిచారణలో ప్రకృతిశాస్త్ర సూత్రము లుపయోగింపదగదు. రసాయనప్రయోగము లను కావ్యక్రమమున జేయగలుగుదురేని కావ్యముల బ్రకృతిశాస్త్రపద్ధతుల మీాద నడిపింపవచ్చును. శాస్త్రము, వస్తుస్వభావ మరయుచుండును. ఇందు సత్యమే యథార్థమే ఆదరణీయమగువిషయము. కళావలోకనమందు వలయునది సహృదయత. (Literature will never yield its best, unless we approach it in a spirit not of fact but of sensibility.)

మాక్మిలను—సుస్వరూపముల జూచినపుడు నరు డానందపరవశు డేల గావలయునో చెప్పజాలము. రసాను భూతి నిర్హేతుకముగ జరుగుచున్నది గాన రసోద్దీపనకు సర్వ విషయము లలౌకిక చమత్కారశోభితంబులు గాన, కళలందు స్ఫురించు రససౌందర్యముల ననుభవింపగలమేగాని వీని

రూపనిర్ణయ మొనర్చు విమర్శకసూత్రముల నుపపాదించ నేరదు.

మార్నైల్—విమర్శనలవలన ప్రాచీన సారస్వత మందలి మంచిపట్టుల గ్రహించుచున్నాము. అనగా విమర్శనలు కావ్యములను జావకుండ గాపాడి ప్రవర్తింపజేయును. మఱియు, మానవమనోవిజయసూచనలగు లలితకళాశాస్త్రముల మంచిచెడ్డ లరసి వాస్తవమేర్పరచును. సత్యమై, సుందరమై, శాశ్వతమై వెలుఁగొందఁగల సత్కృతులను వాఙ్మయజాలమునుండి విడదీసి యెత్తిపెట్టెడి పని విమర్శనలు చేయుచున్నవి. కావ్యవిమర్శనమందు కావ్యకాలపు ఆచారములను మానవస్వభావములను గుర్తించి వానివెలుఁగున కావ్యార్థమును గ్రహింపవలయునేగాని మన నవీనాభిమానములతో విమర్శింపకూడదు.

మౌల్టను — Shakespeare as a dramatic Artist. విమర్శకపద్ధతులు అయిదుతరగతులుగ క్రమవికాస మొందినవి. తొలుదొల్త లక్షణసూత్రపరిమాణముల ఆధారమున కావ్య ప్రాశస్త్యమును నిర్ణయించుచుండిరి. తరువాత లక్షణ విరుద్ధమయిన సారస్వతమందుకూడ సౌందర్యముండవచ్చునని యొప్పుకొనసాగిరి. ఆవల ప్రాచీన నవీన కావ్యముల నొకదానితో నొకటి బోల్చి చూచెడి యాచారమేర్పడెను. అటుపిమ్మట కావ్య స్వరూపమునకును, రచనా విధానమునకును అతీతమగు నిత్యమగు రస సౌందర్య మెందున్నది? యేవిధి సిద్ధించుచున్నది? మున్నగు సంప్రశ్నము లావిర్భవించెను. తుట్టతుదకు సారస్వత సూత్రముల నెఱుంగు నుద్దేశ్య

ముతో అనుమానిక విమర్శన మేర్పడినది. ఇందలి మొదటి సాధనము సారస్వత విశేషముల పరిశీలించి చూచుట. రెండవది వానిని విభజించి విషయక్రమంబున వర్గీకరణ మొనర్చుట. మూడవదగు చివరమెట్టు వీని యాధారమున సారస్వత సూత్రములు ననుమానించి యేర్పరుచుట. విమర్శనలు నిర్ణాయిక పద్ధతితో మొదలిడి పై చెప్పిన అంచెలు దాటుచు అనుమానిక వర్గీకరణము వరకు విస్తరించినవి. విమర్శన చరిత్ర వలన కవులు నిరంకుశ స్వాధికారులనియు, లక్షణ నిబంధనలు వారిని యడ్డు పెట్టనేరవనియు "జయంతి తే సుకృతినో రససిద్ధాః కవీశ్వరాః" అను శ్లోకోక్తియు స్థిరపడుచున్నవి. Art is called art becuase it is not nature. విశ్వసృష్టి పద్ధతుల నవలంబించి కూడ నందునకు భిన్నముగను అంతకన్న నేవో కొన్ని విశేషములను గలిగి యుండుట చేతనే కళాసృష్టి యొక ప్రత్యేకాంశముగ గౌరవింప బడుచున్నది.

క్లాసిసిజమ్ — లాక్షణికవిమర్శనమందు (classical criticism) శాస్త్రసూత్రములు, ప్రమాణములు, పరమాదర్శములుగ పరిగణింపబడి, విరివిగ ప్రయోగింపబడెను. భావవిమర్శకులు (Romantic critics) చరిత్రార్థమున, కావ్యములు బరిశీలించి, సారస్వతము సాంఘికస్థితిని ప్రతిబింబించునని తలచుచుండిరి. తరువాత మానవమనోవ్యాపారముల గుర్తెరుగు సాధనముగ సారస్వతముపయోగింపబడుచున్నది.

నిస్సార్థ—పరాను సారస్వతచరిత్రములో— గ్రంథ

విమర్శనమందు మూడువిషయముల గమనింపవలెను. (1)కవి యొక్క జాతీయాదర్శములు, ఆ సారస్వతపు ప్రత్యేక లక్షణములు, దీనియందెంతవరకు గనుపడును? (2) భాష దీనిలో నేవిధి వికాసమొందినది? (3) మానవజాతియొక్క ధర్మాదిలక్ష్యము లెంతవరకు దీనిలో నుద్దీపింపబడియున్నవి. కావ్యాదికళలు మానవమును రంజింపజేయుచుండ విమర్శనలు మనస్సునకు దారిజూపెడి యొజ్జలై యుపచరించుచున్నవి. ప్రీతికరమగు విషయములపట్ల మానవమునకు చక్కని సంస్కారమొసంగి కళావైఖరు లొక్క తెరవున నిర్మితసూత్రములనంటి యేర్పడవనియు భిన్నరుచులగు లోకమునకు రసానందమొసంగగల వివిధరీతుల కళలున్నవనియు నిర్వచించుటయే విమర్శనోద్దేశ్యము. విమర్శనలు కవుల నగ్గడించుచు నవతారమూర్తులుగ నారాధింపవచ్చును. లేక ఒక్కొక్క జాతి కావ్యపద్ధతి సంస్కరింపజేసిన కవిని గైకొని వాని కావ్యప్రశంసలో నాజాతి కవిత్వవైఖరులను విస్తరింపవచ్చును. లేక కావ్యప్రశంసవలన సత్కళాసూత్రముల నేర్పరచుచు చదువరుల కళావైచక్షణ్యమును సంస్కరింపవచ్చును.

పేజి—విమర్శకులు కవుల యొక్క ప్రత్యేకవ్యక్తిత్వమును గమనించి కావ్యమందది యెవ్విధమున విస్తరింపబడినదో తెలుసుకొనవలయును. అనగా కవుల స్వభావాభిమానములు రుచులు ప్రత్యేకవిరచనపద్ధతులు కావ్యమందు మాననీయాంగములగుచున్నవి. కృతి నెరుంగుటకు కృతికర్త నెరుగవలయును.

పాలు—తమ యభిప్రాయముతో లోకులెల్లరు నేకీభవింపవలయునని విమర్శకు లభిలషింపకూడదు. మొత్తముమీద కృతిప్రాశస్త్యమునుగూర్చి లోకములో నభిప్రాయైక్యముండవచ్చును గాని దానిలో పలువురకు వేర్వేరు పట్టులు రుచించుచుండును. సారస్వతేతిహాసముల రచించువారు కవుల రసాభీష్టముల బరిశీలించుటయేగాక నానాటి లోక మభిమానించుచున్న కళాదర్శముల గూడ గమనింపవలయును. అనగా కవిని, పరిస్థితులను, వీని పరస్పర సంబంధములను విచారింపవలయును. వివిధకాలముల నరసు లీకావ్యమును గురించి పడిన యభిప్రాయములను ఆయా కాలస్వభావములను గమనింపవలయును. కాల కలితమగు రుచి భేదముల వలన నేర్పడు విమర్శకాభిప్రాయ భేదములను విడదీసి కావ్యమందందరును యేకగ్రీవముగ నొప్పుకొనిన రమ్యాంశముల నెరుగవలయును. ఇట్లు రచింపబడిన విమర్శనలు కృతి సౌందర్యమును, నిత్యత్వమును నిర్ణయించును. కవిని కాలార్థమున బరిశీలింపవలయును.

పాస్నెట్టు—Comparative literature లో—నిక్కము బలుక విమర్శకుడు కవికన్న మిన్నయని జెప్పవచ్చును. The true glimmerings of human divinity are visible not in the creation of the artist but in the reflection of the critic. కవి సృజించిన కావ్యములందుకన్న విమర్శక వ్యాఖ్యానములందు ఆత్మప్రభావ మెక్కువగ నగు పడుచున్నది. కవి తన స్వకీయవిభావనాశ్రితమగు భావ ప్రపంచమున మైమరచి దేలుచుండును. అనంతమగు విశ్వ

ములో సంచరించుచున్నానని పొరపడుచు సమకాలికాచార భాషాభావాదర్శ పరిమితులలో జిక్కుకొని బద్ధుడై యంధ పాంథునివలె దరిగానక దిరుగుచు నిస్సంకల్పముగ తనకు దోచిన భావములను వెల్లడించుచుండును. ఇట్టి మైమరపు వలననే కవికి తన్మయత్వము తదేకజ్ఞానము కలుగుచున్నవి. వీనిచే నతని కృతులు రసోద్రేకమొందుచు నాత్మవంతమై జెన్నొందుచున్నవి. కవిదృష్టి హృదయాంతరాళముల చీకటిబిల ములనుండి బహిర్గహితమై శాస్త్రదృష్టిలో విహ్వొంది తన పరి మితి నెరింగి యథార్థమును జూడనేర్చినచో తన భావములు, విభావనలు, తనకే రుచింపవు. అనగా కవి తనపిచ్చి తన కానందమనునట్లు తోచినరీతి తెలిసినదానిలో తన్మయత్వ మొంది రచించుచుండును. విమర్శకు డట్లుగాక దేశకాల సంజనితాభిప్రాయ భేదములను విషయప్రపంచమును వాస్తవ సత్త్వమున బరిశీలించి యెక్కువ నిశ్చితమైన, లోకానుభవ నిరూఢమైన, భావముల నాదరించుచుండును. విమర్శకుల భాషాప్రయోగము కూడ లోకాచారసమ్మతముగ ప్రమాణ ముగ నుండును. రసోద్రేకమందు కొరవడినను, విజ్ఞాన వైశాల్యమందును భావరూఢియందును విమర్శకుడు కవిని మించుచున్నాడు. కవులు తమవిభావనచే విషయార్థములచే నూహించుచునావేశవిభ్రాంతికితన గొన్నిసమయముల యథా ర్థమును గ్రహింపనేరరు. విమర్శకు లింతకన్న లోతుగ జూడ గలరు.

రెనాను— బుద్ధివైభవ మనేకవిధములు. దేని దారి దానిదే. ఒకదానితో నొకటి బోల్చి యిదమిద్ధమని

నిర్ణయింపనేరికిని దరము కాదు. వివిధభావములలో నుండెడి స్వల్పభేదములను రుచివిశేషములను గమనింపగలుగు విచక్షణాయే రసజ్ఞతయే విమర్శన మనిపించుకొనును. ఇది చెప్పిన నేర్పవలవిగాదు. స్వతస్సిద్ధముగ జనియించు రసవిచక్షణను ఓపికతో బలిపడి మంచికృతులను వీక్షించుచు శాస్త్రాంశముల గమనించుచు క్రమముగ శిక్షించి పెంచవచ్చును. విమర్శనలు కృతిసౌందర్యరహస్యముల గుట్టు మట్టు లరయుచు వెఱ్ఱియాశ్చర్యమును తగ్గించినను లోతుపాటు లేర్పడిన గౌరవ మాపాదించును. మతగ్రంథములు, దేవస్తుతులు, ప్రకృతియొక్క బాహ్యచిహ్నములలో పరమేశ్వరుని ప్రభావ మూహించి మితిలేని భక్తివిశ్వాసముల బురికొల్పుచుండును. ఇవి ఆస్తిక ధర్మబోధకములని గారవింపబడుచున్నవి. ప్రకృతిలోని యంతర్వ్యాపముల లోతుగబరికించు శాస్త్రగ్రంథములు, మతగ్రంథముల లోతు లేమిని యధిక్షేపించుచు, ప్రజల మూఢవిశ్వాసమును దొలగించుచు, నాస్తికవాదములుగ నెంచబడుచున్నను, మతగ్రంథములకన్న నెక్కువ సుస్థిరమైన పీఠముల మీఁద యెక్కువ విశాలమైన ధర్మములమీఁద నీశ్వరతత్వమును స్థాపించుచున్నవి. శాస్త్రములు కొన్ని దేవమూర్తుల గౌరవమును తగ్గించినను పరతత్వముయొక్క ప్రభావమును మఱింతగొప్పగ విశాలముగ సత్యముగ ధర్మసహితముగ నిరూపించుచున్నట్లే విమర్శనలు కవుల బాహ్యగౌరవమును కొన్నివేళల తగ్గించినను కళాస్వరూపముల సత్యసౌందర్యమునుమాత్రమెక్కువమంచిదారులలో తెలియజెప్పును. అందుచే విమర్శనలవలన కవులకు, కృతులకు, నిక్కముగు మేటిగౌరవ మేర్ప

నుచున్నది. నిలుపనేరని నీచమూర్తులుమాత్రము విమర్శ కానంబున కాలి మడయుచున్నవి.

రాబర్ట్సన్—Criticism is the wording of the active or energizing result of the mental impression made by books. All art including verse, and all literature is an energizing result of an imperession made by things and actions. విషయప్రపంచమును నవలోకించునపుడు, వివిధవ్యక్తుల చేష్టావ్యాపారముల జూచునపుడును, మానసమున నొకవిధమగు ప్రకోపన మేర్పడును. ఇట్టి మానసప్రకోపనమే, పాటలపాటే, కావ్యాదికళలందు వెల్లడియగుచున్నది. ఇట్టి కృతుల బరిశీలించునపుడేర్పడు భావప్రకోపనము విమర్శనరూపమును దాల్చుచున్నది.

సెంటుబూవ్—విమర్శకులు సంఘాభిప్రాయములను అభీష్టములను వెల్లడించుచు, సంఘముయొక్క కళాకార్యనిర్వాహకులుగ నాచరించుచున్నారు. సంఘముతో సహకారమున బనిచేయునపుడే విమర్శకు లుపయోగకారులగును. విమర్శన మొకకళ. దీని నభ్యసించువారలకు తదనుకూలమగు నైజమనీష సహజముగ నేర్పడియుండవలెను. కాని, క్రమముగ వివిధరకముల బుద్ధిజాతులలో వాని వ్యాపారరీతులను బరిశీలించి మానసశాస్త్రవిజ్ఞానము బెంపొందినపుడు, విమర్శనశాస్త్రవిరూఢి గొందగలరు. కవియొక్క వ్యక్తిత్వమును అతని కులసాంప్రదాయము, శిక్ష, స్నేహములు, అతని నిత్యవ్యాపారములు, అనుభవములు, మున్నగు విషయములనన్ని

టిని తప్పులుగ నెరింగి వీనివెలుగున కవియొక్క ప్రత్యేకప్రతిభ దెలిసికొని యాతని కావ్యముల విమర్శింపవలయును.

సైంట్సుబరీ— కావ్యమూలమున జదివియుండని సంస్కారుల కా కావ్యమునుగురించి యెట్టి యభిప్రాయమును గలుగజేయును? అను పరీక్షవలన విమర్శనల మంచిచెడ్డ లరయవచ్చును. సద్విమర్శనలు కృతిస్వరూపమునుగురించిఅందలి వస్తుకల్పన భాషాచమత్కృతులగూర్చి జదువరులకు సంపూర్ణాభిప్రాయమును గలుగజేయవలెను.

షోపెన్హోర్— The critical taste is the femenine of genius కవిప్రతిభ పురుషప్రభావమున రాజిల్లుచుండును. విమర్శకుల కళావిచక్షణ దీని కర్ధాంగిసహాకారమున నుపచరించుచుండును.

స్టాప్ఫర్— మనుష్యులు తమజీవితకాలములో ననేక విధములగు మనోవికాస మొందుచుందురు. ఇట్టి వికాసమే దేశచరిత్రలందును కళాచరిత్రలందును మానవజాతియొక్క మానసపరిణామ మందును గోచరించును. సంఘజీవనము వ్యక్తిజీవన వికాసపద్ధతులందే విప్పొందుచుండును. ఈదృష్టిలో విమర్శనలు మూడుమెట్లమీద నారోహణమొందినవి. మొట్టమొదట నలంకారసూత్రముల యాధారమున కళాప్రాశస్త్యమును బరీక్షించు ప్రామాణిక విమర్శకు లరుదెంచిరి. తరువాత తమయనుభవములను అభిప్రాయములను జర్చించు విమర్శకపద్ధతు లేర్పడినవి. తుట్టతుదకు కృతులకును పరిస్థితులకును గల సంబంధమరయు చారిత్రవిమర్శకపద్ధతు లేర్పడినవి. విమర్శన కావ్యసృష్టికి తీసిపోవు సారస్వతవ్యాపారమై

నను యివిరెండును పరస్పరసహాయమున బెంపొందుచున్నవి. కావ్యక్రియలో నొకింత విమర్శకతత్త్వ మంతర్గర్భితమై యున్నది. విమర్శకుడు కవివలెనె సహజమగు నుత్సాహమును రసావేశమును రమణీయసందర్భపరిజ్ఞానమును గలిగి రచించుచున్నాడు. హంసక్షీరన్యాయమున వాఙ్మయములోని రసవత్సౌందర్యములు నేరి చదువరుల కెరిగించుటయే విమర్శకుని పరమధర్మము.

సైమన్డ్సు—మానవజాతిలో కొన్ని సామాన్యధర్మములు మానసప్రవృత్తులు నిత్యముగనున్నవి. మరికొన్ని దేశకాలావస్థల ననుసరించి యావహించుచుండును. వీనికిని కళాసంప్రదాయమునకును గల సంబంధముల జక్కగబరిశోధించి తెలిసికొని యాతత్త్వమున కళాస్వరూపముల మంచిచెడ్డ లేర్పరచుటయే విమర్శకతత్త్వమగును. మంచివిమర్శకునందు గుణదోషవివేచనసామర్థ్యము, రమ్యవిషయముల బాహాటముగ నుగ్గడించి తెలిబుచ్చుకుతూహలము శాస్త్రములందకుంఠిత పరిజ్ఞయు జేరియుండును వివేకము, ఔదార్యము, శాస్త్రీయదృష్టియు గలవాడే సద్విమర్శకుడగును.

టైను - ఆంగ్లసారస్వతచరిత్రమను మహాగ్రంధములో- వృక్షములను, జంతువులను, పరిశోధించు ప్రకృతిశాస్త్రపద్ధతు లనుసరించి, సారస్వతచరిత్రమును విచారింపవలెను. భూసారమును బట్టియు, స్థలవిశేషమును బట్టియు, శీతోష్ణస్థితినిబట్టియు, బీజక్షేత్రములసహకారమనుసరించియు, వృక్షజంత్వాదికముల స్వరూపస్వభావములు కాలక్రమమున వికాసించునట్లు సారస్వతరూపములుకూడ తొల్లిటి సంప్రదాయములను, పరిస్థితులను, ఆశ్రయించి వికాసించుచు తదనుకూల

మగు రూపభేదము లనుభవించుచుండును. విమర్శన వాఙ్మయ స్వరూపముల వికాసక్రమమును పరిశోధించు ప్రకృతిశాస్త్ర మనఁజెల్లును. Criticism is the natural history of the works of the human mind. ఒక కాలములో ఒక జాతి యొక్క ప్రత్యేక స్వభావ స్వరూపాంకిత మగు వాఙ్మయ ముత్పత్తి జేయును అందుచే సారస్వత పరిశోధనమందు మూడు విషయముల గమనింపవలెను. (1) జాతి, దానియొక్క సంప్రదాయములు, స్వభావములు (2) దాని నావరించెడి సాంఘిక రాజకీయ నైసర్గికపరిస్థితులు (3) కాలస్వభావము.

అర్లిడు— విమర్శనలలో పరిష్కరణము, వ్యాఖ్యానము, తాత్పర్యవిబోధనము, గానించు పద్ధతి నీవిమర్శన మనఁజెల్లును. ఉత్తమవిమర్శకులు కావ్యమును మొత్తము మీఁద జూచుచు అందలి కావ్యలక్షణములకును అందు నెలుగొందు సమకాలిక చరిత్రసందర్భములకును గల సంబంధ మరయుచుండును.

విల్లిమేన్— విమర్శనకూడ నొకవిధమగు కావ్యకలనయే. సద్విమర్శకులు కవులవలెనే తాముచూచి యనుభవించిన బాహ్యవిషయములను స్వతంత్రసంకల్ప చమత్కృతితో నవ్యకల్పనలతో నపూర్వస్వరూపసౌభాగ్యమేర్పఱచి చిత్రించు జాణతన మొప్పియున్నారు. They have the air of inventing that which they observe. పరమోత్తమ విమర్శనలందు గుణవివేచనము, రసవిచక్షణ ఖండిత

విమర్శార్థమునగాక సఖండసౌందర్యరాశిగ గావ్యపాటవమున నగుపడును.

వార్డు— విమర్శకులు కావ్యప్రపంచము నెప్పటికప్పుడొక క్రొత్త దృష్టిపథమునుండి వీక్షించుచుందురు. కళాస్వరూపలందగువడు వివిధాంశముల, భిన్నప్రకృతుల నొక్కసూత్రమున గూర్చి సౌందర్యస్వభావమును దేటపరచెడి వివేకమమరి యుండును. ఇట్టివిమర్శనలు కావ్యగౌరవమునకర్హమైయున్నవి.

వైదేవా— "నైసర్గికీ సురభిణః కుసుమస్య సిద్ధిః మూర్ధ్ని స్థితిః ర్నచ రణై రవతాడనాని" అనునట్లు సత్కావ్యములు పూజింప ప్రేమింప నేర్పడినవిగాని చీలవలు వలవలుగ విడదీసి జూడ నేర్పడలేదు. ప్రజలందరు సరసులై సహృదయులై యుదారులై మెలంగు సంఘస్థితిలో విమర్శనము పయోగింపనేరదు. In an ideal state of culture huma. nity would have no use for criticism. Works of art are made not to be judged but to be loved.

విమర్శనచరిత్రలో విమర్శకసిద్ధాంతముల క్రమవికాసముగాని రచనాపరిణామముగాని విశదీకరింపబడును. విమర్శనబీజములు ప్రాచీనకావ్యములందలి సత్కవిసమాదరణము, దుష్కవి నిగ్రహణము మున్నగు నంశముల దెల్పువాక్యములలో నగుపడును. కవులు అభిమానించిన కావ్యములబట్టియు తమకుదాము నియమించుకొనిన కావ్యప్రతిజ్ఞలబట్టియు కాలక్రమమున కవిలోకమున కావ్యా

దర్శము లనుభవించిన వివిధావస్థలు దెలియనగును. రుచిభేదముల మూలహేతువులగు సాంఘికాదర్శములు, ప్రజాభీష్టమువలన దెలియగలదు. విమర్శన జిగీషవలనను, స్వాభిప్రాయప్రకటనోద్దేశ్యమునను, అహంకారమునను అద్భుతాశ్చర్యగౌరవంబుల కతనను కవుల పరస్పరవిరోధమునను పరుల యున్నతిని, పేరుపెంపు నసహింపజాలనియసూయాసంతుష్టులచేతను లక్షణశృంఖలముల సడలించు స్వాతంత్ర్యనిరతిచేతను జనియింపవచ్చునని పలువురు పలురీతులభిప్రాయపడుచున్నారు. విమర్శన చరిత్రమందు పరిణామసిద్ధాంతసూత్రములు నిదర్శనమొందుచున్నవా? లేక, విమర్శకపద్ధతులు చక్రనేమిక్రమంబున గాని, ఆవర్తక్రమంబునగాని తరంగపరంపరవలెగాని మారుచున్నవా? జాతీయత, దేశకాలములు, మానవజాతుల అన్యోన్యసహకారము, మున్నగు స్థితిభేదములచే విమర్శనపద్ధతులొందెడి మార్పు గమనింపవలసియున్నది. అన్నిదేశములలో నొకేవిధమగు వికాసక్రమమున విమర్శకవాఙ్మయము పరిపక్వమొందుచున్నదా? లేక ప్రత్యేకమార్గముల నాశ్రయించియు, సారస్వతవిస్తరణమనుసరించియు, నడచుచున్నదా? విమర్శన క్రమవికాస మొందు నెడల నొక్కొక్కకాలములో నొకవిధమగు మర్యాద లాచరణలోనికరుదెంచి ప్రాబల్యమొంది విస్తరించి క్రమముగ నవ్యావృత్త్యనుపయోగదైన్యమనుభవించి యస్తమింపవలెను. వాని తావున వేరొండు పద్ధతులేర్పడవలెను. అన్నిరకముల విమర్శనలు ఒకేకాలమందగు పడునా? లేక, నొకదానివెనుక నొకటి జనాభిమతమగుచుండునా! అలెగ్జాండరు చక్రవర్తి

కాలములో యవనభాషయందును (కావ్యనాటక శిల్పాది కళలు పరిణతరూపముల దాల్చిన తరువాతి తత్త్వార్థపరిశోధక కాలములో); ఆంగ్లదేశమున ఎలిజబెత్తుకాలపు కవితావిర్భావమునకు పర్యవసానముగను; 19వ శతాబ్దములో ప్రకృతిశాస్త్రదృష్టితో సమస్తవిషయముల బరిశీలించు భావపరీక్షాసమయమునను మంచి విమర్శనలేర్పడినవి. కావ్యకలవ మిక్కుటముగ జరిగినతరువాతగాని జరుగుటకు పూర్వముగాని విమర్శకవ్యాపారములు జెలరేగుచుండును. విమర్శకుడు మొలకెత్తజేసినభావములకు, తరువాతికవులు స్వరూపాలంకారముల నొసంగుదురని ఆర్నాల్డు అభిప్రాయము. విమర్శకుడు కవులకు మార్గదర్శి యగుచున్నాడు.

క్రైను, ఆర్నాల్డు, గూర్కిక ర్ మున్నగువారి యభిప్రాయములో విమర్శనలు కావ్యక్రియావ్యాపారముల ప్రోత్సహించియు, నడ్డగించియు, క్రొత్తదారుల మరల్చియు, వాఙ్మయోత్పత్తికి సాధనములగుచున్నవి. కవులకు ప్రజాదరణమును సంపాదించి యిచ్చుటయు, మరికొన్నిట అవజ్ఞాప్రతిభలను మరుగుపరచి చిరకాలమొక కవిని గౌరవవిహీనుని జేయుటయు, కవులకు వస్తుభాషాకళాస్వరూపనిర్ణయాదులందు తోడ్పడుటయు మొదలగు కార్యభార మీవిమర్శకులపై నున్నదని వీరియభిప్రాయము. కొందరు, విమర్శకులు కావ్యమునుశాసింప నసమర్థులని చెప్పుచున్నారు. నిజ మీరెంటి మధ్యనుండును. విమర్శనస్వభావమునుబట్టి వాఙ్మయమున ననుకూలప్రతికూల పరిస్థితులేర్పడును. షేక్సుపియరునాటకములు, మిల్టనురచించిన స్వర్గభ్రంశము, గేటీగారి ఫాస్టు, స్కాట్టు, డిక్కెన్సు మున్నగు

వారినవలలు.—ఇట్టి యలౌకికమేధావిజయ సూచనలు, విమ ర్శకమర్యాదలను తలక్రిందుచేసి నవ్యసారస్వత లక్షణనిర్మా ణమునకు గారణమైనవి. మహావిమర్శకులు కొందరు కావ్య కలనకు దారిజూపి భావిప్రయత్నముల శాసించిన దృష్టాంత ములుకూడ గలవు. విమర్శక సూత్రములు యెప్పుడు యె ట్టులు నేవి యుదయించినవి? ఇందులో జాల ప్రాచీనమైనవి యేవి? సమస్త దేశములకు సామాన్యమైనవేవి? ప్రత్యేకమైన వేవి? భావప్రచారమున నిది యెప్పుడు ఎవరివలన నెవరికి సం క్రమించి వారిచే నేరీతి బెంచబడినవి? ఒకరు బాగున్నదను దానిని మరియొకరు బాగుండలేదనుటయు, మరల నింకొకరు దానిని సమర్థించుటయు, మొదలుగ విస్తరించు విరోధాభిప్రా య నిరంతర వ్యాపార సమ్మేళనంబున తుట్టతుదకు విమర్శక సూత్రము లేర్పడినవా? అభిప్రాయ భేదముల నిరంతరప్రచా రమునను, వాదప్రతివాదముల నిరాఘాటసమరార్భటియం దును, సర్వసమ్మతమగు సామాన్యధర్మము లేర్పడునని హె ర్బర్టుస్పెన్సరు అభిప్రాయ పడుచున్నాడు. ఈ సిద్ధాంతము విమర్శనలం దెంతవరకు నిదర్శిత మగుచున్నది? సారస్వత చరిత్రములందును, రససిద్ధాంతవికాసమందును గనుపించు పరిణామ సోపానములన్నియు విమర్శన చరిత్రమునగూడ నగు పడుచున్నవి. ప్రకృతిశాస్త్రములు, దేశచరిత్రలు, విజ్ఞానసర్వ స్వపు సమస్తాంశములు విమర్శక మార్గమున కావ్యార్థ నిరూ పణకు దోడ్పడుచున్నవి.

బ్రూనేషగీ:—ల్యాకిటికుక్ లిటరరీ, అను గ్రంథములో ప్రాచీన విమర్శనము, వివిధరకముల కావ్యములను, వాని పెం

ఫును బరిశీలించుటలో నుదయించి, కవులకు కావ్యము లల్లు సూత్రముల నేర్పుటలో బరిణత స్వరూపమొందెను. అరి స్టాటలు, ప్రాచీన విమర్శనల మూలపురుషు డనదగును. అప్ప టికి, యవనదేశములలో నుండిన మతములు, అభిమానాభిప్రా యములు, ఆచారములు, కళాస్వరూపములు, యెంతవరకు మంచివి? ఎందున తర్కానిలంబున ముగ్గిపోవును? అను విచా రణ జరుగుచుండిన భావసంక్షుభిత స్వతంత్ర యుగమునందు యవనుల విమర్శక సిద్ధాంతము లేర్పడెను. తరువాత మధ్య కాలములలో యూరపునివాసులు, కులవృత్తు లవలంబించి కులధర్మముల గౌరవించి, శంకావిహీనమగు భక్తివిమూఢతలో నివసించుచుండిరి. భావ స్వాతంత్ర్య మెుదవని యిక్కాల మున కావ్యాదుల యంతస్సత్త్వమును గెలికిచూచెడి విమర్శన లేర్పడలేదు. ఉన్నవేవో వ్యక్తిస్వాతంత్ర్య రహితముగ ప్రి మాణ పురస్కారంబుగ నుండెను. నవ్యభావము లావిర్భవిం చినవెనుక ఫ్రెంచిదేశములో విమర్శన విస్ఫారి క్రమారోహణ మొందియున్నది. రినైసాన్సు ప్రభావమున నిటలీలో వ్యక్తి స్వాతంత్ర్య సంకల్పము లుదయించెను. ప్రాచీనకావ్యములు, యవనసీమల స్వతంత్ర వాతావరణములో విలసిల్లినవి, గ్రమ్మర జదువబడెను. మొదటి కారణమున నన్యోన్య విరోధము లేర్పడి యసూయాభరితమగు దోషాన్వేషక విమర్శన లేర్ప డెను. రెండవదానికతన విద్యాప్రాగల్భ్య మగుపడు భాషా విమర్శన లంకురించినవి. ఫ్రెంచిదేశమునకు వ్యాపించినంతనే యీ దుర్లక్షణములు మారిపోయి విమర్శనలు సారస్వత స్వ రూపమొంది, రసవిచారణందును, వేదాంతార్థమందును చాలి

త్రిక ప్రకృతిశాస్త్ర వీధులందును రమ్యముగ వికసింపదొడ గెను. దూబెల్లీ ఫ్రెంచి సారస్వతములో ప్రాచీన కావ్యలక్షణంబులకు పరమగౌరవమొసంగి, ప్లీయేడు కవిమండలి కృతులను పెద్దజేసి, లాక్షణిక కవిత్వమునకు పునాదులేర్పరచి, ఫ్రెంచిజాతీయ సాంప్రదాయములను మొదలంట పెకలించి, కావ్యానుశాసకుడై వెలుగొందెను. తరువాత స్కాలిగెరు, కావ్యతత్వమను గ్రంథములో (Poetics 1607) యవనలక్ష్యముల నిరాకరించి రోమకలక్ష్యముల గ్రైకొనెను. కావ్యవిషయముల జక్కగ నేర్పరచి సూత్రముల బ్రతిపాదించెను. మాల్హార్బు చేతిలో విమర్శనము నిర్జీవసూత్రప్రాయ మొందినది. కావ్యములందు రసభావ విభావనలకన్న నిర్దుష్టత, ఔచిత్యము, కృత్రిమ సౌందర్యము, మాననీయ కావ్యలక్షణములుగ నెంచబడెను. ఛాప్లేను, కావ్యసౌందర్యమునకును, జాతీయ స్వభావమునకును గలసంబంధము విచారింపదొడగెను. బాయిలోయందు శాసనాధికారములను దిరస్కరించెడి ఫ్రెంచీయ స్వతంత్రభావములు మునుమొద లగుపడుచున్నవి. ప్రకృతిని యుక్తియుక్తముగ నుచితముగ ననుకరించుటయే కావ్యసౌందర్యమునకు గారణమని విశ్వసించి, ప్రాచీనులు ప్రకృతి ననుకరించెడి తెరవద్భుతముగ బారజూచిరి గాన, వారి కృతుల ననుసరించి వ్రాయవలయునని బాయిలో బోధించుచుండెను. పెరాల్టు ప్రాచీన నవీన కావ్యఖండముల బోల్చిచూచి వీని మంచిచెడ్డల గురించి గొప్ప విమర్శక వివాదమును జెలరేపెను. స్వభావరుచు లీతని ప్రాతపెంపున నభిమతములాయెను రూసో, డిడరాటులు, వ్యక్త్యభిప్రాయ మామోదించుచుండిరి.

మదామున్ స్టీలు, విల్లెమెన్, సెంటుబూ, తైను మున్నగు వారు చారిత్రిక పద్ధతులను ఆనుషంగిక విమర్శక మర్యాదలను పెంచుచుండిరి.

గూత్రికెర్:— యవనరోమక పరాసు విమర్శకుల దాసులంటి ఆపిడ్డు అనువాదు జర్మనీలో ప్రామాణికసూత్రి విమర్శన మారంభించెను. వీని ప్రభావమున జర్మను సారస్వత మరాజకపు విచ్చలవిడినుండి రక్షింపబడినది. జర్మను భాష జక్కగా సంస్కరింపబడి, జర్మను భావవికాస ముదయించినది.

మోల్టను:— విమర్శకచరిత్ర, కవి విజయమును, పరమాధికారమును జాటుచున్నది. The whole history of criticism has been a triumph of authors over critics- గుణవివేచనముతో నారంభించి అయినను మోల్టనిట్లు మగ విమర్శనము ఆనుమానిక పద్ధతుల జేసినది. మొట్టమొదట ప్రాచీనకవ్యక్తుల ప్రమాణమున కొత్త కయితల మంచిచెడ్డ తేర్చ రచబడెను. రెండవమెట్టులో నవీనకవిత్వముకూడ కొంత సౌందర్య మొప్పునదిగ నంగీకరింపబడెను. కాని కావ్యలక్షణములకు విరుద్ధమని పగయుచుండిరి. తృతీయమంచికలో ప్రాచీన నవీన కావ్యములను, సమానగౌరవమున నొండొరుల బోల్చి విమర్శింపసాగిరి. నాల్గవరంగమందు గుణదోషవిచారణ వెనుకపడి రసాన్వేషణము ప్రాధాన్యమొందెను. పంచమాంకమున కావ్యస్వరూపముల వెనకి యందలి యంతస్సత్వమును గ్రహింప నుద్యమించెడి, యానుమానిక విమర్శనము లేర్పడినవి. ఇది మూడు అంచలుగ విస్తారుచున్నది. మొదట

విషయావలోకనము, ఆవల విషయవిభజనము, వర్గీకరణము, తుట్టతుదకు కావ్యార్థముల సూత్రీకరణము. ఇందలి కడపటి ప్రయత్న మిప్పుడిప్పుడే తలయెత్తుచున్నది.

రాబర్టుసను:— విమర్శకపద్ధతులు జలతరంగ క్రమములో నారోహణావరోహణ మొనర్చుచు, కాలక్రమమున నెక్కువ వైశాల్య మొందుచున్నవి. ఇటీవలివరకు విమర్శకులు కొద్దివిషయములో ధర్మైక్యతను స్థాపింప నుద్యమించుచుండిరి. 17,18 శతాబ్దముల విమర్శన మిందునకే పాటుపడినది. కాని రుచిభేదములు, కళాసూత్రము లన్యోన్యవైరుధ్యమున నేర్పడుచు నొకవిధమగు అవిశ్వాసమును బొడుగొల్పెను. ప్రజలు సారస్వతవిమర్శనల బదులు సారస్వతమునే జదువదొడగిరి. ఇందువలన ఆనుమానిక విమర్శన మేర్పడెను. ప్రస్తుతమిది ప్రబలుచున్నను, కాలపరిణామమున సాంఘిక శాస్త్రము, మానసశాస్త్రము, రసవిచారణల మీద నాధారపడి విశ్వములోని సమస్త దేశీయ వాఙ్మయరూపముల యొక్కయు, కళావిశేషముల యొక్కయు, సామాన్య సౌందర్య ధర్మములను దెలుపు కళాసూత్రము లేర్పడును. ప్రాచీనవిమర్శకులు తమకు లభ్యమైన కొద్దిలక్ష్యముల యాధారమున కళాసూత్రముల నూహించుచుండిరి. ఇవి విస్తీర్ణానుభవములో నవ్యాప్తిదోష మనుభవించెను. కాని ప్రస్తుత విజ్ఞానసాధనలు, పరిశోధకపద్ధతులు, ప్రతివిషయమందు భూమండల మశేషముగ బరిశోధించుకతన భావికాలములో కళయొక్క నిత్యసార్వత్రిక సౌందర్యరహస్యములు వెల్లడియగు నవకాశము లమరియున్నవి. భావికాలములో

కళారహస్యములు యథార్థముగ నెఱుకపడును.

టిస్సాటు:— The evolution of French criticism అను గ్రంథములో —విమర్శకులు మూడు తెగలవారున్నారు. బ్రూనేపరీ, లెమేటర్, సారస్వత విమర్శనకు నిదర్శనకులు. షేరరు, నైతికవిమర్శనమునకును; టైను, బోర్గెటు, హెన్నెక్వేనులు పరిశోధక విమర్శనకును Analytical criticism పాత్రులు. సారస్వత విమర్శకులు కొన్ని సూత్రములను ప్రమాణములను గైకొని చరిత్రార్థమునగాక కార్యార్థ నిరూపణోద్దేశ్యముననే కావ్యముల విమర్శించుచుందురు. నైతికవిమర్శకులు సదాచార మర్యాదల వెలుంగున కళావిషయముల బరిశీలింతురు. పరిశోధకవిమర్శకులు సాంఘికసందర్భములను, రసాంశములను, ఆధారపరచుకొని కావ్యములకును అవి జనించిన పరిస్థితులకును గల సంబంధ మరయుచుందురు.

# వాఙ్మయస్వరూపము.

## (1) స్వభావము, పరిమితి.

గ్రంథరూపమున మనకు జేరెడి విజ్ఞానసంతతియు వాఙ్మయమనజెల్లును. భావములు, అభిప్రాయములు, వాగప్రతివాదములు, రసానుభవములు మున్నగు మానసవ్యాపారముల వాక్యనిరూపణమంతయు వాఙ్మయమగుచున్నది. Literature consists of all the books where moral truth and human passion are touched with a certain largeness, sanity and attractiveness of form. నైతికధర్మములు, నరుడనుభవించెడి రసములు, వైశాల్యముగ జ్ఞానవంతముగ జాగరూకతతో కమనీయరూపమున విస్తరింపబడిన పుస్తకములన్నియు వాఙ్మయనామమున కర్హమగుచున్నవని మార్లే చెప్పుచున్నాడు. లౌకికోపయోగవిహీనమై, విజ్ఞానప్రబోధముకన్న జ్ఞానప్రదీపనమే ముఖ్యాంశముగ నెంచి విభావనశక్తులాధారపరచుకొని రచింపబడిన గద్యపద్యాత్మకంబగు వాఙ్మయమెల్ల సారస్వతకళాసౌందర్యమొప్పుచున్నది. రూపక సారస్వతమందు

మనుష్యుని మానసవిజ్ఞానకోశముల సహకార విరోధప్రవృత్తులు వెలుఁగొందుచున్నవి. సారస్వతమొక కళాస్వరూపము.

## —♦(2) లలితకళలు, సారస్వతము.♦—

సంగీతము చిత్రలేఖనమువంటి లలితకళ, సారస్వతమని కొందరి యభిప్రాయము. మఱికొందరు కవిత్వమే లలితకళయనియు, గద్యరచన యుపయోగి క్రియాకౌశలమును దెల్పుననియు, యింకొకపు రసాత్మకమైనయెడల గద్యము కూడ కళాస్వరూపమును దాల్చుననియు, వేఱొకరు సారస్వతము కళయేగాదనియు మానసవ్యాపారసంజనితమగు, లౌకిక (సమాజసాధనముగు, వాచకసాధన మనియు భిన్నాభిప్రాయములు వెల్లడించుచున్నారు. సారస్వతము లలితకళ యైన యెడల దీనికిని శిల్పచిత్ర సంగీతాదులకును భేదమేమి? వీనికి విషయభేదమున్నదా? ఇతరకళలందు బ్రకటింపనేరని యెట్టి భావముల వాఙ్మయరూపమున బ్రకటింపవచ్చును? వాఙ్మయ విషయమునకును రూపమునకును గల సంబంధము లెట్టివి? వాఙ్మయకళయొక్క మూలసూత్రములెవ్వి? మానవజీవితము, విభావానుభవములు, వ్యక్తిప్రభావము మున్నగునవి దీని స్వరూపనిరూపణ కెటుల దోడ్పడును?

## (3) విషయము.

సరసవాఙ్మయమున కేవైన ప్రత్యేక వస్తుసామాగ్రి యనుకూలించునా? జీవితానుభవములు, మానవస్వభావము, ప్రకృతిలోని రమ్యదృశ్యములు, పరతత్వనిరూపణము, మాన

వుల యాశాభిమానములు, మనుష్యునకు మానవసమాజ ములోను, భగవంతునితోను గల సంబంధములు, వాఙ్మయం బున నిరూపింపదగునని పెద్దలు చెప్పుచున్నారు. వాఙ్మయ ములో మానసికభావము లెంతవరకు జేరదగును? సద్గ్రంథ ములన్నిటిలో నీతిబోధ యవశ్యధర్మమా? కవియొక్క వ్యక్తి యస్వభావ మెంతవరకు కావ్యవిషయము గావచ్చును? సౌం దర్యము, పరతత్వసూచన, సామాన్యత, గల విషయములే కావ్యాంశమగునా? విషయప్రతిపాదనమందు సద్గ్రంథములు వస్తుసామంజస్యమును పాటింపవలయునా?

### (4) రూపము.

గణములు, ఛందస్సు, వాక్యసరళి మున్నగు పదప్రి యోగవైచిత్ర్యములు సారస్వతమునకు రూపసౌభాగ్య మొన గూర్చుచున్నవి.

### (5) భాషా స్వరూపము

ఇది బహుసంకీర్ణమైన విషయము. భాషాతత్వవేత్తలు పదాచిత్యమునుగూర్చియు, శబ్దశాస్త్రాంశములగూర్చియు, ఖండనవిమర్శనల వ్రాయ సమర్థులైయున్నారు. మోక్షము ల్లరు (The science of language)భాషాతత్వమను,పువన్యాస మాలికలో శబ్దమునకును, అర్థమునకును, గల సంబంధ మారసియున్నాడు. వాగర్థములకునిరంతర సాహచర్యము, అవి నాభావసంపత్తియు గలవని యాతని యభిప్రాయము. ఆంగ్ల విజ్ఞానసర్వస్వములో శబ్దోత్పత్తినిగూర్చి వివరించుచు, విట్నీ, పెక్కుతలవుతళుకుల గురిపించియున్నాడు. (Language serves

better as the means by which a man is enabled to understand himself than to communicate with others) ఇతరులకు తనభావములను వెల్లడించు సాధనముగ కన్న వస్తు పరిజ్ఞానమును తనకుతానే తెలిసికొనుటకు మనుష్యుడు భాష నుపయోగించుకొనుచున్నాడు.

## (6) రీతి, లేక శైలి

శైలియనగానేమి? ఒక కాలములో తద్రూపపరిస్థితులలో కవులు విస్తరించిన శైలిక్రమములు మరియొక కాలమునాటి రచనాపద్ధతుల విమర్శించుటకు ప్రమాణము లగునా? సామాన్యముగ కళలన్నిటిలో శైలియను పేరునకు జెల్లిన లక్షణములేవి? వివిధకళలందు వివిధరీతు లెట్టిరూపముల దాల్చుచుండును? శైలి కవియొక్క వ్యక్తిస్వభావము ననుసరించియుండునా? ఇది యెంతవర కాతని మనస్థితిని, భావనక్రమమును వెల్లడించును? భాషాంతరీకరణమందు మాతృకలోని శైలిని యనుకరింపగలరా? నానాదేశముల జాతీయస్వభావ మాదేశభాషాప్రయోగవైఖరులలో నగుపడును. భావమునకు, శైలికి యెట్టి సంబంధములున్నవి? భాషావేత్తలు నిర్ణయించెడి వాగర్థసంబంధములు సమస్తభావములపట్ల వర్తించునా? అలౌకిక నిగూఢభావమును క్రొత్తగ జూచి వెల్లడించుట, (Vision) మనస్ఫూర్తిగ దలచినది వెలువరించుట (Sincerity) లేక, యథార్థనిరతి, రచనాసౌందర్యము, కూర్పుసొబగులు, రసస్ఫూర్తి యీనాల్గు గుణములు వాఙ్మయప్రాశస్త్యమును నిర్ణయించునని లూయిసు గావించిన ప్రతిజ్ఞకు వాఙ్మయస్వరూపములన్నిటిని సమర్థింప

గల వ్యాప్తి కలదా? స్పెన్సరు నిర్వచించిన వాచానిగ్రహము (Economy) కొద్దిపలుకులతో యెక్కువభావమును వెల్లడించు పలుకుపోడుపు) కావ్యగౌరవనిర్ణయమునకుయెంతవర కుపయోగించును ?

## (7) అలంకారములు.

ఇందీక్రింది విషయములు విచారింపదగును— అలంకారముల స్వభావము; విషయానుభూతిచే నేర్పడు వస్తువిజ్ఞానమునకును, అలంకారములకును, గల సంబంధము; సామాన్య సంభాషణములో నే యలంకారములు జేరుచున్నవి? ఏవి కావ్యములందు ప్రత్యేకప్రయోజనము దాల్చుచున్నవి? దృష్టాంతము, నిదర్శనము, ఉపమానము, ఉత్ప్రేక్ష, రూపకము మున్నగు నలంకారప్రవచనములందు యెవ్విధమగు మానసవ్యాపారములు జేరుచున్నవి? అలంకారములవలని ప్రయోజనము— యివి యెవ్విధమున భాషాయోష కలంకారభూతము లగుచున్నవి ? అలంకారములు వాచకమును శక్తివంతముగ జేయునా ? లేక రచనాసౌందర్యమునకు దోడ్పడునా ? లేక కావ్యార్థమును విశదీకరించుట కుపయోగించునా ? అర్థాలంకారములన్నియు నెన్నివర్గము లగుచున్నవి? వీని మానసికోత్పత్తి యెట్టిది? డీమిల్లీ, బ్రాడ్లే, గ్రీవు మున్నగువారు అర్థాలంకారముల గూర్చి విస్తరించియున్నారు.

## (8) వాఙ్మయ ప్రయోజనము వుద్దేశ్యము

కొందరు విషయమునకు భిన్నముగ ప్రవృత్తి, యుద్దేశ్యము, సూచన, ప్రయోజనము, ధ్వన్యర్థములు, సందేశము

మున్నగు ప్రత్యేక ప్రయోజనాంశములు సారస్వతమునకు గల-
వని నమ్ముచున్నారు. గ్రంథమందు విస్తరింపబడిన సందర్భ-
ములు, రచయితలను గ్రంథరచనకు ప్రేరేపించిన యావేశోద్దే-
శ్యములు, చదువరుల భావముల మార్పుటలో గ్రంథ ముప-
యోగింపబడి తెరవు, ప్రత్యేక కళానైపుణ్యము మున్నగు విష-
యము లాయాగ్రంథప్రయోజన విమర్శనములో నవలంబింప
వలసియున్నవి.

### (9) రచయితలు.

శిల్పకుడు, గాయకుడు, చిత్రకారుడు మున్నగు నితర లలితకళాభ్యాసులకును, సారస్వతోపాసకులకును గల భేదమెద్ది? సారూప్యమెద్ది? అర్థము, కామము, యశస్సు, మోక్షాపేక్ష మున్నగు లౌకికాపేక్షల ప్రేరణమూలకన్న ననివార్యమగు, సంకల్ప విహీనమగు, నిష్కామకమగు, సత్కళావిరచన ప్రవృత్తులే, మహాకవులను కావ్యనిర్మాణ దీక్షితుల గావించెనను మాట నెంతవరకు సమర్థింపగలము? రచయితలు ప్రజ్ఞాప్రభావమున సద్గ్రంథముల గూర్చుచుందురా? లేక సౌధ శిల్పకుల వలె ముందుగ ప్లానువేసుకొని దానిననుసరించి రచింతురా? కావ్యమందగుపడు రసభావములను కవి రచనాసమయమున ననుభవించుచుండునా? లేక నటునివలె యనుభవించినట్లగుపడునా? గ్రంథమునకేర్పడిన ప్రాచుర్యము, విక్రయబాహుళ్యము, విమర్శనాందోళనము, దాని విలువను దేటపరచునా? గ్రంథ ప్రచురణము గావించు ముద్రణాధికారులు, పత్రికాధిపతులు, గ్రంథ విక్రేతలు, మున్నగువారు సారస్వతము నేరీతి శాసించుచుందురు? గ్రంథకర్తలు తమకుదోచిన భావములను తమకు

రుచించిన రీతిలో బ్రమరించుచుందురా! లేక పాఠకసమాజ పు అభీష్టముల గమనించి రచింతురా?

## (10) వాఙ్మయ విభజనము.

పెక్కుపరిశోధకులు వాఙ్మయమును గద్యపద్యవిభేద మున రెండుతెగల క్రింద జేర్చుచున్నారు. రూపమునకు ప్రాధా న్యమొసంగి కొందరును, విషయమే ముఖ్యాంశమని కొంద రును, యివిరెండును వాఙ్మయస్వరూపము నేర్పరచునని కొంద రును, భిన్నాభిప్రాయములను దెలుపుచున్నారు. కళాసరసత నొప్పు సారస్వతముగాను, శాస్త్రనిరూఢిగల్గినదిగాను, కొందరు కావ్యసారస్వతమనియు శాస్త్రసారస్వతమనియు, విభజించి యున్నారు. ఇంకొకరు భావోత్పాదకము, విమర్శనాత్మకము, వ్యవహారసాధకము, ప్రీతిదాయకము, ఆఖ్యాయికము narrative భావాధికారపూరితము, Subjective వర్ణనాత్మకము, దృశ్య ప్రాబంధికము మున్నగు నాల్గుతరగతులలో వాఙ్మయమును విభ జించియున్నారు. వాల్టరుపేటరు, శైలిస్వభావమును విచారించు వ్యాసరాజములో సారస్వతమును (Good and great) యుదా రమైనది, సురుచిరమైనదిగ రెండుశీర్షికలలో జేర్చియున్నాడు.

జర్మను శబ్దశాస్త్రజ్ఞులిట్లు విభజించిరి:—

| రచనారీతి | విమర్శనాత్మకము | భావభరితము | ఉభయమిశ్రితము |
|---|---|---|---|
| పద్యసారస్వతము గద్యవాంగ్మయము | మహాకావ్యము Epici చరిత్రలు Historical | భావగీతములు Lyrical వేదాంతము | రూపకములు అలంకార గ్రంధములు |

ఉద్దేశ్యమునుబట్టియు, విషయమునుబట్టియు, సారస్వతము రెండువిధము లగుచున్నది.

(1) వాస్తవజగత్తును ప్రకటించు నుద్దేశముకలవి:—

ఇందు విద్యార్థులసాధనములు; ప్రయివేటు వుత్తరములు; దినచర్యలు; మున్నగు ప్రచురింపదగని, స్మృతిగీతములు, హాస్యపద్యములు మున్నగునవి; ప్రకటింపసలవిగాని రాజ్యతంత్రివ్యవహారములకాగితములు, ప్రచురింపదగిన చట్టములు మున్నగు రాజవాఙ్మయము; మానవవిజ్ఞానమును విస్తరించుచు యథార్థవిషయముల దెలిపెడి చరిత్రలు, శాస్త్రములు, కళాసూత్రములు మున్నగునవి, వివిధశాస్త్రములలో మహర్షిప్రాయులగు మహాపరిశోధకులు రచించినసంహితములు; కథలు; హాస్యవాక్యములు మున్నగునవన్నియు చేరుచున్నవి.

(2) ఆదర్శప్రపంచమును నిరూపించు భావాత్మక
సారస్వతము

ఇందు మానవజీవితమునుగూర్చి, స్వకీయానుభవముల గురించి రచయితల స్వానుభవమునుప్రకటించునుపదేశములు, భావగీతములు, సందేశములు మున్నగునవియు; రసరహస్యమును కావ్యస్వభావవిచారణము సలిపెడి విమర్శనములు; భావప్రపంచమును, సంసారస్థితిని, కావ్యరూపమున కథాసాధనమున, విమర్శించెడి నైతికకథలు—విదారకఖండన విమర్శనము, కావ్యకలనకుదోడ్పడు నిర్మాయికవిమర్శనము, (Constructive criticism); మానవజ్ఞానమునువిస్తరించుచు జగత్సూత్రములనందించు శాస్త్రప్రబోధములు; మనుష్యుని నైతిక

జీవనము నుద్ధరించెడి రచనలు; కథారూపమున నన్యాపదేశ మార్గమున గాని, సూటిగ నీతిబోధనొనర్చుచు నినీతిసూత్రముల దెలియజెప్పునవి; యిటులనే మతవిషయముల వెలిబుచ్చునవిగ గ్రంథములు విభజింపబడినవి.

Literature is the totality of written works produced in a given time and place in which a people have found expression for their thoughts and beliefs about the ideal. పరమార్థమును గూర్చి, తత్త్వమును గూర్చి, జీవితాదర్శములగూర్చి, యొకదేశములోని వ్రజలొకకాలములో నూహించి యనుభవించిన భావములను వెల్లడించెడి వ్రాతలన్నియు సారస్వత మనజెల్లుచున్నవి.

శైలి వ్యాకరణపరిజ్ఞాన సంజనితంబగు రచనాక్రమమని బోయక్కు నుడువుచుండ, ఎజ్లేయను వాడువ్యాకరణమునకును కావ్యమునకును సంబంధమేమియు లేదని వాదించుచున్నాడు. రచనాస్వభావము ననుసరించియు, కావ్యవిషయమును, నుద్దేశ్యమును బట్టియు వీని కనుకూలముగ సహజముగ నుప్పొంగి బొరలి వచ్చెడి భాషావైఖరి, శబ్దసరళి, శైలి యనబడుచున్నది. కొంతవరకు ఆకాలపు సామాన్యసంస్కారమును, రుచులను అనుసరించికూడ శైలియేర్పడుచున్నది. శైలి ఆధికారికము (Subjective) విషయాశ్రితము (Objective) అన రెండు విధముల నమరుచున్నది. ఈరెండు పద్ధతుల శైలి గద్య పద్యముల రెంటియందును గాననగును. Style is nature. It proceeds from the culture of the period, from circumstances and from the character of the individual but it also may be hightened by Art శైలి, స్వభావ

సిద్ధముగ తాత్కాలిక ప్రజాసంస్కారమున కనురూపముగ నేర్పడును. కల్పన మర్యాదలు అదివరకెన్నడో ఆచరణయందుండిన, ప్రస్తుతము వాసిదప్పిన సాహిత్యరీతులను జూపుచున్నవి. Manner is the imitation of bygone style, the conditions of whose existence no longer exist. Style springs from an inspiration that is begotten of existing circumstances. ప్రస్తుత పరిస్థితు లేర్పరచు భావావేశమున శైలి సజీవతేజస్ఫూర్తితో నుదయించుచుండును. కల్పన మర్యాదలు, కోతివలె యెవరో యేనాడో యెట్టి సందర్భమునందో రచించిన పద్ధతు లవలంబించి, ఆనాటి కుచితమగు శైలి నయనుకరింప జూచును. కాని, పరిస్థితులు మారినందున, సది మనఃస్ఫూర్తిగ వచ్చినట్లగుపడదు. ప్రాచీన శైలి ననుకరించు కవులు పంథ్యులని యే జెప్పవచ్చును. The purpose of speech is to express thought; and thoughts are expressed by comprehension either by the understanding or the imagination, if by the former we have prose, if by the latter we have poetry. భావములను ప్రకటించుటకు భాష యేర్పడి యున్నది. భాషాప్రకటితములగు భావములు కొన్ని ధరింపబడుచున్నవి. మఱికొన్ని హృదయాంతరాళముల జొచ్చి రసానుభవమేర్పరచుచున్నవి. కొన్ని భావనాశక్తుల బురికొల్పుచున్నవి. మనస్సును, బుద్ధిని కదలించెడి భావములు వాని ప్రకటించు వాక్యములు గద్యసారస్యతముగ బరిణమించుచున్నవి. అంత

రంగము నలరించు భావవాచికములు కావ్యప్రపంచము నేర్ప
రచుచున్నవి.

గద్యము, పద్యము, విషయాశ్రితములై యున్నను ఆయా విషయనూచితములగు భావములలో నెవ్వాని రచయిత ప్రకటింప నుద్దేశించునో వాని స్వభావమును బట్టియు నాతని ధోరణిననుసరించియు వాచకముయొక్క గద్యపద్య స్వరూపములు యేర్పడుచున్నవి. కొన్ని వేళల భావము వస్తువర్ణనాత్మకమై కేవలము విషయాశ్రితముగ నుండును. మఱికొన్నిట రచయితల రసభావానుభవముల వెల్లడించుచు నధికరణ స్వరూపమున నగుపడును. విషయముల వర్ణించు భావములు సులభముగ ద్యోతకమగుచుండును. కవియొక్క స్వకీయ స్వతంత్రాభిప్రాయముల దెలుపునట్టివి తదితరుల విషయానుభవములో జేరని శ్రోతృతతులు గాన, వీనిని బ్రకటించుటకు కొన్ని పదసంకేతము లేర్పరచుకొనవలసి వచ్చుచుండును. భావసాంకర్యమును బట్టి రచనలు విశుద్ధమగు గద్యపద్యములనడుమ ననేక సంకరరీతులను దాల్చుచున్నవి. గద్యము విషయానుకూలమగు ప్రకటనసాధనమై భావము కేలవవిషయాత్మకమై యుండునప్పుడు చరిత్రలు ఆఖ్యాయికములు పుట్టుచున్నవి. భావము రచయితల విజ్ఞానకోశము నుండి యుత్పన్నమై గద్యానుకూలమైనపుడు తత్వవిచారణ ముదయించుచున్నది. పద్యానుకూలమగు, విషయప్రధానమగుభావము మహాకావ్యపురాణ Epic రూపమున వెడలుచున్నది. కవియొక్క భావమును జూపు అధికరణకావ్య ధోరణులు భావకవిస్వరూపమును దాల్చుచున్నవి. రచ

యితల, స్వకీయభావములు, నమ్మకములు, ఆదర్శములు, అభిప్రాయములు, మున్నగు నాత్మీయాధికరణ ప్రవృత్తులు ఇతరుల నడతల నావహించి పరీక్షించునపుడు గద్యధోరణి యుపన్యాసస్వరూప మొందుచున్నది; పద్యక్రమంబున రూపకరూపమును దాల్చుచున్నది. శైలిస్వభావమును నిర్ణయించుటలో రచయితల వ్యక్తిత్వము, భావస్వభావము, విషయము, హేతువు లగుచున్నవి. ప్రాచీనలాక్షణికులు, శైలి, స్టైలు(Style)అను పదముచే గద్యపద్యరచనల రెంటియందగుపడెడి కొన్ని సామాన్యభాషాలక్షణముల నుద్దేశించుచుండిరి. నవీనులు Style is the form and method of expression in language ) వాఙ్మయరూపమున భావములను వెల్లడించెడి రీతి, పద్ధతి, భాషాస్వరూపము, శైలి యనబరగుచున్నదని చెప్పుచున్నారు. శైలియొక్క సామాన్యస్వభావమును విచారించు సూత్రములు స్టైలిస్టిక్ అనబడుచున్నవి (Stylistic). గద్యశైలిని విచారించునది రెటొరిక్ Rhetoric. పద్యశైలిలక్షణములరయునది కావ్యాలంకారమగుచున్నది. (Poetics )పోయెటిక్సు, ఉపన్యాసపద్ధతులు, కావ్యాలంకారసూత్రములు, యథార్థమున శైలివిచారణలోని యంశములైయుండ, గతానుగతికముగ, నవిచారణగ, శైలియే సై వాని యంతర్భాగముగ మన్నింపబడుచున్నది.

గాట్సులు, గమ్మెరీ, ఎల్లేమొదలగుకొందరు ఛందస్సు పోయెటిక్సునకు, (అలంకారశాస్త్రమునకు) సంబంధించిన విషయముకాదని వాదించుచున్నారు. ఏలనన, దీనికి

శైలితో (స్టైలుతో) నెట్టిసంబంధములేదు. కాని వీరి వాద మంగీకరింపదగదు వృత్తభేదమువలన గొంతవరకు శైలి మారకతప్పదు. (తెలుగులో కందము, ఆటవెలది, గీతము లలో నగుపడు పదవాక్యసంధానపద్ధతులకును మిగిలినవృత్తము లందగుపడువానికిని విశేషభేదము కనబడుచుండును.) The style of a poem does not remain uneffected by the selection of verse forms అని ఎల్టే మరియొకతావున నొప్పుకొనుచున్నాడు. ఇందు వలన ఛందస్సుకూడ నలంకారశాస్త్రమున కంగమని మన్నించవచ్చును. కావ్యశైలిని నిర్ణయించు రసభావములు, విషయము, కవిసంస్కారము, పరిస్థితులు మున్నగువానికి సంబంధించి వృత్తభేదము లేర్పడినట్లగుపడును. కావ్యమెట్టి శైలికి మానసికవ్యాపారకోద్దేశ్యముకు కతన జనన మొందెనో ఆయుద్దేశ్యముల యుద్వేగమునకే వృత్తబంధము కూడ తదనుకూలముగ నేర్పడినది. యమకము, అంత్యానుప్రాసము, యతివన్నగు వృత్తలక్షణములు ప్రకృతిలో వ్యక్తమగు తాళక్రియముల, లయాపద్ధతుల కతన స్వభావసిద్ధముగ నేర్పడినవి మానవవిభావనమందుకూడ నొకవిధమగు తాళక్రియము వ్యక్తమగుచున్నది. పదో ఒకవిధమగు పునరుక్తి, పల్లవిత్రమము, పరివర్తనము యున్నది. ఇట్టి లోతుపుపాటులమీద వృత్తబంధముల లక్షణము లేర్పడియున్నవి. తరువాతికవులు యథేష్టముగ వృత్తములవాడుచుండినను వసిని మాన్యాద లుపయోగించిన, కల్పించిన కవులు తమభావముల నదివరకుండిన వేరొక వృత్తములో

జెప్పజాలకయే, రసవంతముగ సంపూర్ణముగ వెల్లగింపనేర కయే, తమ కనుకూలమగు నవ్యవృత్తముల గల్పించిరను మాట వాస్తవము. ఏరి ననుకరించిన మేటికవులు, వృత్తమునకును, భావమునకును గల సంబంధమారసియే రచించియుందురు.

శైలియొక్క సామాన్యధర్మముల విచారించుశాస్త్రము స్టైలిస్టిక్కు అనబడుచున్నది. ఉపన్యాసలక్షణములను, కావ్యాలంకారములను విచారించుటకుముందు శైలీలక్షణముల బరిశోధింపవలెను. బుద్ధిని, మనస్సును, చలింపజేయు భావము లను ప్రకటించుశైలిని, దానిలక్షణములను బరికించువిద్యే, యుపన్యాసతత్త్వము లేక, రెటారిక్కు అనబడుచున్నది. అంతరంగమును, విభావనను, గందళించెడి రసభావనప్రకటనాత్మకమగు శైలిని విచారించునది కావ్యాలంకారము, లేక పోఏటిక్సు అనబడుచున్నది. వృత్తబంధములు శైలికి సంబంధించకున్నను కావ్యాలంకారములయంతర్భాగము. కావ్యాలంకారములలో రసము, భావము, నైతికధర్మము మున్నగువస్తుసంధర్భములు; కల్పనపద్ధతులు, Technic of construction కావ్యసౌందర్యము, రసప్రదీపకసామగ్ర్యాదులును జేరుచున్నవి. అనుకూలమగుశబ్దములను, మాత్రాపరిమితిని, గణనియమములను, చాటించునది కల్పనపద్ధతి లేక టెక్నికు అనబడుచున్నది. పద్యములలోని లయక్రమమును, తాళవరుసలను, విచారించునది మెట్రిక్సుఅనబడుచున్నది.

పాస్నెట్టు—Comparative literature అనుగ్రంథములో

పారస్వత పరిణామసూత్రములను పలుభాషల సారస్వతవికాసములను బోల్చిచూచి గల్పించియున్నారు. సారస్వతమునకు జననబాల్యయౌవనజరాజీర్ణతలు కలవని యీతని యభిప్రాయము. ఇప్పటి వాఙ్మయచరిత్రకారులు కొందరు, కవిజీవితముల విస్తరించుచున్నారు. కొందరు, విమర్శనపూర్వకముగ వారియా దేశముల సారస్వతవికాసమును వివరించుచున్నారు. కొమ్ముతిరిగిన పెద్దవారియసులు వీనికిని మతరాజకీయసాంఘిక పరిస్థితులకును సంబంధమేర్పరచి జూపుచున్నారు. అంతియే గాని వాఙ్మయసంజననము, క్రమాభివృద్ధి, పరిణతరూపసౌభాగ్యము, పసచెడివాసిదప్పుట మున్నగు నవస్థలు, ఏ సామాన్యధర్మములననుసరించి జరుగుచుండునో విచారించువారరుదు. పాస్నెట్టు, బ్రూనెషరీ, లేటూర్నో, సైమన్డ్సు, యింకనొకరిద్దరు, మాత్రమే విశాలదృష్టితో పలుభాషల సారస్వతవికాసమరసి దీని జీవనధర్మముల నిరూపింప బాటుపడియున్నారు. కాని, వీరైన నిశ్చితమగు సూత్రముల నేర్పరచిరని చెప్పజాలము. కళావికాసమనుసరించిన ధర్మములే వాఙ్మయవికాసమందునగూడ నగుపడుచున్నవి. కొన్నికాలములలో కొన్ని సాంఘికమతరాజకీయపరిస్థితులలో కొన్నిరకముల వాఙ్మయములెక్కువగ నభివృద్ధినొందుటకు గారణమేమి? కొన్నివిధములగు సారస్వతరూపములు, భావములు, తరతరములు నిలిచియుండుటకును, కావ్యవిషయములు, రసములు, కల్పనాపద్ధతులు, కొంతకాల మాచరణలోనుండి యావల ననభీష్టములై మరల జక్రనేమిక్రమంబున దలయెత్తి యాచరణలోనికి వచ్చుటకును గారణమేమి? కావ్యపద్ధతుల సంసారావృత్తములను

శాసించు ధర్మములేవైన గలవా? ఒక్కొకజాతి కావ్యరీతు లరుదెంచు పరిస్థితు లేవిధముగ నుండును! ఎట్టి క్రమమున మహాకావ్యాది కల్పనలు ప్రబంధములుగను, ఖండకావ్యము లుగను, చాటూత్కులుగను, భావగీతములుగను బరిణమించు చుండును? కొన్ని దేశముల వాఙ్మయములో కొన్నివిధములగు వైఖరులే వికాసమొందుటకు గారణమేమి? ప్రాచీననవీనసార స్వతము లందగుపడుభేదము లెట్టిపరిస్థితివిభేదమున నేర్పడినవి? కవిత్వము ముందేర్పడినదా? లేక, గద్యరచన తొల్లి యుద యించినదా? ముద్రణాయంత్రము, వార్తాపత్రిక సారస్వత వికాసమున కెట్లు దోడ్పడినవి! తరువాత ఒకదేశపు సాహిత్య రీతులు యితరదేశముల వాఙ్మయము నేవిధముగ మార్చిన దియు, క్రొత్తదారుల నెట్లొందజేసినదియు విచారింపవలయును. వాఙ్మయసంప్రదాయములను వ్యక్తులయొక్కయు, సమాజ ములయొక్కయు, ప్రవృత్తులను వివిధదేశకాలముల వాఙ్మ యము లేగతిశాసించినదియు నరయవలయును.

బ్రూనేషరీ పరిణామసిద్ధాంతసూత్రములను సారస్వత మునకు ప్రయోగించి పరిశోధించి చూచెను. సారస్వతరూ పముల, జాతుల, (Types, Genres) పరిణామ మైదు వృపవమ స్యలుగ దెల్పెను (1) జాతులనిజస్వభావముసాస్వతంత్ర్యవికాసము Reality and independence of types. The differenciation of types జాతులవిభేదములు. (3) The stationary of types వీనినిలుకడ. (4) Modyfying influences వీనినిమార్చు సందర్భములు. (5) The transformation of types సారస్వత జాతులురూపాంతర మొందుట. మానవ మానసము కొన్ని జాతు

లుగ వ్యవహరించుచుండును. ఈజాతులకు విశేష భేదములున్నవి. వివిధకళల ప్రయోజనమందును సాధనసిద్ధులందును భేదము లున్నవి. సారస్వతజాతుల విభేదములు, కళావిభేదములకును మానసవిభేదములకును అనురూపముగ నుండును. ప్రకృతిలో వృక్షజంత్వాదిజీవజాలములలో గుణరూపవిభేద మేరీతి నేర్పడు చున్నదో ఆరీతిగనే సారస్వతజాతుల స్వభావ విభేదము కూడ జరుగుచున్నది. చులకనగ, విస్పష్టముగ, లేతగ నుండు రూపములు, మిక్కిలి సంకీర్ణమైన, ప్రౌఢమైన, జటిలమైన రూపములుగ మారుచుండును. ఏకత్వమునుండి బహుత్వ మేర్పడును. ఇందువలన సారస్వతస్వరూపముల గుణవిభేద మేర్పడుచు వికాసమొదవుచున్నది. The advance through divergence of character from simplicity to complexity from homogenity to hetrogenity. బ్రూనేటరీ లౌకికకవిత్వమునకును, భావ కవిత్వమునకును గల సంబంధము విచారించియున్నాడు. జాతి, దేశము, శీతోష్ణపరిస్థితులు, సాంఘికవ్యవస్థలు, చారిత్రపరిస్థితులు, రచయితలవ్యక్తిప్రభావము, సారస్వతరూపముల మార్పు కారణములై యున్నవి. సారస్వతరూపములు దేశకాలపరిస్థితుల కనుకూలముగు మార్పునొంద యత్నించుచుండును. ఏరూపములు కాలానుకూలముగు మార్పునొందగలవో అవియే జీవింపగలవు. అన్నిరకముల సారస్వతము మిగిలినవాని వెనుకద్రొక్కి ప్రబలమై జీవింప యత్నించుచుండును. కాని అప్పటి పరిస్థితులలో నిలువగలిగినవే, కాలానురూపముగు మార్పు నొందగలిగినవే, జీవించుచుండును. నిలువనేరనివి నశించును. సారస్వతరూపముల

చరిత్ర విచారణ,(History of literary form) కాలక్రమమున సారస్వతవికాసమును విచారించును. అనగా, యేకాలములో నెట్టి సారస్వతము విస్తరిల్లెనో దెలుపుచుండును. సారస్వతపరిణామము (The education of literature) వాఙ్మయ రూపము లేమెట్లమీద గ్రమముననెక్కి ప్రస్తుతరూపమును దాల్చినవో చెప్పుచున్నవి.

బకెల్:—ఆంగ్ల నాగరిక చరిత్రములో—Literature is the product and not in any true sense the cause of civilization నాగరిక వికాసమువలన సారస్వత మేర్పడు చున్నదేగాని సారస్వతమువలన నాగరికత కలుగనేరదు.

కార్లైలు—సారస్వతచరిత్రనుగూర్చిన యుపన్యాసములో—During a healthy sound, progressive period of national existence, there is in general no literature at all జాతీయజీవనము నిరామయముగ, శిరపాయముగ సుస్థిరముగ దినదినాభివృద్ధినొందుచుండెడి కాలములో సారస్వత ముదయించనేరదు.

గ్రాతు:—శైలను, బ్రూనేమగీల సిద్ధాంత మవలంబించి, వ్యక్తిప్రభావమునుకూడ మన్నించుచున్నాడు. మహామతులగు కవులు తమకాలమున కెంతయో ముందుగ జూచుచుందురు. వీరిరచనలు సమకాలిక సారస్వతపు సామాన్యలక్షణముల దెలుపనేరవు. మానవసంస్కారచరిత్రను దెలిసికొనుటకు సామాన్య మేధావుల రచన లుపయోగించినంతగ మహాధీమంతుల రచన లుపయోగింపవు.

హెర్డరు రచించిన గ్రంథములలో, వాఙ్మయ వికాసక్రమమును నిరూపించెడి ధర్మములు, సూత్రములు, కొన్ని వివరింపబడియున్నవి. హెర్డరు 'పరిణామసిద్ధాంత మూహించిన మార్గదర్శి. సాహిత్యవిచారణలోకూడ నైసర్గిక పరిణామక్రమము లితనికి బొడగట్టుచుండెను.

కాజిన్స్కు:— "మహిమున్ వాగనుశాసనుండు సృజియింపన్" అను వాక్యములో నర్థమగునట్లు సాగస్వత మొక్కమారుగ నొక్క మహనీయునిచే, అదివరకులేనిదై, నూతనముగ, సృజియింపబడదు. తొల్లిటిమేటికవులు తమ మతిప్రభావమున విశేషఖ్యాతి నొనగూర్చి యొక వాఙ్మయమునకు లోకప్రసిద్ధి సంపాదించియుందురే కాని వీరుకూడ, సంతకుపూర్వముండిన గొన్ని కావ్యరూపముల ననుకరించియే రచించుచుందురు. ప్రకృతిలోని సమస్తజంతుజాలంబులు బీజక్రమంబున నుదయించి పరిస్థితుల కనుకూలమగు రూపాంతరములను, బహురూపగుణభేదములను పొందునట్టు వాఙ్మయరూపములుకూడ నట్టిపద్ధతిమీదనే విస్తొందుచున్నవి. తొలుదొల్త నెవరో ఒకరు ఒక క్రొత్తదారిని త్రొక్క, నితరులామార్గ మనుసరించి కొన్ని తళుకుబెళుకుల క్రొత్తగ కగిలించుచు పెంచుచుందురు.

మెకాలే :— As Civilization advances the literary imagination suffers a decline నాగరికత హెచ్చుకొలది కళాసృష్టి కాధారభూతమగు కావ్యప్రవృత్తులు విభావనశక్తులు క్షీణించుచుండును.

ఆలిఫెంటు సతీమణి :— కావ్యవికాసమందు ధర్మము

లేవియు బొడగట్టవు. కవిమానసమిట్టి సందర్భములలో నీరీతి వర్తించునని నిర్ణయింపజాలము. ఎవరునుదాని యగాధ గూఢప్రచారముల దెలిసికొననేరరు.

పెర్రి :— మానవసంఘాభ్యుదయమందగుపడెడి ధర్మములే, సారస్వతవికాసమందునకూడ నగుపడుచున్నవి.

ష్లెయోవరు :— ప్రాచీనవిమర్శకులు, కావ్యమందలి యాధ్యాత్మికతత్త్వమును, నైతికోపయోగమును, ప్రధానవస్తుసందర్భమును పరీక్షించుచుండిరి. నవీనులు రసవాదులవలె వాఙ్మయమును, దానికల్పించినమూలతత్త్వముల నెరుంగు వేడుకతో నట్టి పద్ధతులమీద విమర్శించుచున్నారు.

ఫాస్నెటు :—Comparative literature అనుపుస్తకములో, స్పెన్సరు, మెయిను మున్నగు సాంఘికతత్త్వజ్ఞులు మానవసంఘవికాసపరీక్ష కుపయోగించిన దారులంటి—సారస్వతము నాల్గుతరగతులుగ బరిణమించియున్నది. కుల గోత్రములకు సంబంధించిన వాఙ్మయము ; ప్రజాసామ్య మనుభవించు నగరములలో నుద్భవించిన సారస్వతము; ఒక్కొక దేశమునకు సంబంధించిన జాతీయవాఙ్మయము; విశ్వమునకు జెందెడి సారస్వతము. వాఙ్మయరూపములన్నియు నొక్కే విధమగు మూలమునుండి, పునఃపునః, కాలసంకలితములగు మార్గములచే సూక్ష్మావస్థాభేదములను, గుణవిభేదములను జూపు వివిధరీతుల విస్తరిల్లియున్నవి, అని స్పెన్సరు చెప్పుచున్నాడు. భిత్తికాపత్రికటనలు, వార్తాపత్రికలు మున్నగు నవీనసారస్వతాంశముల పూర్వరూపములు తొల్లిటి పలుకు తెరవులందు అంకురప్రాయముగ నగుపడును.

స్టాఫరు:— వ్యక్తులు చచ్చుచుండినను మానవజాతి యంతరింపనేరనియట్లు, వాఙ్మయముకూడ జరామరణబాధల నెరుంగని నిత్యజీవస్ఫూర్తితో, నిండుజవ్వనముతో రాజిల్లు చుండును. రూపాంతర మొందుచుండునేగాని క్షయవినాశ ములు సారస్వతమునకు లేవు.

టైను:—జాతి, పరిస్థితులు, కాలము, అను నీమూడు కారణములు వాఙ్మయవికాసనిర్ణాయక హేతువులై బరగు చున్నవి.

తామ్సను:—భాషాదర్పణంబున ప్రతిబింబితమైన మానవసంఘస్వరూపమే వాఙ్మయమనబడుచున్నది.

వెట్జు:— ప్రకృతిశాస్త్రములవలె యథార్థనిరూఢి నొప్పెడి సారస్వతసిద్ధాంతములుకూడ గాలక్రమంబున నేర్ప డగలవు.

ఉల్ఫ్:— సారస్వతపరిశోధనము మూడు తెరవుల జరుపవలెను. చారిత్రికము, మానసికము, రసవిచారణాత్మ కము.

గైలీ:— యావద్విశ్వసారస్వతమును పశోధించుట కేర్పడినసంఘములో నుపన్యసించును— వాఙ్మయరూపములు, సంప్రదాయములు, జాతులు, వుద్యమములు, కావ్యవిషయ ములు తగినంత శ్రద్ధతో పరిశోధింపబడకున్నవి. ఒక్క రకపు సారస్వతరూపమునైనను, విశ్వవ్యాప్తితో బరిశీలించు నవకాశములే యొక్క విమర్శకునకును గలుగనేరవు. అందు చేత, ప్రపంచములోని వివిధభాషలలో నుత్సాహులై విమ

ర్శించు ధీమంతు లాయా భాషలలోని కావ్యస్వరూపములను వాని పూర్వరూపములను జక్కగ పరిశోధించి లోకమునకు వెల్లడించవలయును. ప్రసిద్ధసారస్వతము లేర్పడిన భాషలనేగాక, వానిలో కావ్యప్రసిద్ధిగాంచిన లాక్షణికప్రబంధములనే గాక, పేరుపెంపులోదవని సారస్వతములను, (లిపిలేని వానినిగూడ) జనసామాన్యమందు బ్రోచుచుండెడి వాఙ్మయమును, జక్కగ బరిశీలింపవలయును. మఱియు రసవిచారణను జక్కని శాస్త్రీయపద్ధతులతో సలిపి, విమర్శకసూత్రములను నమానించి, యేర్పరచవలెను ఇట్టి విశాలపరిశోధనము పలువురి విమర్శకుల సహకారమునగాని యేర్పడదు. ఇట్టి యుద్దేశ్యముతో వివిధభాషల వాఙ్మయపురోహితులు సారస్వతరహస్యవిచారణైకచిత్తులై మెలంగెదరుగాక!

ఆర్నాల్డు —Literature gives nourishment tc the sense of beauty and the sense of conduct. సత్సారస్వతము రసపిపాసను, సదాచారనిరతిని పోషించుచున్నది. వర్డ్సువర్తు మహాకవి రచించిన యసాధారణకావ్యరాజముల గొన్నిటిలో భాషామర్యాద లేమియు గనుపడవు.

అజారియస్ —వాఙ్మయతత్త్వము, అను గ్రంథములో Literature is the expression of humanity. మానవజాతియొక్క సరససద్భావములను వృత్తమువాఙ్మయము ప్రకటించుచున్నది.

బోమెక్:— సారస్వతరూపమును విడిపుస్తకముల యాథాలాపముగ జదివినందున తెలిసికొనజాలము. ఏ దేశపు వాఙ్మయమైనను చెట్టువలె వేరు, మొదలు, శాఖోపశాఖలుం

ప్రసవపరంపరలు, గలిగి మొత్తమునిూద జూచి యానందింప వలసినదిగ నుండును.

బ్రూక్ — Literature is the written thoughts and feelings of intellegent men and women arranged in a way that will give pleasure to a reader. ప్రతిభాశీలురగు స్త్రీపురుషరచయితలు చదువరుల డెంద మలరించురీతి వెలిబుచ్చిన భావములు వాఙ్మయప్రసూనము లగుచున్నవి.

బ్రూనేషెరీ — సారస్వతవస్తువులందు, విషయములందు, విశేషభేదము లగుపడవు. ఎవరురచించినను కొంచెమించుమించుగ నొకేవిధమగు రసభావములను, కథాసందర్భములను, వెల్లడించుచుందురు. కవిప్రతిభ కల్పనయందును, రీతులందును వెల్లడియగుచుండును. శైలి, యెవరిది వారిదే. ప్రసిద్ధకవిశేఖరులు తమ స్వభావమున, కనురూపమగు స్వతంత్రరచనారీతుల నవలంబించి, యిందుననే తమ వ్యక్తిప్రభావమును బ్రకటించుకొందురు.

డీక్వెన్సీ—విశిష్టవస్తుపరిజ్ఞానమును గలిగించు వాఙ్మయ మొండునే; హృదయాంతరాళములు రంజింపజేసి, పరవశపరచుకొను, కావ్యాదివాఙ్మయ మొండును గలదు.

గొల్లరు — కవిత్వము, వుపన్యాసము, గద్యకావ్యములు, విమర్శనములు అను నాల్గురీతుల మనోరంజకమగు సారస్వతము బరగుచున్నది.

హీగేలు—రసవిచారణలో కవిత్వము వాఙ్మయమునకు జూవతంస మని జెప్పవచ్చును.

హిగ్గిన్సను—విస్పష్టత నవ్యనద్భావవిస్ఫూర్తి చక్కని

పదప్రయోగవైదుష్యము విషయమును గూలంకషముగ విచారించి విశదీకరించుట మంచిపొత్తముల లక్షణమైయున్నది.

హార్స్టు:—శైలి యష్టవిధముల వాసికెక్కియున్నది. భావభరితముగను; కావ్యలంకారశోభితంబుగను; రసోద్రేక విమర్శనాత్మకముగను; హాస్యసంకలితముగను; నీతిబోధకంబుగను; కావ్యసౌందర్య మేపారియు; గ్రామ్యఫణితుల దవిలి సొంపెక్కి పలుకు తేనియ లూరించుచును; సరససారస్వత మెన్మిది తెరవుల నలరించుచున్నది. ప్రపంచసారస్వతమును బరిశీలించి దీని యుత్పత్తివికాసపద్ధతులను వస్తుగుణరూపములను నిర్ణయించు సామాన్యసూత్రము లేర్పర్పగలము. అనగా సారస్వతమంతయు కొన్ని ధర్మముల ననుసరించి విస్తరించుచున్నది. మంచి గ్రంథములలో విషయప్రామాణ్యత, ధారా సారళ్యము, వశీకరణశక్తియు పెల్లుబ్బియుండును.

మాబీ:— పుస్తకములను ప్రత్యేకార్థమున బఠింపకూడదు. వాఙ్మయకళాలక్షణముల నిదర్శించు రూపములుగ దలంచి మంచిపొత్తముల నేరి శ్రద్ధమైజదువవలయును.

న్యూమను:—Style is the efluence of characte and not merely an external decoration. శైలిరచయితస్వభావము ననుసరించి జనించు వ్యక్తిలక్షణమేగాని పృథాలంకారపరిధవము కాదు. పూతమెరుపులు శైలిసేర్పర్చజాలవు.

వాల్టరుపేటరు:—గ్రంథబాహుళ్య మెంతయైనను సంధినియమములు కథాసందర్భసారళ్యము మన్నింపదగినసంగతులు.

హెర్బర్టుస్పెన్సరు —Language is most forcible which best economises the mental energies and the mental sensibilities మనశ్శక్తులకును, అంతఃకరణప్రవృత్తులకును, వీలగునంత తక్కువశ్రమ కలిగించి నిగ్రహముతో పలుకబడిన మాటకూర్పులే మిక్కిలి శక్తివంతముగ రసవంతముగ నుండును. శైలి, విషయాశ్రితము. విషయము ననుసరించి పలుకుపోకడల నేర్పగ వలయును.

స్టీవెన్సను—విషయగౌరవమే వాఙ్మయమునకు వన్నె పెట్టునుగాని భాషాస్వరూప మంతగ మన్నింపదగిన యంశము కాదు.

వర్సుఫోల్డు:—The principles of criticism విమర్శనపద్ధతులు, అని గ్రంథములో Art idealises and submits the shows of things to the desires of the mind whilst, its peculiar faculty is the imagination. మానసవాంఛల కనుకూలముగ వస్తుస్వరూపములకు భావాకృతి నొసంగి యలౌకికసౌందర్య సంపూర్తితో విషయనిరూపణ మొనర్చు మహాసామర్థ్యము సత్కళల కొప్పుచున్నది. మాథ్యూ ఆర్నాల్డు జీవనవిమర్శనమునకు నైతికసూత్రములు ప్రయోగించి కావ్యార్థముల సత్త్వపరీక్షను విభావన ప్రశంసను, గుణప మూలముగ జేసియున్నాడు. ఎలిజబెత్తునాటి విమర్శకులు, కావ్యకళనాసామర్థ్యము, తలపుతళుకులవలన గలుగుచున్నదని తలచుచుండిరి.

రస్కిను:— On the old road అనుగ్రంథములో— The tests of good style are self command, brevity,

simplicity, emphatic and clear utterance, spontaneity melody, spiritual content. సరసమగు శైలిలో ఆరుగుణములగుపడును—నిగ్రహము, క్లుప్తత, విస్పష్టత, విశదముగ శక్తివంతముగ భావమును బ్రకటించుట సందర్భశుద్ధి, సమయస్ఫూర్తి, గీతికామాధుర్యము, పరచింతావిభూషితంబగు వస్తువైభవము.

సాల్టు— The evils of modern literature grew out of an individualistic form of society. The ideal of equality will put new life into literary expression. సంఘములో నవాకివారే పెద్దలనుకొను విపరీత వ్యక్తిస్వాతంత్ర్యపరిణామముగ నవ్యసారస్వతస్వరూపములు చెడదారి దగిలి యింపుడప్పుచున్నవి. సర్వసమత్వ సాంఘికసూత్రధర్మమైనపుడు వాఙ్మయమొక క్రొత్తదారిలో జెలువొందగలదు.

సిల్— సారస్వత మొక లలితకళావిశేషము.

Art is the expressed power and activity of the human spirit. Like other arts literature gives delight because it satisfies man's aspiration for full and abounding life. The forms of literature must be ranked according to their expressiveness. మనుష్యనియాత్మశక్తియు, భావసంచలనము వెల్లువిరిగి బొరలిపడుచు కళాస్వరూపమున బహిర్గతమగుచుండును. మనుష్యు డెల్లవేళల సంపూర్ణమగు, సకలసౌకర్యవిరాజితంబగు జీవనసౌభాగ్య మపేక్షించుచుండును. ఇట్టి జీవనపద్ధతులను సూచించునందున సద్గ్రంథములు సర్వదా ప్రీతికరము లగుచున్నవి. భావప్రకటనసామర్థ్యము ననుసరించి వాఙ్మయప్రాశస్త్యనిర్ణయ మొనర్పవలెను.

# కావ్యప్రశంస.

## కావ్యోత్పత్తి.

గ్రిమ్సు:—A song of the people is made by the people as a whole. దేశమంతట వ్యాపించిప్రచారములో నుండు పాటలు ప్రజలందరి సమిష్టిసంకల్పనైపుణ్యములచే కూర్పబడినవి.

ష్లెగెలు:— కాలపరిణామమున పలువురచే విస్తరింపబడి నవిగ నెంచబడు కావ్యాదికళాస్వరూపములన్నియు లోతుగ నాలోచించినయెడల నొకవ్యక్తియొక్క స్వకీయకల్పనలుగ దేలును. జాతీయప్రాకృతసారస్వతములోని గీతాదులందొక కవియొక్కకూర్పు నేర్పులు విశదమగుచుండును. ప్రాకృతగీతములు కర్ణాకర్ణికగ బ్రజలలో బ్రాకుచుండును. వినోదాపేక్షచే ప్రజలనుసంతోషపెట్టెడి భాషావిషయ మాధుర్యసౌందర్యములచే వీనికింతటి విపులవ్యాప్తి కల్గుచున్నది.

జాకబ్సు:— Artistry is individual. సత్కళలన్నిటిలోనొక కళోపాసకుని వ్యక్తిత్వ మగుపడును. అనగా ఒక్క

మనిషి స్వకీయప్రతిభాసామర్థ్యమున రచించినవస్తువే కళాసౌందర్యమొప్పును. ఒక్కరు రచించినదే సౌందర్యవిరాజితమగు కళాస్వరూప మొందునుగాని పలువురుకూడి కల్పించినది కళ కానేరదు. నాటకప్రదర్శనమందు పలువురు నటులు తమ యిచ్చవచ్చిన వచించుచుందురుగాన అది కళ కాదని కొందరి యభిప్రాయము. వీరగీతములు, పుక్కిడిపురాణములు గ్రామ్యగీతములనుండి యుదయించి యుండవచ్చును.

న్యూవెలు: —The folk tales are a degenerate form amid a low civilization of something which was composed amid a high civilization. ఒకదేశము మహోన్నత నాగరికస్థితి ననుభవించెడి కాలములో జక్కని వాఙ్మయమేర్పడి సమస్తవిషయములను యింపగు కూర్పులో నభివర్ణించు సత్కృతులుందుగు; క్రమ్మర గాలవశమున నాదేశము హీనస్థితి జిక్కినపుడు ప్రాచీనసత్కావ్యములం దభివర్ణింపబడిన విషయములే ప్రాకృతగీతములలోను, పుక్కిటి పురాణములలోను జనసామాన్యమున కర్థమగుచు రుచించురీతిలో గూర్పబడుచుండును. (హిందూదేశములోకూడ నీసంగతి దేశభాషల ప్రాకృత సార స్వతమందగుపడును. వేదాంతసిద్ధాంతములు, పురాణాంశములు గీర్వాణవాణిలో విస్తరింపబడిన ప్రాచీనార్యనాగరికవిజృంభణ మంతరించినవెనుక, దేశభాషలలో నప్పటికి ప్రాకృతమని యెంచబడి గౌరవ విహీనమైన నాడుకపలుకులలో, అవేభావములు, తత్త్వార్థములు విస్తరింపబడినవి. తరువాత గీర్వాణ సంస్కరణమున నివికూడ వాడుకభాషకు భిన్నమై ప్రత్యేక కావ్య భాషలుగ నేర్పడినందున నెప్పటికప్పుడు ప్రజావబోధకమగు

తేలికపలుకులలో పైవిషయములే వర్ణింపబడుచువచ్చినవి. ఇప్పటి భావకవులు, ప్రాకృత గీతికారచయితలు కూడ దొల్లిటి గీర్వాణ భాగవతభగవద్గీతాది సద్గ్రంధములలోని యంశములనే, తత్త్వములనే యాధునిక జనులకవబోధమగునట్లు రచించుచున్నారు.)

గ్రిమ్మ్, యీ క్రిందప్రశ్నల వేసుకుని లోతుగ విచారించిచూచెను. కావ్యము ఒక్కకవిచే నిర్మింపబడినదా? లేక కావ్యకలనయందు, పలువురు కూడి పనిచేయుచున్నారా? ప్రాకృతగీతములను యెవరో రచించి ప్రజలకందించుచున్నారా? లేక, సమాజమంతయు వీని కల్పనకు హేతువగుచున్నదా? పదిమందిగూడి పాడెడి యనువల్లవి, భజనకీర్తనలు, పడవ పాటలు మున్నగువృత్తిగీతములు, ఒకడే రచించిన కావ్యములకు యెందున భిన్నముగనున్నవి? విషయము, పలుకుకూర్పులు, పోకడలు, కావ్యములందును, యీ పాటలందును ఒకేరీతిగ నుండునా? లేక భిన్నముగనుండునా? గ్రిమ్ము అభిప్రాయములో, పదిమందిగూడిన సమాజమందొక విధముగు మానసప్రవృత్తి, లయాక్రమంబున తాండవించుచు, పలికినమాటల పలుమారు స్వరకాకు రాగభేదమున నుచ్చరించుచు, వీని తాళసంచారముల కనుకూలమగు నృత్తగీతముల సలుపుచు, జనుల సంచరింపజేయును. పదిమంది చేరినపట్టున భావములుకూడ తరంగములవలె లేచుచు, పడుచు విచిత్రముగనుండును. ఇట్టిసమాజములలో పలుకు తెరవులు కావ్యబీజములగు గణక్రమమున నుత్పత్తిల్లుచుండును. దీనివలన కావ్యముల పునాదులేర్పడిన

వని గ్రిమ్ము అభిప్రాయపడుచున్నాడు. కాని, నవీనపరిశోధకులు వీని యూహ నామోదింపకున్నారు.

పాల్:— It never happens that several individuals create anything by working together with united forces and divided functions. పలువురు జనులు కొవరికిచేతనైన పని వారొనర్చుచు సహకారమున పరస్పర సహాయమున నాచరించుచు, కర్మాగారములలో వివిధ యంత్రములవద్ద పనిసేయు వివిధక్రియాశీలు రొక మహాయంత్ర నిర్మాణమునకు వలయు వివిధాంగముల బ్రత్యేకముగ తయారుచేసి యతికించి యుద్దిష్టకార్యమును నెరవేర్పగలరు మానవ సమాజములో కర్మవిభాగమున పనిసేయు వివిధప్రవృత్తులు సంఘాభివృద్ధికి దోడ్పడగలవు. ఇట్లు పలువురు ప్రత్యేక కార్యభారముల వహించి సహకారమున నొక మహాత్కార్యమును నిర్వహించు సందర్భము లనేకములుగలవు. కాని కళాసృష్టి యిట్టి సహకారమున జనించదు.

టార్డే :—Language is originally the invention of a single mind made lasting by imitation on the part of the throng. ఎవరో అసామాన్యమేధావియగు ప్రాచీనుడు భాషాబీజములనుచ్చరించి యుండును. దీనినిమిగిలినజను లనుకరించి వాడుకొనుచుండిరి. కళలు, కవిత్వము, మతాభిప్రాయములు, భాషయు తొలుదొల్త నొకనివలన నుత్పన్నమై పలువురచే నవలంబింపబడి వీరి పారితోషికంబునబెంపొంది యున్నవి. కావ్యచరిత్రను విచారించుపట్టున యేవేదమో రామాయణమో, కాళిదాసాదిసత్కవుల కృతులనో, కావ్య

రచనలు పూర్వరూపములుగ మాత్రకలుగ, నెంచక తీరదు.

రినాన్ :—The origin of language. అనుగ్రంథములో — తొల్లిటి జనుల ప్రయత్నము లన్నియు సహజప్రవృత్తులవలన జనించుచుండెను. (వాల్మీకి సహజముగ నిస్సంకల్పముగ శ్లోకముచ్చరించినట్లే) ప్రతిభాషలోను తొల్లిటి కావ్యము లోకమహాత్ముని సహజాలాపమున జనించినవి. అరిస్టాటిలు, కావ్యకలనమందు సహజమానస మవలంబించెడి రీతులకును, ఒకే కృతికర్త ఆశ్రయించెడి పద్ధతులకును విశేష భేద మున్నదని చెప్పుచున్నాడు. ఉత్సాహమునకు, రసావేశమునకు, కళావిచక్షణ జతబడినపుడే సత్కావ్య మేర్పడును. Poetry is deliberation added to enthusiasm. కాని వ్యక్తుల వెనుక సంఘమున్నది. బొబ్బిలిపాటలు మున్నగు వీరగీతములలో ప్రధానకథాప్రవాహమున కడ్డముగ బలుమాగు లనుపల్లవి వాక్యములు జేరియుండుటవలన కావ్యకలనలో నొక్కడు మేటియై కథాభాగమును వర్ణించుచుండినను పదుగురుత్సాహశీలతని వెన్నంటి తమ యభిమతమును వెల్లడించుచుండిరని దేలుచున్నది. సమాజమునకు ఆవేశ మెక్కువ. వ్యక్తులకు ఆలోచనెక్కువ. వ్యక్తుల స్వకీయాభిప్రాయములు గద్యసారళ్యమున వ్యక్తమగుచుండ, సమాజాభిప్రాయ మావర్తక్రమంబున పునరుక్తితో వెల్లడియగుచుండును. సామాజికమానసమువలన మూడువిషయము లేర్పడినవి —భాష, పురాణేతిహాసములు, ఆచారములు. తొల్లిటిజనులందు ఆవేశోద్వేగ ముప్పొంగి వెల్లువిరుగుచుం

డును. ఆలోచన, విచక్షణ, మిక్కిలితక్కువగనుండును. తొల్లిటిజనులందు కావ్యప్రవృత్తియు, సహజకల్పనధోరణులు, యేపనిచేసినను అందరుకలసి పనిసేయు నాచారమును, సామాన్యధర్మములుగ నుండెను. పాటలు సంఘనృత్తములకు సంబంధించి యుండెను. ఈపాటలలో బీజరూపమున నగుపడు వీరదేవతావృత్తాంతములే తరువాతి జాతీయపురాణేతిహాసములకు మూలమైనవి. వాక్యము భావప్రకటనమునకు సాధనము. భావప్రకటనమే ప్రధానాంశమైన పట్టున నొక భావ మొకేసారి కొన్నిమాటలలో ప్రకటింపబడును. ఇది గద్యమగుచున్నది. ప్రాచీనజాతుల కవిత్వములో వాక్యములు పలుమారు లుచ్చరింపబడెను. పునరుక్తి కావ్యత్వమేర్పరచెను. వాక్యగమకము నృత్తానుకూలముగ నేర్పడెను. మహాప్రాచీనమగు సారస్వతరూపములను, ప్రస్తుతకాలమం దనాగరికనీచదశయందున్న మోటుజాతుల కావ్యవిశేషములను, బరిశీలించినయెడల కావ్యము సమాజముల వినోదవ్యాపారములనుండి, పదుగురుకూడిపలవరించిన సామాజికప్రసంగములనుండి, యుద్భవించెననుట కెట్టి సందేహముండదు. ప్రాచీనకావ్యములు సమాజసంకలితములై పెక్కుజనుల సహకారమున నేర్పడినవి. నవీనకావ్యములలో ప్రత్యేకకవుల వ్యక్తిత్వముగుపడును.

## —♦ కావ్యస్వభావము ♦—

మాథ్యూఆర్నాల్డు:—Poetry is at bottom a criticism of life. The greatness of a poet lies in his powerful and beautiful application of ideas to life—

to the question:— How to live? There exist generally recognised laws of poetic beauty and poetic truth. The relative greatness of a poet depends upon the soundness of his criticism and the completeness of his surrender to the laws of poetic beauty and truth. Poetry is simply the most delightful and perfect form of utterance that human words can reach. Rhythm and measure elevated to a regularity, certainty and force are a part of its perfection. The aesthetic principle of poetry is the rhythmical expression of the significant as presented by the synthesis of the antithetical manifestations.

సాంసారిక సందర్భముల రసవ్యాఖ్యానమే కావ్య మనిపించుకొనును. ప్రపంచములో మనజీవితకాల మేవిధి గడపవలయును? పురుషార్థము లేవి? అను దుష్కరసమస్యను పరిష్కరించుటలో కవియొసంగిడి యుపాయముల యొక్కయు, భావముల యొక్కయు, పటుత్వమును సౌందర్యమును ఆశ్రయించి కావ్యగౌరవమేర్పడును. అనగా, కవియొక్క గొప్పయంతయు సదారజీవనక్రమముల రసవంతముగ నుపదేశించు నేర్పుపెంపున గలుగుచున్నది. కావ్యసౌందర్యమును, కావ్యముల యంతస్సారపటిష్ఠతను (Poetic truth) నిర్ణయించెడి సర్వజనాభిమతములగు లక్షణసూత్రములు కొన్నికలవు. తన యుపదేశసందేశము నందించుటలో నీసూత్రముల జవదాటకుండ వీలగునంతవరకు వానికి లోబడి కావ్యరచన మొనర్చునేర్పనేకవులు కావ్యసిద్ధులగుచున్నారు.

మహాకవుల యథార్థ్యప్రవృత్తపరిగణనమందు పై రెండువిష యములు ప్రమాణము లగుచున్నవి కవిత్వము వాగ్విశేషముల లో నెల్ల ప్రీతికరము, రమణీయము నై యున్నది. వృత్తబంధ ములం దగుపడు గీతికాలక్షణములవలన కావ్యమునకట్టి మనో హరసౌందర్యమేర్పడుచున్నది.

ఎమ్మర్సను:— Poetry is the expression of a sound mind speaking after the ideal and not the apparent. It is the perpetual endeavour to express the spirit of the thing; to pass the brute body and search the life and reason which causes it to exist; to see that the object is always flowing away while the spirit or necessity which causes it subsists. The accent of poetry is shown in new uses of every fact and image in preternatural quickness of perception of relations. It is a presence of mind that gives a miraculous command of all means of uttering the thought and feeling of the moment. Poetry is the piety of the intellect. Words and images are its material and morality is the test of its value. Its function is to s u b j u g a t e mankind to order and virtue.

వ్యక్త ప్రపంచమునుగాక దీనికి కారణంబైన స్థితిహేతువైన పరతత్త్వమును విచారించు సంస్కారిమానసంబులవాగ్వ్యాపా రములుకవిత్వ మగుచున్నవి. అనిత్యమై, స్థూలమై కార్య రూపమున విలసిల్లు బాహ్యప్రపంచవ్యవహారముల బోనాడి సర్వాంతర్యామియగు సర్వకారణముల కారణంబగు పరత-

త్త్వమును జూడనశక్తులై వేదన పడుచుందురు. విషయముల పరస్పర సంబంధములను లోతుగ సత్వరముగ గ్రహించి వానిలో నవ్యతత్త్వముల గుర్తించి వాకుచ్చు మనస్థితియందు, అలౌకికప్రతిభావిశేషమందు, కావ్యోత్పత్తి గలుగుచున్నది. క్షణికావస్థలకును తాత్కాలికావేశములకును యుక్తమగు వాగ్రూపము నొసంగెడి బుద్ధి ప్రభావమున కవిత్వ మేర్పడుచున్నది. మానసేంద్రియము భక్తిపారవశ్యమున సుప్తాంగు వినమ్రావస్థలో కావ్యోచితమగు సద్భావము లుదయించుచుండును. విచిత్రరమ్యావస్థలు, సరససుందర వాగ్జాలము కావ్యసాధనము లగుచున్నవి. స్వార్థపరాయణత్వమున నెడతెగని వ్యభిచరణలో బొరలి పడెడి మానవమానసమును సత్పథంబులకు గ్రొప్పి సదాచార ప్రవృత్తియందు నిలిపి నీతివంతముగ జేయు నైతికసంస్కరణ వ్యాపారమే కావ్యముల ముఖ్యప్రయోజనము.

గెటీ:-ప్రకృతిధర్మములు, నైతికధర్మములు, మేళవించినపట్ల రససౌందర్య మేర్పడుచున్నది. బాహ్యదృష్టిలో ప్రకృతి ధర్మవిరుద్ధముగ స్వార్థపరత్వమున సంచరించునట్లగుపడును. కాని లోతుచూపుల మేటికవు లీజగద్వ్యాపారములందు ధర్మనిరతని, నైతికాంతర్యమును జూడగల్గుదురు. వ్యక్తులబాహ్యచేష్టల వెనుకనుండెడి యాంతరంగిక ధర్మప్రవృత్తిని గుర్తించి ప్రవృత్తి నివృత్తుల యైక్యతను గమనించి వీని సమ్మేళన క్రమములకు కవులొసంగెడి వ్యాఖ్యానమే ప్రసిద్ధ కావ్యాంశమగుచున్నది. The content of art is furnished by the artist's interpretation of the harmony of the moral and natural orders in the realm of the Aesthetic. The

world lies before the artist as before its creator who at the moment when he enjoys his creation enjoys also the harmonies by virtue of which he created the world-the harmonies which constitute its existence. విశ్వస్రష్ట కొన్నిధర్మముల ఆధారమున లోకముల సృజించుచున్నాడు. ధర్మనియతిచే లోకములు నిలచుచున్నవి. బహురూప గుణాంకితములై విలసిల్లు జగముల సౌందర్యమవలోకించు లీలాసంతుష్ట సమయములం దాపరమేష్ఠి తన జగత్కలనా వైచిత్ర్యమునేగాక సృష్టిసాధనములగు ధర్మములఁగూడనవలోకించి వాని ప్రభావమున కచ్చెరువంది సంతసించుచుండును. కళాస్రష్టలుకూడ నిట్టి మనస్థితితోడనే విశ్వమును జూచుచుందురు. విశ్వమం దనంతరీతుల నగుపడు గుణరూపవిచిత్రసౌందర్యమును జూచి యుబ్బురపడుచు, వీని హేతుభూతములగు జగద్ధర్మముల నారసి, వాని యమేయప్రభావమున కాశ్చర్యమొందుచుందురు. పనివానితనము యెంతమోటుదైనను యెంతఅనాగరికముగనున్నను స్వకీయ స్వతంత్ర్యపర్యాలోచనముతో లోతగు నంతర్భావములతో బ్రకృతి నవలోకించి యాత్మానుభవముల నివేదించు కళలు, మాననీయములగుచున్నవి. ఈభావములను గెటీ కొంతవరకు కాంటు, లెస్సింగు, వింకిల్మను, షిల్లరు, హెర్డరుల సిద్ధాంతము లారసిగరచికొనెను.

అటుతరువాత గెటీ, సౌందర్యలక్షణముల నరయ యత్నించి I know God through particular phenomena and through those only. కార్యప్రపంచమునందగుపడు విషయపరిపాకముననే పరమేశ్వరుని తెలిసికొనగలుగుచున్నాను. అనాదిగ కొన్ని సామాన్యవర్గములక్రింద వికసించుచుండిన

కళాజాతులను వాని స్వభావములను బరిశీలించి కళాప్రపంచమునకు సామాన్యమగు లక్షణములలో ప్రత్యేకజాతీయకళావ్యక్తిత్వముల సూచన లెరుంగదలచెను. అనగా, కళలకుండు సామాన్యధర్మముల వైకల్పికరూపములే జాతీయకళాంశములుగ నగుపడుచున్నవని దలంచెను. Only by bounds self-set is mastery attained. Law alone gives liberty. నిగ్రహామువలననే స్వాతంత్ర్య మమరుచున్నది. స్వాత్మానుభవమున నేర్పరచుకొనిన నియమముల నాశ్రయించి ప్రవర్తించుటవలన కళాసిద్ధి సంప్రాప్తమగుచున్నది. సౌందర్యము విషయమందో కొంతయు, విషయాంతర్గతమగు పరజ్యోతికతన కొంతవరకును సిద్ధించుచున్నదని గెటీకొంత కాలమువిశ్వసించుచుండెను. రూపసంకేతమువలనను, అంతరంగికగుణసమృద్ధిచేతను సౌందర్యమేర్పడుచున్నదను ద్వైతభావముల నభిమానించి రూపవికాసమందు గుణములోనర్చెడి సహాయమును గుణప్రకటనమునకు స్వరూపవిశేషములు దోడ్పడురీతిని విస్తరించుచుండెను. సౌందర్య మచ్ఛంపుభావముకాదు. Beauty is an ultimate principle which itself is never revealed to its sense but which is reflected in a thousand diffe_ rent manifestations of the creative mind. సౌందర్యమొక పరశక్తి. ఇంద్రియముల కెన్నడును దీని విశుద్ధస్వభావము గోచరించదు. కాని కళాసృష్టియుల్లమున ననంతమగు రూపములొంది వానిలో వెలుంగుచు వ్యక్తమగుచుండును. ప్రపంచ మెన్నిరీతుల నగుపడుచుండునో అంత విభిన్నగుణరూపవికాసవైభవముతో సౌందర్యతత్వపు వ్యక్త

మూర్తులు అగుపడుచుండును. Law which manifests itself in freedom and in harmony with its own conditions produces the objectively beautiful. కానేర్వ
ర చు కొ వి న ప ద్ధ తు ల లో
స్వతంత్రముగ జక్కగ జరించెడి ధర్మనియతి విషయసౌందర్యమునకు కారణమగుచున్నది. ఆత్మీయగుణప్రకాశము వలన సౌందర్యమేర్పడుచున్నది. జాతీయస్వభావమును పరిస్థితుల కనుకూలమగు సంగవికాసము, దీనియందగుపడునో అదియే యందమగు వస్తువ. ప్రకృతిలో గుణసమృద్ధిని పట్టియే సౌందర్య మేర్పడుచున్నది. కళాసౌందర్యము బుద్ధిగ్రాహ్యమగు వాస్తవవిషయ సందర్భముల నతిక్రమించి యతిశయించి యుండదాకుండును. మరియొక చెంప సౌందర్య తత్త్వావతారములగు విషయముల నాశ్రయించి వ్యక్తమగుచుండును. అనగా సౌందర్యము, గుణసంజనితమై వస్తువుల బాహ్యస్వరూపమున కతీతమైయున్నను, విషయములందే దీని వ్యక్తస్వభావము, నెరుంగగలము. The highest achievement of poetry is to give to the rough semblance, the illusion of a higher truth. స్థూలరూపములవలన నుత్తమ ధర్మముల ప్రకాశింపజేయుటయే కావ్యము లొనర్పగల మహోత్తమకార్యము. జీవితరహస్యములకును పరతత్త్వార్థములకును చక్కని రూపకల్పనమొసంగి కన్నులగట్టినట్లు జీవకళలుట్టిపడ జిత్రింపనేర్పులో కావ్యసిద్ధి యమరుచున్నది. అన్నివిషయములు కావ్యోచితములేకాని, వాని నుపయోగించు నేర్పు కవుల కొప్పియుండవలెను. కవి శాస్త్రీయభావము

లను విస్తరించదు. రససందర్భములమాత్రమే గైకొను చుండును. సామాన్యస్వభావమును, వస్తుగుణమును, రస వంతముగ నూహించి యనువగురీతిలో, style, బ్రకటించు చుండును. ప్రకృతియొక్క జీవితార్థము, పరమావధి, ప్రకృతి స్వభావనిరూపణమే. అటులనే కళయొక్క పరమావధి కళా స్వరూపనిరూపణమే సౌందర్యస్వభావప్రచురణమే. The end of art is art, just as the end of nature is nature. మానవులందరిని దనియింపగల సర్వవిషయములు కావ్యార్హ ములై యున్నవి. Art requires no ennobling purpose for it springs from a kind of relegious sense a deep immutable seriousness. అగాధభావగాంభీర్యమునను అకుంఠి తభక్తిపారవశ్యమునను కళోత్పత్తి గలుగుచున్నదిగాన కళా రచన కెవ్విధమగు సంకల్పములు, ప్రేరణహేతువులు కానే రవు. ఆ వేళవశమున నుపాసకుడు కళానిర్మాణ మొనర్చునే గాని యుదారరసణీయ వస్తుకల్పన కుతూహలంబున సంకల్ప ప్రేరితుడై, సత్కళాస్వరూపముల నిర్మింపనేరడు.

ఆర్నాల్డు ఆస్టిను;—Poetry is a transfiguration of life—An imaginative representation of whatever men perceive, feel, think or do. It is a glorified representation of all that is seen, felt, thought or done by man, per force includes religion and philosophy. But it has no mission to replace them. Its function. being not to supersede but to transfigure The more a critic the poet is, the more he injures his poetry. కావ్యకలనలో, విమర్శకపద్ధతుల కెడములేదు. కవి విమర్శక

వ్యాపారమారంభించినయెడలనాతనికావ్యము తెగులబడినట్లుం డును. కవిత్వము ఆర్నాల్డుచెప్పినట్లు జీవితవ్యాఖ్యానముకాదు. సంసారసందర్భముల కుజ్వలరమణీయరూపములొసంగి, మనుష్యుల అనుభవములకును, చేష్టలకును, ప్రవృత్తులకును, భావములకును, విభావనశక్తి వలన, సందమగు నవ్యరూపముల గల్పించి, గభీరసౌందర్యమేపారునట్లు వర్ణించుటయే కవిజనంబుల ముఖ్యధర్మము. మానవవ్యాపారములన్నిటిని, మతవేదాంతాదిశాస్త్రములను, కావ్యసామాగ్రిగ నుపయోగించును. కావ్యము శాస్త్రములను సంపూర్ణముగ ద్రోసిపుచ్చజాలదు. వానిపని చేయజాలదు. కానివానిలో నీరసముగనుండు భావములకు, మనోహరమగు రూపాంతరమొసంగి రుచికరముగ ప్రకటింప గలదు.

బైను—Poetry is a fine art operating by means of thought conveyed in language. It neither interprets nor penetrates the natural but assimilates it with some aspect of humanity. మాటలలో ప్రకటింపబడిన భావములచే మానస మలరింపజేసెడి లలితకళ కవిత్వ మనబడును. ఇదిప్రకృతిరహస్యముల యగాధగూఢార్థముల వెలిబుచ్చునని గాని విశదీకరించుననిగాని చెప్పజాలము. కాని మానవవ్యవహారములకు ప్రకృతితత్త్వమును జతపరచి కొంత చమత్కారమును గలిగించును.

బోసన్ క్వేట్—వాఙ్మయములో కావ్యరచనకుపయోగించెడి పరిభాష, పదజాలము కొంతకలదు. దీనిని గణబద్ధముగ తాళగమకములతో శ్రావ్యముగ నుపయోగించుట వలన

కావ్యముల ప్రత్యేక సౌందర్యమేర్పడుచున్నది. ఇవియే కావ్య సాధనములు—సురుచిరసులలితంబగు పదజాలము-దీని గీతి కాప్రయోగము. విభావన కావ్యసాధనముకాదు. కాని వస్తుతత్త్వము నెరింగెడి, పరమార్థములనూహించెడి, లోచూపు కావ్యకలనకుదోడ్పడుచున్నది. ప్రకృతిలో కొన్నిజాతుల స్వభావములు, గుణములు ప్రత్యక్షమగు చుండును. కావ్యము లిట్టి జాతియస్వభావములభివర్ణించును. వ్యక్తులప్రత్యేకలక్షణము నుదాహరించినందున కావ్యత్వమేర్పడదు. సర్వసామాన్య మగుస్వభావములే, గుణములే, అనుభవములే, కావ్యాంశముగ నుపయోగించును.

రాబర్టుబ్రౌనింగు—కవులు రెండుతెగలు—విషయా శ్రితులగువారు రమ్యసందర్భముల జక్కని కూర్పుసొంపులతో జిత్రించుచుందురు. అధికరణదృష్టి యనువారు Subject-ive Poets) ద్రష్టలై బాహ్యేంద్రియములకుగాక దివ్యచక్షువున కగుపడు గూఢార్థముల బ్రకాశింపజేయుచుం దురు. Not what man sees but what God sees—the ideas impressed on man's mind by the creator—it is these that the subjective poet struggles to reach. భగవదనుగ్రహంబున, (ఆత్మప్రబోధములచే) మానసారా మమందు మొలకెత్తు నలౌకికభావసంస్ఫురణముల నందికొని ప్రకటింప సత్కవులాయాసపడుచుందురు.

బ్రియాన్టు—కవిత్వము నిక్కముగ ననుకరణప్రధాన మైన కళ కాదు. చిత్రశిల్పాదులు ప్రకృతిస్వరూపమును వున్నదున్నట్లు అనుకరించిజూపును. కాని కావ్యసాధనమగు

శబ్దజాలము విషయార్థమును సూచించుచు ధ్వనిప్రధానమై, సాంకేతికమై యున్నది. శబ్దము అర్థసూచకమగు సంకేతము. కాన నది యభ్యాసవశమున దెలిసినవారికే కావ్యచిత్రితమగు నవస్థ లనుభవమునకు రాగలవు. చిత్రశిల్పాదులు నూటికి దెలియుచుండును. ప్రకృతిలోని రమ్యసందర్భములు, మానవజీవితపు వివిధానుభవములు కావ్యసామాగ్రి నొనగూర్చుచున్నవి.

బుకానన్—The poet is he who sees life newly assimilates it emotionally and contrives to utter it musically. సంసారప్రపంచములో నద్దియోనొకక్రొత్తవిషయమునుజూచి దానిని రసోద్రేకమున మనన మొనర్చి గీతికాసౌకర్యమొప్పెడి పలుకుకూర్పులతో వెల్లడింపనేర్చిన యాతడే కవియన బరగుచుండును.

ఎడ్మన్డుబర్కు— కవిత్వము అనుకరణాత్మకమగు కళకాదు. కావ్యములందగుపడు మానవజీవితావస్థల యభివర్ణనముకూడ అనుకరణము గానేరదు. అభ్యాసమువలన శబ్దార్థముల కొకవిధమగు నిరంతరసాహచర్య మేర్పడిశబ్దమొక భావమును సూచింపు శక్తిగలదాయెను. శబ్దమయమగు కావ్యములు విషయసూచకమగు సంకేతముల దోడ్పాటున విషయార్థమును మానసవీథిలో నుదయింపజేయును. అంతియేకాని విషయమును కట్టెదుట నిలుపజాలవు. సింగ మన బడు జంతువునుచూచి దానిపేరు సింగమని యెరింగినవానికి సింహనామోచ్చరణమున సింహస్వరూపము మానస వీథిలో నగుపడును. ఈపదమెఱుంగని వానికిగాని, పుట్టంధు

నతఃగాని శబ్దమువలన నెట్టి ప్రతిమాసాక్షాత్కారము కలుగ నేరదు. అందుచేత, కావ్యసూచితమగు విషయపరిజ్ఞానము పూర్వపరిచయముపై నాధారపడి సాపేక్షమైయున్నది.

బుచ్చరు— Poetry is an expression of the universal element in human life. మానవ జీవితములోని సర్వసామాన్యమగు ధర్మములను కావ్యములు బ్రకాశింప జేయుచున్నవి.

కోలెరిడ్జి— కావ్యకల్పన శాస్త్రాదివాఙ్మయరూపములకు భిన్నముగనున్నది. మనోరంజనమే దీని యుద్దేశ్యము. మనుష్యులు రసభావభరితులై, యావేశపూరితులై చరించునపు డెట్టి పదజాల ముపయోగింతురో, దానినే కావ్యకల్పన యాదుపయోగించుచుండును. రసావేశసమయమున మనుష్యుడవలంబించెడి భాషావిశేషములు కావ్యములాదగుపడును. కావ్యములోని వివిధాంగములు ప్రత్యేకముగ ప్రీతిదాయకములగుచు మొత్తముమీఁద మనఃరంజకముగ నుండును. ఇది యితర రమ్యవస్తువులందగుపడదు. మనోహరమగుసుందరాకారముల అంగవిభజనమొనర్చి విడదీసి దేనికదిజూచినపుడు సౌందర్య మగుపడకపోవచ్చును. కాని సత్కావ్యములో ప్రతిపంక్తియు పదమును రమ్యముగనుండును. “ప్రతిపర్వరసాయనమ్”.

వర్డ్స్వర్తు—Poetry is the art of producing pleasure by the just expression of imaginative thought and feeling in metrical language. గణబద్ధమైన భాషలో విభావితాభిప్రాయములను రసములను ప్రకటించి, వీనిమూల

మున డెంద మలరింపజేయు కళ కవిత్వమగును. భావకావ్యోద్యమములు, కావ్యసంకల్పములు వ్యభిచారిస్వరూపములని చెప్పవచ్చును.

డల్లాను— కవిత్వము, కులాసాకేర్పడిన ప్రీతిసంపాదకమగు కళ. మనోరంజనమే కావ్యముల యుద్దేశ్యము. కావ్యాదులవలన, మనస్సునకు ప్రీతి యేవిధమున జనించునదియు విమర్శనలు విచారించుచున్నవి. కళలు సౌందర్య తత్త్వముయొక్క వ్యక్తస్వరూపములు. Art is the manifestation of the beautiful కళావలోకనమున సంగవిహీనమగు నిస్సంకల్పమగు నానందమేర్పడును. Unconscious pleasure. Poetry is the imaginative harmonious and unconscious activity of the soul, the art of giving imaginative pleasure. మానవచైతన్యమందు నిస్సంకల్పముగ నిష్ప్రయోజనముగ జెలరేగు రమణీయరసభావసంచలన పరంపరలే కావ్యస్వరూపమున బహిర్గతమగుచున్నవి. In poetry a synthetic reproduction of truth is subserved under the category of poetic imagination. విశ్వమందలి యంతరార్థమునకు, (బహురూపగుణాంకితములగు విశిష్టవస్తుజాలములో ఖండితాంశములుగ నగువకు జగత్తత్వములను, ఒక్కటిగగూర్చి సత్యమును, నిత్యసద్వస్తువయమును, ప్రతిపాదించుప్రయత్నము) రూపకల్పనమొసంగి సత్యమును ప్రకటించు యత్నములు కావ్యమందగుపడును. ఈ ప్రయత్నమే, బహుత్వమందుగల ఐక్యతను నిత్యసద్వస్తువును గుర్తించు ఆవేదనయే విభావన మనబడుచున్నది.

డీక్వెన్సీ— కావ్యములు రెండు పెద్దపనులను జేయు చున్నవి. ఒకటి వాస్తవజగత్తును యథారూపకముగ జిత్రించి చూపుచున్నవి. రెండవది, వాస్తవేతరమగు భావప్రపంచ మొకదాని నిర్మించుచున్నవి. లౌకికవ్యాపారమునందు భగ్నులై నిరాశనొంది ప్రకృతిచిత్రములందు రమింపనేరని మానవులీ భావప్రపంచ విచిత్రానుభవమున నానంద మొంద వచ్చును. సత్కవులగువారు యీ రెండువిధములగు లౌకిక పారలౌకిక విషయములను విస్తరించి విషయలంపటులగు భోగాపేక్షులను, పరచింతాపరులగువారిని సమానముగ దని యింపుచుందురు.

డూయీ— The best poetry is that which is informed by the soundest philosophy. ఉత్కృష్టమగు వేదాంతార్థముల దీపింపజేయు కావ్యమే పరమోత్తమమైనది.

డిక్సన్— Poetry is impassioned language appropriate to our higher moods—intenser spiritual life than the one in which we hourly move—ordered in a rhythmically effective way నిత్యజీవనసందర్భములలోకన్న పరచింతాపరులై యాధ్యాత్మిక విచారణలో దేలుచుండిన యుత్తమమనస్థితుల కనుకూలమగు రసవద్వాక్యములలో గణబద్ధముగ నుచ్చరించిన వాఙ్మయము కావ్యమగుచున్నది.

డ్రైడెన్— కవిత్వము, ప్రకృతికి నకలుకాదు. జీవ మూదిన యనుకరణము. మానవజీవితావస్థలన్నియు కావ్యకళలకు విహారభూము లగుచున్నవి. ప్రకృతియొక్కయు

మానవజీవితముయొక్కయు అంతస్సారమును నిగ్గును గుర్తించి ప్రచురించుటలో కావ్యప్రాశస్త్య మేర్పడుచున్నది. ప్రీతికరముగ రమ్యముగ సదుపదేశముల నందించుటయే కావ్య ప్రయోజనము, కావ్యోద్దేశ్యము నీతిబోధ. బోధనక్రమము ప్రీతిదాయకమగు రూపకల్పన. ప్రకృతి పరిజ్ఞానము, అనుకరణనైపుణ్యము, భావసమత్వము, పదౌచిత్యము; రచనామాధుర్యము, కావ్యకలనకు సాధనము లగుచున్నవి.

Poetry is not a copy but a lively imitation of nature ............ its end is to teach man by way of pleasing him............ the means available to this end are know-ledge of nature, justness of imitation, equality of thought, propriety of expression and sweetness of numbers.

హాజ్లిట్టు— Poetry is the language of the imagination and the passions. Poetry is the universal language which the heart holds with nature and itself. Poetry in its matter and form is natural imagery, or feeling, combined with passion and fancy. కవిత్వము, రసములకును భావములకును సహజమగు పరిభాష. అనగా, రసభావముల నుద్దీపించు భాషాక్రమములు కావ్య స్వరూపమున వ్యక్తమగుచున్నవి. అంతరంగము, విశ్వముతో లీనమై సంభాషించునపు డుప్పతిల్లు తలపులే కావ్యము లందగుపడుచున్నవి. విభావనము, రసావేశము, సంక్రమించి యొక్కటైయుందగించినవిషయాభివర్ణనము కావ్యమగుచున్నది.

హెర్డరు— Beauty is the expression of the inner life. ఆత్మతత్త్వపు ప్రకాశమే సౌందర్యమగుచున్నది. ఆధ్యాత్మికానుభవములవిస్ఫురణలు రమణీయకళాస్వరూపములఁ దాల్చుచున్నది.

గ్రీన్:— There is in poetry a non-reasonable magical element, something at once perceptible and indifinable. The charm of poetry is the sum of the mind-pleasure and the ear-pleasure. In ranking poets the rank can be determined only for objects existing under similar conditions. కావ్యములో నెద్దియో యొక యనిర్వచనీయ సౌందర్య మహిమాతిరేక మున్నది. ఇది యిట్టిదని జెప్ప నలవిగాదు. అనుభవించగల మేకాని యుపకారణముననివ్విధమున కావ్యసౌందర్య మమరుచున్నదని నిర్వహింపనేరము. ముఖ్యముగ తళుకుబెళుకుల జెన్నారుపట్టుల సౌందర్యరహస్య మెరుంగజాలము. కవిత్వము భావభారమున బుద్ధినలరించియు, శబ్దసారళ్యమున వీనుల దనియించియు, నీయుభయసాకర్యసహాకారమున ప్రశంసార్హమగుచున్నది. కవుల హెచ్చుతగ్గుల నిర్ణయించుటలో ఒకే విధమగు పరిస్థితులందు వ్రాసినవారిని ఒకేవిషయమును విస్తరించినవారిని బోల్చి చూడదగునేగాని వేర్వేరు సందర్భములలో కవి ప్రాశస్త్యమును నిర్ణయింప యత్నింపకూడదు.

హెగేలు:—గణబద్ధమైన వాక్యములు పద్యములనేర్పరచవచ్చునేమోకాని కావ్యములు కానేరవు. కావ్యత్వమితరకారణములవలన సిద్ధించుచున్నది. కాని యెంతచక్కని

భావములతో హృద్యముగ కూర్పబడినను గద్యరచన కావ్య సౌందర్య మొప్పజాలదు. వృత్తబంధములగతి సౌందర్యము వలన కావ్యములు శ్రావ్యముగ,మనోహరముగ నున్నవి. పదసౌష్టవముకన్న కూడ గణబంధమే కావ్యమునకు సౌందర్య హేతువగుచున్నది.

లేహంటు— Poetry is the utterance of a pass-ion for truth, beauty, and power, embodyirg and illustrating its conceptions by imagination and fancy and modulating its language upon the principle of variety in uniformity. యథార్థమైన, సుందరమైన, రసవంతమైన, శక్తివంతమైన విషయములపట్ల మనకుండు అభిమానావేశములను వెలిబుచ్చువాఙ్మయము కవిత్వమగుచున్నది. విభావనపరిభావమున భావముల కొకవిధమగు నవ్యరామణీయక సద్రూపమొసంగుచు ఒకేవిధమగు పద్ధతిలో పలురీతుల పదప్రయోగముల గావించిసౌందర్య మొనగూర్చుచుండును.

జాన్సను—Poetry is the art of uniting pleasure with truth by calling imagination to the help of reason. సత్యమును వస్తుతత్వములలో ప్రీతికరముగ బ్రతిపాదించుచు, శాస్త్రీయభావములకు విభావనసౌందర్య మొసంగుచు వెలిబుచ్చెడి వాఙ్మయకళావిశేషము కావ్యమగుచున్నది.

నైటు:—సౌందర్యతత్వ మను గ్రంథములో మానస వ్యాపారములను రెండుసంగతులు ముఖ్యముగ భాసించుచున్నవి. విరోధివ్యతిరేకగుణములవలన వస్తుస్వభావములను తెలిసికొనుచున్నారు. నలుపువలన తెలుపును కురూపివిగ్రహ

ములవలన సుందరమూర్తుల స్వభావమును యెరుంగునవకాశ ముగల్గుచున్నది.

మెకాలే:— By poetry we mean not all writing in verse, but we mean the art of employing words in such a manner as to produce an illusion on the imagination — the art of doing by words what the painter does by colours. పద్యములలో రచింపబడినదంతయు కవిత్వ మనిపించుకొననేరదు. చిత్రకారుడు వర్ణవిశ్లేషమువలన పలకమీద నిమ్నోన్నతదూర సామీప్యముల విభ్రాంతి నేర్పరచునట్లు, సత్కావ్యములు పదప్రయోగనైపుణ్యంబుకతన మనస్సున కొకవిధమగు భ్రాంతిప్రపంచమును జూపుచుండును.

మ్యాసను:— కావ్యశక్తి, (Poetic faculty) వేరు. కావ్యప్రవృత్తి (poetic temperment) వేరు. కావ్యశక్తి క్రొత్తవైన కృత్రిమ రూపములను గల్పించగలదు. కావ్యప్రవృత్తి విషయప్రపంచమునం దొకవిధమగు పలౌకిక తత్త్వార్థమును, సౌందర్యమును అనుభవింపగలదు. మనుష్యులు రసావేశపరవశులైన యవస్థలో జరిగెడి మానసవ్యాపార విశేషము కావ్యమనజెల్లును. It is the exercise of the mind imaginatively or in figuring forth of concrete circumstances. వృత్తబంధములు మనుష్యుని రసానుభవము నకు సంబంధించియున్నవి కావ్యము రసాత్మకమగు వాక్యమగుటచే రసమునకు సన్నిహితసంబంధముగల వృత్తములు కావ్యలక్షణమయినవి. వర్డ్సువర్తు మున్నగువారి సిద్ధాంత

ములు వృత్తబంధములే కావ్యలక్షణమని బోరపడు నీరసాలంకారికుల యభిమానములను వితర్కించుచున్న వేగాని రసమునకును వృత్తబంధములకును గల సంబంధమును ఆక్షేపించుట లేదు. వాఙ్మయమును గద్యమనియు పద్యమనియు విభజించుటకన్న కావ్యము, శాస్త్రము అని వేరూపించుట యుక్తముగ నగుపడుచున్నవి.

మిల్ :— కావ్యకారికలలో గద్యము బుద్ధిని, మనన శక్తులను గదలించును. గద్యనవలలు మానవసంసారమును జిత్రించుచుండును. గద్యోపన్యాసములు లౌకిక వ్యవహారముల శాసింప నుద్యమించును. కావ్యము, భావనాశక్తుల బులకరించుచు, ఆత్మతత్త్వమును నిరూపించుచు, అలౌకికసందర్భములను కేవలనివృత్తి స్థితిలో వర్ణించుచుండును. Poetry is feeling confessing itself to itself in moments of solitude and embodying itself in symbols which are the nearest possible representations of the feeling in the exact shape in which it exists in the poet's mind. In poetry emotions are the links of association by which ideas are connected. What is poetry, but the thoughts and words in which emotion spontaneously embodies itself? కవి, వివిధరసముల ననుభవించి యొంటిపై గూర్చుండి, తన రసావేదనను తనతో చెప్పుకొనుచు తన రసభావముల వీలగునంత సంపూర్ణముగ బ్రకటింపగల సంకేతములతో (పలుకులతో) తనవిచ్చి తనకానందమనునట్లు వెల్లడించు పట్టులలో

ఇక్కని కావ్యము లేర్పడుచున్నవి. రసభావములు సహజ ధోరణిలో పెల్లుబ్బి పొంగిపడెడి సమయములో వెలువడు పదజాలము కావ్యమగుచున్నది.

మారిసు:— వేదాంతము మానవసంసారముయొక్క తత్వార్థమును వెదకుచున్నది. కవిత్వము సంసారమందలి విచిత్రవస్తులకు రసవ్యాఖ్యాన మొనర్చుచున్నది. Poetry is the exposition of life. కవులకు, తత్త్వజ్ఞులకు, అంతర్దృష్టి సామాన్యధర్మము. కాని తత్వజ్ఞుడు తనకు గలిగిన భావస్ఫురణయొక్క (Vision) అర్థోపయోగములగుర్తింపగలడు. కవి అంతర్వృత్తుల స్ఫురణ మందికొనగలడేగాని, తనకు తోచినదాని వాగూపమున వర్ణింపగలడేగాని, దాని యర్థమెఱుంగడు. తత్వజ్ఞుడు సత్పదార్థమన్వేషించి సిద్ధాంతీకరింప జూచును. కవి, విషయప్రపంచమునకు క్రొత్తకళ లేర్పరచును (Envisages). కవి, ద్రష్ట ప్రకృతియొక్క అంతరార్థమును ప్రకటించుట కేర్పడిన సాధనము. అంతియేకాని నవ్యభావముల సృజింపనేరడు. అసలు వాస్తవమును ప్రకటించునందున కవి, విశ్వప్రియుడై వాసికెక్కుచున్నాడు. He is universal because he reports the intrinsically real. తత్వజ్ఞుడు భావభారమున గ్రుంగిపోవుచుండ కవి, భావప్రోద్రేకమున నుప్పొంగి పరసముగ తన భావముల పాడుచుండును. వేదాంతి సత్యమెఱుంగు వేడుకలో తర్కారణ్యమున దరిగానక దత్తరపడుచుండును. కవి యొనర్చునది రూపకల్పనయేగాని భావసృష్టి కాదు.

పో:— Poetry is the rhythmical creation of

beauty. The sole arbiter of poetry is taste. గుణగ్రామములలో గూర్చబడిన పదజాలముచే సౌందర్యస్వరూపమును సృజించుట కావ్యమగుచున్నది. రసికుడే కావ్యార్థము నెరుంగగలడు.

పిల్లరు:— If it were not for the beautiful the strife between sense and reason cannot be allayed. If it were not for the sublime we should be wedded by beauty, to the things of this world. The sublime adds dignity to life; if it were not for the pathetic the sublime could not be elicited nor tested nor represented. ఇంద్రియ వాంఛలకును, చిత్తప్రవృత్తులకును గలవిరోధవ్యాపారములను వస్తుసౌందర్యము సమయించుచున్నది. (అనగా యింద్రియములు విషయార్థము నపేక్షించుచుండ చిత్తము నిస్సంగత నపేక్షించుచుండును. సౌందర్యము విషయస్వరూపములందు వ్యక్తమగుచు, పరతత్త్వమును సూచించుచు యింద్రియములకును చిత్తమునకును. సమానప్రపత్తి కలిగించుచున్నది. అందుచే సౌందర్యము, చిత్తేంద్రియముల సహజవైరమును బాపుచున్నదని పిల్లరు అభిప్రాయము.) అర్థగాంభీర్య మనునది లేనియెడల వస్తుసౌందర్యము మనలను సంపూర్ణముగ మోహపరచి, ప్రాపంచిక విషయవ్యాసంగనిబద్ధుల గావించును. కరుణారసము స్ఫురించు పలుకులచేగాని యర్థగాంభీర్య మేర్పడదు. గభీరసూచన లందించు కరుణాప్రలాపములతో రసవంత మగుచున్నవి. (మొగుడు చచ్చినప్పుడు" వడ్డాణ్ణమెట్టుకుందా మనుకున్నానో! నగలెట్టు

కుందామనుకున్నానో"! అను వితంతువిలాపములు సంబంధుల కెట్లుదోచినను, లోకులకు హాస్యాస్పదముగ నుండును. శకుంతల భర్తృగృహంబునకేగునపుడు కణ్వమహర్షి తనచింతాక్రాంత వియోగభారమును సంచారీభావములనువర్ణించిన "యాస్యత్యద్య శకుంతలేతి హృదయం" అను శ్లోకములోని మొదటి రెండు పాదములు ఒక ముసలితాత యేడుపు తెరవుల వర్ణించునవైవె కరుణారస ముద్దీపింపనేరవు. ఇవిశోకరసపు సంచారీభావముల వర్ణన కాని, యీపద్యపు చివరపాదములలో " వైక్లబ్యం మమ తావ దీదృశమహో స్నేహాదరణ్యౌకసః పీడ్యంతే గృహిణః కథన్ను తనయా విశ్లేషదుఃఖైః నవైః " I అనుటవల్ల మునిజనోచితమగు లోకానుగ్రహము బ్రకటితమగుచు నర్థగాంభీర్యమును సంపాదించి, యీశ్లోకమునకు కరుణారస మేర్పరచినది. ) సౌందర్యము, అర్థగౌరవము, కరుణారసము యీమూడును కావ్యమునకు ప్రధానధర్మములు. అర్థగౌరవము తాపత్రయానుభూతిచేతను, నైతికస్వాతంత్ర్యము చేతను సిద్ధించుచున్నది. పరమార్థచింత పొడమని కష్టానుభూతినైతికస్వాతంత్ర్యమును గభీరభావములను వుదయింపజేయుదు. ( "సంసారంసాగరదుఃఖం") అందరకీ కష్టములన్నవే. దుఃఖము లనుభవించుచు తన మానస సంస్కారమును వ్యభిచరింపనీయక, నైతికా దర్శముల భంగపడనీయక, నిలువగలిగిన వాడే లోకమాన్యుడగుచున్నాడు. ఇట్టివాని మానస ముదార భావముల కాలవాలమైయుండును) కవి, ధీరోదారసదాచారసంపన్నుల జిత్రింపవచ్చునుగాని, మనుష్యుల నీతిసత్తములుగను, దేశభక్తులుగను, శమదమాదిసద్గుణగరిష్ఠులుగను, చేయు

సంకల్పములతో రచింపకూడదు. యువకుల కావ్యమందు పసిదనపు లేతతలపు లగుపడుచుండును. వీరి కావ్యరీతులు బాల్యకావ్య మనఁజెల్లును. నవీన కవిపుంగవులు తమయంతర్దృష్టిని భావభారమును వెల్లడించెడి భావకావ్యముల నల్లుచున్నారు. ఉదారాదర్శములు వీరి రచన లందగుపడును. భావకవులు విషయముల జూచినపుడు తమకుదోచెడి యభిప్రాయములను రెండువిధములుగ ప్రకటింపవచ్చును. వాని బాహ్యస్వరూపమును హాస్యాస్పదముగ వర్ణింపవచ్చును. ఇది దూషకకవిత్వమగును. (Satirical poetry) లేక విషయముల అంతస్తత్త్వమును బ్రకటింపవచ్చును. దూషకకవిత్వము వాస్తవజగత్తునకును, ఆదర్శప్రపంచమునకును గల భేదమును చూపుచుండును. ఇది కరుణాత్మకమై యుండవచ్చును. లేక మాత్సర్యపూరితంబుగ నుండవచ్చును. భర్తృహరి నీతిశతకములో "అంభోజినీ వనవిహార విలాసమేవ హంసస్య హంతి నితరాం కుపితో విధాతా। న త్వస్యదుగ్ధజలభేదవిధౌ ప్రసిద్ధాం వైదగ్ధ్యకీర్తి మపహర్తు మసౌ సమర్థః।అను శ్లోకములో నెవరో తన్ను నిరాకరించిన భూపాలుని, కుపరీక్షకుని, యధిక్షేపించిన మాత్సర్య భరితనీతిప్రవచనం బగుపడును. ఏదో కోపము పెట్టుకొని యన్యాపదేశంబుగ జెప్పినట్లగుపడును. కాళిదాసుమహాకవి యజవిలాసములో " అథవా మృదువస్తు హింసితుం మృదునైవా రభతే ప్రజాన్తకః। హిమసేక విపత్తి రత్రమే నలినీపూర్వనిదర్శనం యథా॥ అను శ్లోకమందు కార్యకారణముల అసామంజస్యము వెల్లడింపబడినను, యిది నవ్వులాటకు గారణమైనను, ప్రకృతిశక్తులు ప్రవర్తించు

సాధురీతుల దెలియబరచుచు భావగాంభీర్య ముదయింపజే యుచు కరుణాప్రధానమగు రూపకకవిత్వ మగుచున్నది.)

షాపెన్హోర్:— The world as will and as idea. విశ్వము భావసంకల్పమయము, అను గ్రంథములో-లలితకళ లన్నియు భావముయొక్క వ్యక్తస్వరూపములని జెప్పవచ్చును. ఇందున నివి సోదరత్వ మొందుచున్నవి. శిల్పాదికళలందు నిరూపింపబడిన భావము మానవస్వరూపము. కావ్యము మానవచేష్టలను వ్యక్తీకరించుచున్నది. భావవ్యంగ్యమున నేర్పడు కళలన్నిటిలో కవిత్వ ముత్తమమైనది. కాని, సంగీతము కళామకుటరత్నమని చెప్పవచ్చును. ఇందుసంకల్ప మావిర్భవించుచున్నది. భావములన్నియు సంకల్పమున జనించును. Will is at the back of ideas. (Will — విల్ అను శబ్దమునకు సంగల్పము, లేక చిత్తము అనుసమానార్థకపదముల నుపయోగించవచ్చును. చిత్తప్రవృత్తి సంకల్పమగుచున్నది. షోపెన్హోరు అభిప్రాయములో Will అనగా చిత్తము కావచ్చును.) సంగీతము చిన్మయము. అనగా మనుష్యుని విజ్ఞానకోశమునుండి వెలువడు స్వరసృవంతి. కావ్యములను విషయమును బట్టి విభజింపవచ్చును. కవి మైమరచి భావావేశ వరవశుడై సంకల్పనిర్మూలన ముపదేశించు విషాదనాటకములు, కావ్యములందు పరమోత్తమము లని జెప్పవచ్చును. Tragedy in which the writer forgets himself utterly, and as if inspired preaches the will to die is the highest type of poetry.

షెల్లీ:— A defense of poetry అను గ్రంథములో

—కవులకు కళాస్వరూపములు నుత్పత్తిజేయు సామర్థ్య మొక్కటియేగాక ప్రజలకు విద్యాబుద్ధులను నేర్పు యోజ్ఞరిక మొక్కటియు స్మృతిధర్మ నిర్ణయంబొనర్చెడి శాసకశక్తి యొకటియు మతాలిపాలియముల వెదజల్లు బోధిసత్వ మొకటియు గూడ నొప్పుచున్నవి. కావ్యమందు యమకాదిశబ్ద వైచిత్ర్యము లగుపడినను, కవులు, పదప్రస్తారమున గావ్యసౌందర్యమును గూర్చ యత్నించుచున్నను, నిక్కముగ పద్యరచయితలకును, గద్య లేఖలకును భేద మెద్దియు లేదు. Poetry is the record of the best and the happiest moments of the happiest and best minds మహామేధావు లుజ్వల సంతోష వార్ధిలో దేలుచుండెడి మహోత్తమానంద సందర్భములకు కావ్యములు శాశ్వతమైన రికార్డు నేర్పరుచుచున్నవి.

హ్యేడ్మను:— తమయొక్క చిత్త సంక్షోభమును, స్వీయభావములను ప్రకటించు కవులు కొందరున్నారు. వ్యక్తిత్వమును సంపూర్ణముగ మరుగుపరచి మానవ సంసారమును, లోక సామాన్యమైన భావములను, బ్రిచురించువారు కొందరున్నారు. The noblest poetry is impersonel ఉత్తమ కావ్యములందు కవుల వ్యక్తిత్వ మగుపడదు. వీనిలో కల్పన చమత్కృతి, సద్రుచులు, ఉదారభావములు, సాధురసములు, అంతర్దృష్టియు, విన ముచ్చటగు గానక్రమంబున జెప్పబడియుండును.

స్విన్బర్ను:— Imagination and harmony are the primary elements of poetry. It requires a perceptible and but indefinable charm. The nebulosity of Shelly at

its cloudiest is preferable to the raggedness of Wordsworth. కావ్య సౌందర్యము "పాతికపై కానవ్వలెను" అనునట్లు బయటకు సులభముగ వ్యక్తమగుచుండియు అమేయానిర్వచనీయసౌందర్య హిమాలయంబై "కమ్మనా వాతెర దొండపండువలె వాచవిగావలె బంటనూదినన్" అన్నరీతిగ గ్రోలినకొలది యనంతముగ నక్షయమాధురీవైభవంబున కావ్యరసమూరుచుండవలెను. భావమంతయు విస్పష్టనిరూపణమొంది బట్టబయలుగ విరబోసి యగుపడు, వర్డ్సువర్తు కావ్యముల చప్పిడిధోరణికన్న "మేఘాన్తరాల్లక్ష్యమివేందుబింబమ్" మబ్బుతెరలమరుగు పాటున ముత్తెంపుశేతతళుకులతో జిలుగారు చందమామవలె దృష్టాదృష్టమై యొండమావువలె జేరినకొలది దవ్వునకేగుచు నభిగమ్యమై, యపారిప్యమై, దురవగాహమై యనంతరసామృతప్రవాహమును గల్పించు షెల్లీకావ్యము లెక్కువ ప్రశంసనీయములై యున్నవి.

థోరో:—A true poem is distinguished not so much by felicitous expression or thought it suggests as by the atmosphere which surrounds it. చక్కనిపలుకు పొందికవలనగాని, సద్భావ గౌరవంబునగాని, కావ్యత్వ మేర్పడదు. మంచి కావ్యములలో నొకవిధమగు సరససుందర పరివేష మావిర్భవించి యగుబడును.

బ్రయాన్టు:—Lectures on poetry లో poetry selects and arranges the symbols of thought in such a way as to excite the mind most powerfully and

delightfully. మనస్సును మిక్కిలి ప్రీతికరముగ శక్తియుతముగ గదలించునట్లుగ భావములనుయేరి సత్కావ్యములు కూర్చుచుండును.

బాస్కము:—Poetry is emotional conception expressed in metrical language. గణబద్ధమైన భాషలో రసవద్భావముల బ్రకటించుటవలన గావ్యత్వమేర్పడుచున్నది.

కార్లైలు:— ప్రాచీనమహాత్ము లెట్టులో అటులనే యీనాటికి యెప్పటికి సత్యవిదుగువాడు మార్గదర్శిగ, ద్రష్టగ బరగుచున్నాడు. The true poet is ever as of old, the Seer. Poetry is musical thought శ్రావ్యమగు భావము కవిత్వ మగుచున్నది Music is that which penetrates the harmony of the idea and expresses it in sound. భావమందుండెడి సౌందర్యసామంజస్యముల నడుగంటు జవిజూచి స్వరములో వానిని వెల్లడించు వ్యాపారము గానమగుచున్నది. "భావము సుబోధకమాగతి సొంపుగుల్కగన్ వీనులనాటజేయుదగు విద్దెయ సుమ్మిది."

హీను:—The poet understands the symbol of religion and the abstract idea of philosophy, but the religions and the philosophy do not understand the poet. The poet resembles God in creating characters after his own immage. కవి మతసంకేతములను, వేదాంతములోని గూఢ భావములను, గుర్తెఱుగగలడు. కాని మతములు, వేదాంతము కవిని గ్రాహ్యములు అంతస్సార

మును) గుర్తింపఁజాలవు. పరమేశ్వరుడు తన స్వరూపలక్షణములతో లోకముల సృజించుచున్నది, సత్కవి తన భావానుభవముల పోలికన కావ్యపాత్రముల గల్పించుచున్నాడు.

లెహంట్:—Poetry lengthens life by creating for us Time which is the succession of ideas, not of minutes. గడియారము లోని ముల్లులిం గూడ సూర్యేందుతారకముల యుదయాస్తమయములు, కాలమానముగ వ్యవహరించుచున్నను, సిక్కముగ నవి కాలప్రవాహతరంగముల నిర్దేశింపఁజాలవు. భావపరంపరయే నిజమైన కాలమానము. కావ్యమిట్టి భావప్రవంతి నుత్పత్తిజేయుచు కాలస్వరూపమును దెలుపుచు మనయాయుష్కాలమును సార్థక మొనర్చుచున్నది.

లాంగ్ ఫెల్లో:— The defence of poetry అను వ్యాసరాజములో poetry is a longing for the ideal The spirit of the age itself embodied in the forms of language and addressing the external as well as the internal sense పరమార్థమును పొందు దిశలో నడుచుండు ఆవేదనమే కావ్యమై వెలుగుచున్నది. కాలస్వభావము వాఙ్మయాకారమును దాల్చి మనుష్యుని బహిరంతరేంద్రియముల దాకనగెడినట్లు కావ్యోదయం బొనరుచున్నది.

విన్నెట్:— Poetry is the protest of genius against the unreality of actual life. వాస్తవజగత్తునందున్న ప్రతి [illegible] [illegible] యుద్యమంబులని

నిస్సారములని, రససౌందర్యవిహీనములనియు గుర్తించి, ధీమంతులగు వారు తమ యసమ్మతిని వెలిబుచ్చుచు, నిత్యసద్వస్తువును, నిరూపించనెంచెడి ప్రయత్నములు కావ్యరూపమున వ్యక్తమగుచున్నవి. కవులు, నిత్యసద్వస్తువును జూచి ప్రాపంచిక విషయములు వర్ణించినను, వానిలో జావనేరని శాశ్వత సౌందర్య మొప్పారుపట్టులనే పరమార్థసూచకంబులగు భావములనే బయటకు త్రవ్వి నిండార వెలిగింపజేతురు. It is the record left by the greatest men of any of their aspirations after a truth and reality above their age. మహాత్ములగువారు తమకాలములో నేరికిని దోచనేరని, యందనేరని, యాదర్శములను లక్ష్యించి గొప్పదో యొకసత్యతత్త్వమును వెలిబుచ్చుచుందురు. ఇట్టి యనేక మహామతుల భావప్రచారములు ప్రఖ్యాత కావ్యవిషయములై యున్నవి.

## కావ్యతత్త్వము

మహామేధావులనేకులు కావ్యశబ్దార్థమును నిర్వచింప యత్నించిరి. కాని వీరిలో [illegible] కావ్య[illegible]మును, కావ్యప్రవృత్తికిని, కావ్య[illegible]స్వరూపమును [illegible]. గం[illegible] ము[illegible], [illegible] కావ్య[illegible], [illegible] గణింప బడిన, రమణీయ [illegible] స్వరూపము [illegible] కావ్య ప్రవృత్తి రచ[illegible], [illegible] నిరూపించి, కావ్యసిద్ధి [illegible] [illegible] అలౌకిక భావసంస్ఫురణ[illegible], లౌకిక [illegible] సంబంధ [illegible] ము, కావ్యపరిపూర్తి [illegible] ఇది

నిండార నొప్పియు, కావ్యమును రచించుశక్తి లేకపోవచ్చును. కావ్యప్రవృత్తి, రచనాశక్తి, ఈరెండును యేర్పడియున్నవారు కూడ తమశక్తియుక్తులను కావ్యరూపమున వెల్లడింపకపోవచ్చును. అందుచే కావ్యము, సిద్ధమైన కావ్యప్రవృత్తుల వ్యక్తస్వరూపము; కావ్యప్రవృత్తు లిందునకు కారణమగు అవ్యక్తశక్తులు, కొందరి నిర్వచనములు (Definitions) కావ్య స్వభావమును విశదీకరించుచు, వర్ణనాత్మకములై తక్కుడు లలితకళలకును కావ్యమునకును గలతారతమ్యము లేర్పరచకున్నవి. నిర్వచనమందు (Definition) మూడులక్షణములమరియుండవలెను. (1) అది ప్రస్తుతవిషయమును ఆశ్రయించియుండవలెను. అనగా, గైకొనిన వస్తుస్వరూపమును దెలుపుచుండవలెను. (2) అది వ్యక్తమైన కావ్య స్వరూపమును దెలుపవలెను. (3) దీనిని రచించుటలో కవి యవలంబించిన పద్ధతుల విశదీకరింపవలయును. కావ్యనిర్వచనమం దీమూడుసంగతులు చేరియుండవలెను. హెగేలొసంగిన నిర్వచనము The universal Art of the mind free in its own nature and not tied to expression in sensuous matter షెల్లీచెప్పిన Something divine, the centre and circumference of knowledge, వర్డ్సువర్తు వాకొచ్చిన Poetry is the breath the finer spirit of all knowledge, the impassioned expression in the Countenance of all science మున్నగు నిర్వచనములు కావ్య తత్వమును సంపూర్ణముగనివేదింపకున్నవి. వీనిని అన్నికళల పట్లనూ వర్తింపజేయవచ్చును. ఇటులనే గోల్డుస్మిత్తు

Poetry is so contrived and executed as to soothe the ear, surprise and delight the fancy, mend and melt the heart, elevate the mind and please the understanding; రస్కిను it is the presentment in musical form to the imagination of noble grounds for the noble immotions మున్నగు వాక్యములుకూడ సర్వశాస్త్ర రూపముల నిర్ణయించుటయం దుపయోగించును. కావ్యములనైతికోపయోగమునిక్కముగ కావ్యాంశము కాదు. చదువరుల మనస్థితినిబట్టి కావ్యసందర్భమునుండి నీతివైరాగ్య భక్తి సూత్రములు ద్యోతకమగుచుండును.

## ఆలంబితవిషయము

ఇది కావ్యమందు విస్తరింపబడిన కథాంశము. ఒక దేవునో, దేశమునో, వీరపురుషునో, అంగననో ప్రగ్గడించుచు రసావేశమున మానవజీవితమును, స్వభావమును, ప్రకృతిలోని ప్రియదర్శనంబులను, విషయముల అంతరార్థమును, విస్తరించును. మరియు కవి స్వాతంత్ర్యముగ భావించిన తలపులుగూడ తాత్పర్యములుగూడ నిందున జేరుచున్నవి. కొన్నిసందర్భములు ప్రత్యేకముగ కావ్యప్రయోజనము గలిగి జెన్నొందుచున్నవి. కాని కొన్ని కాలములలో పరిస్థితులలో, వీనిలో కొన్ని జనాదరణీయములై కవిజనబాహుళ్యముచే నభిమానింపబడుచున్నవి. రమ్యదృశ్యాభివర్ణనము, వీరశృంగారకథాంశములు, భావస్ఫూర్తినాలికించుసందర్భములు ప్రకృతిలో గూఢముగనుండి యోగిసత్తముల కెరుకపడెడి

యు వేద్యతత్త్వార్థము లు, ఒకొక్క కాలములో సర్వజనాభి మతంబులగు కావ్యాంశము లగుచున్నవి. హీగేలు, లెస్సింగు, రీప్పరుమున్నగువారు కవిత్వము విషయాంతర్గతమగు గూఢార్థముల బ్రకాశింపజేయుచున్నదని చెప్పుచున్నారు. Poetry speaks out the inner thought that lies in things. కావ్యకలన యందాదరణ సమస్తదేశములందును అన్నికాలముల నాగరికవికాసమందును గనపడునని, సర్ ఫిలిప్సిడ్నీ యభిప్రాయపడుచున్నాడు. మానవమానస మానందసమాధిలో దేలునపుడు కావ్యము సహజముగ నుద్భవించుచున్నది. షోపెన్హోరు, షిల్లరు మొదలైనవారు మానవస్వభావోల్లేఖనమే కావ్యాంశమని దలచుచున్నారు. జర్మను తత్త్వజ్ఞులు ఎమ్మెర్సను, కార్లైలు, మున్నగు వేదాంతవేత్తలు పరతత్త్వమే రసమనియు, సౌందర్యమనియు మన్నించి దీని నిరూపణమే కావ్యముల ప్రధానాంశముగ నెంచుచున్నారు.

## కావ్యస్వరూపము

యమకము, గణబంధములు, పద్యము, ధారాసారళ్యము, భావగీతము, మహాకావ్యము, చిత్రప్రబంధము, మహానాటకము, గేయకావ్యము, (Sonnet)ఋక్కులు, h y m ns మున్నగు కావ్యజాతులు కావ్యముల నానావిధవ్యక్తస్వరూపము లగుచున్నవి.

## కావ్యరచన

కావ్యోచితములైన విషయములను, కావ్యరూపములనూ, పైజెప్పిన వాగ్విన్యాసపద్ధతులతో జేర్చిసమన్వయించి

మనోహరమగు కావ్యమును గల్పించు నేర్పు తెరవులు కావ్య రచనావిచారణమందు ముఖ్యాంశము లగుచున్నవి. కావ్య రచన యందెట్టివిధమగు మనోవృత్తులు వ్యవహరించుచున్నవి? చదువరుల మానసవ్యాపారములందెట్టివాని నుద్దేశించి కవి రచించుచున్నాడు? కవియొక్క కావ్యప్రతిపాదకములైన మనోవృత్తులు చదువరుల మానసవ్యాపారముల నేవిధముగ బంధించి, శాసించి, వశపరచుకొనుచున్నవి? విభావనకు విజ్ఞానసంపాదనముతో నెట్టిజోక్యమున్నది? కావ్యసత్త్వము, విషయమందున్నదా? లేక దానినిరూపించు యుక్తి తెరవులయందటి యేర్పడుచున్నదా? అవస్థానుకరణమున నేర్పడుచున్నదా? లేక కవియొక్క మానసారామమున నిర్హేతుకముగ నుత్పన్నమై కవిచే సృజింపబడుచున్నదా? Poetry is the image of man and nature, the spontaneous overflow of powerful feelings. It takes its origin from emotion remembered in tranquility. కావ్యములందు మనుష్యునియొక్కయు ప్రకృతియొక్కయు ప్రతిబింబ మగుపడుచున్నది. మహోద్ధతమైన భావములు, ఉజ్జ్వలరసానుభవములు, నిర్హేతుకనైజప్రచారమున నుప్పొంగి దరలివచ్చెడి సందర్భమున కావ్య మేర్పడుచున్నది. రసవత్సందర్భములను అవలోకించి, తరువాత శాంతసమాధిలో రాగవిహీనముగ వీనిని దలపోసి, మననంచు వేళల నట్టి ప్రశాంతరసమాధిలో సత్కావ్యోత్పత్తి గల్గుచున్నది. ఆరిస్టాటిలు, లాంగైనసు, హారేసు, బాయిలో, డ్రైడెను, జాన్సను మున్నగు కావ్యతత్త్వవిచారశీలురందరు కావ్యమొకవిధమైన యనుకరణపద్ధతిగ నెంచుచున్నారు. ప్లేటో వీరి యూహలకు

భిన్నముగ, కావ్యము, కవియొక్క ఆత్మపరిచారోద్రేకమున, అంతర్జ్యోతివిస్ఫులింగములకతన నేర్పడుచున్నదని చెప్పుచున్నాడు. ఒకవిధమైన మైమరపులో పూనికలో కావ్యోదయమేర్పడుచున్నది. బేకను, కార్లయిలు, బౌసింగు మొదలగువారు కవియొక్క దివ్యస్వభావమును, అంతర్జ్యోతిని, ఆత్మపరిభావమును మిగుల మన్నించుచున్నారు. ఆరిస్టాటలు "కావ్యము, యితిహాసమువంటిదైనను దానికన్న నెక్కువ తత్వార్థశోభితంబై రచనాసౌందర్యముగలిగి వేరుగ వెలుగుచున్నది. చరిత్రలు, జరిగిన విషయములనే యథార్థముగ నివేదించును. కవి యిట్టి నియమముల బాటింపనవసరము లేదు. సంభావ్య సందర్భములనుగూడ నూహించి చెప్పవచ్చును" అని చెప్పియున్నాడు. అనగా యేకో జరిగిన లేక, వుండిన సందర్భములనే వాస్తవార్థమునగాని సంభావితార్థమునగాని నిరూపించుట కావ్యముల ముఖ్యధర్మమని యారిస్టాటలు యొక్క ప్రాయము. దీనికి భిన్నముగ గెటీమహాకవి కళాతత్వము, ప్రకృతి ననుకరించుటగాదనియు, ప్రకృతియే కళయైనయెడల కళాప్రకృతులకు రెండునామము లుండనేరవనియు, కృత్రిమ కళాసంకలనము, నిరుపయోగమగుననియు కాని, కళావిరచనమొక ప్రత్యేక మానసీయాంశముగ మానవజాతి యుదయించినదిమొదలు గౌరవింపబడుచున్నదిగాన, కళకు ప్రకృతిలో సంబంధములేని స్వతంత్రస్థితి యొప్పుచున్నదనియు వాదించుచున్నాడు. ఈవిషయములను నిర్ణయించుటలో భావగీతములును పుస్తకమునకు (Lyrical Ballads) వర్డ్సువర్తుమహాకవి చేర్చిన ప్రస్తావనవాక్యములు మిక్కిలి

సహాయభూతములగుచున్నవి. ఇటీవల ఆస్టిన్, ఆర్నాల్డు స్విన్‌బరన్ మొదలగుకొందరు కావ్యతత్త్వమునుగూర్చి విచిత్రమగు చర్చ జరిపియున్నారు. కావ్యము జీవితావస్థలకు రూపాంతరమొసంగి జ్ఞప్తిఁపవలెనని ఆస్టిన్‌గారి యభిమానవాదము. జీవితావస్థలను జీర్ణించుకొని, సంక్రమింపజేసికొని కావ్యాంశము లేర్పడవలెనని బైను తలచుచున్నాడు. షేర్పు జీవితరహస్యములలోతుగ ద్రివ్విచూడవలె ననుచున్నాడు. మాసన్ అపూర్వకృత్రిమరణీయరూపముల గల్పింపవలెననుచున్నాడు. కావ్యార్థము యెండమావువలె దూరమునుండి యాకర్షించుచు జేరుకొలదిని గూఢమై యందరాని యందంపుపెంపులో జెన్నొందవలెనని స్విన్‌బరను అభిప్రాయపడుచున్నాడు.

### కావ్య సమస్యలు

(1) కావ్యావేశ మంకురించెడివేళ నేమనో వృత్తులాచరించుచుండును? (2) కావ్య పఠనమువలన గల్గు ఆనందము చదువరియొక్క మానసస్థితిని, తర్ఫీదునుబట్టి యుండునా? (3) సత్యము, సౌందర్యము, ప్రభావము మున్నగు తత్త్వములు కావ్యములం దేరీతి రూపకల్పన మొందును? (4) పూర్వోత్తర సందర్భములు, సంధిసౌష్టవము, శ్రావ్యత, నిగ్రహము, అలంకారములు, యమకాది గతి సౌకర్యములు, కావ్యమున కెట్లు సంబంధించి యున్నవి? గణ ప్రస్తారమునకును, భావమునకును గల సంబంధములేవి? యమకముతోఁగూడిన గద్యరచనలు కావ్యముల కెట్లు భిన్నమగుచున్నవి? పద్యము, కావ్యసాధనమా; లేక కావ్యలక్షణమా? కవులలంకార విరాజితం

బగు గద్యమును పద్యములకు బదులుగ నుపయోగింపవచ్చునా? యతిప్రాసములు, వృత్తనియమములు పరిగణింపకుండ, కావ్యములరచింపవచ్చునా? రసభావపూరితంబగు గద్యము కావ్యత్వమొందుచున్నదా? వృత్తసరళిరసావస్థ నేర్పరచుటకును మానససవిశ్రాంతి కల్పించుటకును దోడగునా? వృత్తబంధములలో గూర్చబడిన భావసంభరిత భాషాప్రయోగములు కావ్యములగుచున్నవా? కావ్యసౌందర్యమును అనుభవించునది శ్రవణేంద్రియమా, మానసేంద్రియమా? ఉదారమగు గద్యరచన కావ్యమగునా? పద్యములను నిజరసస్ఫూర్తితో గద్యరూపమున సమర్పగలమా? కావ్యము అనుకరణాత్మకమా? సృష్టియా? లేక విభావనాత్మకమా? భాషాంశీకరణమందు కావ్యముల మూలసౌందర్యము కొరవడుచుండునా? రసానంద సంజనన ప్రవృత్తి కావ్యముల ప్రధానధర్మమా? లేక కావ్యోచిత వస్తుసందర్భములనుండియు కావ్యకలనా చమత్కారములనుండియు సహజముగ నుప్పతిల్లు సౌరభ విశేషమా? చదువరి కావ్యసందర్భముల నవలోకించునపుడు స్వకీయ జీవితావస్థల స్మరించి దలపోసి, వానిసామ్యతవలన కావ్యార్థముతో సానుభూతి నొందుచున్నాడా? లేక ప్రపంచ వ్యాపృత్తుల నన్నిటిని మరచిపోయి కావ్యగాథలో నిమగ్నుడై రససమాధినొంది యానందమొందుచున్నాడా? అనగా కావ్య రసానుభవమునకు జాగ్రతావస్థయా కారణము? లేక సర్వమును మరచిన యోగ సమాధియా? కవి లోకులను రమింపజేయుటకు కావ్యము లల్లుచున్నాడా? లేక, తన యాటవేడుకలు విధిజ్ఞత, సుజ్వలలోకోత్తర రూపకల్పన కుతూహలములు, సగ్నినాత్మీయప్రేరణాంశ

ములవశమున రచించుచున్నాడా? కావ్యోద్దేశ్యము రమణీయ వస్తునిర్మాణమా? నీతిబోధయా? మాథ్యూ ఆర్నాల్డు నియమించు High seriousness, మహోదారభావ ప్రవృత్తి కావ్యముల కావశ్యకమా? జ్ఞానసాధకములగు నయన శ్రవణేంద్రియంబుల నేగతి కావ్యములు గదలించుచున్నవి? విషయార్థముల గ్రహించు యింద్రియములు, భావసంచలనమున కాకరమగు మానసకోశము, రసానంద మనుభవింపగల యాత్మయు కావ్యములవలన నెట్టి గిలిగింత నొందుచున్నవి. కవులను విమర్శించునప్పుడు వారి ప్రత్యేకాభిరుచులను శ్రవణ జ్ఞానేంద్రియములలో దేనిని వారభిమానించి యూతగొనినదియు విచారింపవలెను. కావ్యములొసఁగు నీతిబోధ, స్మృతిసారళ్యమున ఆధికారికముగ ప్రవర్తింపబడినదా? లేక, మన హృదయము నావేదనపరచు నవస్థల గల్పించి వానిమూలమున చిత్త సంస్కార మొసంగుచున్నదా? ఇందునగురించి 1581 లో సర్ థామస్ ఇలియటు యిట్లు చెప్పియున్నాడు.

Poetry was the first philosophy that ever was known, whereby men from their childhood were brought to the reason, how to live well learning thereby not only manners and natural affections, but also the wonderful works of nature, mixing serious matter with things pleasant. మనుష్యుని తత్వాన్వేషక ప్రయత్నములు కావ్యకలనతో నారంభించినవి. పద్యముల జదువునందున బాలబాలికలు ఆబాల్యమాత్మధర్మములను మర్యాదలను భక్తిప్రేమ విశ్వాసాది సద్గుణంబులను సురచిరముగ

సుబోధకమగు మనోరంజకమగు సుకుమార మార్గముల గరచుచున్నారు. కవి సత్పథంబును సూచించుటయేగాక దానిని మనోహర సుమాలంకృతంబుగ జూపి యభిగమ్యముగ జేయును. చదువరులు అనివార్యముగ నాదారి బోవుచుందురు. కవుల నౌకరితో నౌకరిని బోల్చునందున నేమైన లాభమున్నదా? ఇట్టి పోల్పుదుచూపులో కవులను దేశక్రమంబున విచారింపవలెనా? లేక, కాలక్రమమునా? వారి కావ్యముల యభిమానవిషయ శీర్షికల క్రిందనా? లేక వారి యభిరుచులను గమనించి వేర్పరచవలయునా?

## కావ్యముల చారిత్రపరిశోధనము.

వాఙ్మయచారిత్ర పరిశోధకులు తాము గైకొనినభాషా సారస్వతమందలి వివిధకాలముల, నానారూపముల కావ్యాదులను విక్రయక్రమంబునను, కాలక్రమంబునను వేర్పరచి వాని పరస్పరసంబంధములు, స్వభావములు, వికాసక్రమములు నిర్ణయింపవలెను. ఒక్కొక కాలములో వర్తించుచుండిన సాంఘికరాజకీయాది పరిస్థితుల జక్కగ గుర్తించి వానికిని యానాటి వాఙ్మయరూపములకును గల సంబంధ మారయవలయును. కావ్యములు నిక్కముగ ఆకవిచే ఆకాలమున రచింపబడినవా? లేక వానిలో తరువాతి ప్రక్షిప్తములు జేరియుండినవా? కవియొక్క యభిమానోద్దేశ్యములు కావ్యమందెంతవరకు నిరూపణ మొందినవి? కావ్యములు పూర్వకవుల కృతుల నెంతవరకు ఆధారపరచుకొని యున్నవి? దేశీయసంస్కార సంప్రదాయముల నెంతవరకవలంబించినవి?

కావ్యము లాదేశపు జీవనపద్ధతులను భావప్రచారమును యెటుల శాసించి సంస్కరించినవి? కావ్యమందు స్వాతంత్ర్య లక్షణము లగుపడుచున్నవా? అదివరకుండిన అదేవిషయమును విస్తరించు కావ్యములకన్న దీని ప్రత్యేకాతిశయమేమి? మున్నగు సంప్రశ్నములతో కావ్యచరిత్రపరిశోధకుడు వ్యవహరింపవలెను.

ఇది, రెండుమార్గముల జరుపవచ్చును. ఒకమార్గము ఒకదేశపు, లేక ప్రపంచపు వాఙ్మయసర్వస్వమును అన్నిశాఖలలోగాని, ప్రత్యేకసారస్వత రూపములందుగాని, పర్యాలోచన మొనర్చుట. దీనిని ఎన్‌సైక్లోపీడిక్ పద్ధతియందురు. ఇందు విమర్శింపదలచిన వాఙ్మయజాతిలోని కృతులన్నిటిని సేకరించి కాలక్రమంబున కూర్చి ఆనుపూర్విగ జదువవలెను. ఇందువలన కాలక్రమంబున మహాకావ్యము, భావగీతము, రూపకము మొదలగు సారస్వత రూపములు పొందిన మార్పులు గోచరించును. విమర్శకుడు ఆయారీతి కావ్యములను విశ్వసాహితీ వైశాల్యమున విచారించినవాడై ఆజాతి కవిత్వ సర్వస్వమును గ్రహించినవాడై కావ్యరీతుల శాసించుటలో కాలమునకున్న ప్రభావమును తెలుసుకొనగలుగును. ఆజాతి కావ్యధర్మములను ప్రత్యేకలక్షణములను నిరూపించవచ్చును. ఇట్టి విశ్వావలోకన మొక్కనికి సాధ్యముగాకున్నను ఆయాజాతి కావ్యములను వివిధభాషలలో జదివిన ప్రామాణిక విమర్శకుల లక్షణనిర్దేశములను, ఉదాహరణలను బోల్చిచూచి ఆజాతి కావ్యరీతి కాలక్రమమున ననుభవించిన గుణరూప విభేదములను పరిణామపద్ధతులను నిర్ణయింపవచ్చును. కాని,

సూత్రములను, మూలముతో సరిజూచి వ్యాప్తిదోషము లేకుండ గల్పింపవలెను. ఈపద్ధతి అంత శాస్త్రనిరూఢిగల్గినదిగ నెంచదగదు. ఏలనన, గాలక్రమములో నొకజాతి కావ్యముల బరిశోధించునేకాని యవి యుత్పన్నమైన దేశకాలావస్థలను అప్పటి యభిరుచులను మన్నించదు. ఒకకాలములో కొన్ని సందర్భములలో రచింపబడిన భావగీతము మరియొక కాల సందర్భమున నుత్పన్నమైనదాని కెంతయు భిన్నముగ నుండ వచ్చును. కావ్యసర్వస్వ పరిశోధకపద్ధతి (Encyclopaedic metho l of historical study) కావ్యరూపములను కవి మానసమునుండి యూడ్చిపడిన నిర్జీవ నిశ్చంచలవాఙ్మయ శిలా మూర్తులుగ భావించుచున్నది. కావ్యస్వరూపముల బాహ్య సామ్యతనుమాత్రమే పాటించుచున్నది.

శాస్త్రీయమైన సైక్లికు (Cyclic) ఆవర్తక్రమము కావ్యస్వరూపములను కవిబ్రహ్మ తేర్పరచిన నిర్జీవమూర్తులుగ నెంచక, నాటకంకటవే స్వకీయజీవనసంకల్పప్రభావమున విశ్వములోని పరిణామసూత్రముల ననుసరించి వికసించెడి, పరిస్థితుల కనుకూలముగ, రూపాంతరములనొంది విస్పొంది పరిణమించెడి, జీవన్మూర్తులుగ దలచుచున్నది. నానావిధము లగు కావ్యములను, నానారూపముల విలసిల్లు వాఙ్మయమును సజీవచేతనామూర్తి సత్యముగనెంచి దాని యుత్పత్తికిని స్థితికిని నాశనమునకును గల కారణము లరయుచున్నది. వాఙ్మయాంశములకు ప్రత్యేక కావ్యస్వరూపములకు విమర్శక [illegible] బను, విచారించుచుండును. సైక్లికుపద్ధతిలో వాఙ్మయస్వరూ

పములన్నియు నొక్క యంతరమునుండి యావత్తక్రమమున వికసించెనను భావము ప్రధానసూత్రమై యున్నది.

కావ్యచారిత్రవిమర్శకుడు ఆకావ్యపు ప్రతులను అనేక కాలములలో వ్రాయబడిన వ్రాతప్రతులను, దానినిగూర్చి సమకాలికవిమర్శకు లుచ్చరించిన యభిప్రాయములను, సంపాదించి, పాఠముల సరిజూచి యప్పటిసందర్భముల నన్నిటిని జక్కగ పరిశోధింపవలెను. ఇట్లు పరిశోధనకు వలయు సామాగ్రినంతను కూర్చుకొని స్వానుభవమున నేర్పడిన సిద్ధాంతముల బ్రయోగించియు, అదివరకుండిన విమర్శకుల యొక్కయు, శబ్దశాస్త్రజ్ఞులయొక్కయు, ఆలంకారికుల యొక్కయు, నైతిహాసికులయొక్కయు, సిద్ధాంతములను సేకరించి, వానిప్రమాణమునను, కావ్యవిమర్శన మారంభింపవలయును. మొట్టమొదట కావ్యముయొక్క ప్రత్యేకపరిశోధనము అనగా, కావ్యపాఠశుద్ధ్యము, ప్రక్షిప్తములు, మున్నగు మూలవిచారణము జేయవలెను. తరువాత, యీకావ్యమునకును, కవిస్వభావమునకును అప్పటి జాతీయ సాంఘికరుచి కళాధర్మసందర్భములకును గల సంబంధములను విచారింపవలెను. ఆపిమ్మట ఏనికిని, కావ్యమునకును గల ధర్మైక్యతను నిరూపింపవలెను. కావ్యచారిత్రవిమర్శనములో నీమూడువిషయములు అభ్యాసభాగమున నొకే మారు జరుగుచుండును. శబ్దాదిశాస్త్రసూత్రముల బ్రయోగించి నిర్ణయించు పద్ధతిలో మూలపరిశోధనము, (Textual Criticism) యనిపేర్కొనబడినది. చారిత్రకపరిశోధనము, సంప్రదా

రణము, ముఖ్యాంశము లగుచున్నవి. మూలమును పరిశోధించు వారు తమకు లభించిన ప్రతులలో నే పాఠములు కవియొక్క యభిప్రాయమును సూచించునవై నిక్కముగ నాకవిచే రచింపబడునో విచారించుచు. అనగా, గ్రంథమును పరిష్కరించి, కవిప్రతిభకనుకూలమగు కావ్యార్థసూచకంబగు, పాఠముల నేర్పరచును. చారిత్రవిమర్శన మీగ్రంథ మెట్టిసందర్భములలో నేకవిచే నెచ్చట నెక్కాలమున రచింపబడినదో విచారించును. రసవిచారణ యీకావ్యమందు సౌందర్యలక్షణము లెంతవరకు నేరీతి వికాస మొందినదియు జూపుచుండును. కాని, యీమూడుపద్ధతులు ఒకదానికొకటి సంబంధించి యున్నవి.

పాఠవిశుద్ధత విచారించువారలు కవియొక్క జీవితమును, కావ్యము రచింపబడిన కాలము, అది ప్రచురింపబడిన కాలము, కావ్యముయొక్క వుత్పత్తి, అది రచించుటకు గారణమైన సందర్భములు, కవి నేకరించిన వస్తుసామాగ్రి, మున్నగు విషయముల ప్రత్యేకశ్రద్ధతో సంగ్రహించి వీని యాధారమున వివిధప్రతుల భిన్నపాఠముల యౌచిత్యమును విచారింపవలెను.

చారిత్రవిమర్శకులు కావ్యార్థమున లభించు అంతస్సాక్ష్యమును (Internal Evidence) విచారించి యందులో కవియొక్క స్వతంత్రకల్పన లక్షణముల నేర్పరచుకొనవలెను. భాషాంతరీకరణములలో కవిప్రతిభ మిక్కిలి తక్కువగ నేర్పడును. స్వదేశ పరదేశ వాఙ్మయములనుండి

కథాంశమును గ్రహించి స్వకీయకల్పనతో రచింపబడిన కావ్యములు మరికొంచెమెక్కువ ప్రతిభ (Originality) జూపును. ఆతరువాత రెండుమూడు పూర్వ కావ్యములలోని యంశముల సమన్వయించి కూర్పబడినవి మంచివి. ఆపైన, అదివరకుండిన మూలములోని కథాసరళిని భావక్రమమును అనుకరించి తప్పీలులో స్వతంత్రకల్పన విస్తారమొందిన కావ్యములు గొప్పవి. అంతకన్న విషయమందున్న కావ్య రచనా వైచిత్ర్యములో ప్రాచీనకావ్యముల ననుసరించినవి మంచివి. జాతీయ సంప్రదాయముల యొక్కయు, ప్రక్కడి పురాణముల యొక్కయు అంతస్సారమును, గూఢార్థములను, గ్రహించి వానికి నవ్యకాలోచితమగు రూపముల నొసంగి వ్రాయబడిన కావ్యములు ప్రశంసనీయములు. ఇటులనే విదేశసంప్రదాయముల స్వజాతీయ జీవనమునకును సమాలికాభిప్రాయములకును, సమన్వయించునవి అంతకన్న గొప్పవి. వాస్తవ సంసారమును చిత్రించు కావ్యములు మరిగొప్పవి. వీనియన్నిటికన్న స్వకపోలకల్పితంబగు కావ్యరాజములు మిన్నగుచున్నవి, అని నొక్కిఁగా చెప్పుచున్నాడు. ఇందువలన కావ్యాంశములన్నియు సంప్రదాయములనుండిగాని ప్రకృతి, మానవ సంసారమును జూచి కవి భావించిన విభావనలనుండిగాని వొడముచున్నవని తేలినది. చారిత్రపరిశోధకుడు కావ్యమును మూలముతో, దేశ సంప్రదాయముతో, పోల్చిచూడవలెను. సంప్రదాయము రెండుమూడు రీతుల నన్వయముగ నుండిన యెడల వీనిలో నెద్దాని కవి యనుసరించెనో చెప్పవలయును.

ఈవిషయమునే పలువురుకవులు కావ్యరూపమున బ్రశంసించి యుండినయెడల నేకవి యెవ్విధమున స్వతంత్రించి గాథా మాతృకకు నవ్యలావణ్యమును, రస సౌరభమును ఆపాదించి పెంచియుండెనో దెలిసికొనవలెను. కాని, కావ్యవిషయము కవియొక్క స్వకీయ జీవితానుభవములనుండి గ్రహింపబడి నపుడు విమర్శకుడు విషయ పరీక్ష నేకాక భావప్రపంచపర్య టనము మెక్కువగ సలుపవలసి యుండును. విమర్శనక్రమము అపరోక్షానుభూతిలోనిదగును. కావ్యమందు వర్ణింపబడిన స్థలములు, వ్యక్తులు, సందర్భములు, ఆచారములు కొంత వరకు మూలములతో సరిజూడ నలవియైనను విమర్శకుడు గతించిన సంఘమును భావవీథిలో క్రమ్మర జీవస్ఫూర్తితో గల్పింపనేరడు. భూత సందర్భ పరిశోధనకు చరిత్రాదులెంత తోడ్పడినను ఆకాలములో జీవించిన కవి కాసందర్భము లేర్ప రచు భావప్రకోపమును రసస్ఫూర్తిని తరువాతికవులూహింప నేరరు. ముఖ్యముగా కవికల్పితమైన స్వతంత్ర కావ్యముల విమర్శించుపట్ల నీయాటంకము దుస్తర మగుచున్నది. ఇట్టి సందర్భములలో కొందరు విమర్శకులు మానస నైతికాది శాస్త్రములను ఉపయోగించి యంతర్దృష్టిచే కావ్యకాలపు సందర్భముల ననుమానింప యత్నించుచుందురు. కాని ఈపద్ధతి రసవిచారణకు సంబంధించినదిగాని కావ్యచారిత్ర పరిశోధనాంశము గాదు.

వాఙ్మయ చరిత్రకారుడు విషయనిరూపణ మొనర్చు టలో కావ్యములను జదువనివారికిగూడ నందలి సందర్భములు దెలియునట్లును, అందలి సౌందర్య మనుభూత మగునట్లును,

విశదముగ వ్రాయవలయును. ప్రధాన, అప్రధానాంశము లను, వేర్పరచి, జూపవలెను. మామూలు కావ్యమర్యాదల నెంతవరకు కవి యనుసరించినదియు నెప్పటున స్వతంత్రించి క్రొత్తపోకడల విడంబించినదియు జూపవలెను. కావ్యములో కవుల స్వీయానుభవములు యెంతవరకు జేరినవి. ఆ కాలపు సామాన్యపరిజ్ఞానమెంత సంక్రమించినదియు కాలము నతిక్రమించి ముందు చూపుల బ్రసరింప జేసిన సందర్భములను చూపవలెను. చారిత్రపరిశోధకు లనేకులు యితిహాసముల నుండియు సమకాలిక వాఙ్మయమునుండియు కాలస్వభావమును గుర్తించి యానాటి కవులందరు తదనుకూలముగ రచియించిరని సిద్ధాంతీకరింప జూతురు. కవియందును, వాని కావ్యము లందును, కాలస్వభావమును ఆరోపించిజూతురు. ఇది మహాధీయుతుల పట్ల బొరపాటగుచున్నది. తనకాలమును అంతకుపూర్వము జరిగిన దేశీయేతిహాససాంప్రదాయమును, గుర్తించని వాడు కవియగుట దుర్లభము. కాని, ద్రష్టలగు మహాకవులందరు భావిగతుల నూహించుచుందురు. అందుచే, వీని జాగరూకతతో విమర్శింపవలయును. మరికొందరుకవులు అంతకు పూర్వమెన్నడోనుండిన కావ్యరూపమును గ్రిమ్మర నవలంబించి రచించుచుందురు. అట్టిసందర్భమున నా కావ్యరూపమేర్పడిన కాలపరిస్థితులను, సందర్భములను, అది యాపదరించెడి విషయములను పరిశోధించి, ప్రస్తుతకవి తదనుకూలమగు విషయమును గైకొనెనో, లేదో, విచారింపవలెను. పరిశోధకుడు ఆయాదేశముల వాఙ్మయోద్యమముల నన్నిటిని

తెలిసికొన వలెను. ముఖ్యముగ కవియొక్క స్వీయచరిత్రము, ఉద్దేశ్యములు, అభిమానములు, నైతికాదర్శములు, అభిరుచులు తెలుసుకొనవలయును. కవి వేగాక ఆకాలపు, ఆదేశపు సాంప్రదాయములను ఉదేరకపు కవిత్వమేర్పడిన ఇతర దేశకాలముల సంప్రదాయములనుకూడ గమనింపవలయును.

### కావ్యము, జాతీయజీవనము

(అ) సారస్వత సంప్రదాయములు :— ఏవిధమైన కావ్యరూపము లైనను దానికిపూర్వముండిన పూర్వరూపముల వెలుగున బరిశీలించి, విషయమందును, రచనయందును, రూపమందును, గాలక్రమమునను ఆజాతియొక్క తొల్లిటి స్వభావమువలనను యిది యేవిధమున మార్పొంది క్రమవికాసమొందినదియు నిర్ణయింపవలెను.

(ఆ) జాతీయసంస్కారము :— నిరంతరభావవాహినీ సమాగమంబున మారుచుండును. తొల్లిటిస్వభావాంకురములు కొన్నినిలచినను కాలక్రమంబున వివిధవస్తువుకూలముగ రూపవిభేదముల జెందుచుండును వీనిరుచులు వాఙ్మయముఖంబున బింబితమగుచుండును. కావున పరిశోధకుడు కావ్యమునాటి చరిత్రను సాంఘిక మతరాజకీయాద్యమములను, కావ్యమందగుపడు నైతిక రసాదర్శములను గమనింపవలెను. వాఙ్మయము భాషారూపమున వెలువడు రచనలకేగాక తక్కుంగల లలితకళలకుగూడ సంబంధించియున్నది. అందుచేత వాఙ్మయ పరిశోధనమందు ఆదేశపుకళాచరిత్రమును గూడ, రుచివికాసమునుగూడ వివరింపవలయును. దేశచరిత్రపరిణామమునకును, కళాదర్శవిన్యాసమునకును, కావ్య

వికాసమునకును గల సంబంధములరయ వలయును. మరియు కావ్యమందు తాత్కాలికాభిప్రాయము లెంతవరకు వెలుగొందినదియు నిర్ణయింపవలెను.

(ఇ) కవియొక్క వ్యక్తిత్వము :— కవిజీవితమును సంపూర్ణముగ బరిశీలించవలయును. అతనికులము, కుటుంబము, స్నేహమండలి, సమకాలికప్రముఖులు మున్నగు వారితో నీతనికి గల సంబంధములు, వీనియభిప్రాయములు, కవినియెంతవరకు మార్చినదియు, కవి వీరిని యేరీతి తనయభిప్రాయములోనికి దింపినదియు విస్తరించవలెను. మరియు కవియొక్క కుటుంబములోని మర్యాదలు, శీలము, నైతికప్రవృత్తి, మతాభిప్రాయములు, పారంపర్యమున కవికి యేవరకు సంక్రమించినది కవి తనయొక్క స్వకీయానుభవమున నేగుణముల నలవరచుకొనినది వివరింపవలెను. ఆకాలపుమత సాంఘిక రాజకీయోద్యమములను దెల్పుచువానిచే నీతనికృతులకెట్టి నవ్యరుచులేర్పడెనో విచారింపవలెను. కవి తన వ్యక్తిప్రభావముచే తనదేశపుజాతీయ సంస్కారమున జీవనపద్ధతులను యేగతిశాసించినదియు తెలుపవలెను.

(ఈ) కావ్యసౌందర్యము లేక రసపాటవము :— "నిరస్తపాదపే దేశే యేరండోపి ద్రుమాయతే" చెట్లు చేమలులేని మరుభూములందు ఆముదపుచెట్టే మహావృక్షమై బరగునట్లు సారస్వత వికాసమెక్కువగలేని జాతులలో సామాన్యగుణసంపత్తి గల కావ్యములే మహోత్తమ సారస్వత స్వరూపములుగ నెంచబడవచ్చును. ఆకావ్యముల కచ్చట పేరు పెంపులధికముగ నుండవచ్చును. కొన్ని

కావ్యములు వాఙ్మయప్రపంచములో దేశకాల విచక్షణలు లేక నక్షయ రసార్ణవములై సౌందర్యరాసులై విజ్ఞప్తివంచ మంతట పేరొంది గౌరవింపబడుచుండును. వీనిలో అసలైన సౌందర్యమున్నది. మొదటిరకవు కావ్యముల ప్రాశస్త్యము గ్రుడ్డిలో మెల్లయనునట్లు (Relative aesthetic worth) గలిగి యున్నది. లోకప్రసిద్ధమైన కావ్యముల ప్రాశస్త్యము absolute aesthetic విలువగలిగి యున్నది. రసవిచారణలో కావ్యముల సౌందర్య నిర్ణయములో విమర్శకుని స్వీయాభిరుచులు, అభిమానములు, రాగద్వేషములు కొంత మాలిన్య మొదవించుచుండును. ఈ క్రింది సంప్రశ్నములతో విమర్శన మారంభించినయెడల నభిమాన మాలిన్యము ను చాలవరకు రూపుమాపవచ్చును. గ్రంథముయొక్క వుద్దేశ్యము, నడక, ప్రవృత్తి tendency యుదారము గౌరవనీయము గ నున్నదా? కావ్యవిషయము subject కావ్యప్రవృత్తికి యనుకూలముగ నున్నదా? విషయాభివర్ణనము ఔచిత్య పరిజ్ఞానముతో రస సౌందర్యవిచక్షణతో చమత్కారముగ రమ్యముగ జేయబడినదా? శైలి కావ్యోద్దేశ్యమునకును, విషయగౌరవమునకును తగినట్లు, భాషాసౌందర్య మేర్పడగూర్పబడినదా? కావ్యమందుపయోగింపబడిన వృత్తములు రసభావములకుతగినట్లున్నవా? నాటకములయినయెడల కథావిస్తరణము, అధికారికవృత్త విన్యాసము, పాత్రస్వభావనిరూపణము ప్రధానోద్దేశ్యమున కనువగురీతిలో పెంచబడినవా? మహాకావ్యముల వర్ణనలు సందర్భానుకూలముగ నున్నవా? అవిసంభావ్యములా, వాస్తవములా? వాస్తవేతరములును, అసంభావ్యములును, అగువిష

యములు కావ్యనాటకాదులయందు గ్రహింపదగవు. ముఖ్యముగ కావ్యము లోకమాన్యమై యున్నదా? (అనగా ప్రపంచములోని అన్ని దేశముల కాలముల సంప్రదాయముల ధీమంతులు దీని రసభావ సౌందర్యముల నామోదించి సంతసించుచుందురా?) దీనిలో శాశ్వతమగు జీవకళలున్నవా? (వివాదము, రాగద్వేషములు, దూషణ, మొదలగు తాత్కాలికావేశ సంక్షుభితంబగు వాఙ్మయము, యేదోయొక దేశాచారమును అభిమానించునదియు, తాత్కాలికముగ మిక్కిలి వాసికెక్కి రచనాపటిష్టతను జూపవచ్చును. సందర్భములు మారినంతనే దీనిపాటవ మస్తమించుచుండును. ఇట్టివానిలో మానవజాతిని సర్వదా యూరించు భావసంచలన మేర్పరచు శక్తి లేదు. ఇవి మంచికావ్యములు కావు. కావ్యమందు దాదర్శప్రాయమగు రససౌందర్యములు యేర్పడి యున్నవా?

ఈ ప్రశ్నలతో విచారించిన మొదల కావ్యముల గుణదోషములు యదార్థముగ బయటపడగలవు. సారస్వతోద్యమములు విషయప్రధానములుగను రూపప్రధానములుగను రెండువిధముల రెండుశాఖలుగ విస్తాంరెనని కోర్టింగు చెప్పుచున్నాడు.

## కావ్యాలంకారములు

ఇప్పట్టున యూరపులోని వివిధ దేశములందు కాలక్రమంబున కావ్యలక్షణములగూర్చి యుదయించిన లక్షణగ్రంథముల సారాంశమును, కావ్యతత్వ వికాసమును విచారించెదము. ఈవిషయ మెఱుంగుటకు ముఖ్యముందు ప్లేటో

(427—347 B.C.) రచించిన రిపబ్లిక్కు, వాదములు జదువ వలెను. దీని సారాంశము కళాస్వరూప నిర్ణయమునర్పెడి పై ప్రకరణంబున దెలుపబడును. తరువాత యారిస్టాటలు (384—322B. C.) రచించిన కావ్యతత్త్వము పోయిటిక్సు ప్రధానముగాన దానిని సంగ్రహముగ నంతరించి ప్రసిద్ధ విమర్శనంబులను అధ్యాయములో బ్రచురించుచున్నాము. యవన విమర్శకులలో నీయిరువురి యభిప్రాయములే కావ్యరస సౌందర్య స్వరూపముల దెలుపుచున్నవి.

రోమక విమర్శకులలో ప్లాటినస్, లాంజైనస్ (210-273 A. D.) క్విన్టిలియాన్ (40-112 A. D.) హొరేసుమహాకవి (65-8 B C.) ప్రముఖులై యున్నారు. లాంజైనసు రచించిన అర్ధగాంభీర్యమను వ్యాసము On the Sublime హొరేసు పద్యరూపమున జెప్పిన ఆర్సుపోయెటికా—కావ్యకళ అను గ్రంథము, తరువాతి పాశ్చాత్య విమర్శకులకు ప్రమాణాధారములై వాసిగాంచెను.

తరువాత, ఇటలీలో డాంటీమహాకవి (1265-1321 A.D.) గ్రామ్య సారస్వతము- డీవల్గరీ ఎలొక్వెయో అను గ్రంథములో ఇటలీదేశపు జనసామాన్యమున ప్రబలుచుండిన వాఙ్మయరూపముల పల్లిటిసారు లక్ష్య నందించుచుండెను. 1520 లో మార్కో గిరలామూ విడం యనువాడు కావ్యకళయను గ్రంథములో హొరేసు సిద్ధాంతముల గ్రమ్మర నుజ్జీవింపజేసి పదునేడవ శతాబ్దములో ఫ్రెంచి దేశమున లాక్షణిక కవితోద్యమమునకు పునాదు లేర్పరచెను. డాంటీ కాలమునుండి పదునారవ శతాబ్దమువరకు నెందరో విద్వాంసులు యవన

రోమక లాక్షణికుల పాత్రములపై టీకలను, వివృత్తులను, రచించుచుండిరి. వీరిలో సీజరుస్కాలిగరు 1561 లో పోయెటిక్సు లిబ్రీసెప్టమ్ అను గ్రంథమందు యవనరోమక ఛందోమర్యాదలను నిశ్శేషముగ వివరముగ దేటపరచెను. స్కాలిగరు అంతగా రసజ్ఞ బిరుదమున కర్హుడు కాకపోయినను వైదుషీ పరిభావమునను విషయవిస్తరణ సామర్థ్యమునను నవీన విమర్శక పద్ధతులకు మూలపురుషుడని మన్నింపదగును. 1594 లో పాంటేనస్ అనువాడు 'కావ్యధర్మములు' అను పాత్రములో కావ్యస్వభావమును అనుకరణమును కావ్యములకును తక్కంగల లలితకళలకును గల సంబంధములు కావ్యరూపములు, కావ్యోద్దేశ్యము కావ్యౌచిత వస్తుసంపత్తి మున్నగు సందర్భముల లోతుగ బరిశీలించియుండెను. తరువాత 1630-50 ప్రాంతముల గ్రంధరచన మొనర్చిన షాపేలను, గెరార్టు, అనువారలు లాక్షణిక సాంప్రదాయముల నభిమానించి వానికి గొంత పరువు దెచ్చిపెట్టిరి.

—♦ ఆంగ్లేయుల యలంకార గ్రంథములు ♦—

అంతకుపూర్వము ట్రిసర్సెనను, హోయసు మున్నగు కొందరు కావ్యస్వభావమును విచారించుచుండినను, ఆంగ్లభాషలోని ప్రథమసంపూర్ణాలంకారిక గ్రంథము 1524 లో లేనార్డుకాక్సు రచించిన 'ఆర్టుఆఫ్ రిటారిక్'-అలంకారప్రయోగ పద్ధతులు అనునది. దీనివెనుక 1553 లో థామస్‌విల్సను అదేపేరున మరియొక గ్రంథమును రచించెను. ఇతను పండితులు, సూత్రికులు మున్నగువారు డంబముగ నుపయోగించు నిరర్థకవిదేశ భాషాపదములను వానియనౌచిత్యప్రయో

గమును నిరసించి, చక్కని శుద్ధాంగ్లపదప్రయోగమును అభిమానించుచుండెను. రిచ్చర్డుమల్కాస్టరు 1582 లో బోధనక్రమముల నుపదేశించుచు కావ్యనిమాంస నొకింత జేసియున్నాడు. పీనియూహ లాంగ్లదేశపు కావ్యాలంకారచరిత్రములో బరిగణింపదగి యున్నవి.

కావ్యతత్త్వపుక్రమవికాసమును దెలిసికొనుటకు యీక్రింది సామాగ్రి యుపయోగించుచున్నది. (1) లక్షణగ్రంథములు (2) వివిధకాలములలో రసజ్ఞులు తమసంతోషమునకై కూర్చుకొనిన పద్యరత్నభాండారములు. ఇవి ఆయాకాలముల కావ్యప్రియుల రుచుల నెరుకపరచును. (3) పత్రికలలో లభ్యమగు ఖండకావ్యములు. ఇవి కావ్యరచనకును తాత్కాలికోద్యమములకును గల సంబంధమేర్పరచుచుండును. (4) సారస్వతసమితులయొక్కయు, భాషాచర్చలను జరుపు సంఘములయొక్కయు, కార్యనివేదన వృత్తాంతములు. (5) పుస్తకభాండాగారముల పుస్తకజాబితాలు. (6) నానాకాలముల కావ్యరుచులను, అభిమానములను, ప్రజాభీష్టములను, దెలుపు పత్రికావిమర్శనాది సాధనములు. (7) కవుల సుకవిచుక్కవిప్రశంసలు, గావ్యప్రతిజ్ఞలు. ఈవిధమైన విమర్శకసాధనములను సంపాదించి వానిని కాలక్రమంబున గూర్చి సారాంశమును దేల్చి కావ్యతత్త్వవికాస మరయువలయును. ఈసాధనములలో గొన్ని ప్రకటముగ నలంకారనియమముల నివేదించును. మరికొన్ని వీని నిరూపణకు వలయు నాంగికసందర్భముల తెలియజేయును. సూటిగ కావ్యతత్త్వమును ఉద్దేశించు గ్రంధములలో కొన్ని తత్త్వాత్మకములుగను,

కొన్ని చరిత్రాత్మకములుగను నున్నవి. తత్త్వాత్మకమైన వానిలో లక్షణప్రమాణముల బ్రయోగించి, విమర్శించెడివి కొన్నియు, కావ్యములయొక్క రససౌందర్యరహస్యముల నరయజూచెడివి కొన్నియు, వాఙ్మయ ప్రాశస్త్యమును నిర్ణయించెడివి గొన్నియు కలవు. ఇట్లు తత్త్వాత్మకంబగు విమర్శన సాధనములు మూడు తెగంగులనురుచున్నవి. చరిత్రాత్మకములగు వానిలో కవిజీవితములు, కావ్యోద్యమములు, కావ్యజాతులు, కాలములు, మున్నగు నంశములు ప్రాధాన్యమొందుచున్నవి. అలంకారసూత్రముల వికాసమారయునప్పుడు విమర్శన సిద్ధాంతముల పరిణామమును, విమర్శనముల రచించినరీతిని యుద్దేశించి, ప్రత్యేకముగ విచారింపవలెను. కావ్యోద్యమములను సంప్రదాయములను విచారించుటలో వాని ముఖ్యార్థమునుబట్టి చారిత్రకక్రమంబున బరిశీలింపవలెను. తత్త్వపరీక్షలో విమర్శకుల యభిమాన సిద్ధాంతములబట్టి నీతిప్రధానము, రసప్రధానము, పరమార్థ సూచకము, అను మూడు మార్గముల విచారింపవలెను. విమర్శన లలంకారప్రయోగ సూచనలందించునవైనయెడల యివి యనెలిటిక్కు—విభాజకము; సింథెటిక—కాల్పనికము; స్టాటికు—స్థావరము; లేక డాయినమిక్—చలనసహితము; లేక సంచారీజెనటికా చరిత్రాత్మకమా? ఆనుషంగికమా. కమ్యూటేటీవు, కావ్యార్థసూచకములా యింటర్ప్రెటేటీవు. రీకన్స్ట్రక్టీవు జీర్ణోద్ధారకములా? అనుదారులలో వేనినంటి నడచినవో జూడదగును. ఇంగ్లీషుల కావ్యతత్త్వము లాక్షణికము క్లాసికల్కు; భావాత్మకము రొమాంటికు; శాస్త్రీయము సైంటిఫిక్కు;

అను పద్ధతులలో నొక్కొక కాలమందొక్కొకదాని యభిమానించి వికసించుచుండెను.

(అ) ప్రథమకాలములో నాంగ్లవిమర్శనము వైదుషీ ప్రాగల్భ్యభరితమై తత్త్వాత్మకంబుగ నుండెను. ఈపద్ధతిలోని దొల్లిటి మేటిపొత్తము రోగరుఆషామ్ 1570 లో రచించిన "యుపాధ్యాయుడు" Schoolmaster. ఇతనుఆంగ్లకవిత్వమందు యవనరోమక పద్యవృత్తముల నవలంబింపవలెనని శాసించెను. వీనినలహాను కొంతకాలము అనుసరించి స్పెన్సరు మహాకవి మరల నిరసించెను. 16 వ శతాబ్దపు చివరభాగములో గాస్కోయను, పుటెన్హాము, డానియలు ఆరవజేమ్సు భూపాలుడు లక్షణసంప్రదాయములు, కావ్యపాటవమును జెరచుననియు; దేశ్యపదములు, రీతులు, ఫణతులు ప్రాకృతగీతికా వృత్తములు కడుంగడు మనోహరములనియు, వాదించుచుండిరి. ఇప్పటివరకు విమర్శకులు కావ్యముల నీతిప్రబోధకోపయోగమును జర్చించుచుండిరి. కావ్య మశ్లీలజీవితావస్థల జిత్రించుననియు, సంగీతము, కవిత్వము, నాటకము, రూపక ప్రయోగము మొదలగు లలితకళలను సంస్కారి సాధుజనంబు లామోదింపగూడదనియు పెక్కుమంది వాదించు చుండిరి. కావ్య మేరూపమున జెన్నొందునో యెవ్విధి రచించిన రామణీయక మొలికించునో విచారింపకుండిరి. వీరి వాదమునకు లాడ్జియనువాడు 1579 లో కావ్యప్రయోజన సమర్థనంబను ప్రత్యుత్తరమొసంగెను. ఇంతలో 1585 లో సర్ ఫిలిపుసిడ్నీ "డిఫెన్సుఆఫ్ పొయెసీ కావ్యసమర్థనము" అను ప్రసిద్ధ కారికను బ్రచురించెను. ఇందు దురాచారసాంప్రదాయమును

స్కూల్ ఆఫ్ యబ్యూజు గ్రంథములో కవులను, నటులను, పాఠకులను, హాస్యగాండ్రను దుందుడుకొప్ప నెత్తిపొడచిన గోసను భావములు ఖండింపబడినవి. సిడ్నీ నిర్వచించిన కావ్యసూత్రము లీపొత్తమున నచ్చటచ్చట నుదాహరింపబడియున్నవి. తరువాత కొందరు కావ్యనాటకముల నిరసించుచును, కొందరు అభిమానించియు, వాదప్రతివాదముల జరుపుచుండిరి. 16 వ శతాబ్దాంతమున బెన్ జాన్సను తన నాటకపాత్ర సంభాషణములో ప్రాచీనలాక్షణిక ప్రమాణములను, రూపకనియమములను, కావ్యముల నైతికోపయోగములను వెల్లడించుచుండెను. కాని కావ్యనాటక స్వరూపములు పరదానినంటి గతానుగతికముగ దీపప్రదీపన్యాయమున నొండక క్రమవికాస మొందుచుండవలెనని విశ్వసించెను. సిడ్నీ, జాన్సనుల నడుమ బేకనుతత్త్వజ్ఞుడు 1605 లో రచించిన విద్యాభివృద్ధి యను గ్రంథము నడిదాగి దొరుకుచున్నది. ఈతను కావ్యములను నైతికరసార్థములరెంటిలో బరిశీలించి వర్డ్స్వర్తు, కార్లైలులకు యీవిషయమున దారిచూపెను. కావ్యసంసర్గముల ఆధ్యాత్మికప్రభావము నుగ్గడించుచు కౌలీ, డ్రైడను, ఆర్నాల్డు, కోలిరిడ్జి మొదలగు మహావిమర్శకులకు మార్గదర్శియాయెను. పాఠకుల విభావన మలరింపజేయుటయె కావ్యముల ముఖ్యధర్మమనుటలో ఎడిసనునకు పురోహితుడాయెను. ఔదార్యము, కూర్పు సొబగులు, క్రొత్తతళుకులు అతిశయించినపట్ల కావ్యగౌరవ మేర్పరుపబడునని నమ్ముచుండెను. బేకను, వాఙ్మయచరిత్ర రచయితలకు మూలపురుషుడు. కార్యకారణ సంబంధములను, కావ్యోత్పత్తికిని

పెంపుదలకును మార్పులకును పాతిత్యమునకును, పునర్వికాసమునకును పరిస్థితులెట్లు తోడ్పడునో విచారింపతొడగెను. వాఙ్మయరూపములు పరిస్థితుల కనుకూలముగ మారునని నమ్ముచుండెను. బెన్‌జాన్సను మూలమున హోరేసు మహాకవియొక్క కావ్యకళాసిద్ధాంతము లాంగ్లదేశమున వ్యాపించినవి. ఇవి కావ్యముల నైతిక ప్రయోజనము నుద్ఘోషించుచుండెను. 1612 లో థామసు హేవుడు, నటులక్షమార్పణమను గ్రంథమందు నాటకముల నైతికప్రయోజనమును సమర్థించుచు సత్కళల పరమావధి రసానంద సంజననమొక్కటియే గాని వేరొండు లౌకిక కారణములెవ్వియు గావ్యనాటకాదుల యుపయోగనిర్ణయమందు బాటింపకూడదని వాదించెను. ఇంతవరకు ఆంగ్లేయు లలంకారవిచారణ కావ్యతత్త్వమునుగూర్చి విస్తరించుచు. సూత్రప్రయోగపద్ధతులను విమర్శన రచనారీతులను బరిగణింపకుండెను.

(ఆ) ద్వితీయ కాలములో నలంకార సూత్రముల బ్రయోగించు విమర్శకపద్ధతు లేర్పడినవి. బేకను సారస్వత చరిత్రమర్యాదల గొంతవర కేర్పరచెను. వీని సూత్రముల ననుసరించి కొందరు వ్రాయదొడగిరి. బెంజాన్సను తన భావప్రకాశములో (డిస్కవరీలు) విమర్శకుడు కవివంటి యభిరుచులు మానసప్రవృత్తులు గల్గి గ్రంథమునంతను సమగ్రముగ బారజూచి, దానినొక సంపూర్ణ సౌందర్యమూర్తిగ విమర్శింపవలెనని బోధించెను. ఇతను కావ్యతత్త్వమును ప్రమాణాధారమునకన్న నెక్కువ అంతర్దృష్టితో విలోకించుచుండెను. ఇతని గుణదోష నిర్ణయమొకింత యహంకార దూషితంబయ్యెను

రాగద్వేష కలుషితంబయ్యెను. వీని సిద్ధాంతములు మాత్రము మహావిమర్శకుల పోకడ లందికొనుచున్నవి. ఫ్రెంచి విమర్శక శేఖరులగు రాపిను, బాయిలోలవలె నీత డుదారభావ సంచలితుడై యుండెను. కాని వారి శిష్యవర్గము, అనుచరులు, వీరి సిద్ధాంతముల హ్రస్వదృష్టితో నభిమానించుకొని. పదియేడవ శతాబ్దములో కొంత వెనుకంజవేయుచుండిరి. జాన్సను చివర దినములలో నాటకములను, నీతిబాహ్యములుగ నిరసించు ఖండనప్రశంసన లతితీవ్రముగ జరుగుచుండెను.

1634 లో స్ట్లింగు ప్రభువు సమకాలికాభిప్రాయముల నతిశయించు నవ్య సిద్ధాంతములను అనాక్రినిస్ అను గ్రంథములో వెలిబుచ్చెను. వీనివెన్నంటి మిల్టనుమహాకవి సత్కావ్యముల గల్పించియు వాదప్రతివాదముల జెలరేపియు ప్రాచీన లాక్షణిక మర్యాదలను నిగ్రహముతో, యుక్తముగ, రసవంతముగ, నాంగ్లభాషా స్వభావమున కనుకూలముగ నుపయోగించెడి తెరవు లేర్పరచెను. 'ఇంద్రియ దుర్మదంబు మొదలంటగ ద్రుంచి మనంబువంచి' నిష్ఠాపరులై పరతత్వప్రభావము నెల్లపుడు, చింతించు యోగిజనంబులకే దివ్యస్వరూపసాక్షాత్కారములభించునని విశ్వసించెను. కావ్యమును ఈశ్వరచరిత్రాభివర్ణనమున కుపయోగించి, ఈశ్వరమహిమాతిరేకముగ్గడించుటయే ప్రధానధర్మముగ భావించి, దివ్యచరితానులాపములతో జెన్నొందు మహాకావ్యముల రచించి, కావ్యాదిలలితకళలు నీతిబాహ్యములు కావనియు జదువరుల విషయ

బోలుగ జేయజాలవనియు, భక్తిజ్ఞానవైరాగ్యముల నంకురింప జేయ సమర్థంబులనియు, నిదర్శించిచూపెను.

బెంజాన్సను చూచాయగ నంగీకరించిన లాక్షణిక ప్రమాణములు తరువాతి విమర్శకులచేతిలో నిరంకుశ శృంఖలత్వమును పొందెను. వాలరు, కౌలీ, డ్రైడెను, పోపు, డాక్టరుజాన్సను లాక్షణికప్రభావమును పోషించిబలవత్తరముగ జేయుచుండిరి. దేశములో కావ్యనాటకముల ప్రయోజనముగూర్చియు నైతికపారమార్థికోపయోగమును గూర్చియు విపులముగ ననేకులు జర్చించుచుండిరి. కౌలీ యొకకవి. కొన్ని నాటకములు, కావ్యములు రచించినవాడు. కావ్యములో నీతిబోధను మతవ్యాపకమును జేయవచ్చునని యాతని తలంపు. ఐనను యిట్టి లౌకికప్రయోజనముకన్న రమణీయ సందర్భపరసప్రతిపాదనంబే కావ్యధర్మమని విశ్వసించెను. 1662 సంవత్సరములో రెండవచార్లెసాంగ్లసింహాసన మధిష్ఠించియుండ రాబర్టుబాయిల్ మున్నగు ప్రకృతిశాస్త్రపరిశోధకులు ఆంగ్లసామ్రాజ్యపరిషదంబును రాయల్ సొసైటీని స్థాపించిరి. దీని ముఖ్యోద్దేశ్యము శాస్త్రపరిశోధనకు ప్రోత్సాహమొసంగుట యయ్యును శాస్త్రీయగ్రంథముల సుగమమనోహరంబగు రీతిలో ననుకూలవాఙ్మాల ముపయోగించుచు రచించుమార్గములగూడ నేర్పరచదలచిరి. ఇందుచే రాయల్‌సొసైటీ యాంగ్లవాఙ్మయమునుకూడ శాసింప దొడగెను. కౌలీ, యీ సదస్యుల కుపన్యసించుచు, 1661లో తత్త్వాన్వేషణమునకును ప్రాచీనలక్షణప్రమాణములకును తాత్త్వికమర్యాదలకును గల సంబంధ మరయుచు, ప్రకృతిలో

తత్వశాస్త్రమునకున్న ప్రయోజనమును విచారించుచు, తత్వ శాస్త్రపు గభీరభావములతో నిండిన కావ్యములకునూ కేవలవా చాచమత్కృతి నుంకించు కావ్యలకునూ గల భేదమేర్పర చుచు, నొక మహోపన్యాస మొసంగెను. ఇందు ప్రకృతి, కవిజనంబుల కొనగూర్చెడి యనంతరమణీయవస్తు సందర్భము లను, ప్రకృతితో దలజూపు గుప్తార్థములను, పరతత్వసూచ నలను, మిక్కిలిగ ప్రశంసించెను. బెంజాన్సను కాలము నుండి కాలీ, గతించువరకును ఆంగ్లవిమర్శకపద్ధతులు ప్రయో గనూత్రముల నందించు లాక్షణికపద్ధతులనుండి క్రమముగ నీనూత్రముల బ్రయోగించు విశాలవిమర్శనపద్ధతుల జేరు చుండెను.

ఆంగ్లవిమర్శకపద్ధతుల మూడవయంశము రాయల్ సొసైటీ ప్రతిష్టాపనముతో 1662 నందు మొదలిడి, 1709 వరకు వ్యాపించియుండెను. ఇందు డ్రైడెన, రాస్కమను, బెంట్లీ, డెన్నిసు, ప్రధాన పురోహితులై సారస్వత సంచార మును శాసించుచుండిరి.

డ్రైడెను, ఇంగ్లాండులో సారస్వతాభివృద్ధికి ఫ్రెంచి పరిషదమువంటి సంస్థాపన మొకటి యుండ వలెనని ప్రజల బ్రోత్సహించు చుండెను. 1668 లో నాటక కవిత్వమును గూర్చి యొక వ్యాసమును వ్రాసెను. అందు నవీన నాటక ములు వైచిత్ర్యమందును, కల్పనపద్ధతులందును, ప్రాచీన రూపకముల నతిశయించు చున్నవని జెప్పెను. ఏదోఒక సూత్రమును గల్పించుకొని దాని యాధారమున చారిత్ర

క్రమములో ప్రాచీన నవీన రూపకములనుండినిదర్శనములెత్తి విచారించుచుండెను. ఒక పాత్రములు మానవజాతికి సామాన్యముగు లక్షణము లొప్పుచు నాదర్శప్రాయముగ నుండవలెననియు; విభావనమే ప్రధానమనియు వాదించెను. కావ్యనాటకములందు సమస్తరసములు నాట్యమాడవలెననియు; నేదోయొక ప్రధానరసమును జేపట్టి దానినే విస్తరింపకూడదనియు; కావ్యములు జీవితావస్థలకును ప్రకృతికిని రసభావవ్యాఖ్యానముల గూర్పవలెననియు జెప్పుచుండెను. కవులను, కావ్యములను రాగద్వేషములతో విమర్శింప గూడదనెను. సహేతుకమైన, పారమార్థికమైన విప్పుచూపుతో కావ్యరసమును గ్రహింప వలెననెను. డ్రైడెనుతన కావ్యాగ్నములను సామాన్యముగ తనగ్రంథములకును,యితరుల పొత్తములకును తొలిపలుకులుగ జేర్చినప్రస్తావనములలో విస్తరించుచుండెను. 1672లో గ్రెనెడావిజయమను పుస్తకమునకు పీఠిక వ్రాయుచు అనుషంగిక విమర్శన పద్ధతు లవలంబించి కావ్యమునకును,అది యుదయించిన కాలమునకునుగల సంబంధ మారయజూచెను. తరువాత 74లో మిల్టన్ మహాకవి రచించిన స్వర్గభ్రంశమును విమర్శించుచు కావ్యతత్త్వమును విమర్శకలక్షణములను విమర్శనపద్ధతులను కొంతవరకు నిరూపించెను. కావ్యముల గుణదోషవివేచన మొనర్చుటకు సాయపడు ప్రమాణసూత్రములు మూడు తెరవుల నేర్పడుచున్నవని చెప్పెను. ప్రకృతిని స్వయముగ జూచియు, కళాసాధనములగు రంగులు, రాళ్లు,పదములు మున్నగు వాహకముల అనుకరణసౌకర్యమును,సౌలభ్యమును విచారించియు, అనుకరణపద్ధతుల నెరింగియు,విభావనక్రమ

ముల గుర్తించియు, విమర్శకుడు తన స్వకీయానుభవమును కళావిమర్శన కుపయోగించెడి సూత్రముల నేర్పరచుకొన వచ్చును. విమర్శకుడు కావ్యప్రవృత్తి గలవాడై ప్రమాణము నెప్పు డుపయోగింపవలసినది స్వానుభవమెప్పుడు విశ్వసింప వలసినది గుర్తింపవలెను. 1674లో ఆల్ఫర్ లా అంతా పేరిమచేతనే అనువృత్తకపుపీఠికలో నాంగ్లకావ్యముల విమర్శింపు చుటయందు ప్రాచీనలక్షణములగాని, విదేశవిమర్శక సూత్రములగాని గైకొనకూడదని చెప్పెను. ఇప్పటికి రైమెను బుద్ధి కావ్యాదర్శములలో రెండుసోపానముల నెక్కినది. తరువాత 1678 లో రైమరు అనువాడు Tragedies of the last age అను గ్రంథమును ప్రచురించెను. ఇందు ఎలిజబెత్తు పరిపాలన కాలములో విలసిల్లిన యాంగ్లవిషాదనాటకములు, యవనరోమక మహాకవుల రూపకనియమముల వెలుగునను లోకజ్ఞానమనుసరించియు విమర్శింపబడెను. అరిష్టాటలు నిర్వచించిన రూపకలక్షణములను నవీననాటకకవులాదరింపవలెననియు నంగము భిన్నముగ కూర్పబడిన క్రొత్త కూటలు గర్హ్యమనియు జెప్ప సాహసించెను. ఇందుకు ప్రత్యుత్తరముగ డ్రైడెను ప్రాచీన లక్షణముల వ్యాప్త్యుపయోగముల శంకించుచు హేతువాద మనుసరించి స్వీయానుభవనిరూఢములైన సూత్రములచే విమర్శనము నుపయోగింపదగునని జెప్పెను. కావ్యరూపముల భిన్నవైఖరుల గుర్తించి యేకాలమున నెవ్విధమగు కావ్యజాతు లేర్పడునో చారిత్రపద్ధతుల మీద బరిశోధింపవలెనని జెప్పెను. పరిస్థితుల మార్పుదలతో కావ్యరూపములు కూడ మారు చుండునని విశ్వసించెను. నాటకకవులు కథావిస్తరణమందు

కొంత యౌచిత్యమును, నిగ్రహమును జూపవలసియున్నను నాటకము స్వభావసిద్ధముగ కాలస్వభావానుకూలముగ ప్రకృతిలోని యవస్థల ననుకరించుచు కవియొక్క తాత్కాలికావేశ ఫలితముగ నుదయించవలెననెను. డాన్ సెబాస్టియను అనుపుస్తకమునకు అతికెంచినపీఠికలో 1690-1693 డ్రైడెను యొక్క విమర్శకసామర్థ్యము పరిపూర్ణవికాస మొంది ఘుమాయించుచున్నది. ఇంకను కావ్యతత్వము సంపూర్ణముగ విచారింపబడెను. వాఙ్మయము కాలప్రవాహమున క్రమవికాసమొందుననియు కావ్యముల విమర్శించునపుడు అవియుత్పన్నమైన దేశకాలావస్థలను వానిపూర్వరూపములను పరిగణింప వలెననియు చెప్పెను. మరియు 1695 లో కావ్యచిత్రముల సామ్యత యనువ్యాసమును రచించి వివిధకళలలో వేర్వేరు రీతుల విప్పొందగల రసావస్థల నెరుకపరచెను. ఇంగ్లాండులో విశాలావలోకనమున రసవిచారణమునచ్చిన దొల్లిటి వ్రాత యిదియే. ఇంతలో కొందరు విమర్శకులు నాట్యరంగమును నీతిబాహ్యమని నిందింప దొడగిరి. ఇందుకు జవాబుగ డ్రైడెను తనయభిప్రాయముల వెల్లడించెను. 1700 లో నీకవి విమర్శకుడు పరమపద మొందెను. ఆంగ్లవిమర్శనమునకు దారిజూపి చక్కని విమర్శనపద్ధతులంకురింపజేసెను. కాని కాలప్రభావమునను, తగినంత సామాగ్రి దొరకనందునను, శాస్త్రీయ పద్ధతులెక్కుడు వికసింపనందునను, యీతని యూహాపోహ లెంతయునువుగ విశాలముగ దూరపుచూపుతో యుండినను విమర్శనవిరచనంబొకింత లోపభూయిష్టముగ నగుపడును.

డ్రైడెను జీవితకాలములో ననేకులు కావ్యస్వభావము ను విచారించుచుండిరి. ఇందు రాస్కామను 1680 లో హారేసుమహాకవి రచించిన కావ్యకళ నాంగ్లీకరించి యాంగ్ల భాషను సంస్కరింపదలచెను. 84 లో పద్యకావ్యముల భాషాంతరీకరణమునుగూర్చి యొక వ్యాసమును రచించెను. ఇందనేక క్రొత్తతలపు లగుపడుచున్నవి. మల్గ్రేవుమహారాజు 1682 లో నొవ్యాసమును రచించి కావ్యాభినందనమునకు వలయు సరసవిచక్షణపరిజ్ఞానమును యేర్పరచెను. జర్మి, కాలియరు, డెన్నిసు, బ్లాక్మోరు మున్నగు విమర్శకులు యీకాలపు వ్రాయసులలో గొంత మాన్యత వహించిరి.

17 వ శతాబ్దపు చివరదినములలో నింగ్లాండునందు రెండుపథములగు విమర్శనమార్గము లుదయించు చుండెను. ఇవి తరువాతి పర్యాలోచనమునకు మిక్కిలి సహాయభూతము లాయెను. వీనిలో నొకటగు సౌందర్య తత్త్వవిచారణము లాక్ రచించిన Essay on human understanding 1690 తో నారంభమైనది. మానసప్రచారమును నీవ్యాసమందు లాక్ విభావన స్వరూపమును, రసభావములను కొంతవరకు దడివిజూచెను. షాఫ్ట్సబరీప్రభువు వస్తువుల ప్రయోజనమునకును, మంచికిని సౌందర్యమునకును గల సంబంధ మరసెను. వీరిరువురి భావములు బెంట్లీమున్నగు సిద్ధాంతుల యూహలకు మూలమాయెనవి. రెండవ విమర్శనోద్యమము ప్రాచీన నవీన సాహిత్యములలో నేది మిన్నయని తగవులాడుటలో నేర్పడెను. ఇది తార్కికనియమములతో గావ్యాలంకార లక్షణముల నుపయోగించి సత్య మరయజూచెను. వాట్టను,

బాయిలు నవీనులపక్షమూనిరి. సర్ విలియము టెంపులు, స్విఫ్ట్ ప్రాచీనవాఙ్మయ మభిమానించిరి. బెంట్లీ తత్త్వజ్ఞుడు ప్రాచీనాంగ్ల సారస్వతమును విశుద్ధమగు ప్రాకృతాంగ్లవాఙ్మయమును బరిశోధింపబూనెను. 1701 లో డెన్నిసు నవీన కవిత్వమును సంస్కరించి యభివృద్ధిజేయు మార్గములగూర్చి యొకపొత్తమును రచించెను. ప్రాచీనకావ్యముల పాటవమంతయు వానిలో వెలుగొందు భక్తిజ్ఞాన వైరాగ్యతాత్పర్యంబులకతన నేర్పడుచున్నదనియు, క్రైస్తవమతమందించు భావములు ప్రాచీనుల మతాభిప్రాయములకన్న నుదారముగ నున్నను, కొందరు నవీనకవు లీభావముల నుపయోగించుకొనక తమకుదోచిన వెర్రిమొఱ్ఱివలపుటూహల జతిగించుచు, ఆర్థగాంభీర్యమందును, విషయౌన్నత్యమందును, విశుద్ధరసావేశతత్పరత్వమందును ప్రాచీనులకు వెనుక పడుచున్నారని యాతడు నిర్ణయించెను. అనగా నుదారభావముల నుపయోగించిన నవీనకావ్యములు ప్రాచీన యవనరోమక కావ్యముల మించుచున్నవని యాతని యభిప్రాయము. డెన్నిసు మరికొన్ని పుస్తకములగూడ రచించి ఎడిసను, గోల్డుస్మిత్తు, వర్డ్సువర్తు మున్నగువారి సిద్ధాంతములయొక్క బీజాంకురము లేర్పరచెను.

(4) చతుర్థకాలము (1690—1802) పత్రికలవలన ప్రజలకెల్లరకు సద్రుచులను, సరసవాఙ్మయమును విమర్శించు రీతులను. అందించు ప్రయత్నము లీకాలమున జరుగుచుండెను. 1690 లో ఎథీని యను గెజెటు అను పత్రిక వాఙ్మయ విమర్శన మారంభించినది. 1709 లో టాట్లరుపత్రిక నెల

కొల్పబడెను. 1711 లో స్పెక్టేటరు, 13 లో గార్డియను, 75 ప్రాంతముల రాంబ్లరు అటుతరువాత బీ మున్నగు పత్రికలేర్పడి సాంఘిక సమస్యలను, సమకాలికాచారములను, సారస్వతమును విమర్శించుచుండెను. ఈ పత్రికలన్నియు అంతకుముందు దశలలో నుండిన సిద్ధాంతములకును, పద్ధతులకును, నిర్ణితరూపములొసంగి, విరివిగ ప్రవర్తింపజేసి, కాలక్రమంబున మితిమీరి వాఙ్మయస్వాతంత్ర్యమును త్రుంపగల యధికార ప్రతిష్ఠననుభవించి, తిరుగబాటునకు గారణమేర్పరచెను. ప్రజలు పత్రికలను విస్తారముగ జదువసాగిరి. కాఫీహోటలులందు, పదుగురుకూడి సర్వవిషయముల ముచ్చటించువాడుకలేర్పడెను. ఇందుచే విద్యాద్విమర్శకులు తరుచుగ జనసామాన్యపు వినికిడిలోని కరుదెంచిరి. ప్రజలకు సులభముగ దెలియునట్లును, ప్రీతికరముగ నుండునట్లును, రచించుటయే విద్వాంసుల యాదర్శమాయెను. 18 వ శతాబ్దారంభమున నిర్దుష్టభాషావిరచనము విమర్శకుల యామోదమొందుచుండెను. పోపుమహాకవి, డాక్టరుజాన్సను, ఫ్రెంచిలాక్షణికుడగు బోయిలో యొక్క పద్ధతుల నవలంబించి కావ్యాదులందు లక్షణవ్యాకరణ నిర్దుష్టత నపేక్షించుచుండిరి. ఇంతలో యంగు, గ్రే, వార్టను, మున్నగు యువకులు కవి స్వాతంత్ర్యమును, ప్రాకృతభావగీతికా రీతులను, అభిమానించుచుండిరి. వీరి ప్రయత్నములు అప్పటిలో పరువొందకున్నను శతాబ్దాంతమున వర్డ్సువర్తు మహాకవి భావగీతములగూర్చి యొనర్చిన ప్రస్తావన ప్రశంసతో భావకవిత్వపు ప్రాశస్త్యము సాధింపబడినది.

18 వ శతాబ్దపు ప్రథమపాదములో ఎడిసను, స్టీలు తేటతేనియలూరు పలుకుకూర్పులలో, నుదారలోకానుగ్రహాకాంక్ష పిక్కటిల్ల, నద్వితీయహాస్యలాలిత్యమేపార జక్కని వ్యాసరాజముల బ్రచురించుచుండిరి. టాట్లరు, స్పెక్టేటరు పత్రికలను వీరు నడుపుచుండిరి. బేకను, డ్రైడెను, షాఫ్ట్సు బరీ, డెన్నిసు మున్నగు సౌందర్యతత్త్వవిజ్ఞుల విశాలభావములంది కొని జనులందరికి దెలియునట్లు సుగమంబుగ విస్తరించి, వీని యూతబలమున మిల్టను మొదలుగాగల మహాకవుల వాఙ్మయ ప్రసవంబులను విమర్శించుచుండిరి. వీరు క్లాసికలు సూత్రముల నుదారవిశాలభావములతో బ్రయోగించుచుండిరి. Pleasures of immagination అనుపత్త్రమందు కావ్యాదుల జదువుటవలన నేర్పడు ప్రీతి మూడుకారణములచే గలుగుచున్నదని ఎడిసను నిర్వచించెను. గాంభీర్యము, సౌందర్యము, అపూర్వత (Grandeur, beauty, and novelty) ప్రీతికారణములుగ నెంచబడెను. నవ్యసిద్ధాంతముల మొలపించుటలో కన్న నిష్పాక్షికోదార సహృదయతతో గావ్యవిమర్శన మొనర్చినందున నెడిసను మాన్యుడై యున్నాడు. కావ్యరచనము మానవుని నైజప్రవృత్తివలన మానసప్రబోధమువలన జరుగుచున్నదనియు నలంకారగ్రంథముల శాసన మవలంబించినంత మాత్రమున కావ్యకలన మేర్పడదనియు తెలియజెప్పెను. ఎడిసను వ్రాతలవలన జనసామాన్యము వాఙ్మయస్వారస్యమును గ్రహింపనేర్చిరి. రచయితలు ప్రభువుల నుద్దేశించి రచింపక తమ వ్రాతలలో జనసామాన్యమును లక్షించి వ్రాయుచుండిరి. ఎడిసను 1719 లో దివి జేరబోయెను. ఇంతలో

నింగ్లాండునందు పోపు, స్విఫ్టు, డెన్నిసు, గో మున్నగు వారు పత్రములలోని తీవ్రముగ లాక్షిణికభావ కవితాప్రాశస్త్యముల గూర్చి వాదప్రతివాదముల జరపుచుండిరి. షేక్స్పియరు మహాకవి నాటకములు క్రొత్తసంపుటములలో బ్రచురింపబ బడుచుండెను. వీనినిగూర్చి విమర్శన లేర్పడుచుండెను. పోపు Essay on criticism విమర్శన విచారణమను గ్రంథమును కావ్యరూపమున రచించి 1743 లో బరమపదించెను. ఈతని భావములు మాత్సర్యదురభిమాన కలుషితములై యున్నవి. పోపు జీవితకాలమునలో హ్యూము, బర్కు, హోగార్తు, రేనాల్డ్సు మున్నగు ధీమంతులు కావ్యచిత్రాదులందలి రససౌందర్యముల లోతుగ విచారించుచుండిరి. వీరి ప్రసిద్ధవ్యాసములను మున్ముం దుదాహరించెదము. పోపుతరువాత డాక్టరుజాన్సను విశుద్ధ స్వతంత్రభావములచేతను, ఔదార్యముచేతను, నిష్కళంకచారిత్ర గౌరవంబునను ఆంగ్లవాఙ్మయమున కనుశాసనుడై సారస్వతప్రయత్నములను నిరంకుశసర్వాధికారమున నేల దొడగెను. ఈతడు నిర్దుష్టలాక్షణికకవిత్వ మభిమానించువాడయ్యును, ఆంగ్లనిఘంటువును రచించి పదప్రయోజనమును శాసించియున్నను, నిత్యదారిద్ర్యనిష్ఠురముల ననుభవించుచుండినను, స్వకీయోదారస్వతంత్ర భావముల విడనాడక నాంగ్లకవిత్వమును ప్రభుపోషణమునుండి దప్పించి కవిస్వాతంత్ర్య మేర్పరచెను. ఇతనితో కవులు తమకావ్యముల ప్రభువుల కంకితమొనర్చెడి యాచార మంతరించినది. పాఠకసమాజము, గ్రంథవిక్రేత, కావ్యస్వరూపనిర్ణేతలుగ నేర్పడిరి. జాన్సను, కవిజీవితములను పుస్తకమును రచించి, షేక్స్పియరు

నాటకముల బరిష్కరించి ముద్రించి, వానిపై పెక్కు విమర్శన వాక్యముల బ్రకటించెను. ఈతని లోకజ్ఞాన మద్వితీయము. అప్పటివరకుండిన విమర్శకసిద్ధాంతములను జక్కగ బరిశోధించి, బాగోగులేర్పఱచెనుగాని చాలవరకు, యారిస్టాటలు కావ్య తత్త్వాంశములనే నిరంకుశాను శాసకపటిమతతో జాటుచుండెను.

1739లో థామ్సను, ఎడ్వర్డు అండ్ లియనోరా యను కావ్యమును; జోజెఫ్‌వార్టను లవ్ ఆఫ్ నేచర్ అను పుస్తకమును, కొన్ని ప్రాకృతగీతములను; 1760 లో మాక్ ఫర్సను కొన్నిప్రాచీనాంగ్లకావ్యఖండములను; 81 లో థామస్‌వార్టను ఆంగ్ల కవిత్వచరిత్రమును; బర్కు 1756 లో గాంభీర్యసౌందర్యముల గూర్చిన వ్యాసరాజమును; 59లో హైనాల్డ్సు డిస్కోర్సులను బ్రచురించిరి. జర్మనురసజ్ఞుల సిద్ధాంతము లాంగ్లదేశమునకు బ్రాకుచుండెను. థామ్సనను, గోల్డుస్మిత్తు, కౌవరు, మున్నగు కవులు ప్రకృతివైచిత్ర్య మభివర్ణించు కావ్యము లల్లుచుండిరి. 98 లో వర్డ్సువర్తు స్వభాషాకవిత్వపద్ధతుల నభివర్ణించెడి భావ గీతికా పీఠికను వెలువరించెను. వీనియన్నిటిప్రభావమున గ్రుడ్డిలాక్షణిక కావ్యాదర్శము లస్తమించు పరిస్థితులేర్పడినవి వాఙ్మయ చరిత్రములు, కవిజీవితములు, విదేశవిమర్శనల భాషాంతరీకరణములు, ప్రాచీనాలంకారికగ్రంథములపై వ్యాఖ్యానములు, సౌందర్యతత్త్వవిచారణలు, లలితకళాచరిత్రములు, నిరంతర ప్రవాహమున నాంగ్లభాషలో వెలువడసాగెను. మరియు ప్రాచీనాంగ్లగీతములు, రూపకములు, పద్యకావ్యములు, బ్రచురింపబడెను. వీనియన్నిటిచే 1739లో మొదలిడిన

భావకవితోద్యమము. కవిస్వాతంత్ర్య ప్రతిష్ఠాపక ప్రయత్నము 1800కు సర్వజనాభిమతమై వెలసెను. 18 వ శతాబ్దమందు జాన్సను, పోపుల పౌరోహిత్యమున కావ్యసూత్రములు నిర్ణీతరూపమొందెను. శైలిలక్షణము లభివృద్ధిజెందెను. కాని వీరియను శాసకరీతి ప్రభుసమ్మతముగ స్మృతిపాటవంబున నుండెను. తమయభీష్టముల కనుకూలముగ గవులు రచించిరా లేదాయని వీరు తడవిచూచుచుండిరి. కాని కాలమహిమచే విమర్శకులు, కవిహృదయమునెరుంగుటయే విమర్శనధర్మమని గుర్తించి, ప్రకృతిని యథారూపముగ జిత్రించుట, సద్భావములనూహించుట, రసవత్సందర్భముల గల్పించుట. కవిధర్మములని భావించి, నిష్కపటముగ నౌదార్యముతో గావ్యార్థముల విచారింపనేర్చిరి.

(5) పంచమకాలము : — ఇందు ఆంగ్లకావ్యముల జీర్ణోద్ధారకప్రయత్నములు, పునస్సృష్టియు నేర్పడెను. సామాన్యవార్తాపత్రికలుగాక సారస్వతవిమర్శనముకొరకు కొన్నిపత్రిక లేర్పడెను. 1802 లో ఎడింబరో రెవ్యూ, 9లో క్వార్టర్లీ రెవ్యూ, ఆటుతరువాత బ్లాక్‌వుడ్సు లండను మాగజైనులు, వాఙ్మయ విమర్శనముకొరకు యేర్పడినవి. అంతకుముందు విమర్శకులు స్వకీయాభిప్రాయములను బత్రికలందుగాని, గ్రంథములందుగాని వెలువరించుచుండిరి. ఇంతటినుండి యొక్కొకపత్రిక కొక విఖ్యాతరచయితామండలి వ్యాసముల నందించ నారంభించెను సిడ్నీస్మిత్తు, జెఫ్రీ, స్కాటు, వెస్లీ, బ్రోహామ్. మొదలగువారు ఎడింబరో రెవ్యూకు వ్రాయుచుండిరి. స్కాటు, సదీ, లాఖార్టు మొదలగువారు క్వార్టర్లీకు

వ్రాయుచుండిరి. లాంబు, హాజ్లిటు, (1) డీక్వెన్సీ ప్రముఖులు
ఉండను మార్గమైనను వ్రాయుచుండిరి.

19 వ శతాబ్దపు మొదటి సగములో, వర్డ్సువర్తు, కోలిరిడ్జి, స్కాటు, భావకవితాతత్త్వము సంపూర్ణముగ నిరూపింపబడెను; (2) ఇందుకు వ్యతిరేకముగ జెఫ్రీ, గిఫ్ఫర్డు, లాఖార్టు, నడీ, విల్సను మున్నగువారు లాక్షణికసాంప్రదాయముల నభిమానించుచుండిరి. గిఫ్ఫర్డు మిక్కిలి సన్న చూపుతో కవుల వ్యక్తిలోపముల వెలిబుచ్చుచు వ్రాయుచుండెను. జెఫ్రీ, క్లాసికుమర్యాదల నభిమానించినను కొంత హృదయ వైశాల్యము గలిగి రసతత్త్వరహస్యము లరయు జిగీషతో మెలగుచుండెను. విల్సను తరచుగ నుదార భావములతో నుప్పొంగి పోవుచుండెను కాని యొడుదుడుకు స్వభావము. లాఖార్టు, సవిమర్శనంబుగ గవి జీవితముల రచించుటలో ప్రోడ.

(3) భావాత్మకమైన విమర్శన రీతులు, కొలెన్; బైరను; లేహంటు, హాజ్లిట్టు; లాంబు; కార్లైలు; మెకాలే షెల్లీ; పీకాకు; మున్నగువారిచే విస్తరింపబడినవి. విమర్శకు లేర్పరచుకొనిన సిద్ధాంత ప్రమాణమున గావ్యముల విమర్శింపకూడదనియు, జగత్సమ్మతములై రసార్ణవములై వెలువెుందు మహాకావ్యముల యాదర్శమున గావ్యములగుణదోష నిర్ణయ మేర్పరచవలెననియు హాజ్లిట్టు నుడివియున్నాడు.

(4) చారిత్రదృష్టిలో గావ్యముల విమర్శించు పణతులు హాలాము, కార్లైలు, డీక్వెన్సీ, మెకాలే, లచే బ్రివేశ

పెట్టబడినవి. కార్లైలు చరిత్రాంశములను సజీవములుగను, ఆత్మవంతములుగను, విశ్వేశ్వరుని సంకల్పజనితంబులుగను, ఊహించుచుండెను. కవియొక్క స్వీయచారిత్రలక్షణంబుల బట్టియు వాని దేశచరిత్రపరిణామక్రమం బనుసరించియు కావ్యస్వరూపము లేర్పడుచున్నవని యీతని యభిప్రాయము. కావ్యము లంతరార్థభరితములు; విమర్శనములీ గూఢార్థమును బ్రకాసింపజేయవలెను. వీని విమర్శకవ్యాసములు, కావ్యాలంకార సూత్రముల నేర్పరచుటకు బదులు, కావ్యప్రవృత్తుల తత్త్వార్థ మరయజూచుచుండెను. డిక్వెన్సీ, కార్లైలు, జర్మను రచయితల విమర్శకోపదేశముల నందికొనిరి. కాని కార్లైలు కవుల నైతికసత్త్వమును బరీక్షించుచుండ, డిక్వెన్సీ, కావ్యముల సారస్వతసౌరభ మన్వేషించుచుండెను. కావ్యముల ఉత్పత్తిని విచారించి, యొకదానితో నొకటి బోల్చి, చూడవలెనని, కార్లైలు అభిప్రాయపడెను. మెకాలే ఆనుషంగిక పద్ధతులసౌరు లనుభవించలేదు. ఈతను సాభిమానముగ కవిజీవితముల రచించుచు గొన్ని సమయములందు గుణదోష నిర్ణాయికాధికారమును వహించుచుండెను.

శతాబ్దాంతమునకు, మిల్లు, స్పెన్సరు, లూయీ మొదలగు తత్త్వజ్ఞుల నేతృత్వమున, లలితకళాసౌందర్య మాస్వాదించి, వాని రసమును గ్రోలుటలో దోడ్పడగల శాస్త్రీయ విమర్శక ధర్మములు విచారింపబడుచుండెను. వీరి సిద్ధాంతము లీక్రింది కళావిమర్శకుల కొకింత దారిజూపినవి. రస్కిను

మూరీను, లలితకళల ఆర్థికసంబంధములను విచారించిరి. కావ్యముల రసవివేచనము, నైతికసంపత్తి, ఆర్నాల్డుచే విచారింపబడెను. రస్కిన్ సౌందర్యములనే చిత్రశిల్పాదులందు జూచెను. వీరిరువురి రీతులు వాల్టరుపేటరుకు సంక్రమించినవి. తరువాత స్పెడ్డింగు, డాయిలు, బ్రింలీ, బుకానన్, మాసను, మింటో, బ్రౌనింగు, కోర్టోఫ్, ఆస్టిను, భాజియూట్, మైయర్సు, డౌడను, మార్లీ, సైంట్సుబరీ, సిన్బర్న్, గాసీ, డిక్సను మున్నగునవీనవిమర్శకులు ప్రత్యేకకవిప్రశంసలను, కావ్యనాటకగాధారస విచారణమును, సారస్వత చరిత్రములను రచించుచుండిరి.

## ఆంగ్ల విమర్శనపు ప్రస్తుతస్థితి

అలంకారశాస్త్రవిచారణము, సరసోదార రచనారీతి, ఈ రెంటినిఏకత్రగూర్చిన యాంగ్లవిమర్శకు లరుదు. సామాన్యముగ నొక్కొక రొక్కొక సందర్భమున లోతుగ దవ్విచూచు వాడుక ఆంగ్లవిమర్శకులది. కొందరు ఆనుషంగికవిమర్శనమును నిష్పాక్షికబుద్ధితో సలుపుచుండిరి. కొందరు కళాసూత్రములను కావ్యవిమర్శన కుపయోగించిరి. కొందరు కావ్యములలో వెలుగొందు తత్త్వార్థముల నరయుచుండిరి కొందరు కావ్యోద్యమములను, సంప్రదాయములను, కావ్యము లేర్పడిన దేశకాలపరిస్థితులను విచారించుచుండిరి. కొందరు కవుల వ్యక్తిత్వములకును, స్వీయచరిత్రలకును, కావ్యములవస్తురసభావములకును గల సంబంధమును దెల్పుచుండిరి. కావ్యములను విభజించి, వర్గీకరణ మొనర్చువారు కొందరు. భూషణ,దూషణాభినంశము లొనర్చువారుకొందరు. ఇవేమియు జేయక, కావ్యా

గ్రథమును స్పష్టపరచువారు మరికొందరు యాదార్థ్య మన్వేషించువారలు, నైతికస్వభావ మరయువారలు, రసపాటవంబున పరీక్షించువారలు, శాస్త్రీయవిజ్ఞానసారాంశమును హృదయముబుగ విశదీకరించుటయే కావ్యధర్మమని దలంచెడివారు కొందరు; మానవ సంసారసందర్భములయొక్క గూఢార్థములను బ్రకాశింపజేయుటయే కావ్యధర్మమనువారుకొందరు; కావ్యమునకు రససిద్ధితక్క వేరొండు ప్రయోజనము లేదనువారుకొందరును (Art for Art 's Sake) ఇట్లు పరిపరివిధంబుల నాంగ్లవిమర్శకులు వాపోవుచుండిరి. ఏకీభావము కుదరలేదు. ఏదో ఒక పంథ నిర్ణయింపబడలేదు. ఎవరికి దోచినట్లు వారు రచించుచున్నారు. కాని తత్వాత్మక ఆనుషంగిక శాస్త్రీయ చారిత్రికస్థాయీ సంచారి సంజనన రసభావవిచారణాత్మకములగు నానావిధ విమర్శకపద్ధతుల బ్రయోగించి విస్తారముగ బరిశీలించుటవలన నేర్పడిన సాహిత్యమునంత నొకచో జేర్చి సారాంశమును దేల్చి కళాసూత్రముల గల్పించు ప్రయత్నము లిక్కాలమున దలయెత్తుచున్నవి.

20వ శతాబ్దారంభమున ఆంగ్లవిమర్శన మరాజకగందరగోళమున నున్నదని జెప్పవచ్చును. అరాజకము-తీరూతెన్నూ లేని యథేచ్ఛాప్రచార మొకవంకను; నిరంకుశాధికారిభావమున ఎవరికితోచిన యభిప్రాయములను నావి పరమోత్తమ సిద్ధాంతములుగ నెంచెడి ప్రచార మొకవంకను, జరుగుచున్నవి. స్వాతంత్ర్య నిరంకుశత్వమే అరాజకమగుచున్నది. శబ్దశాస్త్రజ్ఞులు చారిత్రకారులు, ప్రకృతిశాస్త్రపారంగతులు, రసతత్త్వవేత్తలు, భావాభిమానులు, ఈ తెగలలో దేనినో ఒకదానిని

ప్రధానముగ నభిమానించి తమ యభిమతసిద్ధాంతములలో సర్వ మిమిడియున్నదని దలచుచున్నారు. కూలంకషముగ సర్వసందర్భములను సమదృష్టితో బరికించి సర్వాంగసమర్థమగు విమర్శనల జేయుచున్నారు. విమర్శకులు నవీన పరిశోధకసాధనము లన్నిటి నుపయోగించుకొని పాఠకలోకమునకు కవితాత్పర్యములను నిష్పాక్షికముగ నెరింగించవలెను. కావ్యముల యంతరార్థమును విప్పిచెప్పవలెను. కావ్యాంశమును దేటపరచవలెను. కావ్యమునకు రూపలావణ్యమొసంగెడి రచనారీతులు—కావ్యమందలి రసభావములు వేరుకావు. అర్థము పదము అభేదమైత్రితో అవినాభావసంపత్తితో నిరంతరసాహచర్యమున నేకీభావమొంది యుండును. అందుచే కావ్యముల రసభావములను పరీక్షించు విమర్శనలొకటిగాను, పదసౌష్ఠవ మారయునవి వేరొకటిగను, ఉండవు. కావ్యముల గుణదోషనిర్ణయంబొనర్ప నమకట్టెడివారు పైరెండు విషయముల నెరింగి, తక్కుడు శాస్త్రసందర్భములన్నిటిని గమనించి, సర్వతోముఖముగ, కావ్యపరిశీలన మొనర్చవలసియుండును. ఇటీవల, ఆంగ్లవిమర్శకుల కావ్యములను, ఆబ్సొల్యూటు విలువగలవిగను, రెలెటీవు విలువగలవిగను రెండువిధముల మన్నించుచున్నారు. ఆబ్సొల్యూటు విలువ (నిత్యసౌందర్యసంపత్తి) నెరుంగుటకు, విశ్వధర్మములను, భావసందర్భములను, కవి, వీనికొసంగిన వ్యాఖ్యానమును, కవియొక్క యుద్దేశ్యమును, లక్షించిచూతురు. రెలెటీవు (తారుణిక, తాత్కాలిక సత్యము) విలువ నిర్ణయించుటకు, ఇదివరకువలె, ప్రామాణికమహాకావ్యములతో

బోల్చిచూచెడి యాచారము వ్రాసిదప్పినది. కావ్య మేర్పడిన ప్రత్యేక దేశకాల పరిస్థితులు, ఆనాటి లలితకళోద్యమములు, సంప్రదాయములు, కవియొక్క ప్రత్యేకాభిమానములు, ముఖ్యగు నంశములు, కావ్యస్వభావము నెట్లు నిర్ణయించినదియు, దానిలో నేవరకు వ్యాపించునదియు, విచారింపబడుచున్నవి. నవీనాంగ్ల విమర్శకులు, స్వకీయాభిమానముల విడనాడి, నిష్పాక్షికబుద్ధితో, కవిహృదయ నిర్ణయమే పరమధర్మముగ నెంచి, లలితకళలందు పొసిల్లు సరససుందర సందర్భములను లోకుల కెరుక పరచుటకే వివితార్థముగ దలంచి కావ్యములనొకదానితో నొకటి బోల్చుచు, కావ్య సంభవసందర్భముల వెదకుచు, మానసశాస్త్ర సూత్రముల నుపయోగించి కావ్యవిమర్శన మొనర్చుచున్నారు. ఇందుచేత, వెనుకటికన్న నిష్పాక్ష, సరసముగు, సూక్ష్మముగు, నుదారముగు, విమర్శన మిప్పుడు బయలుదేరుచున్నది.

### —:॰ జర్మనీ ॰:—

1. ప్రథమకాలము:— 1577 లో గర్గానువాసు, 1714 లో బామ్‌గార్టను, వీరిరువురికన్నను 1634 లో ఆపిట్జు జనించి కావ్యమీమాంసల వలిపిరి. మిగిలిన ప్రాయనులు కావ్యతత్వనిరూపణమునకు ప్రాచీనమతపాలితోషికంబు లేమియు నర్పించి యుండలేదు.

2. ద్వితీయకాలము:— ఫ్రెంచి, స్విట్జరులాండు దేశముల విమర్శకపద్ధతులు, కావ్యరీతులు, జర్మనీలో ప్రజాభీష్ట మనుభవించుచుండెను. 1721 లో ..శబు, బోడ్మర్,

ఫ్రెంచి సాంప్రదాయములు జర్మను కవిత్వమున కనుచితంబని వాదింపఁ దొడగిరి. ప్రాచీన జర్మను కావ్యగీతులను మరల నుజ్జీవింపఁ జేయవలెనని పట్టుపట్టెను. ఆంగ్లకావ్యరీతు లాహ్వా దింపఁ దగునవెను. గాట్షెడ్డు అను వాఁడు ఇందుకు వ్యతిరేకముగ వాదించుచుండెను. జర్మను విమర్శకులు వీరియుభయ పక్షములలో నొకదాని నభిమానించి పోరాడుచుండిరి. కాని, యిరుపక్షములు కావ్యసౌందర్య రహస్యమెట్టిదో విచారింపకుండిరి. వీరి వాదములు నిష్ప్రయోజనములుగ నుండి నందున 1735 లో బామ్‌గార్టెను అనువాడు కావ్యతత్త్వమునకును, రససౌందర్య రహస్యములకును గల సంబంధమారయ జూచెను.

3. తృతీయకాలము:—బామ్‌గార్టెను ప్రారంభించిన రసవిచారణ కాంటు, ఫిక్టీ మున్నగు తత్త్వవేత్తల రచనలచే విపులముగ పెంచబడెను. తత్త్వార్థపరిశోధకాత్మకంబులగు విమర్శక పద్ధతులు లెస్సింగు, షిల్లరు, గెటీ, హెర్డరు రిష్టరు మున్నగు మహాకవుల యొక్కయు తత్త్వజ్ఞుల యొక్కయు చేతుమూపులలో పరిణామ వికాస మొంది రసరహస్యముల నెరుఁగంట బారజూచెను. వీరి విమర్శకావిర్భావము జర్మను కావ్యాలంకార చరిత్రములో ప్రామాణికకాల మనిపించుకొనుచున్నది (Classical).

4. చతుర్థకాలము:— The mood of the artist, that impels him to represent things eternal in terms of the phenomenal and evanescent, నిత్యమైన శాశ్వతమైన సద్విషయములను కార్యరూపమున, వ్యక్తస్వరూపమున,

క్షణికావస్థలుగ చిత్రించునట్లు కవిని ప్రేరేపించు మానస స్థితి కళలలోని హాస్యాస్పద సందర్భమైయున్నది. Artistic Irony అనగా "కళోపాసకుడు నిత్యమగు పరిపూర్ణధర్మము లను అనిత్యమగు క్షణికమగు రూపములలో జూపయత్నించు టయే యిందలి విచిత్రము" అని ఫిక్టే నుడివిన వాక్యములను ఆధారపరచుకొని సోల్గరు, ష్లెగెలు, టీకు మొదలగు వారు యిట్టి విచిత్రికలనకు కారణంబయిన కవిమానస ప్రవృత్తుల విచారింపబూనిరి. భావపరిశోధనము వీరి విమర్శలక్షణ మయినది. ఫ్రెంచి, ఇటలీ దేశముల కావ్యనాటక పద్ధతు లను లాక్షణికములుగ భావించి వాని నిరాకరించి, భావ స్వాతంత్ర్య విరాజితంబులని మన్నింపబడిన ఆంగ్లస్పానిషు కావ్యరీతులను ఆమోదించుచుండిరి. ష్లెగెలు, హీను ఆంగ్ల కావ్యముల గూర్చియు, షేక్స్పియరు నాటకముల గూర్చియు సద్భావమగు విమర్శనల రచించి, భావకవిత్వమునకు ప్రాశస్త్య గౌరవంబుల నేర్పాటుచిరి.

5. పంచమకాలము:— భావాభిమానుల వాద ములు పాక్షికములుగ దోచెను. హీగేలు, కావ్యతత్వము అను గ్రంథములో రసవిచారణ మశేషముగ సలిపెను. రసము పరతత్వలక్షణమనియు రసమే పరమార్థమనియు దెలియజెప్పెను. వీనిచే నారంభింపబడిన విమర్శకపద్ధతులు, చారిత్రిపరిశోధనమును రసరహస్య విచారణంబును ప్రధా నాంశములుగ మన్నించి, పనిసేయుచుండెను. ఇందు బోయెక్కు, పాల్, ఎల్జే మొదలగువారు శబ్దోత్పత్తిని,

భాషాసంప్రదాయములను విచారించుచుండిరి. బ్రాండెలు, విష్లెరు, లోట్జు మొదలగువారు కళాసౌందర్యమును తత్వార్థమున బరిశోధించుచుండిరి. ప్రయోగ సూత్రములను కావ్యాలంకార లక్షణములను, నిర్వచించుట నిష్ప్రయోజనమని తెలిసికొనిరి. విమర్శనలు తత్వాత్మకంబుగను, చారిత్రరుచులీనుచు, జనవసంపదగాగ నేర్పడుచుండెను. కళలన్నిటిలో సౌందర్యహేతువులై బరగెడి ముఖ్యసామాన్యధర్మముల నెఱుంగ గుతూహలపడుచుండిరి. షేరరు కావ్యతత్వమును గూర్చి యుపన్యసించుచు గెటే, షిల్లరుల పద్ధతి నవలంబించి కావ్యసామగ్రి స్థూలప్రపంచమునకును, నైతికప్రపంచమునకును, భావప్రపంచమునకును సంబంధించి, తదనుకూలమగు రూపములలో విలసిల్లి కవిమానస మాకర్షించునని చెప్పెను. గాష్లాలు రచించిన కావ్యతత్వములో నవ్యాదర్శనములు మెరయుచున్నవి. ఈతని యూహలు నిగూఢములు కాకపోయినను తత్వార్థభరితములై జాతీయాభిమానముతో నిండుచున్నవి. కవిత్వపద్ధతులు మతాభిప్రాయ పరిణామ మార్గముల ననుసరించి వికసించెననియు, మనుష్యుని నైజస్వభావమున రసానందలక్షణము తెల్పెడిననియు, (Ethnic peoples and the ideal of Beauty; theistic peoples and the ideal of wisdom; Christian peoples and the ideal of Freedom) దైవచింతచే విజ్ఞానాభిప్రాయము అంకురించెననియు, క్రైస్తవాదర్శమున స్వాతంత్ర్యరతి మొలకెత్తెననియు, ఈమూడు ప్రవృత్తులు కావ్యములందగుపడుననియు, గాష్లెలు నిర్వచించెను. ఇటీవల జాన్

బోవిస్కీ శారీరశాస్త్ర సూత్రములను మానస శాస్త్రాంశములను ఆధారపరచుకొని కావ్యోత్పత్తిని కావ్యప్రవృత్తులను పరిశీలింపజూచెను.

—◆ ఫ్రెంచి దేశము ◆—

కావ్యముల గుణదోషనిర్ణయ మొనర్చుటకు ప్రమాణాధారములుగ నుపయోగించెడి యాలంకారిక సూత్రముల వికాసక్రమము ననుసరించి ఫ్రెంచివారి కావ్యవిమర్శనమును కొన్ని కాలములక్రింద విభజింపవచ్చును.

1. ప్రథమకాలము:— 1328—1549 ఫ్రెంచివారి తొల్లిటి కావ్యప్రయత్నములు రోమాన్సులును, పేస్ట్రల్సు, ఛాన్సనులు, ఫాబ్లియో, అనుపేర్ల జరుగుచుండెను. ఇవి సంచారీగాయకకవులచే వీరశృంగార రసప్రధానముగ ప్రభుసత్తముల మెప్పించుకొరకును వనితాశిరోమణుల నలరించుకొరకును సామాన్యముగ నాశుధారతో గల్పింపబడుచుండెను. వీని కల్పనరీతులు ఫ్రెంచిభాషకు స్వభావసిద్ధముగ నుండెను. వీని తరువాత సంత్యానుప్రాసము యమకము గతిచమత్కృతులు ప్రధానముగ నెంచి కవులు నిసర్గసౌందర్యముకన్న కృత్రిమ వాక్ప్రయోగ నైపుణ్యమును జూపనెంచెడి రోండో, బాలెడు వెరలేమున్నగు నలంకార నిబద్ధకావ్య రీతులేర్పడినవి. ఫ్రెంచిదేశపు విఖ్యాతవిమర్శకులలో మొదటివాడగు డీషాంపు 1400 లో ఆర్డుపొయెటిక్కు — కావ్యకళయను గ్రంథమును వెలువరించెను. ఇది కృత్రిమకావ్యరీతుల నభిమానించి వానికి శేష ప్రజా గౌరవ మేర్పరచినది. తరువాత 1493 లో హెన్రీడిక్రాయి అలంకార శాస్త్రమను పొత్తమును రచించి

డీపాంపు సిద్ధాంతముల ననువదించెను. ఈకాలములో ఫ్రెంచిరూపకములు మహిమా ప్రదర్శనములు, మిష్టరీలు, ఫార్సులు అనెడి రీతులనుండి ప్రస్తుతనాటక స్వరూపము నింకనూ దాల్చకుండెను. రూపకవిమర్శన మిప్పటి కేర్పడ లేదు.

2. ద్వితీయ కాలము :—16–17 శతాబ్దములు. మత రాజకీయ విషయములలో నధికార సంప్రదాయములు, ప్రాచీనాచారములు గౌరవింపబడుచుండెను. యవనరోమక కావ్యరీతులను అలంకారలక్షణములను వృత్తములను ఛందోనియమములను పదజాలమును ఫ్రెంచిభాషకు జేర్చి వాఙ్మయమున కశేషవస్తునిర్వచనసామర్థ్య మొనగూర్పవలెనను తలంపు మెండుగ బుద్ధిమంతుల నావహించి యుండెను. ప్రాచీన విద్యోద్ధరణపూర్వకంబగు రినేసాన్సుసంకల్పము లావిర్భవించి పెంపొందుచుండెను. ప్లీయేడు కవిమండలి యిట్టిలక్ష్యములతో కావ్యకలన మారంభించిరి. ఇట్టితరుణమున జోకీమ్, డూబెల్లే, రోన్సార్డు, డూరాట్ మున్నగు కావ్యవిమర్శకు లేర్పడిరి. వీరు ప్రథమకాలపు కృత్రిమకావ్యసౌందర్య మేవగించి యవనరోమక మహాకవుల పద్ధతుల నభిమానించిరి. వీరిలో మధ్యయుగముల రొమాన్టికుభావములు విరళశృంగారరసాభిమానములు నిలచియుండెను క్లాసికు పాండిత్యము నవ్యసంపాదితమై సంక్రమించెను. కాని నిర్దుష్టమైన నిశ్శేషమైన పాండిత్యమమరలేదు. మధ్యయుగముల కవులవలె స్వభావప్రేరితములగు కావ్యావేశముల నందకుండిరి. యవనుల కండ్లతో ఫ్రెంచీయవస్తు ప్రపంచమును జూచుచుండిరి. విల్లాను మొద

లు రెగ్నేర్ వరకుగల ఫ్రెంచికవు లీపద్ధతిలో వ్రాయుచుండిరి. డూబెల్లీ 1549లో "ఫ్రెంచి వాఙ్మయ సమర్థనము నిదర్శనము" అను గ్రంథమును పైజెప్పిన యభిమతాదర్శములతో రచించెను. ఈ కాలపు మేటివిమర్శకుండగు స్కాలిగరు 1561 లో లాటిను భాషయందు తన కావ్యతత్వమును ప్రచురించెను. క్లాడుఫాకెటు ఫ్రెంచివాఙ్మయ చరిత్రమును 1581 లో రచించెను. 16 వ శతాబ్దాంతమునకు ప్లీయేడు కవిమండలియొక్క కావ్యాదర్శములను నిరసించు ప్రతివాదము లంకురించుచుండెను. హెన్రీ ఈస్టెన్ని విదేశపదజాలమును జేర్చి ఫ్రెంచి భాషయొక్క తొల్లిటిసొంపులను భంగపరచు టనుచితంబని వాదించెను. ఇంతలో ఫ్రెంచినాటకము యవనపద్ధతు లనుసరించి వికసించుచుండెను. పాత్రసంభాషణము లుపన్యాస ధోరణిలో గూర్పబడెను. రసపోషణమందు మధ్యయుగముల రసప్రకోపన మగుపడుచుండెను. స్థలకాలకథానియమములను ప్రాచీనలక్షణానుసారముగ బాటింపవలెనని స్కాలిగరు పుపదేశించుచుండెను.

3. తృతీయకాలము.—17-18 శతాబ్దములు. ప్రాచీన లక్షణ లక్షితంబైన క్లాసికుపద్ధతి యభిమత మార్గముగ నుండెను. ఇది నాల్గు ప్రకరణంబులుగ విస్తరించెను. మాల్హెర్బీ పద్ధతుల మూలపురుషుడై, పురోహితుడై ప్రభవించెను. ప్లీయేడు కవివర్గము పాండిత్యమందునూ సహజకవితాప్రవృత్తులందును గొరవడి తప్పుదారుల నతిశయించిరని యెంచి, వారిని నిరసింప దొడగెను. వారు యవనరోమక కావ్యములనుండి సంగ్రహించిన పదజాలమును, వృత్తబంధములను

నిషేధించెను. వీనితో బాటు వారుపయోగించిన ఫ్రెంచి, ఇటలీ, గాస్కను, ప్రావెన్షలు కావ్యరీతులనుకూడ నధిక్షేపించి, బోనాడెను. ప్లీయేడు కవులలో మధ్య యుగముల రసోద్రేక మొకింత నిలచియుండెను. మాల్హార్బిద్దాని కూడ తిరస్కరించి, ఆరుమాత్రలుగల అలెగ్జాండ్రైలను వృత్తమును భావకవిత్వమును, (లిరికురీతిని) అభిమానించెను. కావ్యములో కవియొక్క స్వీయానుభవ నివేదన యుండకూడదనెను. కావ్య మన్యాపదేశంబుగ నీతిబోధ నందించుచు, నుపన్యాస ధోరణిలో వసివడి చిత్రసౌందర్య మేపార గూర్పబడిన భాషా మర్యాదలతో నుండవలెనని బోధించెను. తృతీయకాలపు ప్రథమ విమర్శకాంశము భావ కవితాతత్వ మేర్పరచుటకు వినియోగింప బడెను. ఈ సమయమున ఫ్రెంచి పరిషదం చేర్పడి కవిస్వాతంత్ర్యమును సంపూర్ణముగ బంధించివైచెను. కొందరు కవులు, తొల్లిటి ఫ్రెంచి నడకల బోవజూచిరి కాని స్వతంత్ర భావనావిడంబనమును, రసావేశమును పరిషత్తువారు సంపూర్ణముగ నణగద్రొక్కుచుండిరి. 1634లో రిషీలో మహామంత్రి పరిషదుద్దేశ్యముల నామోదించి కేలూతయొసంగెను. ఒక చిన్న సాహితీసమితిగ నంకురించిన ఫ్రెంచి పరిషత్తు జాతీయ సంస్థాపనంబుగ నంగీకరింపబడెను. 1837లో నిది ఫ్రెంచి ప్రభుత్వపు యంగములలో నొకటిగ గారవింపబడి, యిప్పటికిని యశేష ప్రతిభా విరాజితంబై యొప్పాచున్నది. ఫ్రెంచిభాషలోని పదజాలమును బరీక్షించి, పరిష్కరించి, వ్యాకరణమును సిద్ధపరచి, రచనారీతులను సంస్కరించి, బలుతెరంగుల నడచుచున్న వాఙ్మయ ప్రవాహము

నొక్క తెరవు నడపించు తలపుతో పరిపక్వ కార్య మారంభమాయెను. ఫ్రాన్సును విమర్శనాధికారము వహించి శాసించుచుండెను. రిషీలో మంత్రిపుంగవుని లౌకికాధికార మాత్రనికి దోడగుచుండెను. 1636 లో కార్నెల్లీ మహాకవి "లా కిడ్" అను నాటకమును రచించి, నవ్యకవితా సౌందర్యమును గొప్పగ వెలుగింప యత్నించెను కాని, వీనిప్రయత్నము ఫ్రాన్సు ను రిషీలో యామోద మనుభవింప జాలదాయెను. అరిస్టాటల్ ఏర్పరచిన రూపక నియమములు పాటింపకుండుటయే వీని తప్పు. నిర్బంధమై, సమకాలిక ప్రోత్సాహమపేక్షించి కార్నెల్లీ తరువాతి నాటకములలో యవనాచార్యుని లక్షణములను తెగువరకు సాగదీసి యుపయోగించెను. అప్పటి నుండి రెండు శతాబ్దముల పర్యంతము, ప్రాచీన లక్షణ మర్యాదలే ఫ్రెంచి రూపక కవిత్వము నేలుచుండెను.

లాక్షణిక విమర్శనపు రెండవయంకము రాపీన్, బోయిలోలతో నారంభించినది. రెనే-డీ-రాపీన్ "ప్రాచీన నవీన కావ్యాదర్శముల విచారణ" మను గ్రంథమును 16[illegible] లో బ్రచురించెను. ఈతను యారిస్టాటలు నిర్వచించిన కావ్యసూత్రములను నవీన కావ్య రచనమున ననుకూలములుగ మార్ప నుద్యమించెను. ఉదార వాఙ్మయ లక్షణముల నేర్పరచెను. వీని యూహాలు, వెంటనే యాంగ్లభాషలో నవతరించెను. ఒక శతాబ్ది మాంగ్లకవులీతని దారినంటి కావ్యరచన మొనర్చిరి. డ్రైడెను, యీతనిని, బోయిలోను, కాస్టల్ వెట్రో యను యిటాలియన విమర్శకుని, కొంతవరకాధారపరచుకొని తన కావ్యాదర్శముల నేర్పరచుకొనెను.

ఆంగ్ల లాక్షణిక కవిశేఖరుండగు పోపు, బోయిలో రచనల కెక్కుడు ఋణపడెను. బోయిలో సామాన్యముగ మాల్హెర్బ్ సిద్ధాంతములతో నేకీభవించుచు, నంతకన్న నెక్కుడు హేతుయుక్తమగు కావ్యాదర్శములను, నైతిక నియమములను, ఆదేశించెను. రూపకమునకు, మహాకావ్యమునకు నలంకార నియమముల గల్పించెను. నవ్యభావములను నవీన కావ్యరీతులను హేతువాద ప్రయోగమున ఖండించి తార్కిక విమర్శనకు దాళజాలిన సాంకేతిక సంప్రదాయముల నెలకొల్పెను. ప్రాచీనుల కావ్యాదర్శములను రచనామార్గములను అభిమానించెను. ఈతని ప్రధానగ్రంధము "ఆర్టు పోయెటికు" కావ్యకళ 1674 లో వెలువడెను. ఆంగ్లవిమర్శకుడగు ఎడ్మండుగాసీ బోయిలోను గూర్చి నదభిప్రాయ మొసంగుచున్నాడు. డాలు డంబము లెరుంగని యర్థగాంభీర్యము; పరిహాస హేతువు గాని చమత్కృతి; రామణీయకము) నిర్లక్ష్యపు పోకిరితనమొదవని లేతచందములు, కావ్యములలో माననీయాంశములని, బోయిలో మన్నించినట్లును, కావ్యములు నిరంతర రూపవైచిత్ర్యము నొందుచూ, భాషా మర్యాదల పాటించుచూ, కవుల రసభావసమాధి ప్రభవంబులై యుండవలెనని బోయిలో యభిప్రాయపడినట్లునూ, గాసీ చెప్పుచున్నాడు. కావ్యనియమములందు మితిమీరిన పట్టుదలను, కావ్యరచన యందనర్థక ప్రాశ్చ్యలక్షితంబగు ప్రయోగమర్యాదలను యీతడామోదించలేదు. తనకు పూర్వముండిన విమర్శకుల రసానుభవ విహీనులని యధిక్షేపించెను. మదాము ష్టైలు, చాటోబ్రియాన్డు, విక్టర్ హ్యూగోల కాల మరుదెంచు

వరకు ఫ్రెంచివారి కావ్యరచనను విమర్శనపద్ధతులను బోయిలో సిద్ధాంతములు శాసించుచుండెననియే చెప్పవచ్చును. బోయిలో కాలములోని కొందరు యువకులు, ప్రాచీనేతిహాసములకన్న క్రైస్తవకథలు, భావములు, కావ్య సామాగ్రిగ నెక్కు డాదరింపదగునని చెప్పుచుండిరి. సార్లెను, పెర్రాల్టు, ఫాంటెనెల్లి మున్నగువారు నవీనకావ్యధోరణులు ప్రాచీనములగు వానికన్న రుచికరములని వాదింప సాహసించిరి. బోయిలో యవనరోమక లక్షణముల సమర్థించుచుండెను. కాని ధీమంతు లిటునటు బకమూని క్రిందుమీదుల బడుచుండిరి.

ద్వితీయకాలపు తృతీయాంకమున లాక్షణికవిమర్శన పద్ధతులమటులోనుండినను కావ్యతత్త్వము నెరుంగు జిగీషయు కావ్యమునకును పరిస్థితులకును గల సంబంధ మరయుప్రయత్నములును మొదలిడెను. 1719లో యాబీదూబో "కావ్యము చిత్రము గూర్చిన సమాలోచనము" అను గ్రంథమందు దేశకాలపరిస్థితులవలన కవుల భావనాశక్తి యేగతి మారుచుండునో విచారింపదొడగెను. 1746లో బాటో లలిత కళారహస్యములు అనుపొత్తమందు కళల పారమార్థికస్వభావమును విచారింపబూనెను. వాల్టేరుమహాకవి 1733లో మహాకావ్యములగురించి యొకవ్యాసమును బ్రచురించెను. ఇతను క్రైస్తవమత సంకేతములు, స్వజాతీయవిజాతీయవస్తు సామాగ్రియు, ఫ్రెంచికావ్యములందు జేర్పదగునని వాదించి, షేక్స్పియరు మహాకవియొక్క శేముషీసామ్రాజ్యమును మిక్కిలి మెచ్చుకొనెను. ఇవి యాతని మొదటియూహలు. తరువాత ఫ్రెంచిదేశములో శాస్త్రీయపరిశోధకపద్ధతులు,

తత్త్వాత్మకవిమర్శనరీతులు, పరిణమించుచుండెను. ఈభావ ప్రవాహప్రభావమున వాల్టేరుయొక్క తలపు లోకి తమారి నవి. ప్రాచీనకవిత్వముకన్న నవీనకవిత్వమునే యభిమానించు చున్నను, షేక్సిపియరు నాక్షేపించువారల ఖండించుచున్నను, యీాలని కావ్యాదర్శములు క్రమముగ మొదలుకట్టి బిగిసి పోవుచుండెను. ఇంతలో 1750లో రూసో శాస్త్రములు, కళలుగూర్చినవిచారణ మహాపొత్తము ను రచించెను. అందు నవనాగరికతవలన మనుష్యుల నీతిస్వాతంత్ర్యములు చెడి పోవుచున్నవని వాదించెను రూసో తలపులందుకొని, ఫ్రెంచి మేధావులు కళల సాంఘికసంబంధము లరయుజూచిరి. తరు వాత 1753లో బప్ఫను శైలి, వ్యక్తిలక్షణమై భాషాను కూలముగ నుదయించుననియు, ప్రాత తెరవుల సూత్రీకరించి వాని ననుసరింపజూచుట గొప్పతప్పనియు విశదపరచెను. 18 వ శతాబ్దమున ఫ్రెంచీయభావప్రపంచమును శాసింప నేర్చినవారు విజ్ఞానసర్వస్వనిర్మాతలని జెప్పవచ్చును. వీరు లాక్షణిక శృంఖలములనుండి కావ్యరచనముల నుద్ధరింప నమకట్టిరి. జర్మనుతత్త్వజ్ఞులు సౌందర్యస్వభావమును విచా రించు ఈస్థెటిక్సుసిద్ధాంతముల నేర్పరచుచుండిరి. ఫ్రెంచీయ విజ్ఞానసర్వస్వనిర్మాతలలో నొకడగు డిడెరాటు యీసిద్ధాంత ముల బెంచి వ్యాపింపజేసెను. శీకిముఁదాజనిన విమర్శకులు, వాఙ్మయమును కొన్నితరగతులుగ విభజించి యొక్కొక తరగతిలో కొన్ని సామాన్యధర్మముల గనిపెట్టి, తదనుకూల మగు సూత్రములను అలంకారలక్షణముల నిర్ణయించి, వీనిప్రమాణమున నీజాతికావ్యములలో క్రొత్తగ నరుదెంచు

వాని గుణప్రాశస్త్యనిర్ణయ మొనర్చుచుండిరి. డిడెరాటు, యిదిపూర్వపద్ధతి కాదనియు, లక్షణప్రమాణమున గ్రంథముల విమర్శింపగూడదనియు, రచయితల ప్రత్యేకస్వకీయ కావ్యాదర్శములను, వుద్దేశ్యములను, సౌందర్యరహస్యతత్వములను, మాత్రమే విమర్శకుడాధారపరచుకొన వలెననియు, సిద్ధాంతీకరించెను. తానురచించిన కావ్యనాటకములలో నాదర్శప్రాయములగు పాత్రములుగాక యథార్థముగ జరిగిన సాంఘికవృత్తాంతములను, ప్రాకృతజనంబులను ప్రవేశపెట్టెను. వీనిమార్గ మనుసరించి పెక్కుకవులు, కథకులు, స్వభావచిత్రీకారులనేకు లవతరించిరి 1758లో డాలెంబర్టుఆనాటిరూపకేతివృత్తముల నధిక్షేపించి, నాట్యరంగమందు వుదారభూనాథులయొక్కయు, నుద్ధతవీరాగ్రేసరులయొక్కయు చరిత్రముల మాత్రమే ప్రదర్శించు టనుచితమనియు, జనసామాన్యపు కష్టనిష్ఠురములను సామాన్యసంసారపద్ధతులను, జూపవలెననియు బోధించెను. పాత్రస్వభావపరిపోషణము ప్రకృతి ననుసరించి, మానససంచారవైఖరులగమనించి, యథార్థముగ జేయవలెననియు, నాటకములలో నైతికప్రబోధ మంతర్వాహినిగ సర్వత్ర వ్యాపించి యుండవలెననియు, జెప్పెను. వీరిట్లు చెప్పుచుండగా, నాలంకారికనిర్బంధములనుండి ఫ్రెంచి కవిత్వమును దప్పింపయత్నించుచుండగా, లాహార్ప మున్నగు కొందరు విజ్ఞానసర్వస్వనిర్ణేతలకు బద్ధశత్రులై ప్రాచీనలాక్షణికప్రమాణము నామోదించి, బాయిలో సూత్రముల గ్రమ్మర నెలకొల్ప యత్నించుచుండిరి.

నాల్గవయంకమందు ఆండ్రీషేనేరు 1762-1794 ప్రాధానపాత్రమై విలసిల్లెను. ఇతని "రససౌందర్యసూత్రములు" కొంతవరకు ప్రాచీనసంప్రదాయమునంటి, కొంతవరకు స్వకీయ విభావానుభవముల ననుసరించి యీరెండిటియొక్క సమ్మేళిత ఫలంబులుగ నేర్పడెను. యవనకావ్యములలో నెంతవరకు సహజసౌందర్య మగుపడెనో వారి యితిహాసకథాంశములు కళాదర్శసిద్ధి కేవరకు దోడ్పడెనో అంతవరకే వాని నీతడు గ్రహించెను. ఇతను పుట్టినది గ్రీసుదేశము. గ్రీకువనితకు జనించిన ఫ్రెంచివాడు. ఇతరకవులందరికన్న నెక్కువశ్రద్ధతో యవనకావ్యముల గరచి, వాని సామంజస్యమును భాషా విషయౌచిత్యమును, లోతుగ గని జూచెను. దీనికితోడు నిసర్గకావ్యప్రవృత్తు లీతనియందమున జెలరేగుచు, ఫ్రెంచివారికి ప్రాచీన సాహిత్య సౌందర్యము ననుకరింపజేసెను. షేనేరు భావకవితోద్యమమునకు మూలపురుషుడని కొందరు మన్నింతురుగాని యీసంగతి నొక్కి వచింపనేరము. అయినను, భావకవిత్వమునకు వలయు లక్షణములను కొంతవరకు ఫ్రెంచి భాషలో ప్రవేశపెట్టి, యనుకూలపరిస్థితుల నేర్పరచెనని చెప్ప గలము.

4 చతుర్థకాలము:— (1800—1876) రస భావ ప్రాధానమయిన కావ్యరీతులు, కల్పనస్వాతంత్ర్యము; విషయమందును, పదప్రయోగమందును, ఉదారలాక్షణిక మర్యాదల విసర్జించి, సామాన్యజీవితావస్థల నభివర్ణించుచు, జనసామాన్యమున కర్థమగురీతిలో రచించుటయు, నిట్టి సారస్వతరీతుల నభినందించు విమర్శనలు, యీకాలపు ముఖ్యలక్షణములై

యున్నవి. లాక్షణికవిమర్శక రీతులనుండి భావకవితాభిమానములకు ఫ్రెంచీయ మానసమును మరలించి, దారి జూపిన మొదటివారు మదాంస్టీలు, షాటోబ్రియాన్డు అను వారలు. మదాంస్టీలు బహుభాషావేత్త. ఇంగ్లాండు, జర్మనీ, ఇటలీ దేశముల బర్యటనమొనర్చి యచ్చటి కావ్యాదిలలితకళల సారమునాస్వాదించి, విశాలదృష్టితో విజ్ఞానసర్వస్వమును సంపాదించిన సుధీతిలకము. గిబ్బను షాఫ్ట్సుబరీలవలె నీమెయు విమర్శకులకు విశాలవాఙ్మయ ప్రపంచానుభవ ముండవలెనని యభిప్రాయ పడినది. సరవహాగన్వత మహోత్సాహ సంజనితంబగు, స్వాతంత్ర్యము, అభ్యుదయము, ఏర్పడిన సాంఘిక సందర్భములలో మాత్రమే, చక్కని వాఙ్మయముత్పన్నమగుననియు జెప్పెను. ఏదేశపు కవులయినను ఇతర దేశముల ప్రశస్తకావ్యములను జదివి, వివిధ దేశములలో, కాలములలో, సాంఘిక పరిస్థితులలో మొలకెత్తిన కళాస్వరూపవిభేదము లారయవలయునని బోధించెను. రాజ్యతంత్రజ్ఞుడు ప్రపంచచరిత్రవు భూతవర్తమాన స్థితుల జక్కగగుర్తించి నీతిశాస్త్రకోవిదుడై సందర్భానుకూలముగు, స్వదేశాభ్యుదయకారకంబగు పన్నాగముల గల్పించువట్లె, సుకవులుకూడ కావ్యప్రపంచచరిత్రమును, దేశకాలావస్థలకును, కావ్యస్వరూపములకును గల సంబంధములను విశాలవిశ్వావలోకనమున నెరింగి, ప్రకృతసందర్భోచితంబగు, నాధునికోద్యమానుకూలంబగు కావ్యముల గల్పింపవలెనని, మదాంస్టీలు బోధించుచుండెను. జాతీయలక్షణములను, కాలస్వభావములను, ప్రభుత్వమర్యాదలను, సాంఘికపరిస్థితు

లను అనుసరించి తదనుకూలమగు రూపములలో కావ్య కళాదు లావిర్భవించునను భావమును ఫ్రెంచీయవిమర్శన మందీమె ప్రవేశపెట్టెను. ప్రపంచములోని సమస్తసార స్వతములు తమతమ జాతీయసంప్రదాయముల గొంతవరకు నిలుపుకొనుచు, వాఙ్మయప్రపంచమందలి ప్రశస్తాంశముల నెల్ల సంగ్రహించి, స్వీకరించి, సమన్వయించి, జీర్ణించుకొని, దేశకాలపరిమితులెరుంగని సారస్వత ముదయింపజేయవలెనని యామె యాశయము. ఛాటోబ్రియాండు (The genius of Christianity) 1802 అను విమర్శక గ్రంథములో మానవసంసారసందర్భములను సవ్యకాలోచితంబుగ రసభావ సమన్వితంబుగ నుత్సాహపూరితంబుగ నభివర్ణించుటమే కావ్య ధర్మమని బోధించెను. మదాంస్టేలు, ఛాటోబ్రియాండు, ప్రత్యక్షానుభవమును, రసానుభూతిని, విభావనప్రభావమును, ప్రధానాంశములుగ మన్నించిరి నవీనక్రైస్తవాదర్శప్రేరితంబులగు, కావ్యకళాదులను క్రైస్తవేతరయవనరోమక కళాస్వరూపములతో బోల్చి గుణదోషనిర్ణయ మొనర్చెడివిమర్శనాచార మంతరింపజేసిరి, కళావిమర్శనమందలంకారసూత్రముల ప్రయోగింప నవసరము లేదనిరి. ప్రకృతియందును, మానవసంసారమందును, క్రైస్తవమతాభిప్రాయముల కనుకూలమగు సందర్భము లగుపడుననియు, క్రైస్తవమతార్థమున గవులు ప్రకృతిని సమన్వయింప వచ్చుననియు, జెప్పిరి. మరియు 12-14 శతాబ్దములలో ఫ్రెంచిదేశమున బరగుచుండిన భావగీతికల లాలిత్య, సౌందర్యములందు, గ్రమ్మర

ప్రజాభిమాన మేర్పరచిరి. ఇట్లు వీరిరువురు లక్షణసూత్రా దల ద్రుంచి, భావకవితోద్యమమునకు బునాదులేర్పరచి, నవీనవిమర్శన పద్ధతులకు దారిజూపిన మహాస్వతంత్ర మార్గ దర్శకులై 19 వ శతాబ్దపు ఫ్రెంచీయ వాఙ్మయ వికాసమున కాధారభూతులైరి.

ఇంతలో ననేకులు భావగీతముల రచించుచు, విదేశ వాఙ్మయ రూపములను ఫ్రెంచిభాషలోనికి సంతరించుచు, ఫ్రెంచికావ్యాదర్శములకు విశాలాలవాలముల గల్పించు చుండిరి. ఏశియా, ఇండియా, అరేబియా మున్నగు ప్రాచ్యదేశముల కావ్యములలో వెలువారు దివ్యతత్త్వానుభూతి, భక్తసాధకుల హృదయావేదనము, నాయికానాయకుల ప్రణయరసోద్వేగము, ఫ్రెంచిభాషకు సంక్రమించుచుండెను. యువకుల స్వతంత్రాభిలాషము, స్వాతంత్ర్య సంప్రాప్తికై వీరోచితపు ప్రయత్నములు; స్పైను దేశపు వీరగీతములు; నానాదేశ కాలముల సారస్వతప్రసూనము లనేకముగ ఫ్రెంచిభాషకు జేర్పబడెను. వీని ప్రాబల్యమునను, ఫ్రెంచిరాజ్యాంగ పరివర్తన మేర్పరచిన సర్వసమత్వము, సర్వస్వాతంత్ర్యము, సౌభ్రాతృత్వము మున్నగు సదాదర్శముల ప్రోత్సాహమునను, ఆకాలమున భగవదనుగ్రహమున నవతరించిన మహామహులు కతిపయులచేతను ఫ్రెంచిదేశములో భావకవితోద్యమమనంతమనోహర రూపవైభవములో విలసిల్లుచుండెను. స్టెన్ఢాలు, "ఇటలీదేశపు చిత్రకళాచరిత్రము" అను పుస్తకమును; రాసీను షేక్సిపియరు మహాకవుల రూపకరీతులను విమర్శించెడి వ్యాసములను

రచించెను. ఇందు మానసశాస్త్రసూత్రములు; అనుషంగిక పద్ధతులు, విరివిగ నుపయోగింపబడెను. స్టెన్డాలు మత సాంఘికాభిప్రాయములలో డిదరాటు శిష్యుడనదగినను, సారస్వతాభినందనమందు గురువును మించి, టైను, బ్రూనేషరీల యొజ్జయై మెప్పొందెను. ఇతను రచించిన నవలలు, కావ్యములు, ఫ్రెంచి దేశములో స్వభావకకవిత్వపద్ధతుల కెక్కుడు ప్రేరకమేర్పరచినవి.

వీని తరువాత విక్టరు హ్యూగో మహాకవి తన "క్రాంవెలు" నాటకపు ప్రస్తావనప్రశంసలో యారిస్టాటలు నియమించిన స్థలకాలావస్థ నియమములను పారద్రోసి, రూపకములందు కథాసందర్భమంతయు యథార్థముగ నివేదింపవలెనని యు నవస్థానుకూలముగ రస మెప్పటికప్పు డుదయించవలెనే కాని యేదో యొక రసమును, భావమును, ప్రధానముగ గైకొని దానినే విస్తరింపయత్నించకూడదనియు జెప్పెను.

అటుపిమ్మట కజిను, మిషేలేటు, క్వినెటు మున్నగువారు జర్మను తత్వజ్ఞుల దారినంటి రసవిచారణ మొనర్పసాగిరి. విల్లిమైను చారిత్రపద్ధతులను, ప్రకృతిశాస్త్రవైఖరులను, కావ్యవిమర్శనమున కుపయోగించి, కావ్యముల సాంఘిక సంబంధములను, వుత్పత్తివికాసరీతులను, కవిజీవిత సందర్భములను, వీని పరస్పర సంబంధములను, విమర్శన మందు వెలుగొందజేసెను. ఇందువలన అతివరకెన్నడు లేని శాస్త్రనిరూపణయు, నిష్పాక్షికసమత్వము భావవిస్పష్టత, ఫ్రెంచియా విమర్శనమున కేర్పడినవి. గిరార్డైను, సెస్టుబూవు, మున్నగు

వా రీతని పద్ధతుల వికసింపజేసిరి. సెంటుబూవు 19 వ శతాబ్దపు విమర్శకులలో నగ్రగణ్యుడు. ఇతను పూర్వ విమర్శకు లవలంబించిన భావవిచారణ, చారిత్రపరిశోధన, సాంఘిక సంబంధనిరూపణ, మానసవ్యాపార పర్యాలోచన, మున్నగు విమర్శనపద్ధతు లన్నిటిని యవలంబించి వీనినన్నిటి చేర్చిన యొక నవ్యపంథను గల్పించెను. దీనికి స్వాభావిక విమర్శనమను పేరు యొప్పిదమగుచున్నది. శారీరశాస్త్రజ్ఞుడు జంతుదేహముల బాహ్యాంతరేంద్రియలక్షణములను, విన్యాసమును, పరస్పర సంబంధములను, ప్రయోజనోచితరూప పరిణామమును, సూక్ష్మదృష్టితో విమర్శించునట్లు సెంటుబూవు కావ్యముల శల్యపరీక్ష నొనర్చుచుండెను. 'పోర్టురాయల్' అను ప్రసిద్ధ గ్రంథములో మానవమానసము, కొన్ని జాతులుగ నుండుననియు, యీజాతులలో నొక్కొక్కదాని యందొక విధమగు రసము, భావము, రుచి, మున్నగు మానసవ్యాపారవిశేషము లుదయించుననియు, జెప్పెను. సెంటుబూవు తనవిమర్శన వ్యాసములలో మానవమానసపు ప్రవృత్తుల బరిశోధించుచుండెను. ఇతను విమర్శన మొక శాస్త్రముగ జేయపనుకట్టలేదు. కాని, కాలక్రమంబున సుకావ్య దుష్కావ్య స్వరూపము లశేషముగ బరిశోధింపబడిన వెనుక విమర్శన సూత్రము లేర్పడవచ్చునని విశ్వసించెను. కావ్యము ముందు కవియొక్క జీవితసందర్భములను, పరిస్థితులను వెనుక జూచుచుండెను.

వీనివెనుక నిస్సాను మున్నగు విమర్శకులు ప్రామాణిక విమర్శనపద్ధతులను అభిమానించుచుండిరి. మరియు విమర్శ

కుని స్వకీయాభిమానములు, రుచులు, భావములు, మున్నగు వ్యక్తి లక్షణముల నాధారపరచుకొని విమర్శనల వ్రాయఁ దొడగిరి.

౫. పంచమకాలము:—విగ్నే, గాషియర్, బాస్‌విల్లి, విస్లీ, ఫ్లాబిర్థోమ్, మున్నగువారు సత్కళలకు వేరొండు లౌకిక ప్రయోజనము లేదని (Art for arts sake కళాభ్యాసము యొక్క ముఖ్యోద్దేశ్యము కళాసిద్ధియే, సత్కళాస్వరూపముల సృష్టించుటయె) వాదించుచుండిరి. ఈసంప్రదాయపు విమర్శకులు పారనీషియను లనబడుచుండిరి. వీరు భావోద్యమాభిమానల విపరీతస్వాతంత్ర్యమును తిరస్కరించి వేదాంత తత్త్వానుకూలముగ రసభావకహాస్యములనరయుజూచిరి. కావ్యరీతులందు చిత్రశిల్పాది లలితకళాలక్షణము లగుపడునని విశ్వసించిరి. వీరి పోకడలను వాల్టరుపేటరు మున్నగు నాంగ్ల విమర్శకోత్తము లవలంబించిరి. ఆగేరు, డూమా, హైను మొదలగు వారీ పద్ధతిలో విమర్శనములను, కావ్యాదులను రచించుచుండిరి.

ఇటలీ, స్పైను, పోర్చుగల్ దేశములలో నిదేవిధముగ కాలక్రమంబున నిట్టి సంప్రదాయ వికాసక్రమ మనుసరించియే కావ్యకళావిమర్శన మేర్పడుచుండెను. వీరి ప్రధానరచనలను విమర్శక గ్రంథసూచికయం దుదాహరించెదము.

---

# కళారహస్యము.

కళాప్రపంచమును పరిశోధించునపుడు కొన్ని సామాన్యధర్మము లగుపడును. సారస్వతమందు యీధర్మములే రూపభేదమున నగుపడుచుండును. కళాసౌందర్యముయొక్క స్వరూపమును జర్చించుశాస్త్రము, రసవిచారణ లేక ఆయీస్థటిక్సు అనబడుచున్నది. దీని నెరింగినగాని, సమస్తసత్కళల సామాన్యధర్మము లరసిచూచినగాని, చక్కని కావ్యవిమర్శనము సాధ్యము కానేరదు. రసవిచారణ మిక్కిలి విపులమై సంకీర్ణమై కష్టగ్రాహ్యమైన విషయము. ఇందలి ప్రధాన విచారణీయాంశము లివి.

1. కళలకును, ప్రకృతికిని గల సంబంధము లెట్టివి? 2. కళలు ప్రకృతిననుకరించుటమీద నెంతవర కాధారపడి యున్నవి? 3. సౌందర్యమన నేమిటి? 4 సౌందర్యము, లేక రసము (Beauty) విషయనిష్టమా లేక ప్రేక్షకనిష్టమా? అనగా రసానుభవము, అధికరణాత్మకమా, విషయాత్మకమా? 5 గభీరముగను, వికృతముగను, హాస్యాస్పదముగను, భీభత్సముగను, కరుణావిషాద సందర్భముల జూపునవిగను వేర్వేరురీతుల నగుపడు వస్తువ లేవిధమున సౌందర్యసూచన లందించుచు రసోత్పత్తి గలిగించుచున్నవి? 6. కళలలో విభావనశక్తి యేవిధముగ బనిచేయును? 7. కళలందు నిరూపింపదగిన రసభావము లెట్టివి? 8. కళ[illegible]

ప్రయోజనమేమి? 9. రసానందము, ప్రీతి, ఆటపోలితనము వినోదాపేక్ష, తృప్తి, సామంజస్యము, ఆరోహణావరోహణక్రమములు, నియతత్వము, వ్యవస్థాసౌకర్యములు, మున్నగునవి సౌందర్య సంపాదనమునకు లేక, రసోదయమునకు యెట్లు తోడ్పడును? 10. ప్రకృతిశాస్త్రములు, నీత్యాదిసాంఘికధర్మములు, మతాభిమానములు, కళల కేవిధముగ సంబంధించి, హేతుభూతములగుచున్నవి? 11. కళలవలని యుపయోగమేమి? 12. కళావిశేషములేవి?. 13 వీని ప్రత్యేకలక్షణములు, నియమములు, పరిమితులు, ప్రయోజనాదికములు వస్తుఫలసాధనములు యేమి? 14. కళలన్నిటిని ఒకేవిధమగు మానసవ్యాపారములవలన జనించినవానిగ నెంచదగునా? 15. కళావైలక్షణ్య మెట్లుగలుగుచున్నది? రుచిభేదముల యుపయోగమేమి? 16. కళాసూత్రముల ప్రామాణ్యమును నిర్ణయించు సాధనములేవి?.

ఇవి కళారహస్యవిచారణలో ముఖ్యముగ విచారింపవలసిన సమస్యలు. ఇంకను, లోతుకుదిగినయెడల 1. శారీరకసంబంధములు 2. మానసిక సంబంధములు 3. తత్త్వార్థక సమస్యలు 4. సాంఘిక సందర్భములును బరికింపవలసియుండును.

## I శారీరక సంబంధములు

రమ్యమగు, సుందరమగు, విషయమును జూచునపుడొక [illegible]మగు గగుర్పాటు, పరవశత్వము, అనుభవించుచున్నా (Aesthetic thrill) దీని వుత్పత్తి, స్వభావము, నైస

ర్గిక కారణము లెట్టివి? . రసానుభవము సుఖదాయక మను
నిశ్చయముతో, విషయానుభవమున జనించు శారీరక సుఖమున
కును, దీనికినిగల భేద మరయవలసియుండును. ఇందున నీ
క్రింది సంప్రశ్నము లేర్పడుచున్నవి.

1. ప్రీతిని, సంతోషమును, రసానందమును, కలిగించు
విషయములు మనుష్యుని నరములకును, మానసకోశములకును,
యెవ్విధమగు నుద్రేకమును కలిగించి, నేరీతిగ వానిని ఉలేక
రించి, యెట్టిమార్పుల నొందజేయుచున్నవి? 2. ఎటువంటి
వస్తువులు యిట్టి యానందసంజనకమగు సూచన లందించును?
ఈవస్తువుల గుణస్వభావము లెట్టివి? . విరోధస్వభావము లొక్కే
విధమగు రసానంద మేర్పరచగలవా? లేక రసానంద మే
ర్పరచు వస్తువులన్నిటిలో నొక్కేవిధమగు అంతస్సత్వము,
సౌందర్యధర్మము, అంతర్గతమైయుండి వివిధరూపముల ప్రకా
శించుచున్నవా? 3. విషయసూచనలకును రసానుభవము
నకును గల సంబంధమునిత్యమా? అనివార్యనిరంతర సాహ
చర్యము కలదా? లేక, వైకల్పికమై సందర్భభేదమున
మారునదియా? 4. రసానుభవమునకును శారీరకధర్మ
ములకును (ప్రాణాపాననిద్రాహారమైథునాది ధర్మములు)
యేవిధమైన సంబంధమున్నది? 5 విషయసూచనలలో నే
విధమగునవి నరములందెట్టి మార్పును కలిగించుచుండును?
6. రసానుభవమునకు దోడ్పడు ప్రత్యేక అవయవములు, ఇం
ద్రియములు, యేవి? 7. శ్రవణేంద్రియములో శ్రుతిభేదము
లను అపశ్రుతలను ఆరోహణాదులను రాగతాళక్రమములను
గ్రహించి, యపశబ్దమును సుశబ్దమును వేర్పరచగల ప్రత్యేక

అంగవికాసమేమున్నది? 8. ఏరంగులు రంగుకలయికలు కన్నులకింపుగానుండును? 9 నేత్రానందమొసంగు వస్తుపరిమాణములు స్వరూపరేఖావిన్యాసములు యెట్లుండును?. 10. ప్రీతికరములగు రూపములను, రంగులను జూచునపుడు నేత్రేంద్రియ మేవిధమగు మార్పుల ననుభవించును? 11. ఇతర విషయములలో దుఃఖనివారణమందే సుఖసంపాదన మేర్పడుచున్నదని పెద్దలు చెప్పుచున్నారు? ఆకలివలన జనించు కడుపుమంటను నివారించునందున భోజ్యపదార్థములవలని సుఖము లేర్పడుచున్నది ఇందు భోజ్యవస్తువులు సుఖదాయకమగు విషయములైనవి. కావ్యకళాదు లిటులనే సుఖానందదాయకములగుచుండ నివి యేవిధమగు దుఃఖమును నివర్తించి సుఖసంపాదన మొనర్చుచున్నవి?.

## II మానసిక సంబంధములు.

(Psychological, Aesthetics)

ఇది రసస్వరూపమును, వివిధరసముల యుత్పత్తివ్యాపారములను, విభావనవిశేషములను, విచారించును. ఇందీ క్రిందివిషయములు విచారణీయాంశము లగుచున్నవి. రసానంద మొదవింపజేయు విషయములన్నిటిని రమ్యవస్తువులను పేర వ్యవహరించెదము (Aesthetic objects).

1. రమ్యవస్తువులను యితరవస్తువులను జూచుటలో నేర్పడు అవగమన, అవబోధన, ధారణాది, వ్యాపారములు మనస్సులో వేర్వేరురీతుల జరుగుచుండునా? రమ్యమైనవస్తువులను మనస్సు యెట్లుగ గమనించి గ్రహించును; తదితరముల

నెట్లుస్వీకరించును? వర్ణము, రూపసౌష్టవము స్వరశ్రుతి మున్న
గు రమ్యవస్తుల గుణములు మానసమందెట్టి సూచనలకు ప్రకో
పమును కదలికను, పొంగుపాటును గలిగించును? ఇంద్రియ
ద్వారమున మానసకోశమును బ్రవేశించు విషయానుభవము
వస్తువిజ్ఞానచైతన్యముగ, విశిష్టసమిష్టిజ్ఞానములుగ నేవిధి
మార్పుచెందుచున్నది? 3 విభావనయొక్క (Imagination)
స్వభావప్రయోజనము లేవి? రమ్యవస్తువులందు రమ్యత్వ మూ
హించుటలో విభావనశక్తి లేవిధముగ సహకారులగుచున్నవి?
(లే) విభావన నాశ్రయించని, రసానుభవ మున్నదా?
4. రససందర్భములను, రసావస్థలను, బరికించు విభావనవిశే
షము లేవి? వాని స్వభావములెట్టివి? రమ్యవస్తువుల రామణీ
యకము మన రసానుభవశక్తిపై నాధారపడియున్నదా?
ఇంద్రియములు అందజేసిన వస్తుస్వరూపములను, నుసుచిర
వ్యూహములలో గూర్చి నవ్యసుందరవస్తువుల నూహించుట
యేనా? మానసవిభావనమొనర్పగలవని లేక నింద్రియాను
భవములకు అందరాని యలౌకికావస్థలజింతించి నూహింపగల
దా? 5. మనస్సునకు రమ్యవస్తువులందేల ప్రీత్యాదరణలుండ
వలెను? ఒకేవస్తువ ఒకప్పుడు రసానంద సంధాయకంబగుచు
మరియొకప్పు డట్టి రమ్యానుభవము లొదవింపకుండ నుండ
గలదా? 6. రసస్వరూపము లేవి? విషయానుగమనమునకు
రసానుభవమునకు నెట్టి సంబంధములున్నవి? రసానుభవ
మువలన సుఖమే నిత్యముగ సిద్ధించుచుండునా? రసవద్భావ
ములకును యితరభావములకును గల భేదమేమి? రసానంద
మింద్రియసంతోషమున జనించుచున్నదా? అదివరకే చైత

వ్యమందంతర్గతమైయున్న ఆనందరాశిని కదలించి క్రమ్మర ననుభవింపజేయు శక్తి రమ్యవస్తువులందున్నదని మార్షలు, సల్లీ మున్నగువారభిప్రాయపడుచున్నారు. రసానందము రమ్యవిషయావలోకమున మానసమందేర్పడు ప్రత్యేకవ్యాపారముల కతననూతనముగ నుత్పన్నమగుచున్నదా? లేక, ఆనందము వ్యాఖ్యానస్వభావమై రమ్యవస్తువుచే నొకింత సజీవముగ నొనర్పబడినదా? 7. కళాస్వరూపముల సృష్టించు సంకల్పములు ప్రయత్నములు యెందున గలుగుచున్నవి? కవి, రసావేశభరితుడై పట్టజాలక తనభావముల వెళ్లగ్రక్కుచుండునా? అజీర్ణాహారమును, వాంతిచే వెలుపరించుటకువలె, రసానుభవమును కావ్యరూపమున వెల్లడించుటకు వస్తుభారమే కారణమా? లేక నంతకన్న విశుద్ధమగు కావ్యకలనాహేతు వగుపడునా? 8 రమ్యమైన వస్తువును జూచి, రసానంద మనుభవించునపుడు, మానసకోశము ప్రకుపితచాంచల్యమున జిందులిడుచుండునా? లేక యోగసమాధిలో నిర్వ్యాపారసాధుత్వమున నడగియుండునా? లేక, ధారణాత్మకమై వస్తుస్వరూపమును గ్రహించుచుండునా? రసగ్రహణమందు మానసము సంకల్పయుతమై యుండునా? జాగ్రితావస్థలో నుండునా? లేక, నిస్సంకల్పమగు నంతర్వ్యాపారములు రసానుభవ మేర్పడుచుండునా? .

## III తత్వార్థములు

విషయప్రపంచమునకును, అందలి రామణీయతను గ్రహించు చైతన్యమునకును, గల సందర్భము లిందున విచారింపబడును. రమ్యవస్తువులలో, సత్యము, యాదార్థ్యము,

విరోధము, విరోధాభాసము, విశ్రాంతి, వికాసము, జీవనోల్లాసము, నియతవ్యవస్థ, ఔచిత్యము, రూపస్పష్టవము, విస్పష్టత సంకీర్ణత, బహుత్వమం దేకత్వము, వివిధాంగముల మృదు సమ్మేళనము, ప్రయోజనము, (వ్యక్తముగాని అవ్యక్తముగాని) భావజ్యోతి, (భావ ప్రకటన సామర్థ్యము) వ్యంగ్యసౌందర్యము (గూఢార్థముల ధ్వనింప జేయు శక్తి) వ్యక్తిప్రభావము, నవ్య చమత్కారము, అవిరోధము, ఏక- అనురూప్యము, సంధాన సాకర్యము (proportion) స్వాతంత్ర్యము, కూర్పు పొదుపు, వ్యర్థపదములు, వృథాడంబరము లేకుండ వీలగు నంత తక్కువలో నర్థమును వెలిగింపగల నిగ్రహము, (Economy)ఆవర్త సౌందర్యము, మున్నగు లక్షణములు ప్రిధానాంశములుగా నెంచబడుచున్నవి.

1. సౌందర్యము వస్తువునందున్నదా? చూచువారి మానసమందున్నదా?. సౌందర్యమనునది ఒకేగుణమా?. లేక వస్తుభేదమున వేర్వేరురూపములను, అనుభవ తారతమ్యములను, పొందునదియా? 2. కళలు ప్రకృత్యనుకరణములని దలచుచున్నారు. అయినచో, ప్రకృతియందలి సౌందర్యమునకును, రసోత్పాదక సామర్థ్యమునకును కళలందు ద్యోతకమగు వీనికిని, భేదమేమియు లేదా? రసభరితమగు ప్రకృతి కళయగునా? అసలు కళలెందుకు గల్పింపబడుచున్నవి?. ధనము, కీర్తి మొదలగు లౌకిక ప్రయోజనములుగాక వేరొండు ఆధ్యాత్మిక ప్రేరణములు కళోపాసకులను కావ్యరచనా నియంతృలగావించుచున్నవా?

కళారహస్య విచారణమందు కళాతత్త్వము, కళ యొక్క వుత్పత్తి, మనుష్యుని కళాకలనసంకల్పములు, కవితా వ్యసంబంధములు, కళల క్రియాక్రమములు, కళాస్రష్టల ప్రతిభావిశేషములు, కళావిభేదములు, వివిధకళల పరిణామవికాసములు జర్చింపబడుచున్నవి.

### IV. సాంఘిక సంబంధములు

1. మానవజాతిలో కళాసంకల్పములు రసానుభవములు రుచులు, కళాపద్ధతులు, యేర్పడినరీతి యిందున విస్తరింపబడుచున్నది. మనుష్యులు పలువురుచేరి రమ్యవస్తువుల జూచి యానందించుచుందురు. తక్కువ విషయోపభోగములందు ఒకేవస్తువును పలువు రనుభవింపబూనుట విరోధకారణమగును. కాని, కళాసౌందర్య మనుభవించుటలో మానవు లొండొరులకు జూపుకొనుచు తమ రసానందమును వెల్లడించుకొనుచు సంతసింతురు. కళావిషయములు సాంఘికభావమున ననుభవింపబడుటకు గలకారణము లేవి? రసానుభవము యొక్క సాంఘికస్వభావము కళావికాసమునకును కళోత్పత్తికిని యెంతవరకు దోడ్పడినది? . రసానుభవము యెన్నడైన స్వార్థ విషయానందముగ నుండునా? 2. మనుష్యుని యనుకరణకుతూహలంబున, శ్రేష్ఠాచారమును అనుసరించెడి సాంఘికధర్మాభ్యాస నిరతిచేతను, కళారచన మెంతవరకేర్పడుచున్నది? 3. ప్రపంచములో నుపయుక్తవస్తువులయుత్పత్తి అవసరమును బట్టి గిరాకీనిబట్టి యేర్పడుచుండును. అనగా యేవస్తువులు కావలెనని ప్రజలుకోరుచుందురో, వానినే యెక్కువగ తయారు

చేయుచుందురు. కళోత్పత్తికూడ నిట్టి యార్థికసూత్రము ననుస
రించి జరుగుచున్నదా? 4. కళలందు వ్యక్తియొక్క అభీష్టాభిప్రాయ
ములు యెంతవరకు ద్యోతకమగుచున్నది? సంఘాదర్శములెంతవర
కగుపడును? కళలసార్వత్రికత అవి యుత్పన్నమైన దేశమునకు జెం
దునా? 5. ప్రయోగమునను నిర్మాణమందును ప్రాచుర్యమందును పలు
వురు సహకారమును బూని పనిచేయుట, చేయవలసిన పనులను
పదిమంది పంచుకొని ఒక్కొక్కరొక్కదానిలో ప్రత్యేకక్రియా
నైపుణ్యమొంది, తమచేతనైన వస్తువులను తయారుచేయుట
మున్నగు (Cooperation and division of labour) పద్ధతులు
మిక్కిలి ప్రయోజనకారులుగ నెంచబడుచున్నవి. ఇవి కళా
విరచనమందుపయోగించునా? రాజ్యాంగములో కళలకుండెడి
స్థానమెద్ది? యెట్టి ప్రభుత్వపద్ధతిలో కళ లభివృద్ధిజెందును? కళా
రచనమున కెంతవరకు ప్రోత్సాహము తోడ్పడును? సత్కళాస్వ
రూపము లేర్పడుటకు కళాజీవులు స్వతంత్రులై యుండవ
లెనా? కళాస్వరూపమునకు యుక్తిసహాయమున విడివిగ
సత్వరముగ కల్పింపవచ్చునా? భోగేచ్ఛకును, ఐశ్వర్యమున
కును, కళోత్పత్తికిని, సంబంధమున్నదా? సంఘాభివృద్ధికి కళ
లెట్లు దోడ్పడును? కళల నైతికవ్యవస్థ లేవి? సామాన్యనీతిసూ
త్రములకు అసహ్యముగ దోచెడి కళాస్వరూపములందు సౌం
దర్య మూహింపదగునా? జనసామాన్యమందరిని మెప్పించి,
యలరించునది సత్కళయా? లేక, సంస్కారులగు సహృదయు
లను, పెద్దపండితులను, మాత్రమే మెప్పించుచు, ససంస్కారు
లకు చప్పున తెలియజాలనిది కళయగునా? సాంసారికవ్యాపా

రములలో మునిగి తేలెడి కష్టజీవులకు సత్కళలెట్టి యుపకార మొనర్పగలవు ?

రుచిస్వభావమును, సిద్ధాంతములను విమర్శించు వ్యాసావళిలో ఆర్చిబాల్డు యాలిసను, సౌందర్యమునకు నిర్ణీత లక్షణములు లేవనియు, నభ్యాసవశమున సౌందర్యవిచక్షణ మేర్పడుచున్నదనియు జెప్పుచున్నాడు. ఈ విషయము ముఖ్యముగ స్త్రీ పురుషుల స్వరూప సౌందర్యమును గూర్చి మానవజాతులలో బ్రబలుచుండిన భిన్నరుచులవలన ద్యోతక మగుచున్నది. ఒకజాతి మిక్కిలియందముగ భావించు రూప రేఖావిలాసములు మరియొకజాతివారి చూపులో మిక్కిలి హాస్యాస్పదముగ దోచుచుండును. గానము, భోజ్యపదార్థములు, కావ్యరీతులు, చిత్రశిల్పాదులుకూడ నిటులనే యభ్యాసవశమున వేర్వేరు జనులకు వివిధరీతుల దోచుచుండును. మనము చింతించు వస్తువ మన కిష్టమగు నితరవస్తువులకు సంబంధించియుండవచ్చును. లేక నేదోవిధముగ మన వాంఛలను, కోర్కెలను సంతృప్తిపరచవచ్చును. ఇట్టి సాహచర్యములచే ప్రకృతవిషయ మందముగ, నుచితముగ, రమ్యముగ దోచవచ్చును. వస్తువుపయోగము సౌందర్యహేతువగునా ? యను సమస్య నీతని రచనలు పురికొల్పుచున్నవి.

గ్రాంటు యాలెను రసానుభవముల శారీరవిచారణములో (ఫిజియలాజికల్ ఈస్థెటిక్సు) స్పెన్సరు, బైను, సల్లీ మున్నగువారి మానసశాస్త్రవిచారణ పద్ధతులను అవలంబించి కొంతవరకరిగెను. వివిధరసములను, రమ్యవిషయములను అనుభ

వించునప్పుడు నరములు, మెదడులోని పదార్థములు వివిధ రీతుల మారుచుండుననియు, యీమార్పుచే రసానుభవ మేర్పడుచున్నదనియు చెప్పుచున్నాడు. కష్టము, సుఖము అనునవి రెండు ప్రధానాంశములనియు, శరీరములోని యంగములు నైజముగ తమ సామాన్యప్రవృత్తిలో నాచరించునప్పుడు సుఖానుభవ మేర్పడుననియు, నవి సామాలుదారుల తప్పి విపరీతముగ (యబ్నార్మలు) ప్రవర్తించునప్పుడు కష్టానుభవ మొదవుచున్నదనియు చెప్పుచున్నాడు.

శరీరములోని బాహ్యాంతరేంద్రియములు చాలవరకు ప్రాణసంరక్షణార్థము, శరీరపోషణార్థము పనిసేయుచుండును. జ్ఞానేంద్రియముల ప్రధానధర్మము ప్రాణసంరక్షణమైయున్నది. కన్ను, చర్మము, చెవిముఖ్యముగ నీపని జేయుచుండును. జిహ్వ, ఘ్రాణేంద్రియములు, చాలవరకు శరీరపోషణానుకూలమగు నాహారమును, ప్రతికూలపదార్థములనుండి విడదీయుట కుపయోగించుచున్నవి. ఇట్లు సున జ్ఞానేంద్రియములన్నియు పోషణసంరక్షణవిధానము లందప్రమత్తములై జరించుచు శరీరస్థితికి సంబంధములేని రసానందమును గల్గించు మార్గములుగకూడ వ్యవహరించుచున్నవి. కన్ను, దృశ్యమానప్రపంచమందలి ప్రేక్షణీయాంశములను తదితరములను వేర్పరచుచున్నవి. ఇటులనే చెవి, చర్మము, ముక్కు నిజవ్యాపారముల నాచరించుటయేగాక, విషయప్రపంచములో తమకవబోధమగు వానిని, రమ్యకమనీయములుగను, అసహ్యాగర్హ్యములుగను వేర్పరచుచున్నవి. ఈ యింద్రియప్రవృత్తి కేవలము ప్రయోగకారకముకాదు. మానససంతుష్టి గూ

దీని ముఖ్యధర్మము. అందుచే శరీరాంగవ్యాపారములు కొన్ని పోషణసంరక్షణార్థమును, మరికొన్ని మానససంతుష్టికొరకును జరుగుచున్నవి. విషయావలోకనమున వివిధేంద్రియముల కంటియున్న నరములు విషయస్ఫురణ మందికొనును. ఈనర ములు మెదడులో వేర్వేరు భాగముల జేరి యచ్చట విష యానుభూతిని గలిగించును. విషయగ్రహణమందు ఆ యా ప్రాంతముల మెదడుపట్టులు సవ్యముగ, సహజముగ జలించి నపుడుత్పన్నమగు భావకిలికించితము రసానందముగ దోచు చున్నది. అనగా మంచివస్తువులను చూచినప్పుడు నరముల వెంట ప్రాప్యమగు విషయార్థసందేశము మానసకోశమును జేరి, దానిలో బాధారహితమగు, ప్రీతికరమగు సంచలన మేర్పరచును. దీనిచే మనోరంజన మగుచున్నది. ఇది యుపయోగ విషయములపట్ల జరుగుటచున్నది. నిరుపయోగ విషయములుకూడ మానసకోశమందిట్టి రంజన మేర్పరచుచుం డును. నిర్హేతుకముగ, నిరుద్దేశ్యముగ, నిరుపయోగమగు విషయముల సంస్ఫురణచే మానసకోశ మందుచు నటయే రసానంద మగుచున్నది. ఆటలుకూడ నిట్టిస్వభావము కలవే, కాని, యాటలలో శరీరావయవములు కదలుచుండును. రమ్య విషయానుభూతిలో, రససౌందర్యమును జింతించునపుడు శరీ రాంగములు నిశ్చలమై, మానసప్రవృత్తు లన్యథా వ్యక్తీభవించ కుండును.

అరిస్టాటలుయొక్క రససిద్ధాంతముల సంపూర్ణముగ నెరుంగుట కాతని కావ్యతత్త్వము, అర్థశాస్త్రము, నీతిశాస్త్ర ము, వేదాంతగ్రంథములు మున్నగురచనలన్నిటిని జాగరూక

తతో బరీక్షింపవలెను. ముఖ్యముగ కావ్యకళాదులు ప్రకృతికి యనుకరణములనెడి (ఇమిటేషను) యూహలు దరచ వలసియున్నవి. ఇందు ప్లేటో సిద్ధాంతములుకూడ మూనసీయములు.

జంతుపరిణామము తొలుదొల్త శరీరపోషణకు సంరక్షణకు సంబంధించినంతవరకే యిష్టాయిష్టపరిజ్ఞానము, అనుకూలప్రతికూలవిచక్షణ యేర్పడియుండెను. దేహసంరక్షణమున కనుకూలమై, సహాయభూతమై యుపచరించెడి వస్తువులు ఆ జీవునకు ప్రీతికరములుగ నుండెను. వ్యతిరేక విషయము లసహ్యముగ నుండెను. పరిణామక్రమములో రాను రాను శరీరపోషణ కుపయోగించని కొన్ని వస్తువులపట్లకూడ నిష్టానిష్ట పరిజ్ఞాన మేర్పడెను. స్వార్థైతుకముగ రమ్య విషయముల నవలోకించి సంతసించెడి మానవ ప్రవృత్తి తొల్లిటి యిష్టార్థపరిజ్ఞానమునుండియే వికసించినది. అందుచేత రమ్య విషయములు మొలపించు రసానందమునకును, శరీరానుకూల పదార్థము లొదవించు విషయానందమునకును కారణసాధనము లొకటియేనని బైను చెప్పుచున్నాడు.

బెర్గ్ :— సర్వాంతర్యామియై సకల వస్తువులందు విలసిల్లెడి భగవదంశమున నాతని గుణ సమృద్ధిచే సౌందర్య మేర్పడుచున్నది. ఈశ్వరాంశము విపులముగా నగుపడెడి వస్తువులే యందమైనవి. (లోకమంతయు భగవదావృతమనియు, భగవంతుడు సౌందర్య సద్గుణ పరిపూర్ణుడనియు, పెద్దలు చెప్పుచున్నారు. ఈ యూహ నిజమైన[illegible]లోక మందు రస సౌందర్య విహీనమగు నందవికారవు వస్తువు[illegible]

నుండనోపును !) సౌందర్యము, రసానుభవము వస్తువులందు లేవనియు మనుష్యుని మానస వ్యాపార విశేషంబుల కతన నుదయించుచున్నవనియు కజిన్ యభిప్రాయ పడుచున్నాడు. ఈతడు రస మీశ్వరాంశమని దలంచువారిలో నొకడు.

డూయీ:— మానస శాస్త్రములో ప్రయోజనకారు లయిన కళలకును లౌకిక ప్రయోజన మగుపడని లలిత కళల కును భేదమెద్దియు లేదు. వీనిని విడిచేసి యోచించుట సమంజసము కాదు. (Both are products of intelligence in the service of interests and the only difference is in the range of intelligence and the interests concerned) లలితకళలు, యుపయోగకళలు, ఈ రెండును కూడ పురుషార్థ సాధనముకొరకు మానవప్రతిభ కల్పించెడి కృత్రిమ సృష్టిరూపములే. వీని భేదము ఉద్దిష్ట పురుషార్థమును బట్టియు, శిల్పకుని ధీవిశేష మనుసరించియు నేర్పడు చున్నవే కాని లోతుచూపులో వీనికెట్టి ఫలహేతు భేదములు లేవు.

ఎవరెట్:— మానవ జీవితములో మూడువిషయము లగుపడును. రమ్య విషయములజూచి యానందించుట; ఆధ్యాత్మిక స్వాతంత్ర్య సంపాదనముకొరకు పాటుపడుట; కార్యాకార్య సందర్భములెరింగి సత్పథంబుల నడువజూచుట; ఈమూడు మానస ప్రవృత్తులవలన ధర్మము, హాస్యము, కావ్యము పుట్టుచున్నవి. నీతి సూత్రములకు, కళలకు, విభావనకు, విషయ ప్రపంచమునకు, ధర్మమునకు, సౌందర్యము న[illegible]వ్య విషాదమునకును గల సంబంధ మీతడు చర్చించి యున్నాడు. హాస్యాస్పదమైన వస్తువు ప్రపంచములో

లేదనియు రసికుని యుల్లమున నీ వంకరతలవు లేర్పడు చున్న వనియు చెప్పుటలో నీతడు షోపెన్హోరుతో నేకీభవించు చున్నాడు.

ఫెక్నర్ :— సౌందర్య సూత్రముల నిర్ణయించుటకు కొన్ని ప్రయోగక్రమము లేర్పరచియున్నాడు. గొస్సరు — (Beauty is true manifestation in finite phenomena of the unity of being.) భూత ప్రపంచము నకు సామాన్యముగను, నిత్యముగను నుండు ధర్మములు అనిత్య కార్యరూపమున వ్యక్తమగునపుడు సౌందర్య మావిర్భవించు చున్నది. అనగా విశ్వధర్మముల జూపించు విషయములే సుందరములని చెప్పవచ్చును.

గూయూ:— ఆధునిక రసవిచారణమందలి ప్రధాన సమస్యలు అనుపాత్తములో — కావ్యకళ లుబు వినోదాపేక్షచే ఆటక్రోలితనమున నుదయించవు. మనుష్యుని యుదార గభీరవిభావనంబున నివి యేర్పడుచున్నవి. (The function of art is to make all men feel alike and so to develop social sympathy). ఇతర విషయములలో మనుష్యునకు పరస్పరవిరోధములు, భేదాభిప్రాయములు గలుగు చుండును. లలితకళానుభవమందిట్టివి కలుగవు జనులందరు మాత్సర్యవిదూరులై పరస్పరప్రీతితో గూడి యనుభవింపదగు విషయము లలితకళలొకటిగే. కావున కళలు సంఘీభావమును పుట్టించుటకు సాధనము లగుచున్నవి.

హీగేలుమున్నగు జర్మనురసజ్ఞుల సిద్ధాంతములను వారి

తత్వవిచారణతో బాటు జదువవలెను. హీగెలు గ్రంథములు సంపూర్ణముగ నాంగ్లభాషలో సంతరింపబడ లేదు. బోసన్ క్వేటు రచించిన సౌందర్యతత్వవిచారణ చరిత్రములో హీగేలు సిద్ధాంతములు కొన్ని లభించును.

హెలెమ్‌హోల్ట్సు:— Art creates regularly without conscious law, designedly without conscious aim. కళలలో అప్రయత్నముగ నిస్సంకల్పముగ జక్కని రూపకల్పన మగుపడును. బుద్ధిపూర్వకముగ నెట్టివిషయములను జేకొని సమర్థింప బూనకున్నను మహాకవుల కల్పన వైఖరులందు సక్రమక్రియానైపుణ్య మగుపడుచుండును.

హ్యూగార్తు:— సౌందర్యవిమర్శన మను పుస్తకములో :ర్వచించిన సిద్ధాంతములు లెస్సింగు, రేనాల్డ్సు, గెటీ మున్నగుతరువాతి రసజ్ఞులకు దారిజూపెను. సమస్తకళలలో నొకే విధమగు తత్వమగుపడుచున్నదని వీని యభిప్రాయము. హాల్యాకము తత్వజ్ఞుడు సురూపికురూపివస్తులక్షణముల విమర్శించుచు ప్రయోజన నిష్ప్రయోజనము లీ బేధములు కలుగ జేయుచున్నవని చెప్పుచున్నాడు. కళలందు ఉద్దేశ్యవిహీన మగు ప్రయోజనము, ప్రయోజనరహితమగు తృప్తియు, (Purposiveness without purpose, pleasure without interest) నున్నవి.

లార్డుకామేసు విమర్శన సూత్రములను పుస్తకములో [illegible]వైచక్షణ్య మాత్మప్రవృత్తులవలన కలుగుచున్నదని [illegible]ప్పెను. The source of the criticism is the human soul. కళాలక్షణములను, సౌందర్యలక్షణములను తెలుసు

కానినంతమాత్రమున రసవిచారణ సంపూర్తినొందదు. ప్రకృతి యొక్క స్వభావస్వరూపమునగూడ జక్కగ శోధింపవలెనని కోష్టులీను చెప్పుచున్నాడు.

సుఖము, దుఃఖము, రసవిచారణ (Pain, pleasure and Aesthetics) అను పుస్తకములో సుఖదుఃఖముల మానసిక వ్యవస్థలను సవిస్తరముగ విచారించుచు మార్షలు రససౌందర్యముల అనుభవము సుఖపిపాసియగు నహంకారమునకే గలుగుచున్నదని చెప్పుచున్నాడు. ఈస్థెటిక్సు, హిడొనిక్సు అను శాస్త్రములో నొకభాగము. యారిష్టిప్పసు మున్నగు యవనతత్వజ్ఞులు ఆనందమే పరమసాధ్యమగు పరమార్థమని (Pleasure is the chief good) ఆనంద సంపాదనమే మానవజీవితపు ముఖ్యధర్మమనియు నిర్వచించిరి. వీరి సిద్ధాంతములు హిడొనిజమ్ అనబడుచున్నవి. ప్రీతిదాయకములగు విషయములన్నియు సత్యమున నొకటేగాని వీనివలన గలిగెడి ప్రీతి కొన్ని సందర్భములందు యెక్కువ తక్కువగా ననుభూతమగుచుండును. తినగా తినగా గారెలు కనరెక్కినట్లు కొన్ని విషయములు లోసంగెడి సంతుష్టిపునరనుభూతిలో నేహ్యమగుచు మరికొన్ని రామస్మరణవలె సర్వదా సంతుష్టికరముగ నుండును. మరియు కొన్ని విషయములు పరవశ తన్మయత్వము లేర్పడునట్లు రంజింపజేయును. కొన్ని ప్రీతివృద్ధిలో వెనుకపడును. మనుష్యుడు విలగు సంతసాఖ్యముగ తనజీవితకాలమును గడుపవలెనని హిడొనిక్కు సిద్ధాంతు లభిప్రాయపడుచుండిరి. మార్షలు యీహా లో కళలు, రససౌందర్యవిచారణము, మనుష్యుని సుఖసంపాదన

ప్రవృత్తివలన నేర్పడుచు నహంకార సంజనితంబులగుచున్నవి. Each one's field of Aesthetic judgment is his relatively permanent pleasure-field of revival.

రైనాల్డ్సు:—రమ్యవస్తువులందు, వస్తుజాతియొక్క సామాన్యధర్మములు ప్రత్యేకవికాస మొంది వ్యక్తమగుచుండును. Beauty is the Medium or centre of all various forms. If we were more used to deformity than beauty, deformity would then lose the idea now attached to it and take that of beauty. మనమెల్లప్పుడు కురూపిస్వరూపములనే చూచుచుండినయెడల నవి వికృతములుగ దోచనేరవు. మీదుమిక్కిలి సుందరమూర్తులుగ వ్యవహరించును.

పాప్పునబరీ:— మానవ మానసానుభవములు మూడు విషయములనుగూర్చి వర్తించుచున్నవి. వస్తువుల సత్యము (సత్పదార్థము) గుణము (గుణసమృద్ధి, నీతి) సౌందర్యము (రసము) అనగా యాథార్థ్యము, నీతి, రసము అనుమూడు విషయములను మానసమన్వేషించుచుండును.

## కళ—ప్రకృతి

కళాప్రకృతుల పరస్పరసంబంధములగూర్చి ప్రాచీను లనేకసిద్ధాంతముల గల్పించిరి. లలితకళలు బాహ్యప్రకృతిని గుడ్డిగ ననుకరించుననియు, ప్రకృతిలోగాని దాని యనుకరణములగు లలితకళలందుగాని, నిత్యసద్వస్తువు గోచరించ దనియు; ప్లేటో యభిప్రాయపడియున్నాడు. ఉపనిదృష్టిలో లలితకళలు పరతత్త్వవిచారణకు దోడ్పడవు. ప్రకృతిలోని

యుత్తమోదార విషయములను, రసవత్సందర్భములను ఉదా
రావస్థలను, మాత్రమే సత్కృతు లనుకరింతురనియు; ప్రకృ
తిలో నగుపడు రూపములకు కవిమానస మొక సవ్యవిభావన
స్వరూపము నొసంగి యలౌకికగుణరూపవైభవ మొసంగు
ననియు, లలితకళలు ప్రకృతిగ నున్నదున్నట్లు ప్రకృతిని జిత్రింప
వనియు, యారిస్టాటలు సిద్ధాంతీకరించెను. కళలలో విప్పారు
రూపములన్నియు భావనప్రపంచపు సాంకేతికలిపిజాలమని కొం
దఱియూహ. అనగా కవి తనమానసాధ్యాత్మిక క్షేత్రములందు
మొలకెత్తు భావములకు లౌకిక రూపకల్పన మొసంగి కళాస్వ
రూపమున వెలిబుచ్చునని వీరి యూహ. ఇందు రూపము భావ
సంజనితము, భావాత్మకము, భావానురూపము. కావ్యమునకు
ప్రకృతితో నెట్టిసంబంధము లేదనియు కవిమానసంబున
స్వయంభూతమై ప్రొడముననియు కొందరు తలచుచున్నారు.

### ప్లేటో అభిప్రాయములు

అఖండమై, నిత్యమై, సత్యమై, పరమాత్మసృష్టమై,
యుండున దొకటియు, (Ideal) నైమిత్తికమై, యనిత్యమై
కార్యరూపమున నుండున దొకటియు (Phenomenal)—
విశ్వమున రెండు ప్రధానవిషయము లగుపడును. మరియు
సృష్టి (Creation) అనుకరణము (Imitation) అనునవికూడ
నగుపడును. మనుష్యులలో దృశ్యప్రాప్యవిషయముల నభిల
షించెడివారును; అనగా దృశ్యమానప్రపంచమం దనురక్తిగల
వారును; నిత్యసద్విషయము నెఱుంగగోరెడి వారును; రెండు

తెగలున్నారు. నిఖిల ప్రపంచావిర్భావమునకును మూల కారణము సత్ (The Good) అనిచెప్పవచ్చును. సత్ సత్వము వస్తుప్రపంచమును ఆవరించి సర్వవ్యాప్తియై యుండు కతనసే దాని వెలుగుచేతనే వస్తువులు మానవమానసంబు నకు దెలియుచున్నవి. అనగా స్థూలప్రపంచమునకు ఇంద్రియములను, మానసమును, దాకెడి వ్యక్తిలేదు. స్థూలప్రపంచాంతర్గమగు సత్ తత్వముయొక్క దీప్తిచే నది గ్రాహ్యమగుచున్నది. సత్పదార్థ మెఱుంగుటకు బాహ్యప్రపంచము సాధనమగుచున్నది. ఇంద్రియములు కార్యరూపమున విలసిల్లు అనిత్యవస్తువులను మాత్రమే చూడగలవు. బుద్ధి నిత్యసద్వస్తువును గ్రహింపగలదు. మానవకల్పితములైన వస్తువులు రెండురకములు. ఉపకరణములు, అనుకరణములు. అనుకరణములు ప్రకృతిలోని విషయములను యథారూపముగ నిరూపించవచ్చును. లేక, భావములకు అలౌకికనవ్యరూపము గొసంగవచ్చును. అదివరకు లేనిది క్రొత్తగ నేర్పడుటయందే అభూతమైన సందర్భము భూతస్వరూపమును దాల్చుటయందే కావ్యకళ్వమేర్పడుచున్నది. కవిజనసామాన్యమునకు గోచరించెడి విషయములను జూచి వర్ణింపవచ్చును. వారికందరాని యాత్మస్ఫురణ అందికొని విశదీకరించవచ్చును.

All passage of not being into being is poetry or making. The processes of all art are creative. Art produces in play imperfect imitations of natural phenomena. Works of fine art are all inferior

to the work of nature. The craft of the statesman is earnest and produces results equal to those of nature. Imitation is a form of creation. The poets disgrace their calling when they imitate merely the supecficial aspects of life. Music and painting imitate colour and sound; words imitate the essence of things. Imitation is of two kinds. Copying makes an image; fantastic production makes an appearance. Poets, orators, and legislators must understand the soul and how it is affected i. e., they should be philosophers. Sense apprehends the phenomenal fleeting, reason grasps the real and permanent. Art includes both fine and useful art. Art co-operates with nature and chance to fulfil the divine purpose. Arts are either casual o co-operative. Unity in Variety is a prerequisite of poetry and oratory. The higher ideas require examples as a medium of expression especially fo enlightening dull persons. The hig[illegible]ths cannot be adequately expressed.

Imagination is opinion expressed under the forms of sense. Opinion leads to the best; desire is devoid of reason and leads to the excessive. Prophecy, inspiration, poetry and love are the four kinds of madness. The love that springs from the

contemplation of beauty as expressed in sensual form is madness. But the higher selfless love, is a maker of poets, an intermediary between the divine and the human. Love is a poet, a master of poets; an artist, and a creator of order. The true lover rises to the vision of the eternal reality, of which he may reveal the beauty to the eye of the mind. Pleasure is not a criterion of excellence; but an attendant. In art the fitting does not primarily produce pleasure. Pleasure should be sought for the Good, and not Good for the sake of pleasure. The arts that minister to pleasure alone are flattering and false. The qualities of the Good are beauty, symmetry and truth. The Good is a union of pure pleasures and knowledge. Motion is productive of harmony. There are three elements involved in an Aesthetic judgment—to know that which is imitated, whether the imitation is correct, whether the form is beautiful and well executed. Qualitative arts judge of the fitting the opportune, and the due. Artistic pleasure may attend the fitting but does not primarily spring from it. Certain forms of Art are immoral. While others have an educative value. Science gives judgment on matters of theory. Arts give commands on matters of practice.

The poet is either a charlatan or divinely inspired. When the poet rests upon truth, he is a philosopher. Love makes the poet. The object of love is immortality. The true lover is the ideal poet. True poets are the fathers of wisdom. The poets write not by wisdom but by genius and inspiration.

కళావిరచనమంతయు సృష్టిక్రమమనియే చెప్పవచ్చును. కళోపాసకులు వినోదాపేక్షతో తమవృత్తుల నవలంబించుచు ప్రాపంచికసందర్భములను లోతుగ బరిశీలింపక, వాని యదార్థమును సంపూర్ణముగ వెలిబుచ్చుకున్నారు. అందుచే కళలన్నియు ప్రకృతియొక్క అసంపూర్ణానుకరణములని యెంచదగును. రాజ్యతంత్రజ్ఞులు ప్రకృతిస్వభావము నెక్కుడు శ్రద్ధతో గమనించి యారంభింతురు గాన వీరి కార్యములు విశ్వతత్వము నెక్కుడు స్ఫురింపజేయుచున్నవి. బాహ్యస్వరూపములను, జీవితావస్థలను చిత్రించు కవులు ప్రశంసార్హులు కారు. చిత్రలేఖనము వస్తువుల రూపవర్ణముల నిరూపించును. గానము సర్వప్రపంచరహస్యముల నెరుకపరచును. కాని శబ్దము సాంకేతికమై వస్తుతత్వమును స్ఫురింపజేయు సామర్థ్యమొప్పియున్నది. లలితకళాసాధనములన్నిటిలో నుత్తమాభిప్రాయ ప్రాచుర్యమున కనుకూలమై యుపచరించెడి శబ్దజాలముతో జిత్రించు కవిశేఖరులు వస్తుస్వరూపములకన్న వస్తుతత్వము నెక్కువ దేటపరుప యత్నించవలెను. లౌకికప్రయోజన ముద్దేశించని లలితకళలు, మను

ష్యుని సుఖజీవనోపాయముల నరయు నుపయోగకళలు, యీ రెండును కళాశబ్దవ్యాప్తిలో జేరియున్నవి. భగవదుద్దేశ్యముల నెరవేర్చుటకు—సృష్టిస్థితిలయంబులను జగద్ధర్మముల ఫలింపజేయుటకు—కళలు ప్రకృతికి దోడగుచున్నవి. కావ్యములందు జగద్ధర్మమైన బహుళత్వమం దేకత్వ మగుపడుచుండవలెను. పరమోత్కృష్టమైన సిద్ధాంతములు పలుకులలో వెలుగొందనేరవు. అందుచే వీనిని నిదర్శనపూర్వకంబుగ నుపమానసహాయమున బ్రకటించవలెను. విషయస్వరూపమున బ్రకటింపబడు భావము విభావన (ఇమాజినేషన్) మగుచున్నది. రాగద్వేషవిహీనమైన భావము పరమార్థసాధనమగుచున్నది. రాగద్వేషకలుషితంబగు భావములు విపరీతదురవస్థానిరూపణమునకు హేతువగును. పిచ్చి నాల్గువిధముల వ్యక్తమగుచున్నది. అందులో కావ్యము, ఠావు (భక్తి) మోహము ముఖ్యమైనది. వస్తుసౌందర్యమింద్రియోపభోగమున కుపయోగించునదిగ చింతించి ప్రయోజనాపేక్షచే రమ్యవిషయములనభిలషించెడి ప్రణయవిశేషము(మోహము) పిచ్చితనములలో నొకటి. విషయప్రయోజనమును బాటించక వస్తుసౌందర్యమును, గుణవిశేషమును, ఆరాధించెడి ప్రణయవిశేషము భక్తియనంబరగి, కావ్యకలనకు ప్రధానహేతు వగుచున్నది. భక్తియే, విశుద్ధప్రణయసంకల్పములే, కావ్యహేతువులుగ నెంచదగును. ఇట్టి సాధనగలవాడు నిత్యసద్విషయముల గుర్తించి, పరతత్త్వము నెరింగి, తన యలౌకికానుభవముల కావ్యరూపమున వెలిబుచ్చగలడు.

ప్రీతిసంజనన సామర్థ్యము విషయాత్కృష్ణ్యము నకు లక్షణముకాదు. అనగా వస్తువుల మంచిచెడ్డలను, అవి కలిగించు ప్రీతిచే నిర్ణయింపజాలము. కాని సామాన్యముగ గుణవంతమైన వస్తువులు ప్రీతికరములుగ నుండును. గుణవంతమైన విషయములు సామాన్యముగ రసవంతముగ కూడనుండును. గుణము రసము, సాహచర్యమునవర్తించు ప్రత్యేకతత్వములుగాని వీనికి యన్యోన్య సంబంధము లేదు. కళలలో ఔచిత్యము వలన రస మేర్పడునని చెప్పజాలము. సౌందర్యవిచారణమొనర్చువారలు మూడుసంగతుల నెరుగవలయును. చిత్రితవిషయము; చిత్రించినపద్ధతి; చిత్రము యొక్క రామణీయకము. సత్యమెరింగి పలికెడి కవులు తత్వజ్ఞులై దివ్యానుభవప్రదీప్తిచే వెలుగొందుచుందురు. సిక్క మెరుంగని వారు వృథావాచాలులై వ్యర్థవైభవసంకీర్తనమందు తమశక్తియుక్తుల పాడుచేయుచుందురు.

యూరిప్టాటలు, Art is the imitation of nature— కళలు ప్రకృతియొక్క అనుకరణములు (అవస్థానుకరణము కళయగుచున్నది) అని నిర్వచించియున్నాడు. ఈవాక్యార్థము సంపూర్ణముగ విశదపడుటకు ఆతని గ్రంథములలో పలుతావుల బహ్వర్థములతో నుపయోగింపబడిన నీమూడు పదముల (ఆర్టు, నేచరు, ఇమిటేషను) అర్థమును వ్యాప్తిని తెలిసికొనవలసియున్నది. ఇందున క్రిందియభిప్రాయ సారాంశములు తోడ్పడును.

Nature is opposed to Art in two ways. Nature is self-producing and self-determined which art is not so. Art originates in something outside itself, while nature is so within itself. Nature is the principle of continuous development seen working through all creation. It must not be mistaken for the appearance or face of the visible universe. Nature always works with a purpose, makes the best of her material and sometimes surpasses the possibilities of art. But at other times nature is overcome by matter in the fulfilment of its purpose.

On the one hand, art completes what nature is unable to carry through. On the other hand, it imitates nature. Useful art satisfies those needs of man for which nature has not fully provided. Its processes are those of nature. It imitates the productive principle. The art of cooking is similar to and helps the physiological process of digestion. Useful art does not assist nature but imitates her processes for the material benefit of man. Art and education supply the deficiencies of nature. The medical art assists nature. The political art imitates the order of nature and realises her ends speedily. Art is a faculty which realises or produces in accor-

dance with a true idea. Art comes into being when out of many conceptions of experience one universal opinion is evolved with respect to similar cases. Experience is a knowledge of particulars, Art of universals. From art are born the things, the forms of which are in the soul.

Imitation is the natural habit of man. We acquire our knowledge mostly through imitation and secondly we delight in imitating or reproducing. Animals do this but we are imitators par-excellence and we have the ability to reason from our attempts at imitation. The original imitative effort is not directed towards the production of images of natural objects; but towards the furtherance of nature's purposes and the satisfaction of man's desires by the methods of nature.

Not inferior but superior natures must be imitated. The imitator is not praise-worthy unless he as an excellent purpose. Poetry, Drama, Dancing, Painting, Sculpture are imitations. The poet is a maker by imitation. He imitates action. All imitations must be of one complete object or action. Music has more ethical significance than painting or sculpture which only produce the signs of moral

habits. In melody there is an imitation of character, which affects mind to religious frenzy, pity, fear, enthusiasm and other emotions.

The pictures which imagination, either in our waking moments or in our dreams presents to us are simply the result of a physiological process, in which the movement of the organ of sensation continues the impression which either originally excited it or might at least have originally done so. The reason that we delight in seeing likenesses is that by viewing them we can learn and conclude what each is. Poetry is more philosophic and of higher worth than history. It approaches nearer to the universal. The useful arts realize the ideal of nature by assisting natural process or imitating them and their results for practical purposes. The fine arts do not do this. Neither do they produce a symbolic representation of nature's moods processes and ends. They realize the ideal of nature by completing in a likeness form which shall express her universal meaning.

కళాప్రకృతులకు రెండు ముఖ్యభేదము లున్నవి. ప్రకృతి యెంతవరకు తనలోనుండియే తన శక్తిపదార్థ సముచ్చయమునుండియే తన్ను అనాదిగ శాసించుచుండిన ధర్మముల ననుసరించియే నూతనవికాససంపద లొందుచుండును. ప్రకృతి స్వయంభూతము. స్వయంశాసితము. పరిణామమే గాని యుత్పత్తి ప్రకృతియందగుపడదు. కళలు అనగా కళాస్వరూపములైన విగ్రహాదుల రూపవికాసమే తద్విగ్రహాధారమగు శిలాదులందు నైజముగ నేర్పడదు. శిల్పకుడు వానికి రూపమొసంగును. ప్రకృతిలో లభ్యమగు వస్తుసామాగ్రి శిల్పకుని కర్తృత్వమున కళాస్వరూప మొందుచున్నది మరియు ప్రకృతిలో వృక్షజంత్వాదికముల స్వరూపవిన్యాసములో దేశకాలావస్థాపరిణామమున నేర్పడిన క్రమాభివృద్ధియు, ప్రయోజనానుకూలమగు నంగవికాసమును గోచరించును. ఇట్టి క్రమవికాసము కళలందు గానరాదు.

నేచరు—ప్రకృతి, స్వభావము, రమ్యదృశ్యములు, మున్నగు నర్థముల సూచించుచున్నది. దృశ్యమానప్రపంచపు బాహ్యస్వరూపమును యథారూపముగ జిత్రించినంత మాత్రముననే స్వభావ కవిత్వమనియు, స్వాభావికకళలనియు మెచ్చుకొనగూడదు. నేచరనగా బాహ్యస్వరూప మొకటియే కాదు. వ్యక్తప్రకృతి మాత్రమే కాదు. విస్వాంతర్గతమై లోక పరిణామమును శాసించు పరమధర్మములు నేచరు నామమున సూచింపబడుచున్నవి. ఇట్టి ధర్మముల నెరుకపరచెడి, ధ్వనింపజేసెడి, విస్తరించెడి, కళాస్వరూపముతే

నిక్కమగు స్వాభావకావ్యము లనజెల్లును. ప్రకృతి యుద్దేశ్య పూర్వకముగ వర్తించుచు, నవస్థానుకూలముగ తన శక్తి యుక్తుల నుపయోగించుచు మానవప్రతిభ కందరాని కల్పన చమత్కారమును జూపుచున్నది. కాని కొన్ని సమయములలో జడపదార్థము (తామసగుణము) విశ్వధర్మముల సత్వశక్తిని యతిక్రమించి దాని రాజసప్రాబల్యమును అడచివైచును. సత్వరజోగుణప్రేరితములగు ధర్మములకును, తమఃప్రధానమగు జడపదార్థమునకును, విశ్వపరిణామములో నిరంతర సంఘర్షణ మేర్పడుచుండును. జడత్వము జీవచాంచల్యము నెదుర్కొనును. అచేతనవస్తుభారము చేతనాప్రవృత్తుల మార్కొనుచుండును. తాత్కాలికప్రాబల్యమునుబట్టి చైతన్య జడత్వముల హెచ్చుతగ్గులతో ప్రకృతిరూపము లేర్పడుచుండును. కవిమానసమందుకూడ సత్వరజస్తమో గుణముల పెంపుపటిమల ననుసరించి, వివిధరకముల కళాస్వరూపము లుదయించుచున్నవి. కాని, యుత్తమకళాస్వరూపములలో విజ్ఞానప్రభావమే పకపొంది యగుచుండును. మానవమానసకల్పితములగు నుత్తమకళాస్వరూపములు ప్రకృతిలోని రమ్యదృశ్యములకన్న నెక్కువ విస్పష్టతతో ప్రకాశించుచుండును. అవస్థానుకూలమగు రూపపరిణామ మొందుటలో మానవప్రతిభ ప్రకృతికి చాలదు. ప్రకృతి, విశ్వధర్మముల నన్నిటిని సంక్షేపముగ సుబోధకముగ మనోరంజకముగ నొక్కతావున నేకకాలమున జూపజాలదు. ఈ పనిని కవి చేయగలడు.

కళలు, ఒకచెంప ప్రకృతియొక్క యాదృచ్ఛికములను సత్వరఫలోన్ముఖముల జేయును; మఱియొకచెంప ప్రకృతిని యనుకరించును అనగా, ప్రకృతిస్వరూపముల బోలెడి ప్రతిమలను గల్పించును. ఉపయోగకళలు (పాకవిద్య, వైద్యము, ఇంజనీయరింగు రసవాదము మున్నగునవి.) ప్రకృతిలోని వస్తుసామాగ్రిని గైకొని, ప్రకృతియాచరించెడి పద్ధతుల గుర్తించి, వానినవలంబించి ప్రకృతిని బహూపయోగకరముగ మార్చుచుండును. ఈవిద్యలు సామాన్యముగ ప్రకృతియొక్క స్వాభావికమార్గములనే యవలంబించి, సత్వరంబుగ వర్తింపజేయును. ఇవి పరిణామక్రమములను అనుకరించునని చెప్పవచ్చును. జంతువుల జీర్ణకోశములో జరిగెడి యాహారస్వీకరణపద్ధతుల ననుసరించుచు, వానికి దోడ్పడుచు, పాకశాస్త్రము ఉపయోగకారియగుచున్నది. జీర్ణకోశమునకు వంటకము దోడ్పడునేగాని సరిగా ఆకోశాలు చేయుపనిని తానే చేయజాలవు. శిల్పములు, శాస్త్రములు, సకలవిద్యలు, ప్రకృతిలోని లోపములను సవరించి, ప్రకృతిని నూతనోపయోగమునకు అనుకూలముగ మార్చుచుండును. ఆరోగ్యమును, అనారోగ్యమును కలిగించు ప్రవృత్తులు ప్రకృతిలో నున్నవి. ఇవి పరస్పరవిరోధములై నట్లుండ వైద్యశాస్త్రము అనారోగ్యప్రవృత్తులు పొందుటను నిగ్రహించి ఆరోగ్యప్రవృత్తుల నభివృద్ధి జేసి, యందుచే జంతువుల అనామయ సుఖజీవనమునకు దోడ్పడుచున్నది. ఇట్లే మానవసంఘమందు కాలక్రమమున ప్రకృతిప్రభావముచే మెల్లగ గలుగనోపిన నైతికసాంఘికవికాసమును, రాజనీతిని, సత్వర

ముగ సిద్ధింపజేయుచున్నది. పాకము, వైద్యము, రాజనీతి, మతములు, మున్నగునవి కళలనియే చెప్పవచ్చును. వస్తుస్వభావమును గుర్తించి వర్గీకరణమొనర్చి, ప్రకృతియొక్క యనంత గుణ రూపవిలాసములలో ధర్మైక్యతను సూచించు చదువులు శాస్త్రము లనదగును. ఈపరిజ్ఞానముతో ప్రకృతిని మానవోపకారకంబుగ మార్చి నడిపించెడి నేర్పులన్నియు కళలగుచున్నవి.

విశిష్టజ్ఞానము శాస్త్రమగుచున్నది. ఇది బహుత్వమును ప్రత్యేకలక్షణములను, అంగీకరించును. శాస్త్రసంజనితమైన భావానేకమునుండి జగద్ధర్మసూచకంబగు నొక్కభావమును మథించి దానిని ప్రకటించుటలో కళోత్పత్తి కలుగుచున్నది. అనుకరణము జంతుస్వభావమై యున్నది. మృగమీనవిహంగాది జంతుజాలము తల్లుల చేష్టలను కరించి జీవనోపాయ సంపాదనానుకూలమగు విద్యల గరచుచున్నవి. అనుకరణప్రవృత్తి తొలుదొల్త జీవనోపాయ సంపాదనకొరకును, దేహసంరక్షణముకొరకును, ఏర్పడినది. ఇది జంతువులలో యింతవరకే నిలచి యున్నది. మనుష్యుడు యిట్టి ప్రయోజనాపేక్షతోడనే యనుకరణ మవలంబించి దానిని తక్కుడు జంతుజాలముకన్న నెక్కువ నైపుణ్యముతో నిర్వర్తింపగల్గెను. అనుకరణశక్తి మనుష్యుని యందద్భుతవికాసమొందినది. ఇందు జంతువులేమియు వీనికి చాలవు. పోషకసంరక్షణోపాయముల కొరకే గాక తన ప్రీతికొరకు వస్తురూపముల ననుకరించి వానిని చిత్రించి, వర్ణించి, ప్రతిమారూపమున ననుకరించెడి ప్రత్యేకకుతూహలము మానవమానసమునకు స్వభావజనితమై యున్నది.

జంతువు లనుకరించునేగాని రూపకల్పన మొనర్చవు. మనుష్యుడు, ప్రతిమానంకలనమందనురక్తిగలిగి సృష్టికి ప్రతిసృష్టి జేయుటయేగాక తన రూపకల్పనవిధానముల నొకశాస్త్రముగ నమర్పగల్గియున్నాడు. ప్రతిమానంకలన ప్రవృత్తిచేతను, రూపకల్పనమందనురక్తిచేతను, స్వాభావికముగ నిస్సంకల్పముగ రసానందపరవశుడై, కావ్యాదికళాస్వరూపముల గల్పించును. వాని విధానక్రమముల నావల జింతించి లక్షణప్రాయముగ నేర్పరచును. ఇవియే శిల్పశాస్త్రములు, కావ్యలక్షణములు, అన పేరొంది యున్నవి. అనుకరణరీతుల సామాన్యధర్మములను తెలిపెడి మానసప్రబోధములు లక్షణగ్రంథములగుచున్నవి.

కవులు ప్రకృతిలోని యుత్తమోదార గుణస్వరూపములనే యనుకరింపవలెను. వీరి రచనలందు ప్రశస్తనైతికోద్దేశ్యములు తేజరిల్లుచుండవలెను. కావ్యము, నృత్యము, రూపకము, చిత్రము, మూర్తిశిల్పము, అనుకరణవిద్యలుగ నెంచదగును. కవి, యవస్థానుకరణమువలన కావ్యకలన మొనర్చుచున్నాడు. అనుకరణము లన్నిటిలో నొకవిషయము వొకే అవస్థ సంపూర్ణముగ నిరూపింపబడవలెను. అనగా లలితకళలలో కార్యైక్యనియమములు ప్రధానము. చిత్రశిల్పములు నైతికాధ్యాత్మిక సూచన లందించగలవే కాని కావ్యగీతములవలె వానిని విశదీకరింపనేరవు. సంగీతము సత్వరముగ సమస్తరసముల నుద్దీపించగలదు.

విభావానుభావములు శారీరక వ్యాపారమువలన [illegible]చును. మానసవీధిలో మొలకెత్తు భావములు, రూపములు,

కల్పనలు, మున్నగునవన్నియు మానసకోశమందలి శారీరక వ్యాపారముల కతన గల్గుచున్నవి. ఇట్లుద్భవించిన రూపములు స్మృతియందు నిలచునందున వానిని మరల మరల జింతించి వాని గుణరూపరససంపదను జవిజూచు నవకాశములేర్పడుచున్నవి. ప్రకృతిలో నీయవస్థలు, రూపములు, విషయములు, క్షణభంగురములై మరల గానరాకుండును. మనుష్యుడు వీని సౌందర్యమునకును, రససమృద్ధికిని, యచ్చెరువంది మరల వానిని జూడ నిచ్ఛగించును. ప్రకృతిలో నివి యగుపడవు. కావున తానుజూచిన యవస్థలకు ప్రతిమాది రూపము లొసంగి వానిని చూచుకొనుచు విస్మృతావస్థలను స్మరించుచు నానందించుచుండును. ఒకమారు అనుభవించిన యవస్థను జ్ఞాపకముంచుకొని మరల దానిని చూడవలెననెడి కుతూహల ముండుటచేతనే మనుష్యుడు అవస్థానుకరణాత్మకములగు కళాస్వరూపముల గల్పింప నుద్యమించుచున్నాడు. ఉపయోగకళలు ప్రకృతికి దోడ్పడుచు భౌతిక పదార్థమును మానవోపయోగమునకు జేర్చుచున్నవి. లలితకళలు ప్రయోజన మపేక్షించవు. మరియు ప్రకృతి శాస్త్రములవలె ప్రాపంచిక ధర్మముల నిరూపించెడి సంకల్పమిందున గానరాదు. మత వేదాంత విద్యలవలె లలితకళలు ప్రకృతిలోని శక్తులకును, వ్యక్తులకును సాంకేతిక దివ్యార్థముల గల్పింపజూడవు. చరిత్రలవలె ప్రత్యేకావస్థలను విశదీకరించవు. కాని ప్రకృతిలో భిన్నరూపములందు దేశకాల వస్తు విస్తారమున వ్యాప్తమై స్ఫురించెడి గుణధర్మ రససంపదను హంసక్షీర న్యాయమున వేర్పరచి ప్రకాశింపజేయును.

"యారిస్టాటలు నిర్వచించిన కావ్యకళా సిద్ధాంతములు" అను గ్రంథములో ప్రొఫెసరు బుచ్చరు యీరీతి సమన్వయించుచున్నాడు. కళలు ప్రకృతి ననుకరించును, అనుటలో యారిస్టాటలు చాలవరకు మానవోపయుక్తములగు పారిశ్రామికకళల నుద్దేశించెను. లలితకళ ప్రకృతిలోని యుదారసద్భావముల విశదీకరింపజూచును. వస్తుప్రపంచపు బాహ్యలక్షణములను యథారూపముగ ప్రతిమానిబద్ధుల గావించినంతమాత్రమున లలితకళాస్వరూపము లేర్పడవు. ప్రకృతిలోని ధర్మములకు సాంకేతిక స్వరూపములొసంగినను లలితకళ చేకూరదు. ప్రకృతికి మానస వ్యాఖ్యానమొసర్చి విభావిత నవ్యరూపములలో దాని స్వరూపమును తెలియబరచునదే, లలితకళానామమున నొప్పిదమగుచున్నది.

Fine arts and poetry reproduce under sensual form the universal elements in human life, an idealised image of character emotion and action. In her structural faculty lies nature's perfection. \ Useful art employing nature's own machinery, aids her in her effort to realize the ideal in the world around us, so far as man's practical needs are served by furthering this purpose. Fine art sets aside practical needs. By mere imagery, it reveals the ideal form at which nature aims in the highest sphere of organic existence in the region namely of human life where her intention is most manifest, though her failures are also numerous. మ ను ష్య :

లౌకికోపయోగమునకు సంబంధించినంతలో పారిశ్రామిక కళలు ప్రకృతి శక్తులను వశపరచుకొని యాదర్శప్రాయమగు సుఖజీవన పరిస్థితుల నేర్పరుప యత్నించును. లలితకళలకిట్టి లౌకిక ప్రయోజన నిర్వహణోద్దేశ్యము లేదు. మానవ శరీరము, మానవ మానసము, సృష్టిలోని పరమోత్కృష్ట స్వరూపములని చెప్పవచ్చును. ఇవికూడ తామన సంబంధమున పరమోత్తమ వికాస మొందకుండును. లలిత కళలు మానవ స్వభావమును, చేష్టాప్రవృత్తులను, రసానుభవములను, ప్రాకృత స్వరూపములలోగాక నాదర్శప్రాయమగు నుత్తమ రూపములలో భావించి చిత్రించును. స్వరూప స్వభావోల్లేఖనమందు ప్రకృతిలో నగుపడని దివ్యమూర్తులను, సౌందర్యపరిణత సున్దరరూపములను, లలితకళలు సృజించుచుండును. ప్లేటో దృష్టిలో లలితకళలు వాస్తవేతరములై సత్యదూరములై, భ్రాంతి జనకములై, పరతత్త్వసాధన కుపయోగింపకున్నవి. యారిస్టాటలు వీనియందు పరశక్తుల దివ్య స్వరూపమును జూడగల్గెను. కళల ప్రయోజనము ప్రేక్షకులకు, శ్రోతలకు, ప్రీతినొసంగి రసానంద మేర్పచుటయే. పసిపిల్లలు ఆటపాటలవలన ననుభవించెడి సంతోషమునకును, కళా ప్రభూత మగు ఆనందమునకును భేదమున్నది. పిల్లల విహారప్రీతి నిరంతర చాపల్యమున, సర్వాంగ సంచలనమున కవకాశమిచ్చెడి సందర్భమున గల్గుచున్నది. కళా పర్యుపాసనమం దుదయించెడి యానందము పరతత్త్వానుభవము వలన యింద్రియ చాంచల్య మంతరించి రససమాధి కుదురుట వలన నేర్పడుచున్నది.

కారల్ ఆట్ముల్లరు, బీసీ, బోసన్‌క్వేటు, టీష్ముల్లరు, వాలేసు, హార్ఢ్ మున్నగు పండితులు యారిష్టాటలు, నిర్వచించిన సిద్ధాంతములపై పెక్కు వ్యాఖ్యానముల రచియించిరి. కళోత్పత్తినిగూర్చి పెక్కు సిద్ధాంతములు వెలువడినవి.

1. Art is the out-growth of an imitative instinct.

2 Art is the out - growth of an instinct for self expression.

3. Art is the out - growth of an instinct for order.

4. Of the play impulse.

5. Of an instinct to attract others.

6. Of an attempt to repel and terrify.

7. Of an impulse to communicate.

8. Of festal or ceremonial celebrations.

9. Cf a desire to obtain an imge of the intangeble or spirtual part of man.

అనుకరణ ప్రవృత్తివలన, ఆత్మానుభవముల నివేదించెడి వేడుకవలన; రూపరేఖా సామంజస్యమును చేర్పఁగు కుతూహలంబున, నితరుల నాకర్షించి వశపఱచుకొను నుద్దేశ్యమున, శత్రుల జడిపించి భీతావహులఁజేయు సమరోత్సాహమున, భావప్రకటనాభిలాషచే ఉత్సవాదు లందును, మంత్ర తంత్ర ప్రయోగమందును, అవలంబింపబడెడి ఆచార

ములవలన, మానవ శరీరాంతర్గతమై వెలుగొందు నాత్మస్వరూపమును దెలియబరచెడి కౌతుకమున కళ లుత్పన్నమగుచున్నవని విజ్ఞు లభిప్రాయ పడుచున్నారు. అనుకరణసిద్ధాంతమును ప్లేటో, యారిస్టాటలు, బాల్డ్విను మున్నగువారు ప్రతిపాదించిరి. అనుభవ నివేదన సిద్ధాంతమును బోసర్క్వేటు విస్తరించెను. ఆటకోలితనమున కళ లుత్పన్నమగునను వాదము స్పెన్సరు, షిల్లరు, యాలెను మున్నగువారి రచనలందు బెంపొందినవి. స్పెన్సరు, విహారాపేక్షయు, ననుకరణ ప్రవృత్తియు చేరి కళోత్పత్తి నేర్పరచుచున్నవని యభిప్రాయ పడుచున్నాడు. మనుష్యుడు నిర్వ్యాపారముగ నుండు కాలములో విశ్రాంతి సమయములలో మానసిక శారీరకవృష్టిని కూడబెట్టుకొనును. అనుకరణ ప్రవృత్తివలన నీ సముపార్జితశక్తి వేటలు, యుద్ధములు, జీవితావస్థలు, నవరసములు, అభినయించుటయందు వినియోగ మగుచుండును. విహార వినోదాపేక్షచే నారంభింపబడిన యభినయమందు రూపక సంగీతాది లలితకళ లుద్భవించినవి. చిత్రశిల్పాదులు తరువాత నేర్పడినవి. బాల్డ్విను - బాస్, రసభావములు విరివిగ విప్పారు సందర్భములు మనుష్యుని ప్రత్యేక ప్రాభవములో నాకర్షించుననియు, వీనిలో సహజముగ కొంత సామంజస్యము, గమక సౌందర్యము, శృతిశుద్ధి, పరిమాణ సౌష్టవము, వృత్త చమత్కారము, స్వరసౌకర్యము, మున్నగు లక్షణము లగుపడుననియు, రసభావ భరితములగు సందర్భములను రూపవిన్యాస చమత్కారముతో మనోరంజకముగ కూర్చు తలపున కళోత్పత్తి గలుగుచున్నదనియు చెప్ప

చున్నాడు. డార్విను మొదలగు ప్రకృతి శాస్త్రజ్ఞులు జంతుజాలములో స్త్రీపురుషు లన్యోన్యాకర్షణకొరకు వన్నెచిన్నెల తోడవులను దాల్చువాడుక కలదనియు, మానవులు కూడ నిటులనే ప్రణయపరిసంగవశమున చిత్రవిచిత్రాంబరముల దాల్చుచుండిరనియు, వీని యమర్పుటలో లలితకళ లుత్పన్నమాయెననియు జెప్పుచున్నారు. ప్రాకృతమానవసంఘములు సమరసన్నాహ సూచకంబుగను, తమ కులజాతిలక్షణముల దెల్పుటకును, మృగపక్ష్యాదిభూమికలను, దుస్తులను దాల్చుచుండిరి. ఇందువలన కళ లుత్పన్నమాయెనని డీగ్రీవు అభిప్రాయపడుచున్నాడు.

కళలు వుపయోగ విషయములయం దుద్భవించి రససౌందర్య విరాజితంబులగ నున్నతపదవిజేరి వృథాడంబర స్వరూపమున జీర్ణించి యంతరించునని వింకెల్మన్ చెప్పుచున్నాడు. Art begins with the necessary, culminates in the beautiful, and closes with the superfluous. హేగేలు అభిప్రాయములో కళలు నవీనజీవన పరిస్థితులలో నభివృద్ధి గాంచనేరవు. మానవదేహమువలెనే జాతీయనాగరికతలవలెనే కళలుకూడ నొకవిధమగు జాతీయ మానసవికాసస్థితిలోనుదయించి యౌవనవిలాసమున మెరసి, కాలక్రమంబున జరాజీర్ణత నొంది యస్తమించునని కొందరి యభిప్రాయము.

తొలుదొల్త నన్నికళలు లేవనియు నొకేవిధమగు కళామాతృకనుండి కాలపరిణామమున వివిధకళ లేర్పడెననియు కొందరు చెప్పుచున్నారు. మరికొందరు శిల్పము, సంగీతము ముందుగ నేర్పడెననియు మిగిలిన కళలు తరువాత వచ్చెన

నియు చెప్పుచున్నారు. ఇంకొకరు వివిధదేశములలో వివిధ కాలములలో వేర్వేరు కారణములచే గాన శిల్పాదికళ లేర్ప డెననుచున్నారు. మరికొందరు ఒక్కొకవిధముగు దేశకాలా వస్థలలో నొకవిధమగు కళను ప్రజలామోదింతురని చెప్పుచు న్నారు. అగస్టుకామ్టీ జాతీయమానస వికాసక్రమమును విచారించుచు మానవజాతుల భావములు మూఁడుమెట్లమీఁద పరిణమించునని చెప్పుచున్నాడు. మొదటిది దేవతారాధన ప్రవృత్తి. రెండవది వేదాంత జిజ్ఞాస. మూడవది అత్యవ్రత పరిజ్ఞానము (పాసిటీవిజమ్). ఈ మూఁడుతరగతుల మనో వికాసము ననుసరించి కళలు విప్పొందుచున్నవి.

### రసవిచారణ — ఈస్థెటిక్సు

సౌందర్యముయొక్క స్వభావస్వరూపములను రస తత్వమును నిర్ణయించెడి శాస్త్రము ఈస్థటిక్సు అనబడు చున్నది. రుచిభేదము లెందున జనించునదియు లలిత కళల మూలసూత్రము లెవ్వియైనదియు గూడ నీశాస్త్రము విచా రించుచున్నది. గ్రీకుభాషలో ఈ స్థటిక్సుఅను పదమునకు యింద్రియములచే గ్రహించుట తెలుసుకొనుట అను వ్యుత్ప త్త్యర్థ మొప్పుచున్నది. వస్తుసౌందర్యమును మనసా చింతించి ధ్యానించి (కాంటెంప్లేటు) రసానంద మనుభవించుటకు యీ పదము బామ్‌గార్టెనుచే వ్యాపింపజేయబడినది. ఇంద్రియ గ్రాహ్యమగు విషయములను చింతించుటలో ప్రీతిని ఆనం దమును జనిజూచు మానసవ్యాపారముల నీశాస్త్రము పరిశో ధించుచున్నది. ఇంద్రియద్వారమున నవబోధమగు సంగతి సందర్భము లన్నియు విషయము లనఁజెల్లును. ప్రకృతివైచి

త్నములు శిల్పియదర్శనంబులు చిత్రశిల్పాదులు ప్రత్యక్షముగ కన్నులఁగట్టి రససౌందర్యచింత నేర్పరచును. సంగీత మిటులనే ప్రత్యక్షముగ శ్రవణేంద్రియమును దాకి, రసధ్యాన మేర్పరచును. కావ్యపఠన మిట్టి సౌందర్యవిచారణను బురికొల్పు చున్నను కావ్యనిర్దిష్టమగు విషయములు ప్రత్యక్షములుగ నింద్రియములకు గోచరించవు. పదములకును, భావములకును, వస్తువులకును గల సంబంధమును మన్నించి మానస కోశ మాపదములు నిరూపించెడి విషయములను మానస వీధిలో నగుపడునట్లు చేయును. ఇట్లు సాక్షాత్కరించిన విషయచ్ఛాయలను జింతించుచు రసానంద మనుభవించు చున్నాము. అందుచే కావ్యపఠనమువలన జనించెడి రసయోగము వ్యంగ్యప్రభూతమై, పదసూచితమై, ప్రత్యక్షేతరముగ నుండును. తక్కంగల లలితకళలు సూటిగ నింద్రియ గ్రాహ్యములై సౌందర్యసూచన నందించుచున్నవి.

మన చిత్త మొకవిషయముపై చూపునిలిపి దానిని సంతోషముగ నుత్సాహముగ జింతింప మొదలిడునప్పుడు మన మానసము రసయోగ మధిష్టించెనని చెప్పవచ్చును. ( ఈస్థెటిక్సు యాటిట్యూడు ) ఇట్టి యవస్థలో మన మనుభవించెడి మానసవ్యాపారవిశేషములు రసానుభవ మనబడు చున్నది. రససౌందర్య విరాజితంబులగు విషయముల జింతించునప్పుడెల్ల ప్రీతియే, ఆనందమే, సంతోషమే కలుగు చుండును. ఇట్టి రసానంద మనుభవించెడి సమయములందు మనశక్తియుక్తులు పెల్లుబ్బి జీవనంచలనవికాస మొందుచుం డును. మన రాగద్వేషములు భావోద్రేకములు చల్లబడి

యొకవిధమగు సాధుత్వమొందును. మానస మనిర్వచనీయ సంతోష తేజఃపుంజమున సంకల్పవిహీనమై, సంగవిహీనమై, నిశ్చలసంతుష్టితో దేలుచుండును. "సంగాత్ సంజాయతే కామః కామాత్ క్రోధో౽భి జాయతే" సంగమువలన అనగా ఒకవస్తువమీద ఆశనిలుపుటవలన కామ మేర్పడుచున్నది. ఈయనురక్తివలన దానినెల్లప్పుడు అనుభవింపవలెననెడి, పొందవలెననెడి పట్టుదలయు అది లభించనియెడల పరితాపమును గల్గుచున్నవి. అందుచేత లౌకికార్థమున మనకిష్టమగు వస్తువుల యన్నిటిపట్ల కామక్రోధసంజనితంబగు భావోద్రేక మేర్పడుచుండును. రమ్యవిషయము లీప్సితార్థములయ్యును వానిని జింతించునపుడు రససౌందర్యములధ్యానించునపుడును మానసమున కెవ్విధమగు స్వార్థభావావేశము కలుగనేరదు. అనగా రసానుభవము నిస్సంగమానసయోగ మని యెనుఁగునది. సామాన్య లౌకికవ్యవహారములలో ననుభూతమగు విరోధములు, ఆపేక్షలు, ఆదుర్దా, ఆశాభంగము, నిర్వేదము మున్నగు కష్టస్థితులు సౌందర్యపర్యాలోచన మున నేర్పడవు. ఇంద్రియములు స్వార్థ మపేక్షింపుచుండ, చిత్తము పరమార్థ మన్వేషించుచుండును. రసానుభూతిలో చిత్తేంద్రియములు రెండును విశుద్ధమగు, సాధువగు, నిస్సంగమగు వ్యాపారమున నేకీభవించి పనిసేయును, వ్యభిచరించని సూటి చూపులో వస్తుసౌందర్యమును జింతించి, యానందించుచుండును. మన లౌకికవ్యాపారములు ప్రకృతప్రయోజనముద్దేశించి, ఫలప్రాప్తి నభిలషించి, వర్తించుచుండును. సౌందర్యవిచారణ మొనర్చెడి మానసము ప్రయోజనమును,

ప్రకృత్యోపయోగమును, అభిలషింపకయే, వస్తువ నాదరించు చుండును. మనకెట్టి సన్నిహితోపకారమును జేయని మహానీయుల గౌరవించు ప్రవృత్తి వారిగుణసౌందర్యమును చింతించు రసానుభూతివలననే కలుగుచున్నది. అనగా, భక్తి, పూజ్యభావము, రమ్యవిషయములందు ప్రీతియు, గుణరూప సౌందర్యములను నిస్సంగముగ జింతించు మానసవ్యాపారములవలననే కలుగుచున్నవి. రసయోగమందు కామాభిమానములుచిత్తముచేసంస్కరింపబడుచున్నవి. చిత్తము (will) కామము, చేరి రసయోగమేర్పరచుచున్నవి. వస్తుసౌందర్యమును జింతించుటవలన మనకెట్టి లౌకికఫలములు సిద్ధింపవు. అందుచే రసానుభవము సంగసంకల్పవిదూరమని కాంటు తత్త్వజ్ఞుడభిప్రాయపడియున్నాడు. విషయప్రపంచము నెఱుకపరచెడి విజ్ఞానమును సంపాదించుటలో మానసము కడుంగడు పరిశ్రమ కోర్వవలసియుండును. ఇట్టి యారాటము వస్తుసౌందర్య విలోకనమందు దాపరించదు. శాస్త్రపరిశోధకులు వస్తువుల ప్రత్యేక గుణరూపములనుండి విశ్వసామాన్యమగు ధర్మముల నూహింప యత్నించుచుందురు. శాస్త్రములు, ధర్మనిరూపణార్థము పాటుపడుచుండును. శాస్త్రదృష్టిలో విషయమున కెట్టి ప్రాముఖ్యతయు లేదు. జగద్ధర్మముల నిదర్శించుకొరకే విషయములు ఎన్నింపబడుచున్నవి. కాని రసవిచారణలో విషయమే, విషయాశ్రితమగు గుణరూపసౌందర్యమే ప్రధానాంశముగాని ధర్మనిరూపణము ముఖ్యాంశము కాదు. రసజ్ఞుడు ఒకపాటను కావ్యమును నాటకమును చిత్రమును సౌధవిగ్రహాదులను

చూచి వాని ప్రత్యేక సౌందర్యమున కానందించుచుండునేగాని అన్నిపాటలకు చిత్రకావ్యాదులకు గల సామాన్య సూత్రములను యేర్పరచ నుద్యమించదు. ఇట్టి ప్రయత్నము విమర్శన శాస్త్ర మగుచున్నది. *శాస్త్రములన్నియూ విశేషమునుండి సామాన్యము నూహించుచుండును. రసవిచారణ విశేషమునే పరిగణించి యదియొసంగెడి ప్రీతి ననుభవించుచుండును. శాస్త్రములు ప్రత్యక్షానుమానాది తార్కికపద్ధతులమీద నాధారపడియున్నవి. రసానుభవమున కిట్టి యన్యాశ్రయ మెద్దియు లేదు.

రసానుభవము విజ్ఞానకోశమునందు ఆత్మప్రబోధమున నేర్పడుచున్నది. ఆత్మయే వస్తుసౌందర్యమును గ్రహించి రసానుభూతి నొందగలకోశము. కాని సౌందర్యపరిగణనమందు యింద్రియములుకూడ ఆత్మకు తోడగుచున్నవి. బాహ్య ప్రపంచ పరిచయమును ఆత్మకు గలిగించు నవింద్రియములే. ఒకవస్తువునుగూర్చి సర్వజనంబుల జ్ఞానేంద్రియములొకేభావము నంకురింప జేసినను యీవస్తువులవలన గల్గు రసానుభవము భిన్నవ్యక్తులందు వేరువేరురీతుల వెలయుచున్నది. కంటియెదుటనున్న విషయము, పరత్వమా కాసారమా, భూరుహమా, చిత్రమా, విగ్రహమా యనుటలో జూడగలవారి కెట్టిభేదాభిప్రాయము లుండవు. అనగా వస్తువు యిదమిద్ధమనుటలో చూడగలవారంద రేకాభిప్రాయమున నేవరించెదరు. కాని యివి యందముగనున్నవా? లేవా? యనుప్రశ్నకు మాత్ర మేకగ్రీవముగ ప్రత్యుత్తర మీయజాలరు. వస్తుసౌందర్యమునుగూర్చి

భిన్నాభిప్రాయము లమరుచుండును. అందుచేతనే "లోకోభిన్నరుచిః" అను నార్యోక్తి యేర్పడినది. ఎంత రుచిభేదముగుచున్నను కొన్నివిషయముల జూచినపుడు జనులనేకులు సంతసించి రసానంద మనుభవించుటయు మరికొన్నిటి జూచినపు డిట్టి యనుభవ మొందకుండుటయు గల్గుచున్నది. జనబాహుళ్య మేవస్తువులయెడ రసానంద మనుభవించుచుండునో దానినే సౌందర్యవస్తువుగ నెంచుచున్నాము. తదితరములగు వాని నీరసములుగ నెంచుచున్నాము. విషయములగు రూపసౌందర్యము లవలన పలుతెఱంగులగు విధములగు రసానుభవ మేర్పడుటచే వీని యనుభవముల నేకముఖంబున జేర్చి సౌందర్యతత్త్వ మూహింప గలుగుచున్నాము ఇందువలనే లలితకళలు గుణదోషనిర్ణయములు, కావ్యకళావిమర్శనములు, సాధ్యములగుచున్నవి.

గులాబీపువ్వు అందమైనదనుటలో ఆపువ్వు నాయెడలను యితరులయెడలను వివిధకాలములలో ప్రీతిదాయకంబుగ వ్యవహరించెనని సూచించుచున్నాము. కాని ఘ్రాణనయనేంద్రియములు నిశితపటిమతో బనిసేయుచున్నను మన మనఃస్థితినిబట్టియు, అవస్థనుబట్టియు వేర్వేఱుగ సమయములందీ పువ్వు వేర్వేఱుతెఱంగుల బులకరింపజేయుటచే గాక కొన్నిసమయములందు గల్గించిన ప్రీతిని మనోరంజనమును మరియొకసారి గల్గింపదు. "రమ్యాణి వీక్ష్యమధురాంశ్చ నిశమ్య శబ్దాన్ పర్యుత్సుకో భవతియత్ సుఖితోఽపి జన్తుః తచ్చేతసా స్మరతి నూనమబోధపూర్వం భావస్థిరాణి జననాంతరసౌహృదాని ॥" ఐహిక కారణములచేత సమర్థింపజాలని

ప్రాయశః ప్రాకృతవాసనా ఫలితములైన సంసర్గములచేత రమ్యావస్తువులు, శ్రావ్యస్వరములు, కొన్నిసమయములందు మన ప్రీతికి బదులు మానసవైకల్యమును గలిగించుచుండును. అందుచే ప్రీతిసంజనన సామర్థ్యము గులాబీపువ్వుయొక్క గుణముకాదు. దానిని చూచువారి మనస్థితి నాశ్రయించి యున్నది. కాని ప్రేక్షకుల మనస్థితి యెంత యభిముఖముగ నున్నను, పుచ్చొత్తపువ్వు గులాబీపువ్వువలె రసికజనానందసంధాయకంబుగ నంగీకరింపజాలము. అందుచేత రమణీయత గులాబీపువ్వుయొక్క నిత్యధర్మము కాకున్నను సౌందర్యరసాస్వాదనాభిముఖులగు జనులకు రసయోగమును గలిగించు సామర్థ్యమెద్దియో గులాబీపువ్వు నందున్నదనియే చెప్పవలసివచ్చును. ఈగుణము "ఈస్థెటిక్కు వాల్యూ" రమ్యసత్వము అనబడుచున్నది ఇది రసచింతాపరులగు వారి మానసస్థితుల ననుసరించి సమయానుకూలమగు రసానుభవముల నుదయింపజేయుచున్నను వస్తుసౌందర్యమును గ్రహింపుటకు సిద్ధముగనున్న వారికందరికి ఒకేవిధముగ దోచుచున్నది గాన గులాబిపువ్వుయొక్క సౌందర్యము ఆపువ్వునందే యున్నదని చెప్పవచ్చును. అనగా సౌందర్యము విషయాశ్రితము కాని విషయము ననుభవించెడి యధికారిని యాశ్రయింపదు రసవిచారణవలన లౌకిక ప్రయోజనములు సాధింపబడనందునను వివిధరసికుల రసానుభవముల నేకరించి పోల్చిజూచెడి యవకాశములు కుదరనందునను సౌందర్యనిర్ణయమందు విచక్షణుల స్వాభిమానములు జేరుచుండినందునను, ప్రకృత్యాదిశాస్త్ర సారాంశములను, మాత్ర

ములను, రమ్యవస్తువుల స్వభావ నిర్ణయమును నుపయోగించు ప్రయత్నములు ఫలోన్ముఖము నొందకుండఁ జేసెను, రస రహస్యము లిటీవలి వరకు లోతుగ విమర్శింపబడలేదు. పర తత్వముయొక్క (సర్వోత్కృష్టత యొక్క) ఐడియల్ — వ్యక్తస్వరూపములలో సౌందర్య మొకటియని జర్మనుతత్వజ్ఞు లూహించిరి. "రసోవైసః" లౌకికార్థమున యిష్టమైన మంచివిషయములను గుణవంతములు, యదార్థములు, సప్రయోజనములు మున్నగు భావములతో పరిగణించు చున్నాము. ఈ భావములకును వస్తుసౌందర్యమునకును గల సంబంధమును జర్మనుతత్వజ్ఞు లారయజూచిరి

ఈస్థెటిక్స్ ప్రముఖకళల మెప్పరిమశాస్త్రము కాదు. దీని నభ్యసించినందున కవులకు చిత్రకారులకు లేని తెలివి పుట్టబోదు. విమర్శకులకు స్వాభావికముగ నేర్పడిన రస సౌందర్యవిచక్షణాసామర్థ్య మేర్పడదు. వైచక్షణ్యము. కావ్య కలనా సామర్థ్యము, సమాజశక్తులేకాక రసరహస్య పరిశోధ నంబున నలవడునవి కావు. ఈస్థెటిక్స్ మనకు యిష్టములు గను, గుణవంతములుగను, ప్రయోజనకారులుగను, యదార్థ విభూషితంబులుగను దోచెడి వస్తువులలో నొకజాతి వస్తువుల స్వభావమును నిర్ణయింప యత్నించుమాత్రమై పూతమగు లకును నిగ్గుదేలిన సిద్ధాంతములకును గల భేదమే స్పష్ట ములో దోడగుచుండును.

## రస సమస్యలు

ఇంద్రియగ్రాహ్యమగు విషయములకు సహజముగ రూపము, వర్ణము, మున్నగు కొన్నిగుణములున్నవి. సౌంద

ర్యముకూడ విషయలక్షణములలో నొకటియా? ప్రతివస్తువును దాని బాహ్యలక్షణముల దెలిపెడి కొన్నివిశేషములచే నిరూపించగలము. కాని సౌందర్యమిట్టి బాహ్యలక్షణసంబద్ధమయిన గుణముకాదు. కొందరు విషయమును ఆద్యంతముగ సంపూర్ణముగ జూచినపుడే సౌందర్యసూచన లగుపడునని చెప్పుచున్నారు. మరికొందరు సౌందర్యము విషయము నేర్పరచు ప్రత్యంగమునందును, వివిధాంగముల సంధాన సౌకర్యమందును కూడ గోచరించునని నుడువుచున్నారు. ఫార్మలిస్టులు అనబడువారు సౌందర్యము రూపమందు నివసించుననియు; ఐడియలిస్టు లనువారు సౌందర్యము వస్తుతత్వమందుండుననియు, ఎక్స్ప్రెషనిస్టు లనువారు జీవకళయందు సౌందర్యమున్నదనియు నభిప్రాయపడు చున్నారు. అనగా ఫార్మలిస్టులు (రూపాభిమానులు) ప్రకృతియొక్క బాహ్యాంగములందును, అన్నమయకోశమందును, సౌందర్య మనుభవించుచున్నారు. ఎక్స్ప్రెషనిస్టులు (అభివ్యక్త్యాభిమానులు) రూపమును జీవమయముగ నొనర్చిబహుభంగుల జలింపజేసెడి ప్రాణమయకోశమును సౌందర్యనిలయముగ నెంచుచున్నారు. ఆత్మాభిమానులైన ఐడియలిస్టులు విజ్ఞానకోశప్రచారమున సౌందర్యసంస్ఫురణ మేర్పడుచున్నదని భావించుచున్నారు. కాని యన్నమయ, ప్రాణమయ, (మనోమయ కోశము కూడ) విజ్ఞానమయ ప్రపంచములో నెద్దాని యాధిక్యతవలన సౌందర్య మేర్పడుచున్నదియు సునిశ్చయముగ జెప్పగలిగిన [illegible]రగుపడదు. రమ్యవిషయము లన్నిటిలో మూడుగుణములు మాత్ర మగుపడుచున్నవి (1) రూపసౌందర్యము

(2) ప్రేక్షకుల యింద్రియములను పులకరించెడి విషయాత్మక సౌందర్యము (సెన్సుయస్ బ్యూటీ) (3) భావార్థములవలనను, జీవసంచలనము వలనను స్ఫురించెడి సౌందర్యము. ఈమూటిని ఒక్కమాత్రమున ప్రతిపాదించనేరము. ఇవిమూడును చేరి వస్తువుల ఉత్కృష్టతను సర్వాంగపరిణతిని యేర్పరచుచున్నవి. ఉద్దిష్టభావమును సంపూర్ణముగ ప్రకాశింపజేయునట్టియు, సంకల్పితార్థమును విధికృత్యమును నిర్విఘ్నముగ నెరవేర్ప సమర్థమైనట్టియు, అంగవికాసము నేవస్తువులందగుపడునో అవియే నుత్కృష్టమైనవిగ నెంచబడుచున్నవి. అనగా అంతరార్థమునకును బాహ్యరూపమునకును సామంజస్యమేర్పడినపట్ల, బాహ్యాంశములు ప్రయోజనకారులై యుపచరించుపట్ల నౌత్కృష్ట్యము, సౌందర్యము సిద్ధించబడినట్లూహింపబడుచున్నవి. సౌకుమార్యము, లావణ్యము, గభీరత, హాస్యప్రకృతి, మున్నగు ననేకగుణములు వేర్వేరు తెరవుల రససౌందర్యసూచన లందించుచున్నవి. వీని ప్రత్యేకస్వభావముల ననుభవించుచున్నాము. కాని వస్తువులందలి యేగుణములచే నివి యనుభూతములగుచున్నవో నిశ్చయముగ జెప్పజాలము. సౌందర్యము వస్తువునందెంతమాత్రము లేదనియు, విషయమును జింతించు మానసమం దున్నదనియు హ్యూమతత్వజ్ఞు డభిప్రాయపడుచున్నాడు. ప్రేక్షకమానసము నాకర్షించి, రససౌందర్యపర్యాలోచనమందు నియమించి రసానందమును, ప్రీతిని, యనుభవింప జేయగల వస్తుగుణములకు సౌందర్యలక్షణములను (ఈస్థటిక్ క్వాలిటీస్) పేరొప్పుచున్నది. సౌందర్యలక్షణములు కొద్దిగనో విస్తారము

గనో యొప్పియున్న విషయములు రసగణ్యత (వాల్యూ) గా విగ దలపబడును. సౌందర్యముయొక్క నిత్యఖండ స్వరూపమును మనమనుభవింపనేరము. అనగా సౌందర్యలక్షణముల సమష్టిస్వరూపమును, యోగదేశ ప్రభావపూర్ణతను నరులు జూడనేరరు. మన మందమైనపని మన్నించు విషయములతో కొన్ని సౌందర్యగుణములు మాత్రమే వ్యక్తమగుచుండును. ఇందుచేత వస్తుసౌందర్యమును అనుషంగిక పరీక్షచే మాత్రమే తెలిసికొనగలుగుచున్నాము. రసానుభవమందు బాల్గొనెడి మానసవ్యాపారములను శాస్త్రీయ విమర్శకపద్ధతులమీద వేర్పరచజాలకున్నాము. రమ్యవస్తువులు యింద్రియములను దాకి వానిమూలమున మానసమును జేరు సందర్భమున మానసకోశములో నొకవిధమగు ప్రీతి సంజనక నినాదప్రకంపన (ప్లెజర్ టోన్స్) మేర్పడుననియు, నిదియే రసానుభవమునకు హేతువనియు కొందరు చెప్పుచున్నారు. కర్ణకఠోరమైన శబ్దము వీనులదాకినపుడు మానసమాశబ్దమును ధారణసేసినను దానివలన ప్రీతికరమగు ప్రకంపన ముదయించదు. శ్రావ్యగీతముల నాకర్షించనపు డిట్టి ప్రకంపన మేర్పడునని యర్థము. ఇటులనే కొన్నిరంగులను కొన్నివిధములగు రూపరేఖావిన్యాసమును వీక్షించినపుడు ప్రీతిదాయక ప్రకంపనములు వస్తుస్వరూప పరిజ్ఞానముతో బాటు మానసమును జేరుచుండును. మరికొందరి యభిప్రాయములో రమ్యవిషయములు మానసమునకు భారమును కలిగించకుండ, నొప్పికలిగించకుండ, గందరగోళము వొడమకుండ సుకరముగ, తమపై బుద్ధిని యవధానపరచుకొను

సామర్థ్యము గలిగియున్నవి. ప్రకృత్యోపయోగము, స్వార్థ ప్రయోజనము మున్నగు లౌకిక కారణముల నాశ్రయింపక నిర్హేతుకముగా నొక వస్తువును జూచి దానిపై చిత్తమును నిలిపి దాని సౌందర్యమున కచ్చెరువొందుచు రసానంద మనుభవించెడి మానసస్థితి యింకను లోతుగ, విడివిగ బరిశోధింపవలసియున్నది. విషయావలోకనమున నితరప్రవృత్తులవదలి సంకల్ప శూన్యమై స్వకీయవ్యక్త్యహంకారముల బోనాడి సంతోషముగ విషయముయొక్క సమ్మోహనప్రభావమునకు లోబడి పరవశమొంది దానిని జింతించు మానసస్థితులుకూడ విచారింపవలసి యున్నవి.

రమ్యవిషయముల నవలోకించు మానసవ్యాపారములకును యితర విషయముల జింతించువానికిని భేదమేమి? కావ్యాది లలితకళల యంతరార్థమును గ్రహించినపుడొక విధమగు సంతోష మేర్పడును. ప్రకృతిలోని వివిధాంశముల సామాన్యధర్మము లెరింగి విషయవిభజన మొనర్చెడి శాస్త్రజ్ఞులు తమ వర్గీకరణవ్యాపారమందొక విధమగు సంతోష మనుభవింతురు. ఇవిరెండును అవగాహన, అవబోధన ధారణాది మానసవ్యాపారములకతన నేర్పడుచున్నవి. రసానంద మనుభవించుటలో నీప్రవృత్తులు తోడగుచున్నవా? రసానుభవము సాంఘికధర్మమా? అనగా లలితకళలు పదిమందికూడి యొప్పిదముగాజూచి యొకరితోనొకరు చెప్పుకొనుచు అనుభవింపవలసిన వస్తువులా? "నిర్జనారణ్య ప్రదేశములో నేకాంతనివాసమొనర్చెడి స్త్రీ పురుషులు తమ

దేహములను, గృహములను, అలంకరించుకొనరు. మనము రమ్యవస్తువుల జూచినపుడెల్ల మనమిత్రుల దలచుకొందుము. భోగార్హములను మనుష్యుడొంటిమై జవిజూచుచు, నొకరిద్దరు ప్రియమిత్రులతో గూడి యనుభవించుచు వానియడల ననూయాహంకారములతో బ్రవర్తించుచుండును. రమ్య విషయములవల్ల నిట్టి స్వార్థపరత్వమును చూపడు. అందుచే రసానుభవము సాంఘికధర్మము. రమ్యవస్తువులు మానవ సంఘములోని భిన్నవ్యక్తులకు సుహృదయము, సానుభూతి, మున్నగు సద్గుణముల నలవరచును" అని కాంటుతత్త్వజ్ఞు డభిప్రాయపడుచున్నాడు.

రససౌందర్యముల ననుభవించుటకు నేత్రశ్రవణేంద్రియము లాధారమగుచున్నవి. ఇవి దూరమునుండి విషయమును గ్రహింపగలవు. ముక్కు, నాలుక, చర్మము దగ్గర నున్న వస్తువుల మంచిచెడ్డలనే గ్రహింపగలవు. త్వగింద్రియమునకు వస్తుస్పర్శ యావశ్యకము. మన దేహమును దాకెడి వస్తువులు అపాయకరములగునో కాదో చర్మము విచారించుచుండును. కాని యీయింద్రియము ఆసంగతి తెలిసికొనునప్పటికి వస్తువ సన్నిహితమై యుండును. ప్రమాద కరమైనయెడల నీయనుభవ మయిష్టముగ నుండును. ముక్కు, నోరు కేవల శారీరక వాంఛలను దీర్చు భోజ్యపదార్థముల జింతించుచుండును. వీనికిని వస్తుసాన్నిధ్య మవసరము. యీ మూటిని జేరెడి విషయములలో కొన్ని ప్రమాదజనకములు, అనిష్టములుగ నుండును. అందుచే లెస్సగ పరీక్షించిగాని

వస్తువునీ మూసు యింద్రియముల చెంత జేరనీయము. చక్షు శ్శ్రోత్రేంద్రియములు దూరమునుండి విషయమును గ్రహించ గలవు. గాన నెట్టి భయములేకుండ నగ్నిపర్వతముల భీకర విస్ఫోటన, విలయ సౌందర్యమవలోకించి, భీకరజలపాతనిర్ఘోష మాకర్ణించి, సంతోషింపగలుగుచున్నాము. కళ్లకు, చెవులకు, గోచరించెడి వస్తువులు భీతిజనకములు కావు శాంతచిత్తుల మై మాని స్వభావమున అనుభవింపగలము. నేత్రేంద్రి యమును విషయచ్ఛాయలే జేరగలవుగాని విషయములు తాకనేరవు. అందుచేత, పంచజ్ఞానేంద్రియములలో కన్ను, చెవి, మాత్రమే దూరముననుండి నిస్సంగముగ వస్తువును బరిశీలించగలవు. నిస్సంగావలోకనాత్మకమగు రసమాధి కిని, రసానుభవమునకును, సౌందర్యపర్యాలోచనమునకును, చక్షుశ్శ్రోత్రేంద్రియములాధారమగుచున్నవి. ఇంతియేగాక వీని సహాయమున నెందరైనను ఒకేపర్యాయము దృశ్యశ్రా వ్య విషయముల నవలోకింపగలరు. అందుచే నయనశ్రవ ణేంద్రియములు రసానుభవరూపమగు పరమోత్తమ విష యానుభూతికి సాధనములగుటయేగాక సంఘీభావమున మాన వులందరును నిర్విరోధముగ ననుభవింపగల విషయానుభవ మునకుకూడ కారణములగుచున్నవి. కారణ సాధనము లొక్కటియగుటచే రసానుభవము సాంఘికధర్మమనియు సర్వ మానవులకు సామాన్యమనియు దేలుచున్నది. సంఘీభావ మునకుకూడ నిస్సంగ సౌందర్యాభినందన మాధారమగు చున్నది. కవులయొక్క కావ్యసౌందర్యమును, మతబోధ

కుల దయాసత్య శౌచాదిసద్గుణములును రాజ్యతంత్రజ్ఞుల యుదారలోకానుగ్రహసంకల్పములను, వీరి భావసాంద్రతను గుణసమృద్ధిని చింతించి వారియందొక విధమగు నిస్సంగ ప్రయోజనవిహీనగౌరవ మేర్పరచుకొని వారినిమహావీరులుగ మానవనేతలుగ నెంచుకొని భక్తివిశ్వాసపూరితులై మానవులు సంఘీభావ మొందుచున్నారు. మానవులు, కొన్ని సాంప్రదాయములు, మతములు, గుణములు, రుచులు మున్నగు సామాన్యవిశ్వాసనిలయముల కతననేవానినిప్రతిపాదించుధీయుతులప్రతిభావిశేషముననే కూడరికట్టి సంఘము లగుచున్నారు. అనగా సంఘీభావమునకు నిస్సంగరసానుభవము ప్రధానహేతువగుచున్నది.

జీవయాత్రను గడుపుకొనుటకు మన మవలంబించెడి వ్యాపారములన్నియు నొకవిధమగుపరిశ్రమను, వత్తిడిని మనస్సునకు గల్గించుచుండును. మనశక్తులన్నియు సంకల్పనియమితములైనుద్దిష్టఫలసాధనాభిముఖులై వర్తించుచుండును. అందుచే నిత్యవ్యాపారములందు పరిశ్రమ యను భూతమగుచుండును. విహారవినోదములు రమ్యసందర్భవిలోకనము నిత్యవ్యాపారములవలన గలుగు నాయాసమును దీర్చి కొంత విశ్రాంతిని, వంతసమును జేకూర్చి మానసశరీరాంగములను పోషించి బలపరచును. ఇవి రెండును విభావనసంజనితములై, చాపల్యలక్షితంబులై, యథేచ్ఛావలంబితములై, నిగ్రహరహితములై సుకరములై, ప్రీతిదాయకములైయున్నవి. విహారమునకును, రసానుభవమునకును యివి సామాన్యలక్షణములు. కాని విహా

రములో శరీరాంగములు మిక్కిలి కదలుచుండును. మాన
సము మిక్కిలి త్వరితగతిలో వ్యవహరించుచుండును. రసాను
భవమున మానసేంద్రియముల నిశ్చలసమాధి యగుపడును.
వ్యక్తిత్వమంకురించును. ఆటలలో కొంత వైరుధ్యము, స్పర్థ,
పోరాటము, పెనుగులాట మున్నగు స్వార్థసంకల్పము లేర్పడు
చుండును. రసపిపాసి కట్టి నీచసంకల్పము లావేశింపవు.
అందుచే రసావస్థ యాటలకన్న పవిత్రమై, యుదారమై,
నిస్వార్థమై, ఆశాతిశయహీనమై యున్నది. మరియు
రసయోగ మనుభవింపగల వస్తుసముచ్చయ మపారము.
దీని యుద్దేశ్యములు, నియమములు, సాధనక్రమములు, ఆటల
కన్న గొప్పవి.

రససౌందర్య రహస్యముల నెరుంగుటకు (1) లోక
మాన్యమైన రమ్య విషయములను అందలి రమణీయాంశము
లను జక్కగ పరిశీలించవలెను. ప్రకృతిలోని రసవత్సౌంద
ర్యములను, రమ్య దృశ్యములను, ప్రధాన మాతృకలుగ
గారవించి పరీక్షింపవలెను. ప్రసిద్ధ శిల్పాదులను జూడ
వలెను. విఖ్యాత రసజ్ఞుల రసానుభవముల దెలిపెడి విమ
ర్శక రాజముల జదువవలెను. రసానుభవము కళోత్పత్తికి
పూర్వ మేర్పడుటయే గాక కారణము కూడ నగుచున్నది.
మానవవిజ్ఞాన మభివృద్ధి యైనకొలది మానవ స్వరూపము
నందేగాక చేతనాచేతనమగు సర్వ ప్రపంచమందును సౌంద
ర్య మవలోకించి యానందించెడి ప్రవృత్తి వికసించెను.
మరియు, కావ్యశిల్పాదులు రసపిపాసకు కొంత ప్రసిద్ధ సా

మాగ్గి నేర్పరచి నరసతను, రుచులను పెంపొంద జేసినవి. ప్రకృతి శాస్త్రజ్ఞులు జనసామాన్య మవలోకింపజాలని విషయ ముల యంతరార్థమును, సామాన్య ధర్మములను గుర్తించి, విశ్వ సామాన్యమగు ధర్మముల నివేదించునట్లే కవులు, శిల్ప కులు, జనసామాన్యము అనుభవించెడి యవస్థలలోని నిగ్గును సౌందర్య తత్త్వమును, రసగాసిని విడదీసి వెలిగింపజేతురు. అందుచే కవి శిల్పకులు రససౌందర్య సందర్భములలో శాస్త్ర జ్ఞులు విషయ ప్రపంచములో జేయుపనే జేయుచుందురు. జ్యోతిషశాస్త్ర మెరుగకుండ నుల్కాపతన మవలోకింపగలము. చంద్రకళావిపర్యయ మనుభవింపగలము. అటులనే, ప్రసిద్ధ కళాస్వరూపముల నెరుంగకయే, రసతత్త్వ విచారణ మొనర్ప కయే, ప్రకృతిలోని రమ్యవస్తువులజూచి యానందింపగలము. రసానందమునకు, సౌందర్య విషయానుభవమునకు, రసరహ స్య పరిజ్ఞాన మవసరము లేదు. ప్రకృతి నిరంతరము మారు చుండును. ఎప్పటి కప్పుడు నవోజ్జ్వల రమ్య రూపములు దాల్చుచుండును. చిత్రశిల్పములు యీ అవస్థా పరంపరలో నొకదానినే నిరూపింప గలవుగాని ప్రకృతియొనంగెడి యనంత సౌందర్య స్ఫురణ ననుకరింపజాలవు. అందుచే రసాను భవమునకు ప్రకృతి యూట నెలవగునుగాని, కళాస్వరూప ములు రమ్యములయ్యు నంత విశాలావకాశముల నొసంగ నేరవు. రసికుడు కవి ప్రకృతి నవలోకించియే తన సౌందర్య లక్షణముల నేర్పరచుకొనును. ఇంద్రియ వికాసము బుద్ధి సామర్థ్యము విప్పారిన పలువురి మతములో రసవత్సౌందర్య

ములుగ నెంచబడు విషయములను జక్కగ నిరూపించునవే సత్కళలుగ నెంచబడుచున్నవి. కళాస్వరూపముల విలువ రసజ్ఞుల రసానుభవముతో, సౌందర్య లక్షణములతో, నివి యేకీభవించి సాదృశ్య మొందినంతలో నున్నది.

ప్రసిద్ధ చిత్రకారుల చిత్రములలో నగుపడెడి వర్ణ విక్షేప పద్ధతులజూచి వర్ణ సామంజస్యము తెలుసుకొనవచ్చును. కాని పెక్కుమంది చిత్రకారు లనేకవిధములగు రంగులను వాడి మిశ్రమములను ప్రయోగించిరనుట యీ వర్ణముల ప్రాశస్త్యమును, రంగుల యొప్పిదమును ధృవపరచదు. ఏలనన నొకడు మార్గదర్శియై కళాసిద్ధి నొందియుండ పెక్కు లాతని చిత్రముల ననుకరించి రచింతురు. చిత్రకారులు, కవులు, సామాన్యముగ పూర్వసూరుల రచన లనుకరింతురే కాని, యందలి మర్యాదల ననుగతికముగ నవలంబింతురే కాని ప్రకృతిని కన్నార జూచి యందలి విశేషముల జిత్రింప బూనరు. కళాశిక్ష సామాన్యముగ ప్రసిద్ధ కళాస్వరూపముల లక్ష్యమున నగుపడుచున్నది. నిజముగ ప్రకృతియే కళోపాసకులు పరిశీలింపవలసిన రమ్యమాతృక. పూర్వకవి ప్రయోగములు, శిల్పాచారములు మాత్రమే కాక, దేశకాల పరిస్థితులుకూడ కళాస్వరూప నిర్ణయ మొనర్చుచుండును. అనగా ప్రకృతి, పూర్వాచారము, కవిప్రతిభ, సమకాలిక పరిస్థితులు, పోషక సమాజము, మత నైతికోద్యమములు, ప్రస్తుతప్రయోజనము మున్నగు నంశము లెన్నియో చేరి కళా స్వరూపమును, స్వభావమును నిర్ణయించును. అందుచే కేవల

కళాస్వరూప పరిశీలనమువలన కవి యొక్క రసానుభవమును, ప్రకృతిలోని రమ్య సందర్భములను నిశ్చయింప జాలము. మరియు నాయా దేశములలో నొక్కొక్క కాలమందు ప్రజలభిమానించుచుండిన భావములు ప్రాచీన శిల్పకుల కల్పనలందు సాంకేతికముగ జూపబడి యుండును. ఇవి కాలక్రమమున ఆ జాతియొక్క కళా సంప్రదాయములుగ గౌరవమంది తరువాతి కవులచే కళాలక్షణములుగ నంగీకరింప బడుచుండును. (పరిషియా దేశపు చిత్రములందు ఆనాటి మతోద్దేశ్యముల నుద్దీపించుకొరకు జేర్పబడిన పిల్లి ద్రాక్షాసవ పాత్రము, యిన్నగు సాంకేతిక లక్షణములు పరిషియా చిత్ర లక్షణములుగ నంగీకరింపబడి యిప్పటి చిత్రములలోకూడ ననుకరింపబడుచున్నవి. హిందూ బౌద్ధ శిల్పమందు కలశము, కుంభము, తామర మొగ్గ, బొడ్డు, హంస, వ్యాలి, మున్నగు స్వరూపము లిట్లునే సంప్రదాయార్థమున నేటికిని నిలచియున్నవి. కలశము, సోమ రసమును సూచించుచు సౌధా ధారమగు స్తంభమూలమున నుండి 'సర్వం యజ్ఞే ప్రతిష్ఠితం' అను ప్రాచీనార్య మతాభిప్రాయమును ప్రకటించు చుండెను. యజ్ఞయాగాదులందు ప్రజలకు విశ్వాసముండిన ప్రాచీనకాలములో కలశము సార్థకముగ నుండెను. ఇప్పు డట్టిభావములు అస్తమించినను మన శిల్పమందు సాంప్రదాయ ప్రభావమున కలశపద్మాదులు నిలచియున్నవి.)

ప్రాచీన జాతులలో మంత్ర తంత్ర యంత్రములచే దేవతల రావించి యుపాసించెడి యాచారము యుండెను.

ఇందుకొరకేర్పడిన ముగ్గులు సామాన్యముగ రూపరేఖా సామంజస్య (Symmetry) మొప్పుచుండెను. ఇట్టి వానిని సాదరముగ చూచు యలవాటుచొప్పున మనుష్యునకు రూప సామంజస్యమం దభిమానమేర్పడి దానినొక సౌందర్య లక్షణముగ బరిగణించెడి రుచి విశేషమొదవి యుండవచ్చును.

చారిత్ర వాఙ్మయ మేర్పడని కాలములలో కొన్నిటియందు శిల్పకావ్యాదు లశేషముగ బెంపొంది యున్నవి. శిలాగతమగు శిల్పములు నిలచి యున్నవేకాని వాని ప్రత్యేక లక్షణముల నేర్పరిచిన సమకాలిక చరిత్రాంశములు దొరకకున్నవి. అందుచే హిందూ దేశము మున్నగు ప్రాచీన సభ్యతల శిల్ప వైఖరులందు సమకాలిక సంప్రదాయము లేవరకగుపడునో శిల్పముల సాంకేతికార్థ మెద్దియో విశదముగ చెప్పజాలము. మరియు, నవీన సంస్కార పూరితంబగు మన చిత్తములకు అందలి సౌందర్యము సులభముగ గోచరించును. మన యాధునిక నిత్యానుభవములో జేసిన విషయములను చిత్రించు ప్రతిమల వలననే రసరహస్యముల నిర్దుష్టముగ రూఢిగ నరయ గలము.

మిగిలిన మానవప్రయత్నము లన్నిటివలెనే కళలుకూడ గాలక్రమంబున వికసించి మొనగొంది పరిణతాభివృద్ధి నొందుచున్నవనుటకు సందియము లేదు. తొల్లిటి రచనలందు తలజూపి క్రమముగ బలమొంది పాదుగొని యిప్పటి ప్రసిద్ధశిల్పములలో కూడ వెలుగొందు లక్షణములే సౌందర్యపటిమ నొప్పారు

నవిగ నెంచవచ్చును. ఉత్తమశక్తివంతములైనవి, వివిధ సందర్భముల కనుకూలములైనవి, మాత్రమే కాలశిక్షలో నిలువగలవు. జంతుపరిణామ మందును, సాంఘికపరిణామ మందును, యే లక్షణములు సుస్థిరగౌరవమునకు హేతువులగుచున్నవో అవియే సౌందర్యమందునకూడ గానవచ్చును. కావున ఒకదేశపు వివిధకాలముల ప్రసిద్ధశిల్పములందు గోచరించెడి యువస్థలు, రసములు, రూపరేఖావిన్యాసములు, ఆదేశపు జాతీయ కళాలక్షణములుగ నంగీకరింపవచ్చును. ఇటులనే, శిల్పప్రపంచ సర్వస్వమందు గోచరించెడి సామాన్యస్వభావములను రససౌందర్య లక్షణంబులుగ నంగీకరింపవచ్చును.

ప్రాచీన జాతులయొక్కయు, ప్రస్తుత మనాగరికదశలో నున్న జాతులయొక్కయు. కళాసంప్రదాయములను, అభిరుచులను, కళాశిక్షనొందని పసిపిల్లల రుచులను, ప్రాకృతజనాభిమానములను, తెలిసికొనుటవలన కళల నిత్యస్వభావ మొకటి కనబడగలదు. ఏలనన వీరియందు విద్వత్సంస్కార మాలిన్యముండదు. వీరి భావములు ఇంద్రియానుభవ ప్రేరితములై నిర్మలమగు రసగ్రహణశక్తి నొసగుచుండును. ఏవిధావస్థావిభేదమున మానవప్రవృత్తి లేనిది మారుచుండునో వాని నిసరుడేగతి ప్రకటించుచుండునో తెలిసికొనవలెను; రసవిచారణలో ఇంద్రియము లెంతవరకు దోడ్పడునో, కళాస్వరూపము ఎంతవర కుపచరించునో విభావనమెట్టి రససౌందర్యమునకూర్చునో విచారింపవలసియున్నది.

శారీరశాస్త్రపరిశోధనములు మానస శాస్త్రనిరూపణ కెక్కుడు సహాకారము లగుచున్నవి. వీనిని మానస శాస్త్రాధ్యాయమునందు వివరించెదము. విభావన చాలవరకు ఉత్ప్రేక్షోపమానసాదృశ్యములను, అనుభూతవిషయములకు యితర విషయములతోఁగల సంబంధమును, స్మరించి ప్రకటించుచుండును. 'రమణీ! నీమోము తెల్లగ, గుండ్రముగ నందముగ నున్నది. నీకన్నులు నల్లగనున్నవి!', అను స్వభావోక్తి యందు విభావన ప్రభావముగుపడదు, 'కాంతే తవ ముఖాంభోజే దృష్టమిందీవరద్వయం'— 'రమణీ! నీముఖపద్మమందు రెండు నల్లకలువలు ప్రకటించుచున్నవి' అనుటలో ముఖము, కళ్లు, పద్మము, కలువలు, వీని సామాన్యలక్షణములు, విరోధములు, ఒక్కమారు కవిమానసంబున సాదృశ్యసంబద్ధములై వెలసి సూచింపబడినవి. విభావన చాలవరకు వివిధానుభవముల నేకదేశమున కూర్చి కల్పనచాతుర్య మేర్పరచుచున్నది. అనగా విడివిడిగ జేయదగిన స్వరూపస్వభావాభివర్ణనమున కేకదేశ చమత్కార మాపాదించుటలో విభావన ముపయోగించుచున్నది. ఇందువలన కావ్యమునకు చమత్కార రామణీయకత మొదవుచున్నది. వస్తువుల సాహచర్యమును (అసోసియేషను) వస్తుహేతుఫలసాదృశ్యమును ఆధారపరచుకొనును. కొన్నిసమయములలో ప్రకృతివిషయముల కలౌకిక సత్యార్థములను, నిగూఢ తత్త్వార్థములనుకూడ ఆపాదించుచుండును. నిర్జీవమైన, నీరసమైన, నిరర్థకమైన సందర్భములకు రసవజ్జీవ చాంచల్య సౌందర్య మమర్చి భావాలంకార గౌరవ మాపాదించి వన్నెపెట్టును.

నవిగ నెంచవచ్చును. ఉత్తమశక్తివంతములైనవి, వివిధ సందర్భముల కనుకూలమైనవి, మాత్రమే కాలశిక్షలో నిలువగలవు. జంతుపరిణామ మందును, సాంఘికపరిణామ మందును, యేలక్షణములు సుస్థిరగౌరవమునకు హేతువలగుచున్నవో అవియే సౌందర్యమందునకూడ గానవచ్చును. కావున ఒకదేశపు వివిధకాలముల ప్రసిద్ధశిల్పములందు గోచరించెడి యుపస్థలు, రసములు, రూపరేఖావిన్యాసములు, ఆదేశపు జాతీయ కళాలక్షణములుగ నంగీకరింపవచ్చును. ఇటులనే, శిల్పప్రపంచ సర్వస్వమందు గోచరించెడి సామాన్యస్వభావములను రససౌందర్య లక్షణంబులుగ నంగీకరింపవచ్చును.

ప్రాచీన జాతులయొక్కయు, ప్రస్తుత మనాగరికదశలో నున్న జాతులయొక్కయు, కళాసంప్రదాయములను, అభిరుచులను, కళాశిక్షనొందని పసిపిల్లల రుచులను, ప్రాకృతజనాభిమానములను, తెలిసికొనుటవలన కళల నిత్యస్వభావ మెరుకపడగలదు. ఏలనన వీరియందు విద్వత్సంస్కార మాలిన్యముండదు. వీరి భావములు ఇందిరియానుభవ ప్రేరితములై నిర్మలమగు రసగ్రిహణశక్తి నొసగుచుండును. వివిధావస్థా విభేదమున మానవప్రవృత్తు లేరీతి మారుచుండునో నానావిని నరుడేగతి ప్రకటించుచుండునో తెలిసికొనవలెను. రసవిచారణలో ఇందిరియము లెంతవరకు దోడ్పడునో, కళాస్వరూపము యెంతవర కుపచరించునో విభావనమెట్టి రససౌందర్యమొనగూర్చునో విచారింపవలసియున్నది.

శారీరశాస్త్రపరిశోధనములు మానస శాస్త్రాంశనిరూపణ కెక్కుడు సహకారము లగుచున్నవి. వీనిని మానస శాస్త్రాధ్యాయమునందు వివరించెదము. విభావన చాలవరకు పూర్వోక్తోపమానసాదృశ్యములను, అనుభూతవిషయములకు నితర విషయములతోఁగల సంబంధమును, స్మరించి ప్రకటించుచుండును. 'రమణీ! నీమోము తెల్లగ, గుండ్రముగ నందముగ నున్నది. నీకన్నులు నల్లగనున్నవి!', అను స్వభావోక్తి యందు విభావన ప్రభావముగుపడదు, 'కాంతే తవ ముఖాంభోజే దృష్టమిందీవరద్వయం — 'రమణీ! నీముఖపద్మమందు రెండు నల్లకలువలు ప్రకటించుచున్నవి' అనుటలో ముఖము, కళ్లు, పద్మము, కలువలు, వీని సామాన్యలక్షణములు, విరోధములు, ఒక్కసారు కవిమానసంబున సాదృశ్యసంబద్ధములై వెలసి రచింపబడినవి. విభావన చాలవరకు వివిధానుభవముల నేకదేశమున జేర్చి కల్పనచాతుర్య మేర్పరచుచున్నది. అనగా విడివిడిగ జేయదగిన స్వరూపస్వభావాభివర్ణనమున కేకదేశ చమత్కార మాపాదించుటలో విభావన మనసదూగించుచున్నది. ఇందువలన కావ్యమునకు చమత్కార రామణీయకత మొదవుచున్నది. వస్తువుల సాహచర్యమును (అసోసియేషను) వస్తుహేతుఫలసాదృశ్యమును ఆధారపరచుకొనును. కొన్నిసమయములలో ప్రకృతివిషయముల కలౌకిక సత్వార్థములను, నిగూఢ తత్త్వార్థములనుకూడ ఆపాదించుచుండును. నిర్జీవమైన, నీరసమైన, నిరర్థకమైన సందర్భములకు రసవజ్జీవ చాంచల్య సౌందర్య మమర్చి భావాలంకార గౌరవ మాపాదించి వన్నెపెట్టును.

'కవిః ప్రమత్తః కుసుమేషువంచితః త్రయోఽప్య మీ కల్పనయైవనిర్మితాః । తేషాంద్వితీయస్య హియాంతి దృశ్వ థం పిశాచలోకాదతిరిక్తకౌణపాః ॥

'రాగేణావిద్ధచేతాః ప్రతిహతధిషణాశక్తి రున్మత్తతుల్యః । కామీ మోహానువేశాత్ రతిమివతనుతే శక్యణోద్భూతకాంతాం... అతిచతురకవేర్దృష్టిరత్యుజ్జ్వలోర్వీ ।

ప్రియవ్యోమ్నాంతరాళంపునరపి సహసావిందతేధ్యానముర్వ్యాః ॥

'అత ఏవవిభావయంతి తే యదసంభావ్యమశేషతో భువి'

ఇట్టి యలౌకికార్థసంపాదనము రసయోగమునకు ప్రధాననియమముగ నెంచబడుచున్నది. విభావనప్రభావమున వస్తుప్రపంచము లౌకికదివ్యార్థభరితమై యసామాన్య రసస్ఫూర్తితో నగుపడును. ఒక శిల్పమును చూచునపుడు దానిలో (రాతిలో) రసజీవసంచలన మున్నదని భ్రమించువారుండరు. కాని శిల్పివిన్యాసము, మన విభావనశక్తులను పురికొల్పునందున మనసయందుగల జీవమును, రసమును, భావములను, రాతిబొమ్మపై నాపాదించి యవి దానినుండి వెడలినట్లుగ చింతించుచు రసానంద మొందుచుందుము. నిక్కముగ రసనిలయము ప్రేక్షకహృదయమే కాని రమ్యవస్తువు కాదు. అందుచేతనే రసానుభవమునకు సహృదయత అవశ్యకమని పెద్దలు చెప్పుచున్నారు. మన బుద్ధులు, తెలివులు, విజ్ఞానానుభవములు, ఆత్మప్రబోధనములు జీవితానుభవములు, శక్తియుక్తులు, భావనాచలనము, రసానుభవములు, యెంతవరకు విస్తరించుచుండునో, అంతవరకే స్వానుభవానుభావ-

వికాసమునసే అవి రమ్యవస్తువ లందగుపడగలవు. నిత్యానుభవములో ప్రత్యక్షముగ గోచరించెడి విషయ పరిజ్ఞానము బుద్ధిలో నొకవంక నిలచియుండును. ఇంద్రియద్వారమున మానసకోశమును జేరెడి వస్తుపరిజ్ఞానము వాస్తవరూపముల స్ఫురింపజేయుచుండును. దీనిని యొక మూల దాఁచి నైజ వలయునపుడు స్మరించుచు విభావన కల్పితంబగు వాస్తవేతర నవ్యస్వరూపములు కట్టెదుట నిలచునట్లు జేసెడి సామర్థ్యము బుద్ధికేర్పడి యున్నది. అనగా బుద్ధి ద్వంద్వప్రవృత్తితో (నాచరించుచు) నేక కాలమున వాస్తవజగత్తును, వాస్తవేతర కావ్యప్రపంచమును, ధారణచేసి యందలి సౌందర్యమనుభవించుచుండును. అతీంద్రియవిషయముల ననుభవింపగల్గుట రసానుభవమునకు లక్షణమై యున్నది. ప్రత్యేక వ్యక్తుల యింద్రియవికాసము, వారి పూర్వానుభవములు, సంప్రదాయములు, మున్నగు సందర్భములపట్టి విభావనపద్ధతులనేక తెరంగుల వ్యవహరించుచుండును. భావవిహీనమైన రూపసౌందర్యము లేదు. భావపుష్టి నానుకూల్యతవలన రూపసౌందర్య మేర్పడుచున్నది. అందుచే రుచిరోదార భావముల సూచించు రేఖాసౌకర్య మొప్పినకృతులే యందగించుచున్నవి. శృంగార వీరభయానకాదిరసముల ననుభవించునపుడు మానసముద్రేకపూరితమైన తన్మయత్వ మొందుచు, నొక విధమగు చాంచల్య మనుభవించుచుండును. అనగా స్థాయీభావములు సంచారీవికారముల నొందుచుండును. రసయోగము (సమాధి) నొందిన మానసము అదేవిధముగ నుద్రేకభరితమై యుండినను చాంచల్య వ్యభిచార మెఱుంగదు. హాస్య

భయానకరసములు వేర్వేరు తలపుల బులకరించుచుండ వీని యనుభవమున నేర్పడు రసనమాధి నిర్గుణనిశ్చలానందమును ఏట్లు గలిగించునో విచారింపవలసియున్నది. బుద్ధి యిం దుకూడ ద్వంద్వప్రవృత్తితో వ్యవహరించు నట్లగపడును. రూపకప్రదర్శనమందు విలసిల్లు వివిధరసములను, వాని విపరీత చాంచల్యమును, ఒకచెంప గ్రహించుచు, మరియొక చెంప వీనియన్నిటి మొత్తమున నేర్పడు రసానందమును అనుభవించు నని చెప్పవలసియున్నది.

రమ్యసందర్భముల నవలోకించి రసానంద మనుభవిం చుటలో మానసేంద్రియముకూడ పాల్గొనుచుండును. రస సమాధిలో బుద్ధి యెక్కువగ పనిచేయునని చెప్పవచ్చును. రసనిద్ధాంతములు మానసికములై నందున మరల మరల గతిం చిన వాదములే తలలెత్తుచుండును. వస్తుప్రయోజనమున సౌందర్యమేర్పడునను సాక్రెటీసుసిద్ధాంతముల గొందరుతిరిగి రేకెత్తుచున్నారు. జంతుశాస్త్రసిద్ధాంతములను అనుసరించి జాతీయలక్షణములు మిక్కిలిగ విస్ఫారిన వస్తువ లందమైన వనియు; యేగుణములచే జాతి, దేశకాలవిపర్యయముల నోర్చి జీవింపగలదో, ఆలక్షణములను వెలిబుచ్చు మూర్తులు సౌందర్యవంతములనియు చెప్పుచున్నారు. మరికొందరు, నీతి ప్రబోధకసామర్థ్యముపై సౌందర్య మాధారపడియున్న దను చున్నారు. నీతి, రసము, మన కరుణాప్రవృత్తులపై, విశాల దృష్టిపై, సర్వసమత్వోపేతపై, సానుభూతిపై, యాధారపడి యున్నవి.

---

# సమన్వయము.

ఇప్పటివరకు కళాసంబంధి విషయములనుగూర్చి పాశ్చాత్యరసజ్ఞ శేఖరులు చెప్పిన మాటలను, వారికి బులకరించిన సంప్రశ్నములను, వుదాహరించి సంతరించియున్నాము. అందలి ముఖ్యాంశములనుగురించి నాకుగల స్వకీయానుభవ ప్రేరితములైన యూహల నిందు నివేదించుచున్నాను. సమన్వయ మనుటలో నా రసానుభవములతో నవి యేకీభవించునా? లేదా? యను విచారణయేగాని సంస్కృతాలంకారికుల యభిప్రాయములకును, పాశ్చాత్యుల భావములకును, గల సాదృశ్యవిభేదము లిందున విచారింపబూనలేదు. ఆవిచారణ మానససకల్పవల్లితో ప్రారంభమగును. పైయధ్యాయము లందు కూర్పబడిన ప్రశ్నలకు నాయనుభవ పూర్వకమైన ప్రత్యుత్తరము లీయెడ నిచ్చుచున్నాను.

విమర్శన ప్రయోజనము:- ఇష్టులను పైకెత్తుటకుగాని, అయిష్టులను దిగద్రొక్కుటగాని, దోషముల వెదకిజూచుటకు గాని, గుణముల నతిశయోక్తిగ వెలువరించుటకుగాని, సద్విమర్శన ముపయోగించదు. ఇట్టి యుద్దేశ్యములతో రాగద్వేష భావములతో విమర్శించువాడు రసికు డనజెల్లడు. చిత్రకళా ప్రదర్శనములు, నాటకప్రదర్శనములు, గ్రంథపరిచయము,

పోటీ ఆటలు మున్నగు జనానంద సంధాయక సందర్భముల గూర్చి పత్రికా విలేఖరులు, పనివడి తాత్కాలికముగ నొసంగు వృత్తాంత నివేదనము విమర్శన మనిపించుకొనజాలదు. విమర్శకుడు నిజముగా నొకవిధమైన కవి. గణప్రస్తరణ కౌశలంబున పద్యములల్లు కవినామకుల వంటివాడు కాడు. మహోన్నతమైన, సరసమైన, సుందరమైన, యుదారభావ సంపూరితమైన, విషయములను జూచి పరమానంద పరవశులై యందలి రసభావసౌందర్య విశేషముల నభివర్ణించు మహాకవులవంటి వాడు. మహాకవులెట్లో అట్లే విమర్శకుడు కూడ తన డెందమున నుప్పొంగు భావతరంగములను పట్టజాలక వెలిబుచ్చునే గాని, రసావేశ మొందినపుడే విమర్శక సరసకావ్యముల గద్యములో నేమి, పద్యములో నేమి, రచింపగలడే కాని, విమర్శనమొక వ్యాపారముగ బెట్టుకొని రచింపనేరడు. అందుచేతనే విమర్శకులు వ్రాయు వ్యాసములలో కొన్నిమాత్రమే కావ్య సదృశ రామణీయక మొప్పియున్నవి. కవులు ప్రకృతి నభివర్ణింతురనియు, విమర్శకులు రమ్య కళావిషయముల విచారింతురనియు, భేద మేర్పరచజాలము. ఉభయులు యీ రెండు పనులను జేయుచుందురు. ఉభయులలో కొంత లోకోత్తరమైన, అతిశయోక్తితో గూడిన, విభావన సహాయ మొందిన, భావ మగుపడును. ఇది సామాన్య ప్రేక్షకుల యభిప్రాయములను మించి యథార్థదృష్టికి కొంచెము విపరీతముగ దోచవచ్చును. కాని, పత్రికా విలేఖకుడు సామాన్య లౌకిక దృష్టితో జూచుచు వస్తు స్వరూపమును వర్ణించుచుండ విమర్శకుడా రమ్యసంద

ర్భము దన యుల్లమున బల్లవింపజేసిన రసావేశ పారవశ్యమును వెలిబుచ్చుకొనుచున్నాఁడు. ఏ కారణమువలన విమర్శనలు సరసకావ్యము లగుచున్నవో ఆ కారణముచేతనే ఇవి శాస్త్ర యాథార్థ్యతను మించి స్వీయానుభవ నిరూపకము లగుచున్నవి. కావ్య ప్రయోజనము కవిదేగాని లోకుల దంతగా కాదు. అనగా, పోతనగారు భాగవతము రచించుటయందనుభవించిన పరమానందములో పదియవవంతు మహారసజ్ఞులగు భాగవత పాఠకులుకూడ ననుభవించరని నానమ్మకము. శిల్పికిని, కవికిని, బ్రహ్మానంద సుఖానుభవ మేర్పడుటయే వారి రచనలకు కారణము, ప్రయోజనము. వాని పరిచయమున నితరులకుకూడ సరససుందర వస్తువునం దపేక్షయు, తాత్కాలిక రససమాధియు గలుగును. వీటికి నిరంతర మభిముఖుడై యుండుటవల్ల సామాన్యు డభ్యాస వశమున రససమాధి నొందగలఁడు. ఇట్టివా డుత్తర జన్మలో కవియై పుట్టగలడు.

కవికి గావ్యమెట్లో విమర్శకునకు విమర్శన మట్లే రసానంద సంధాన మొనగూర్చుచున్నది. వీని యాలాపముల జదువుటవలన లోకులకు రమ్యవస్తువుల జూచెడి యలవాటు చేకూరును. కాని యీ మాటలు మహోత్తమమైన యలౌకికమైన విమర్శక గద్య కావ్యముల పద్ధతిని దెలుపుచున్నవి. సామాన్యముగ, విమర్శకుడు పండితుడై తనరమ్య విషయావలోకన కుతూహల సంతృప్తికొరకనేక సరససుందర విషయముల నవలోకించినవాడుగ నుండును. ఇంతియే గాక శాస్త్రపరివేశ మెక్కువగ గలిగియు, లోకానుభవ మెక్కువగ సంపా

ఊంచియు, తన రసావేశమునకు కారణమరసియు, రసప్రవేశ స
లయమం దచ్చటచ్చట శాస్త్రానుభవముల వివరించుచుండును.
ఈ ప్రక్రియకూడ తన బుద్ధిలో జేరియుండిన విజ్ఞాన ప్రసూనము
లన్నిటితో ప్రస్తుత రమ్యాంశమును సంపూర్ణముగ నారా
ధించి, విస్తరించి, చూపెడి ప్రవృత్తివలననే గలుగుచున్నది.
శాస్త్రానుభవములను దోషాన్వేషణ కొరకు వినియోగించు
వాడు సద్విమర్శకుడు కాడు. ఆత్మీయానందమును యథా
శక్తి వివరించు నాతడే రసికుడనచెల్లును. విమర్శకాభిప్రా
యము వస్తువుల గుణస్వరూపముల నాశ్రయించి కొంతవర
కుండును. కాని చాలవరకు రమ్యవస్తువుల ప్రత్యక్షాను
భవము ప్రేక్షకుని చిత్తవృత్తులతో నొందెడి సమన్వయ
మునే విమర్శనలు చూపుచున్నవి. రాము డెట్లాంటివాడో!
ధర్మరాజు ధార్మిక బుద్ధి యెట్టిదో! అవి మంచి విషయములు
కావచ్చును, కాకపోవచ్చును. కాని వీరి స్వభావములకు
వ్యాస వాల్మీకాది మహాకవులొసంగిన రసవ్యాఖ్యానమే,
వారా తత్వములం దనుభవించిన గుణబాహుళ్య నిరూపణమే
మనము యదార్థముగ నెంచుచున్నాము. అటులనే విమర్శి
తాంశమునందు గుణ గౌరవ ముండకపోయినను, విమర్శకుని
ప్రతిభా విశేష మద్దానికి విపరీత ప్రాముఖ్య మొసంగి యుండ
వచ్చును. లేక విమర్శకుడుకూడ కవివలె నంతర్దృష్టి కల
వాడగుటచే, సమన్వయశక్తి గలవా డగుటచే, లోకుల కెరుక
పడని విశేషము లోక వస్తువునందు విమర్శకునకు
గోచరించవచ్చును. సామాన్యముగా విమర్శకుని బుద్ధి సరస
రామణీయకమును గ్రహించుటయందు నేర్పరియై యుండును.

మన కన్నులకు మిక్కిలి డొంకగ దోచెడి మెరుపు, నీలము, లేత ఆకుపచ్చ, పసుపు, నారింజరంగులు, ఫొటోగ్రాఫుప్లేటు మీద పడజాలవు. మనకు గానరాని వర్ణములుకొన్ని ప్లేటుమీద సుగ్రాహ్యములగుచున్నవి. అటులనే నాటక చిత్ర కళాది ప్రదర్శనములయందును, ప్రకృతియందును, సామాన్యదృష్టులకు బాహ్యస్వరూపార్భాట వర్ణాడంబరము గల పట్టులు, మనోగతములగుచుండ విమర్శకులబుద్ధికి వేరొండు విషయములు దాకుచుండును. నిశ్చలపురసమే వాని నాకర్షించును. 'యానిశా సర్వభూతానాం తస్యాం జాగర్తి సంయమీ। యస్యాం జాగ్రతి భూతాని సానిశా పశ్యతోమునేః॥' అనుమాట విమర్శకులపట్లగూడ వర్తించుచున్నది. అందుచేతనూ, విమర్శకుడావేశపరవశుడై తన యాత్మానుభవముల నివేదించుకతననూ, వీనిధోరణి కొన్నిపట్ల లోకానుభవమునకు భిన్నముగ నుండవచ్చును. ఇందుచేత దొసంగవలసిన జవాబు విటజనసామాన్యమైన, "నాకళ్ళుపెట్టుకొని చూడు" అనుమాటయే.

రసము, సౌందర్యము, వస్తువునందు లేవు. ప్రేక్షకుని యందేయున్నవి. నిసర్గమైనబుద్ధి నుపయోగించుచు, నిరహంకారమైన చిత్తముతో జూచువారికి, రమ్యవిషయములపట్ల రుచిభేద ముండదు. రుచిభేదములన్నియు మన ప్రకృతాభ్యాసముల వలనను. ఆచారములవలనను, అహంకారమువలనను, శాస్త్రీజన్యజ్ఞానమువలనను, అభిమానములవలనను, గలుగుచున్నవి. ఈయభిమానములు ప్రస్తుతజన్మమునందే యేర్పడినవి కాక, పూర్వజన్మాభ్యాససంకలితములై భావస్థిరములై యదృశ్య

ముగ మన చిత్త వృత్తులను శాసించుచుండవచ్చును. ఇందు చేతగూడ రుచిభేదము లేర్పడవచ్చును. కాని వాసనాప్రభావము కన్న పరిష్కృతశిక్షాభిమానములే రుచిభేదమునకు గారణ మగుచున్నవి. ఏలనన పసిపిల్లలయందును, అమాయకపు మనుష్యులయందును, లౌకికులైన పెద్దవాండ్రయం దగుపడు నంతటి రుచిభేద మగుపడదు. పెద్దవాళ్ళు సూక్ష్మవిచక్షణతో రమ్యవిషయముల బరిశీలించెదరు. పసిబిడ్డలు మొత్తముమీద దానియంద మనుభవింతురు అనిచెప్పవచ్చును. కాని రసికున కుండవలసిన ముఖ్యలక్షణము నిరహంకారమైన యమాయకమైన, సర్వవిధ తోషముల వేడుకతో బరిశీలించు విప్పుచూపులే, బాల్యచిత్తమే, బ్రహ్మానంద పిపాసయే అద్భుతాశ్చర్యభావములే. అచ్చెరువంద నేర్చనివాడు ఆరాధించ నేరడు. ఆరాధించగలిగినగాని కావ్యాది పరిశస్త కళాస్వరూపముల నుత్పత్తి చేయజాలడు. కళలన్నిటిలో గొన్ని నిత్యమైన గుణములు కలవు, మరికొన్ని నైమిత్తికాంశములు కలవు. సరసుడగు విమర్శకుడు నైమిత్తిక సందర్భముల ద్రోచివుచ్చి, నిత్యమగు సౌందర్యలక్షణమునే గ్రహించును. బెంగాలీ చిత్రకారులు తమ దేశపు సుకుమారా బలాంగనలను లక్ష్యముగ నెంచి వారి కోమలలతాంగములను మరింత లాలిత్యముతో జిత్రించుచుందురు. యవనశిల్పకులు సర్వాంగ విస్ఫూర్తి జెందిన తమ దేశీయుల రూపములను దలంచి శిల్పించెదరు. ఇందుచేత బెంగాలీల చిత్రములు గొప్పవికావు. లోపాకులవి హీనములుకావు. ఇటులనే దుస్తులు, భౌతికదృశ్యముల వర్ణవిశేషణము, మానవమూర్తుల యంగభంగములు,

ఆయా దేశ కాలముల ఆచారములబట్టియు దుస్తులబట్టియు వేర్వేరు విధములనుండును. ఇవియన్నియు ననిత్యనైమిత్తిక విషయములే. పెక్కుమంది వీటినే కళాంశములుగ భావించుటందున శిల్పవిమర్శకులును, కావ్యాదులం దగుపడెడి లౌకిక ధర్మవిశేషమును మిక్కిలి పాటించుటవలన కావ్యవిమర్శకులును, అన్నివిధములగు సుందరరూపములను అనుభవింపజాలకున్నారు. రసికునిబుద్ధి వీనినిమించి నిత్యమగు రసవత్సౌందర్యమును పట్టుకొనగలదు. రుచిభేదము చాలవరకు నైమిత్తిక విషయముల నాశ్రయించి యేర్పడుచున్నదే కాని రససౌందర్యములకు సంబంధించినది కాదు.

విమర్శకు శాసనప్రభావ ముండతగదు. కాని శాసింపకయే సరసనియమముల నుపదేశించవచ్చును. స్మృతుల ప్రభ్వాదేశపటిష్ఠతతో గాక చల్లగలాలించి కావ్యములు ధర్మబోధనొనర్చినట్లే విమర్శలుకూడ రససౌందర్య విచారణను రమ్యముగ జేయుచుండును. అలంకారశాస్త్రములు స్మృతులవంటివి, విమర్శనలు కావ్యములవంటివి. కళలన్నియు విశేషమునుండి సామాన్యమును వూహించునట్లే విమర్శనలు కొన్ని సమయములయందు కళావిషయికమైన సామాన్యధర్మ ప్రతిపాదన మొనర్చుచుండును. ఈధర్మములు బహు జనంబు కభిమతములైనచో నివి కళలక్షణములుగ నెంచబడుచున్నవి. జనబాహుళ్య మంగీకరించి యాదరించుటచే నీసూత్రములు శాసక ప్రభావమనుభవించుచున్నవి. ప్రామాణ్యతకు లోకమాన్యతయే హేతువు. శాసక ప్రభావమునకు ప్రామాణ్యతయే కారణము. అందుచేత జన

బాహుళ్యము నవ్యమార్గముల జింతించునపుడు ప్రాచీన కళా
సూత్రముల ప్రామాణ్యత నశించును. విమర్శకుడు సమ
కాలిక సాంఘికాభిప్రాయములను, అభిరుచులను తనరచనల
యందు ప్రతిబింబించవచ్చును. కాని మహాకవులవలెనే మహా
రసికులుకూడ తమ కాలపు అభిమానములను మించి క్రొత్త
రుచులను జూపవచ్చును. మహాకవులు కాలలక్షణములను
జీర్ణించుకుని, ముందుచూపుతో నవ్యధర్మములను కావ్యరూప
మున నేర్పరచుచు, యుగకర్తలై బరగుచుందురు. కవులం
దరు మానవజాతికంతకు మార్గదర్శులే. వీరు విచారించు
విషయము ప్రపంచము. కాని విమర్శకుడు ప్రాచీన కళా
విషయములగూడ విచారించుచు, క్రొత్తతోవలు త్రొక్కుట
యేగాక సామాన్యముగ ప్రాచీన జీర్ణరూపములందలి జీవపటి
ష్ఠతను, సరసరామణీయకమును వెలిబుచ్చుచు, వానికి నవ్య
ప్రచార మేర్పరచుచున్నాడు. కవులు ప్రాచీన ధర్మముల
నుద్ధరించరు. కాని విమర్శకుని యుత్సాహముచే ప్రాచీన కళా
రూపములనేక మార్గాలు పునర్జన్మనొంది వాసికెక్కుచుండును.
ఇవి మరపురాకుండుటకు విమర్శకుడే కారణము.

విమర్శనము కళాసృష్టికి కారణము కానేరదు కాని
కళా పోషణమునకును సంస్కరణమునకును మిక్కిలి యవసర
మగుచున్నది. విమర్శకుడు కవిని ప్రోత్సాహ పరచవచ్చును.
లేక నిరుత్సాహుని గావించవచ్చును. విమర్శకుడు సామాన్య
ముగా పెద్ద పండితుడై సమకాలిక సంఘమందు మంచి పలు
కుబడి గలిగి యుండును. ఇట్టివాడనుకూలుడైన యెడల
కవులకు జీవితకాలములోనే యశఃప్రాప్తి ధనలాభము, సుఖ

జనము సిద్ధించును. ప్రతికూలుడైనచో కష్టములు వాటిల్లును. మృతకవుల విస్మృతప్రభావము నుద్ధరించుటయందు విమర్శకుల సహాయ మత్యంతోపకారక మగుచున్నది.

విమర్శకుడు కళా విషయమందు నిరూపింపబడిన యంశమును మాత్రమే విస్తరించక, సందర్భవశమున నయ్యెడ ప్రస్తుతంబగు స్వకీయ లోకానుభవమును, రమ్య దృశ్యాదులను వర్ణింపవచ్చును. భావోద్దీపనము ప్రధానాంశము. అందుకు విరోధ మేర్పడకుండ వీలగునంత రసపుష్టిని భాషా చమత్కారమును గూర్పవచ్చును. సూత్రములు మనమునందిడుకొని విమర్శక కావ్యముల నెవరును వ్రాయలేరు. సూత్రములనవి బుద్ధిలో ప్రవేశించగానే ప్రతి రమ్యవస్తువు ఆ సూత్రములక్రింద జేరునా లేదా యను విచారణ యేర్పడును. సూత్రములు మానవ కల్పితంబులు. రమ్యవస్తువుల రామణీయక మనంత దివ్య విభూతిచే నేర్పడుచు, నొక్కొక్కవస్తువందొక్కొక్క రమ్యస్ఫురణ యంతర్గతమై యుండును. అదృష్టవశమున నీ స్ఫురణ మనకు దట్టినప్పుడే జెలువారు విమర్శనల వ్రాయగలము. ఇది బుద్ధికి తాకనియెడల విమర్శన సరసముగ నుండదు. కావ్యము మొత్తము దీవజదివియు నాటకమునాద్యంతముగజూచియు చిత్రమునుసంపూర్తిగవీక్షించియు మన మనుభవించెడి రసపుష్టి పరవిమర్శనావిరచనంబునకు దోడ్పడునుగాని, ప్రత్యేకాంశములను విడదీసి సూత్రముల బ్రయోగించి రమ్యవిషయమును ప్రత్యంగపరీక్ష సేయు పద్ధతి పొందగించదు. సూత్రముల నావశ్యకములనుటలో విమర్శకుడు విద్వాంసుడు కానవసరములేదని దేలుచున్నది.

విద్వాంసుడైనందున సరసుడు కాకపోడు. కాని విద్యాగర్వ మేర్పడినచో, అవిద్దెలకు తాను దాసుడైనచో, రసికత్వ మంతరించును. రసజ్ఞతకు ఔదార్యము, సర్వసమత్వము, ఆదరణ, వివేకము అవసరమయినంతగ వైదుష్యముపయోగించదు. కాని దాననుభవించు విషయమును విమర్శారూపమున ప్రకటించుటకు భాషాసహాయ మగత్యమగుచున్నది. ఇతరుల పొత్తములనుండి జదివిన సూత్రములెన్నడును విమర్శకునకు తోడురావు. తాను స్వీయానుభవమున నేర్పరచుకొనిన సూత్రములు ప్రయోజనకారులగుచున్నవి. చక్కగ జీర్ణించుకొని సమన్వయపరచుకొనిన విద్యకూడ యనుభవాంశమనియే యెన్నించవచ్చును. స్వీయప్రత్యక్షానుభవముతో సమన్వయ మొందని శాబ్దమును మాత్రము మే మంగీకరించము.

కావ్యము మనోహరమైనయెడల దానియందేదో యొక లక్షణముండియే యున్నది. అది మనకు పరిచితమైన పూర్వలాక్షణిక సూత్రము కాకపోవచ్చును. ప్రీతిసంజనన ప్రభావమే కళాప్రాశస్త్యమును సూచించును. అందలి లక్షణము మనము వెతుకవలెను. ఇది పూర్వ లక్షణములో నుదాహరింపబడి యుండనియెడల దీనినొక నవ్యసౌందర్య రహస్యముగ నెన్నించి గైకొనవలెను. అంతియేగాని పెద్దలేర్పరచిన పద్ధతిలో నిది చేరమిగాన నిది రమ్యవస్తువు కాదని చెప్పజాలము. రామణీయకము స్వయంభువమై ధర్మాతీతమయి మానవప్రజ్ఞకందరాని వింతదానిల తళుకారుచుండును. ప్రాచీన కావ్యముల సృష్టాంతమున నవీనవాఙ్మ

యమును మంచిచెడ్డయని నిర్ణయించకూడదు. ఒకేఅవస్థను యెవరెట్లు వర్ణించిరో తెలుపవచ్చును.

జన బాహుళ్యముయొక్క అభిప్రాయమునుబట్టి కావ్య ప్రాశస్త్యమేర్పరచజాలము. సజీవ వ్యక్తులపట్ల జనాభిప్రాయ మవి చారితము, గతానుగతికము, ఆవేశ పూరితము, రాగ ద్వేష కలుషితమునై మన్నింప దగదముగాకుండును. కాని బహు సంతతుల జనులు, బహు దేశ నివాసులగువారు, అనేక కాలములలో ప్రీతికరములుగ నెంచినవే సత్కళా రత్నము లగుచున్నవి. విమర్శకుడు కొన్నివేళల తనంతట తానే వొక వస్తువునం దలౌకిక సౌందర్య మున్నదని గుర్తించి వెల్లడిం చును. మరికొన్ని వేళల జనబాహుళ్యము మెచ్చినదని మన్నిం చు వస్తువును పరీక్షించ నేగును. ఇట్టి యెడ జనాభిప్రాయ ముతో నేకీభవించ వచ్చును. లేక వారి తలపు లచింతితము లని ఖండించవచ్చును. సమకాలిక జనాభిప్రాయము నమ్మ దగినది కాదు కాని, కాల బాహుళ్యములో జనాభిమతమే కళాప్రాశస్త్య నిర్ణయమునకు సాధనగ నెంచవచ్చును. విమ ర్శకుడు కూడ జనబాహుళ్యములోని వాడే. రసిక సంత తుల కాదరణీయమైన విషయములే ప్రశస్త కళాంశము లయినవి.

నీతిబోధన కొరకే యను ఉద్దేశ్యముతో రచింపబడిన కావ్యాదు లెన్నటికిని రుచికరములుగా నేరవు. ఇటులనే యని నీతియందపహాస్యమేర్పరచుకొరకు బట్టబయలుగ నీచ సందర్భములను వెలిబుచ్చు కావ్యరూపకాదులు కూడ సమ్యా ము లనిపించుకొనజాలవు. కళలు రససంజనకములనియు, రస

ము లౌకిక మర్యాదల నతిక్రమించి యాత్మస్వరూపమున వెలుగొందు నిత్యతత్త్వమనియు, నీతి సంప్రదాయములు దేశకాలవ్యవస్థలచే నేర్పడిన నైమిత్తికానిత్య మర్యాదలనియు నందుచే కళలకును, నీతికిని, యెట్టివిధమైన సంబంధము లేదనియు, కళా రచయితలు తమ యిచ్చవచ్చిన రస సౌందర్యముల నుపాసించవచ్చునియు, నీనాటి విమర్శకులు కొందరు చెప్పుచున్నారు. కాని కళలకు నీతిబోధ ప్రథమోద్దేశ్యము కాకపోయినను, అవి యాత్మస్వరూపమును యీశ్వర స్వభావమును వృద్ధిపించునవై వినమ్రమౌదార్య గౌరవసర్వ సమత్వములాదిగాగల భావముల రేపుచు, తద్వారా దేశకాల వ్యవస్థలెరుంగని నిత్యధర్మముల ప్రతిపాదించుచుండును. 'ఆత్మవత్సర్వభూతాని' జూడ నేర్చినవాడు, అవ్యక్త గౌరవానందముల ననుభవించ గలవాడు, మంచి యందపు పట్టుల నాదరించి యారాధింప నేర్చినవాడు, నీతిమంతుడుగ నుండకతప్పదు. ఇందు జరుగుచున్న గొప్ప పొరబాటు యేమన నిత్యమైన నీతిధర్మములకును, దేశ కాలాచారముల వలన గలుగు బాహ్యవేషములకును గల తారతమ్య మరయజాలక, బాహ్యవేషమునందు నీత్యవనీతుల బరిగణించు అవివేకమై యున్నది. దిగంబరుని తాదాత్మ్యమున జిత్రించునప్పుడు చిత్రకారుడు అవినీతిని బోధించుట లేదు. చాటర్జీ ప్రాచీన హైందవ శిల్పమర్యాదలాశ్రయించి దేవమూర్తులను అచ్ఛాద విహీనలుగ జిత్రించుటలో పాప మొడిగట్టుకొనుట లేదు. రూబెన్సు, హెన్సిరీడు తోటయందు (యవననందన వనమందు,) సుందరాంగుల ముగ్గురను వస్త్రవిహీనలుగ జిత్రించుటలో ప్రజలనీతి బాహ్యుల

జేసెదరు జెల్లరు. వీరు ఆ కథలను పట్టి అప్పటి యాచారముల బట్టి సాంకేతికార్థముల బట్టి యథార్థముగ జిత్రింతురు. నీతి యిట్లాంటి అల్పవిషయములలో లేదు, బొమ్మలలో లేదు, కావ్యాభివర్ణనము లందు లేదు. చూపరుల బుద్ధులందే యున్నది. బూతుబుద్ధికి దట్టముగ బట్టకప్పిన బొమ్మను చూపినప్పటికిని యాతని కళ్ళు నాభీవృత్తః ప్రదేశములనే యాశ్రయించి పరికించుచుండును. పెద్ద ప్రదర్శనాలయములలో వందలకొలది దివ్యోత్తమధర్మ నిరూపకంబులగు, యీశ్వర సాక్షాత్కార మొసంగజాలెడి చిత్తరువులుండ, కొందరు నీతివంతులని బడాయిబోయెడివారి కన్నులు వాటినన్నిటిని వదలి చప్పున బట్టలేని బొమ్మలపై ప్రాలి అవి నీతిబాహ్యములని దూషింప మొదలిడుదురు. నిశ్చయముగ వీరి యంతరాత్మ కుళ్ళిపోయి అట్టి బొమ్మలనే జూడ నాశించుచు వానినే వెతుక్కొని అచ్చటనే చూపులనిడి డాంబికముకొరకు వానిని నిందించుటయే దక్క నిట్టివారి యందు నిజమైన రసజ్ఞత యుండదు. రసికులకిదే లక్షణము—ఆత్మ తత్త్వమును, అనంత సౌందర్యమును నుద్దీపించెడి లవలేశ మగుపడినను దానిని ధ్యానించుచు, అందున మైమరచి, యానందపరవశుడై, దానిలో బ్రహ్మ సాక్షాత్కార నిత్యానంద మనుభవించుచు తక్కుంగల నైమిత్తిక విషయములను మరచిపోవును. ఇట్టి తన్మయత్వ మొందనేరక తప్పొప్పులను వెదకి జూచెడివాడు రసికుడు కాడు, విమర్శకుడు కాడు. సత్కళలన్ని నాటికి నీతిబోధ నొనర్చుచుండినను ఆత్మస్వరూప నిరూపణమువలన ప్రజల నాత్మవంతుల గావించును. ఆత్మవంతుడగువాని ప్రవర్తన మెల్లపుడు

జ్ఞానవంతమై, తాత్కాలిక దేశాచారముల బాటింపకున్నను నిత్యసద్ధర్మముల నాశ్రయించియే నడచుచుండును.

రసవిచారణ, వేదాంతము, యోగశాస్త్రము, మానస శాస్త్రము, మున్నగు నాధ్యాత్మిక విచారణాంశములకు సంబంధించినవై వీనినన్నిటి మించియుండును. యోగాభ్యాసము లేనివాడు మహా విమర్శకుడు కానేరడు. తన జీవితావస్థలను తాననుభవించెడి విభావాదులను సాక్షీభావమున నొరునివలె జూచి విమర్శించుకొను శక్తి యలవడినపుడే చిత్తవృత్తుల వివిధస్వరూపము లాతనికి హృద్య మగును. తనను తన్ను నెక్కువ లోతుగ జూడగల యంశము విమర్శనకు దొరకదు. మనోవృత్తుల పరిజ్ఞాన మంతయు స్వకీయ చిత్త వృత్తు[illegible] శీలించుట వలననే గలుగుచున్నది. ఇది యోగరూఢిచే[illegible] నితరస్థూలోపాయంబుల వలన జేకూరదు. రసికులు, కవులు తప్పక యోగులనియే నమ్మవలెను. శిశుర్వేత్తి పశుర్వేత్తి గానరసం ఫణీ. రసమునాత్మవంతులందరూ ననుభవించగలరు. కాని విమర్శకుడు రసానందము లెందున నేర్పడెనో చెప్ప గలడు. విమర్శకుడు ఆనందాభివర్ణేత. ఆనంద మవిచ్ఛిన్నమైనది. నిష్పాక్షికమైనది. ఇట్టియెడ వాదమునకవకాశము లేదు. కాని వ్యవహారరీతిలో విమర్శకుడు తాను రసవంతముగనెంచు విషయమునకు లౌకికగౌరవ మేర్పరచదలచి తన యభినందనమునకు కారణసంపత్తి గూర్పజూచును. లోకులది వరకొక కళావిషయమును మంచిదని చెడ్డదని దురభిప్రాయపడియుండ, సద్గాని యాదార్థ్యమును లోకాభిప్రాయమునకు భిన్నముగ నిరూపించుటకై విమర్శకుడు కారణపరం

పరల గల్పించుచుండును. తాను సంతసించి తనయానందమును వెలిబుచ్చుకొను సందర్భములో వాదమున కవకాశముండదు. లోకులను తనయభిప్రాయమునకు దేవలెననెడి ప్రవృత్తి వలన విమర్శనలు వాదాత్మకములగుచున్నవి. అందునకూడ నుదార రసజ్ఞుని వాదక్రమములకును ద్వేషబుద్ధుల విమర్శకరీతులకును భేద మగుపడుచునేయుండును. రసికుని విమర్శన కావ్యము వలెనుండి ధర్మములకును లౌకికపక్షాధి మానములకును కడుం గడు దూరముగనుండును. రసోపాసనమొనర్చెడువాడు వ్యక్త్యాత్మకములగు స్వాభిమానముల విసర్జించుట యేగాక దేశాభిమానము, సంప్రదాయాభిమానము మున్నగు నుదారాహంకారములగూడ విసర్జించి కవిహృదయ మెరుంగు దీక్షైక్యముతో మెలంగవలెను.

విమర్శన లన్నిటిని యొకే తెరవున వ్రాయ కూడదు. సామాన్యముగ చదువరుల కుపయోగకరములగు పద్ధతి, టైను, మెకాలే మున్నగువారి చారిత్రక పద్ధతి. ఇందు ప్రస్తుత కావ్యరూపము, అంతకు ముందున్న గావ్య వైఖరుల నుండియు, సాంఘిక ప్రవృత్తుల నుండియు, సమకాలిక సందర్భముల నుండియు, నేవిధముగ పరిణమించినదో విశద మగును. మహా పురుషులు, మహా కవులు ప్రాచీన సంస్కారమును జీర్ణించుకొని సమకాలిక జనాదర్శముల గుర్తించి, దైవ ప్రసాదితంబగు మేధాబలంబున భావిధర్మముల తమ రచనలందు సూచింతురను చారిత్రికాంశమును యీ విమర్శన వైఖరి స్పష్టపరచుచున్నది. భూతభవిష్య ద్వర్తమానాత్మక మగుటచే నిది మిక్కిలి గభీరముగ విశాలముగ దోచుచు

చారిత్రిక తత్వమును, ప్రమాణ సిద్ధాంత పరిజ్ఞానమును వెలువరించుచు మహా కావ్య వైఖరి దాల్చుచున్నది. ఈరకపు విమర్శన యుగకర్తలగు మార్గదర్శుల పట్లనే యందగించును. అప్పుడే సార్థకమగును.

విషయము లోతు తెలిసికొనినదైనపుడు దానిని జక్కగ విడదీసి దానియందలి ప్రత్యంగ సౌందర్య మగుపరచు విమర్శన వైఖరి రమ్యముగ నుండును. జన సామాన్యులు రమ్యవస్తువుల సంపూర్ణశోభతో తృప్తినొంది వాని ప్రత్యేకాంగ సౌష్టవమును జూడజాల కుందురు. వస్తు వందముగ నున్నదని యచ్చెరువంది విమూఢచేతస్కులై, వివిధాంగముల ప్రత్యేకౌచిత్యమును పరిగణింపజాలరు. ఇట్టి సందర్భములలో విమర్శకుడు ఆ రమ్యవస్తువునందలి సౌందర్య రహస్యమును ప్రకటించుటకై, మొత్తంపు టందమునకు వివిధాంగముల ప్రత్యేక వికాసము, సామంజస్యము, సహకార సమ్మేళనములు యేవిధి తోడ్పడినవో విప్పి చూపును. ఈయెడకూడ రసికుడగు వాడు ప్రబంధ కవులవలె సూక్ష్మాంశ నిరూపణ మొనర్పుచు విమర్శనకావ్యసౌందర్యము లోటు పడకుండ నౌచిత్య మెరింగి యేయంగమునకు యే యంశమునకు యెంతటి గ్రంథ విస్తార మొసంగవలెనో, ఎయ్యెడ నెట్టిభావను ప్రయోగించవలెనో, తెలిసికొని నేర్పుమై వర్తించుచుండును. ఇట్టి విమర్శనలు, ప్రబంధ కావ్యముల వంటివి. ఇందు లక్షణ పరీక్షా, ధర్మ విచారణ, శాస్త్ర ప్రబోధము మున్నగు ప్రాసంగిక చర్చలు యథోచితముగ ప్రస్తుతాంశము నాశ్రయించి జరుగవచ్చును ఈ ధర్మముచే నివి మహా కావ్యలక్షణ మొప్పుచున్నవి గాని

కము త్తము మీాద పనితనపు రీతిలో నివి ప్రాబంధిక కవిత్వము నకు సాటి యగునని చెప్పవచ్చును.

మూడవరకపు నరసవిమర్శన కావ్యపద్ధతి, భావకవితా వైఖరుల ననుసరించునదై యున్నది. ఒక కావ్యమందుగాని చిత్రాదికళా స్వరూపము లందుగాని యపూర్వమైన సౌందర్య స్ఫురణ మొక సందర్భమున గన్పడవచ్చును. ఇది రచయితల ప్రతిభా విశేష సంజనితమై తొలకరి మెరుపువలె విద్యుత్ప్రభావమున రాజిల్లుచు నుండవచ్చును. కాని రచనయందు భాష భవిష్యద్వర్తమాన మర్యాదా సమన్వయము కాని, సర్వాంగ సంపూర్తితో కూడిన నిర్మాణ కౌశలము కాని లేకపోవచ్చును. ఇట్టి యలౌకిక భావ స్ఫురణమును విశదీకరించు పట్ల విమర్శకుడా భావము నాధారపరచుకొని తన యుల్లమున భావతరంగముల నుత్పత్తి జేసికొనుచు, తన యాత్మీయాను భవముల నావేశభరితుడై కావ్య వైఖరుల విస్తరించవచ్చును. ఈ విమర్శనలు జనులకు మిక్కిలి మనోహరముగ నుండును. వీనిని కావ్యములే యనదగును.

చారిత్ర విమర్శన మవలంబించునపుడు మానవ చరిత్రార్థము లశేషముగ దెలిసి యుండవలెను. ఇతిహాసాంశ నిరూపణమందుదార భావోన్మీలనముచే సరస మహా కావ్య వైఖరి నేర్పరచు సామర్థ్యము అలవడి యుండవలెను. ప్రాబంధిక విమర్శన మొనర్చువానికి బహుశాస్త్ర పరివేశము, బహుప్రబంధ పరిచయము, కొద్దిలో నందముగ జిత్రించు నేర్పు పొసగవలెను. భావ విమర్శన లొనర్చువాడు అద్భుతాశ్చర్య

ముల నిష్కపటముగ ననుభవింపగలిగి లవలేశమైన రమ్యాంశమును కొండంత గొప్పగ నెంచగలిగి యాత్మ సమర్పణ బుద్ధియు, రస సమాధియు, రసవత్సందర్భముల నీశ్వరాంశముగ మన్నించు తపశ్శక్తియు గలిగి యుండవలెను. వడ్రంగి కర్రనుపట్టి చెక్కెడురీతి నిర్ణయించును. శిల్పకుడు సౌధనిర్మాణోప కరణముల ననుసరించి ప్రాసాదాకారముల బొందుపరచును. గాయకు డుద్దిష్ట రసభావముల సంపూర్ణముగ నుద్దీపించు రాగగరిమ మందికొనును. కవి, సందర్భోచిత పదజాలమును, వృత్త బంధములను ప్రయోగించుచుండును. వీరందరు నప్రయత్నకముగ, నాలోచనగ, మిక్కిలి చింతించి, తమ భావ ప్రకటనా వైఖరుల నందికొనరు. వారి సహజ ప్రతిభయే, నిరూపించవలసిన విషయమునకును, అవలంబింపదగు క్రియా వైఖరికిని గల సంబంధ సామంజస్యముల జూపుచుండును. అటులనే విమర్శకుడు కూడ సహజ ప్రతిభచే విమర్శితాంశమును యేవిధమగు పద్ధతిలో విస్తరింపవలయునో తెలుసుకొనును. ఇట్లెరింగి యుచితమార్గమున విషయానుకూల పదవాక్య సౌకర్యముతో, యథా సందర్భముగ యథారసముగ రచింపగలుగు విమర్శకుడే లోకమాన్యుడగుచున్నాడు. కళలందువలెనే యిచ్చటగూడ ఔచిత్యము, రసజ్ఞత, నిగ్రహము సౌందర్యహేతువు లగుచున్నవి. విమర్శనవైఖరు లీ మూడు తెరవుల నున్నను, వొకే వ్యాసమందు విమర్శకుడు సందర్భానుసారముగ నీమూటిలో నేయెడ నే ననగతి యుందగించునో తెలిసికొని విచక్షణతో నుపయోగించ

విమర్శకులు ఎప్పటికప్పుడు నవ్యవైఖరుల జూప యత్నించుచుండవలెను. విమర్శనయొక్క సౌందర్యమంతయు నెత్తుగడలో నున్నది. ఒకప్పుడు అలౌకికమైన లోకానుభవ విరుద్ధమైన నవ్యభావముతో మొదలిడి, చివాలున జదువరుల యుల్లమాకర్షించి, వారియందు విరోధప్రవృత్తినిగాని యాశ్చర్యభావమునుగాని పురిగొల్పి, ధారణ నాకర్షించి, సక్రమముగ తనయుద్దేశ్యమును విశదీకరించుచు జదువరుల వశపరచుకొనవచ్చును. ఈయెడ విమర్శన ముపన్యాస ఫణితి ద్రొక్కుచున్నదని చెప్పవచ్చును. వస్తువు వివాదాంశమైనపుడును, జనాభిప్రాయమునకు భిన్నముగనున్నపుడును, మనోనిశ్చయముగల విమర్శకులు,ఉపన్యాసకులు, మొదటనే విరోధభావముల జెలరేపి పాఠక శ్రోతలచిత్తమందు సంశయాందోళనముల నేర్పరచి, గందరగోళవిమూఢులగావించి,క్రమముగ తమస్థైర్యముచేతను యెదుటవారి చాంచల్యముచేతను తమ భావమును సర్వజనాంగీకృత మొనర్తురు. సమర్పించెడి విషయము సాధు సద్భావసమ్మిళితమై పాఠకుల కీప్సితాంశమై సర్వజనామోద మొందదగిన యప్పుడు చక్కని వస్తునిర్దేశముతో విస్పష్ట సాధు సాత్త్విక వాక్యములతో చిగురు మెరుగుల జెన్నొందునునుకుట్మలికలతో విమర్శన మొదలిడవచ్చును. ఇట్టి సాత్త్విక విమర్శనానంతరమునను మధ్యమధ్యను చదువరుల కొకింత భావప్రాదేశిక మేర్పరచు కొరకు ఉపసంహార వాక్యసరళిని యమర్చవలసియున్నది. విషయము బహ్వంశ సంశోభితమై యర్థభరితమై యుండునపుడు విమర్శనోపన్యాసముల

రెంటియందును వుపసంహార వాక్యఝరీ పరిపాతము లచ్చటచ్చట గూర్పబడవలెను. కాశ్మీరపు షాలిమర్ తోటలలోని నీటి కాల్వలు చెంతనున్న పూలజొంపములను నద్దములవలె ప్రతిబింబించుచు, చల్లగపారుచు, నచ్చటచ్చట చంద్రశిలాతల్పంబులనుండి దుముకుచు ఫేన మాలికాలంకృతములై జెన్నొందుపగిది సాధు విమర్శకాగ్రణుల విమర్శనలు కూడ నచ్చటచ్చట భావసంక్షోభ ముదయించుచుండవలెను. విమర్శకాంశ ముదారధిక్కార్యాది భావములతో గూడినదగు నవుడును మహాపురుష గుణాభివర్ణన మొనర్పవలెనపుడును ప్రకృతిలోని విచిత్రోజ్జ్వల రమ్యదృశ్యముల నభివర్ణించు పట్టులతో జనుల యుల్లమునందొక విధమగు ప్రశాంత రస సమాధిని, యూహాధఃప్రవృత్తిని గలిగించవలసి యుండును. శాంతరసోద్దీపనమునకు ప్రశాంత నిశాసందర్భముల జిత్రించ వచ్చును. రౌగభీభత్సములపట్ల నాజ్వల సంధ్యావస్థలను నిర్జన భీకరరంగములను వర్ణించవచ్చును. కాని శాంతప్రకృతినే గాగోన్మీలనము చేయవచ్చును. ప్రచండోజ్జ్వల ప్రవేశమును సాధువిషయమునకు వెనుకపీటగ గూర్పవచ్చును.

విమర్శనలలో పదప్రయోగము, వాక్యసరళి, భావము ననుసరించి యుండవలెను. శైలియందు స్థిరత్వముండ కూడదు. సహజశైలి, పసివడి మెరుగుపెట్టిన రచనావైఖరి, జూడగుచ్చుటగ నుండునగాని చదువరి యుల్లమందు స్నిగ్ధ గంభీర నిర్ఘోషమేర్పరచి జయప్రదధ పరిచారమున నడువ నేరదు. మరియు విమర్శకుడు తన కేసమయమున బుద్ధి యేరీతిగ నడచుచుండునో, పదాశ్రితమగు భావమేగతినను

భూతమగుచుండునో, యేనిమేషమున నెట్టిరసమాధిని, యూహాంశ ప్రకోపమును పొందుచుండునో, నెప్పటి కేతలపు పలుకులుల్లమున దట్టుచుండునో, వాటిని పుట్టినవి పుట్టినట్లుగ నివేదించుటవల్ల తన జీవప్రభావమును, ప్రతిభోన్మీలనమును ప్రాణసంచలనమును, అనుభవక్రమమును గ్రంథమునకు పాదించిన వాడగును. అందుచేత విమర్శన ప్రాణవంతమై చదువరుల డెంద మాకర్షించి వారినికూడ విమర్శకుని భావజీవన పద్ధతిలో జీవింపజేయును. ఒకవిధమైన భావానుభూతిలోనుండి రచించిన దానిని, పాతిపెట్టి,యావల మరియొకవిధమైన మనస్థితిలో నుండినపుడు పనివడిసర్ది మెరుగెట్టుటవలన దాని తొల్లిటియందమంతయు, స్వాభావిక రామణీయకమంతయు, జీవపాటవమంతయు, సమసిదప్పి నిరర్థకమైపోవును. కావ్యసంస్కరణ ప్రవృత్తి స్వాధీనమునచేతను తనపొత్తము చిరకాలముండవలెననెడి, పండితాదరణీయమై జెలువొందవలెననెడియు, సపేక్షచే గలుగుచున్నది. ఆత్మ సమర్పితబుద్ధులగు, రసోపాసకులగు కవులు, విమర్శకులు, యిట్టి మార్గమవలంబింపక దోచినరీతినే నడచుచుందురు. అదికాక ప్రకృతి యనంత వైచిత్ర్యములతో నిండియున్నది. మానవజీవితమునంత విచిత్రావస్థలతో నెప్పటికప్పుడు అంకురించెడి, క్రొత్త తలపులతో వింత సంకల్పములతో మారుచుండును. రచయిత తన గ్రంథములందు తన మానసోన్మీలనేతిహాసము విశదమగునట్లుగ యేనాటికెంతటి శక్తికౌశలములు, తెలివితేటలు తనకు సిద్ధించినవో, తన గ్రంథములందు ప్రాకటముగ దేజరిల్లునట్లు కూర్పవలెను.

విమర్శనలు పద్యరూపమున నుండవచ్చును. గద్య రూపమున నుండవచ్చును. ఉపన్యాసములు, దైనిక చర్యా నివేదనములు, ప్రలాపములు, ప్రశంసలు, సంబోధకోద్బోధ ములు మొదలగు ననేక రీతులలో నుండవచ్చును. ఇందు దేని ఫణితి, దేని శైలి, దేని భావ దానికే యున్నది. వ్యాస ము ఉపక్రమణోప సంహార విషయ విస్తరణాది మర్యాదలతో పూర్వపక్ష సిద్ధాంతముల సమన్వయించుకొనుచు నుదార గతిలో గాంభీర్యముగ నడువవలెను. ఉపన్యాసము లందు యేదో యొక యభిమత సిద్ధాంతమం దితరుల నుత్సాహపరచు ధోరణి యుండవలెను. వ్యాసాభిప్రాయము చాలవరకు సమంజస బుద్ధితో యథార్థ నిరూపణాత్మకంబుగ నుండవలెను. సంభాషణలందు అనేక పాత్రలు వివిధ లక్ష్యముల నభిమానిం చుచు వాని మంచిచెడ్డల జర్చించుచు విషయమును సంపూర్ణ ముగ సర్వతోముఖముగ విస్తరించవచ్చును. లేక సంశ యాత్మకుండైన ప్రశ్నకునకు సముచితోత్తరముల నొసం గుచు సర్వజ్ఞుడగు సమద్రష్టయగు గురువు యథార్థ మెఱిగించ వచ్చును. సంభాషణ వైఖరుల దాల్చు విమర్శనలు వాడుక భాషలో సులభ గ్రాహ్యముగ బోధక పద్ధతిలో నర్థ వైశద్య మున నుండవలెను ఇందు పాత్రముఖముగ నొక యంశము నందు జగురొత్తు అభిప్రాయ భేదములు జీవ పాటవంబున నివేదింపబడుచున్నవి. పలవరింతలలో విమర్శకుడు తన్ను దా ప్రశ్నించుకొనుచు గాని, యెవరో తన్నడుగుచున్నట్లు గాని ప్రశ్నలు బహిరంగపరచియు, పరచకను ప్రత్యుత్తర ముల నీయవచ్చును. ఈ ప్రక్రియలు భాణరూపకముల వం

టివి. లేఖలు సహృదయునకు వ్రాయబడి నట్లూహింపబడి వస్త్వైక్యమును పాటించనట్లు రవంత సాంసారిక గోష్ఠిప్రశంస లున్నటుల రచింపవలెను. ఇందు ప్రణయ లేఖా లక్షణ మగు సాధుపద ప్రయోగము హృదయపూర్వక సరస సందర్భ నిరూపణము నుండవలెను. ప్రాసంగిక ప్రశంసలు విమర్శితాంశమునకు సంబంధించునవై రసపుష్టి నొప్పించునవై యుండవలెను. లేఖలందు రసానుభూతి మిక్కిలిగ నుండవలెను. ఇక దైనికచర్యా నివేదనములు భావ భరితములై భావ విన్యాసమార్గము లంటకుండ నెప్పటికప్పుడు తలపు సీమలం దంకురించిన యూహలను, కొద్దిమాటలతో, నోట్సు తీసుకొనిన పద్ధతిలో, నివేదించవలెను. ఇందు వాక్యములు సంపూర్ణముగ నుండవు. మాయామర్మములు, గోప్యము, మర్యాదలు లేకుండ, విమర్శితాంశమును సూటిగ సూచించుచు, అందుపై తనకుదోచెడి భావముల నివేదించును. జగత్ప్రసిద్ధమైన రసప్రశంసలలో నిన్ని తెరవు లగుపడును. కాని, విమర్శకు డాకేపట్టున సందర్భానుకూలముగ, వీటిలోని వివిధరసముల నుపయోగించుకొనుచుండును. పై జెప్పిన సంగతులన్నియు, నా యనుభవమున్నా నాకు రుచించెడి విమర్శక పద్ధతులను, నేనెరింగిన మహావిమర్శనల సారాంశమును, దెలుపుచున్నవి. ఈ సమన్వయాధ్యాయమున విమర్శనప్రశంస నొనర్చితినే కాని విమర్శక పారిజాతములోని వాఙ్మయస్వరూపము, కావ్యప్రశంస, కళారహస్యములు మున్నగు నంశములపై నాకుంగల యభిప్రాయముల వెలిబుచ్చలేదు. స్థలావకాశము లేక విడచితిని.

విమర్శక పారిజాతము, సురుచిరముగ, మనోహరముగ నుండు పొత్తముకాదు, విమర్శకతత్త్వమును సూత్రీకరించి, చదువరులకు కొన్ని నిర్ణీతార్థముల నొసంగదు. పూర్వపక్షసిద్ధాంతము నొనర్చి, సంశయము మాపనయించి, నిర్బాధముగ విప్పిచెప్పదు. కాని, చదువరులను జిజ్ఞాసులుగ జేసి, చింతాప్రవృత్తిలో ప్రవేశపెట్టి, కావ్యరసాస్వాదంబగు విచారణకు దింపును. ఇది యొసంగెడి భావోపహారముకన్న, చదువరి యుల్లమున నిండలి వాక్యములు జెలరేపు భావములుపయోగకారులగును. కావ్యకళా విషయములందు, మన యాలంకారికులకుగాని, పాశ్చాత్య విమర్శకులకుగాని, ఎప్పటికప్పుడు కొన్ని సమస్యలు దోచుచుండును. ఈ సమస్యలు కళాప్రపంచమునకు నొకేరీతిగ నుండును, కాని కాలతరంగములో నొక్కొక సమయమున, నొక్కొక మేధావి, యందలి వాదములలో నొకదానిని యభిమానించుకొని తన తార్కిక నైపుణ్యముచే, రచనా సామర్థ్యముచే, దానికొకింత పరువుదెచ్చును. ఆవల మరియొక వాదప్రక్రియ నభిమానించువారరుదెంతురు. కాని ఆలంకారికు లేవాద మభిమానించుకొనినను, ఎన్నిసంతతుల విమర్శకు లరుదెంచి గతించినను, విమర్శకులు విచారించెడి సమస్యలు మాత్రము కొన్నిమాత్రమే యున్నవి. ఇవి అన్నిదేశములకు అన్నిభాషల సాంప్రదాయములకు, సామాన్యమే. నిజానికి ఆలంకారికులు కళాతత్త్వమును నిరూపించజాలరు. అది అవేద్యము. దుర్గ్రాహ్యము. వేదాంతచర్చలవలెనే, అంతుబొంతు లేకుండ నుండును. ప్రపంచచరిత్రలో నాస్తికచార్వాక

మతములు, ద్వైతాద్వైత వాదములు చక్రనేమిక్రమం
బున నెన్నోసారులు మొలకెత్తినట్టులనే, ఎన్నిమార్లు విచా
రించినను, 'నేను యెవరు? ఎక్కడినుండి వచ్చితిని? యెడ
పోవుదును? నాకునూ లోకమునకునూ సంబంధమేమిటి? దేవు
డున్నాడా? వానికీ నాకూ, సాదృశ్య, సారూప్యధర్మము
లున్నవా?' మున్నగు సంప్రశ్నములే ప్రలకరించినట్టులను,
ఎంతవిచారించినను నిజము తేలనట్లునూ, రససౌందర్యాది
కళాస్వభావ విచారణమందుకూడ, కొన్ని సమస్యలేర్పడుచు,
ఎప్పటికప్పుడు వాని పరిష్కారమందినట్లు దోచుచు, నెండమావు
లవలె, చేరువ కరుగుకొలది దవ్వున కేగుచుండును. ఏ ఆలం
కారికుడూ, ఏ విమర్శకుడూ, వీటి నిజమెరుంగలేదు. మన
కెరిగించజాలడు. తన అనుభవమునే తాను చెప్పుకొనుచు
న్నాడు. కాని, వీని వాక్యములను ప్రమాణములుగ నెంచక
వాని యాధారమున, చదువరలు తమకుతామే కళాసమస్య
లను చింతించుచు, స్వానుభవమును గుర్తించుచు, విమర్శ
కపారిజాతములో నుదహరింపబడిన వాక్యములను సూదంటు
రాయివలె, స్వానుభవోద్దీపక సాధనంబులుగ నుపయోగించు
కొనవలెను. ఈభావముతో జదువునెడల నీపొత్తము చదు
వరికెంతయు నుపయోగకారియగును. ఇందు ప్రాచ్యపాశ్చా
త్యనియమములు లగుపడవు. పాశ్చాత్యాలంకారిక విచారణకు
పాదుకొల్పినవాడు, అరిస్టాటులు. అతనికాలములో యవనులు
భారతీయులు ఒకరివిజ్ఞానము నొకరు సంపాదించి యుపయో
గించుకొనుచుండిరనుట నిర్వివాదాంశము. ఆవల అర
బ్బుల ద్వారా, మన శాస్త్రీదు లనేకములు

పడమటకు బోవుచుండినవి. నావిశ్వాసము మాత్రము, యూరపులోను, భరతఖండములోను, భావవిస్తీర్ణ మెక్కువ జరుగుచుండిన ప్రాచీన అధునిక కాలములో భావప్రవాహ మిరుదెసల లెస్సగ బారుచుండెననియె! మధ్య కొన్ని కొన్ని శతాబ్దములు లేక పోవచ్చును. అప్పుడు, మనదేశమున బుట్టిన సవ్యభావములూ లేవు. అక్కడ పుట్టినవీ లేవు. ఇంతకూ పాశ్చాత్యవిద్యాబీజస్థాపకులగు యవన తత్త్వజ్ఞుల కాలములలో రాకపోకలెక్కువగ నుండుటచే కాబోలు, రసవిచారణమందునూ, వేదాంతవిద్యా పరిశోధనమందునూ, లోతుగ శ్రమపడి చదువు, నాబోంట్లకు, ప్రాచ్య పాశ్చాత్య భేదము లగుపడవు. కాలప్రభావము మాత్రము భావసంకలన కారణంబుగ నగుపడును. విమర్శక పారిజాతమందు పాశ్చాత్యుల కళాలక్ష్యము లైహిక విషయానంద సంపాదకము మాత్రమే కావనియు, నాధ్యాత్మిక చింతాపరంబులనియు దేటపడును. మానవజీవితములో మానవవ్యాపారములలో నిరహంకారమైన నిస్స్వార్థమైనవ్యావహారిక ప్రవృత్తి కళారచనయే. దాని లక్ష్యము లుభయుల కొకటేయగుట గుర్తించి రససిద్ధులగు కళారచయితల కల్పనలకన్న వేరొండు స్వేతవర్ణజాతిసమ్మేళన సాధనమగు పడదు. రసానందపర్యాలోచనమందు, లౌకికవిభేదముల మరచి మానవజాతియంతయు సోదరభావమున మెలంగు నవకాశము లమరగలవు.

ఇట్లు సూరిశాస్త్రి వికచిత విమర్శాదేవ ద్రుమంబుల

# విద్యానిలయ ప్రసూనములు.

## 1. నాట్యాంబుజము.

ఆంధ్రదేశ మంతను, వుడికించిన సరస విమర్శక గ్రంథము. నాట్య కళా విమర్శనకు మార్గదర్శి. విద్య త్పత్రికా ప్రశంసలకు పాత్రమైనది.

వెల 1-8-0; 340 పుటలు.

## 2. నాట్యోత్పలము.

నాటక ప్రపంచ వృత్తాంతమును, కరతలా మలకము జేయగల గ్రంథము. క్రౌను 256 పుటలు వెల 1-8-0.

## 3. విమర్శక పారిజాతము.

శాస్త్రిగారి విమర్శాపంచకములో మొదటి దృమము వెల రు 1-8-0.

వలయువారు క్రింది చిరునామాకు వ్రాయవలెను.

సీతంరాజు మాచిరాజు.

(అచ్చులో నున్నది.)

## 4. నాట్యాశోకము.

విద్యానిలయం, బందరు.

ఇందు (1) తాటాకులలో పచార్లు, (2) చెట్లక్రింద ముచ్చటలు, (3) యమలోక వార్తలు, (4) శ్రీరామనాట్య

లేఖలు, (5) నా నాటకాలడైయిరీ, (6) నాట్యోపన్యాసములు
(7) పత్రికారూపములు, (8) ఆంధ్రనాటక విమర్శకులు
(9) నాకిగోల మున్నగు శీర్షికల క్రింద ననేకవిధములగు, గ్రామ
గ్రాంథిక పద్ధతులలో, వ్యాస, సంభాషణోపన్యాస ప్రహ
సన, దివాస్వప్న, దైనికనివేదికము లాదిగాగల వివి
విమర్శక పద్ధతులలో వర్తమానాంధ్ర నాటక విషయముల
మిక్కిలి రసవంతముగ కూర్పబడినవి. ఆలంకారికమతము
కూడ విశదీకరింప బడినది. వెల 1-8-0. మే నెల ఆఖ
లోగా కోరువారికి 1-0-0.

విద్యానిలయము, బందరు.